నవశక్తి

Vol. 2, no. 10

(Feb. 15, 1939)

బెజవాడ, 1939

Navasakti

Vol. 2, no. 10

(Feb. 15, 1939)

Bejavāḍa, 1939

Record no. 682


సంస్థాన ప్రజా పోరాటం ఎలా నడపాలి?

Regd. No. M. 3824

నవశక్తి

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ వారపత్రిక

సంపుటం 2 | బుధవారం 15—2—39 | బెజవాడ | సంచిక 10



స్పైన్ రిపబ్లిక్ ప్రభుత్వం మాడ్రిడ్‌ను కేంద్రంగా జేసికొని ఫేసిస్టుల నెదుర్కొంటున్నది.

నవశక్తి

చందా వివరాలు

సంవత్సర చందా	రూ 3-0-0
అర్ధ సంవత్సర చందా	1-10-0
విడిప్రతి	0-1-0

బర్మా రేట్లు

సంవత్సర చందా	రు 5-0-0
విడి ప్రతి	0-1-6

ప్రకటన రేట్లు

"కాలం" వెడల్పు 2" (2 అంగుళాలు)

20 అం॥ లోపల ప్రతి అంగుళానికి	రూ.	0-6-0
20" అం॥ పైన	,,	0-4-0
100" అం॥ పైన	,,	0-3-0
పేజీ	రు 10-0-0 లు	
½ పేజీ	6-0-0 లు	
¼ పేజీ	3-0-0 లు	

షరా:—ఈ రేట్లుపైన కమిషన్‌లు. డిస్కౌంటులు ఇవ్వబడవు. రు 0-8-0 లకు తక్కువ ప్రకటనలు తీసుకొనబడవు. నెలకగు డబ్బు ముందుగా ఇవ్వవలెను.

ప్రత్యేక చోటునకు, ప్రత్యేక రేట్లు.

* * *

చందాదారులను చేర్పించాలి!

ఫిబ్రవరిలో ఈ క్రింది విధంగా జేర్పించాలని ...లో లిస్టు ఇచ్చినాం. ఈ "కోటా"ను పూర్తి అయేటట్లు పార్టీ సభ్యులు, సోషలిస్టు అభిమానులు, ప్రజాసామాన్యము పని చేస్తారని ఆశిస్తున్నాం ముఖ్యంగా పార్టీసభ్యులు తీవ్రంగా పనిచేసి 'కోటా' పూర్తిచేస్తారని నమ్ముతున్నాం.

	ఫిబ్రవరి నెల కోటా	మొదటి వారంలో చేర్పించినది.
...శాఖపట్టణం	5	2
...ా. గోదావరి	30	1
... గోదావరి	50	12
...ృష్ణా జిల్లా	50	10
...ంటూరు	30	12
...ల్లూరు	20	12
...యలసీమ	10	0
...తర స్థలాలు	5	0
	200	49

విదేశాలలో మా ఏజెంట్లు

జి. కాళిదాసు, 209 ఫేయర్ స్ట్రీట్ రంగూన్.

పర్కిన్సు బుక్ షాప్, 14 కింగ్సు స్ట్రీట్, లండన్. W. C. 2.

హోనా స్టీఫెన్ సాంటిసావ్, 112 ఈస్టు 19 వ స్ట్రీట్, న్యూయార్కు సిటీ.

సంపుటం 2

సంచిక 10

నవశక్తి

బుధవారం

15-1-39

స ం పా ద క వ ర్గ ం : మద్దుకూరి చంద్రశేఖరరావు (సంపాదకుడు). కంభంపాటి సత్యనారాయణ. పుచ్చలపల్లి సుందరయ్య. తుమ్మల వెంకట రామయ్య.

సంస్థాన ప్రజా పోరాటం ఎలా నడపాలి?

కాంగ్రెసు ఏకైక ప్రతినిధిగా వెళ్ళిన గాంధి మహాత్ముడు రౌండుటేబిలు సభలో, సంస్థాన ప్రజలు మొత్తుకొన్నా సంస్థాన ప్రజా ప్రాతినిధ్యాన్ని గురించి తలపెట్టలేదు. ఆసంగతి సంస్థానాధీశుల సుహృద్భావానికే వదలాలన్నాడు. 1935 లో కాంగ్రెసు ఎసెంబ్లీ పార్టీ నాయకుడైన భూలాభాయిదేశాయి మైసూరు ఉపన్యాసంలో "రాజు భారతీయుడగుటచే ప్రజలు స్వాతంత్ర్యానికి పునాది యిదివరకే కల్గివున్నారని" శెలవిచ్చాడు. నాడు భారతీయులు అంతా ఒకటేనని గాంధేయుల భ్రమ.

1857 ప్రధమ భారత స్వాతంత్ర్య పోరాటము రాజ్యాలు గోల్పోయిన భారత నరేంద్రుల నాయకత్వాన జరిగింది. దాన్ని అణచివేసిన తరువాత బ్రిటీషు ప్రభుత్వం తన రాజనీతిలో ఒక మార్పు తెచ్చింది. విప్లవ సమయములో తమకు నైజాం, మైసూరు వగయిరా నరేంద్రులు గావించిన సహాయాన్ని గమనించింది. సంస్థానాలను ఏదో వంకతో రద్దుచేసి సామ్రాజ్యంలో కలుపుకొను ప్రయత్నాలను మానింది. నాటినుండి బ్రిటీషు యిండియాలో ప్రజా తిరుగుబాట్లు నడచుటకు సామ్రాజ్యవాదులకు సంస్థానాధీశుల సహకారముంది. సంస్థానాలలో ప్రజాఉద్యమాల నడంచుటకు బ్రిటీషు పటాలాల తోడువుంది. బ్రిటీషు సైన్యాలచే రక్షింపబడనిచో మధ్యయుగపు నిరంకుశత్వానికి ఆటపట్టయిన యీ సంస్థానాలు ఏనాడో ప్రజా విప్లవాలకు ఆహుతి అయ్యేవి. యీ సత్యాన్ని గాంధేయులు గమనించక పోవుటయే పై భ్రమకు కారణము.

హరిపురా కాంగ్రెసులో స్వదేశ సంస్థానాల ప్రజా ఉద్యమానికి కాంగ్రెసే నాయకత్వం బూని నడపాలనీ, ఫెడరేషన్‌కు వ్యతిరేక పోరాటములో అది ఒక భాగమని సోషలిస్టులు, కమ్యూనిస్టులు వాదించారు. గాంధేయులు సంస్థానాలలోని కాంగ్రెసు సంఘాలు బలహీనమైనవనీ, కాంగ్రెసు జెండా గౌరవాన్ని కాపాడజాలవనీ అన్నారు. అందుచే కాంగ్రెసు సంస్థానాలలో జోక్యం కల్గించుకోరాదన్నారు : తటస్థ విధానమే శరణ్యమన్నారు.

సంస్థానాలు భారత భూమిని మూడవవంతు నాక్రమించాయి. వానిలో భారతీయులలో నాల్గవ వంతు ప్రజలు వున్నారు. ఈ యేడాది దేశ మంతటా సంస్థానాలలోని ప్రజలు యుగాలనుండి తామనుభవించుచున్న కష్టాలను తొలగించుకోడానికి, పౌరసత్వ హక్కుల కొరకు, బాధ్యతాయుత ప్రభుత్వం కొరకు పోరాటం సాగించుతున్నారు. మైసూరు సంస్థానంలో విదురాశ్వద్ధం కాల్పులలో ప్రజల ప్రాణాలు బలిగొనబడ్డాయి : కాని గాంధేయులు ప్రజలకు పోరాటం మాని పిటీషన్లతో తృప్తిపడమన్నారు. తిరువాన్కూరులో ప్రజాసామాన్య మంతా ఐక్యతతో పోరాటం సాగించుతూంటే, గాంధీజీ దివాన్‌పై ఆరోపణలున్నాయి గాన పోరాటం చాలించాలన్నాడు. ఒరిస్సాలోని 70 వేల జన సంఖ్యలో 50 వేల మంది ప్ర జ లు న రే ం ద్రు ని నిరంకుశత్వాన్ని సహించలేక బాధ్యతాయుత ప్రభుత్వంకోసం రెండు సభలలో పాల్గొన్నారు. అనేక భీభత్సాలకు గురి అయ్యారు. టల్చేరు అనే మరియొక ఒరిస్సాసంస్థానంలో 30 వేలమంది సంస్థానాన్నే వదలి వెళ్ళారు. బ్రిటిషు ప్రభుత్వం రాజా సహాయానికి పటాలాలను పంపింది. ఐనా అఖిల భారత కాంగ్రెసు కమిటీ ఢిల్లీ సమావేశంలో సోషలిస్టులు, కమ్యూనిస్టుల వాదనలను తోసివేసి, గాంధేయులు తటస్థవిధానాన్నే పునశ్చరణ చేసింది.

నరేంద్రులు ప్రజా ఉద్యమాలను దౌర్జన్యయుత మని సాకు చెప్పి బ్రిటీషు సామ్రాజ్య సైన్యాల సహాయం పొందుతున్నారు. కాని సంస్థాన ప్రజా ఉద్యమంలో బయటి కాంగ్రెసు వాదులు పాల్గొనరాదని గాంధీజీ సలహాపై కాంగ్రెసు వర్కింగు కమిటీ సలహా నిచ్చింది. ఒరిస్సా రాష్ట్ర కాంగ్రెసు కమిటీ నిషేధాన్నే ప్రకటించింది. గాంధేయుల ఈతటస్థ విధానము ఇటు ఫెడరేషనుకు వ్యతిరేకముగా పోరాడవలసిన మన పక్షములో బ్రిటీష్ యిండియా ప్రజలను, సంస్థాన ప్రజలను వేరుపరచింది. అటు మనను దోచుకొనే బ్రిటీషువారు, వారిని దోచుకొనే నరేంద్రులు కలసారు. సంస్థాన ప్రజా ఉద్యమాన్నిఅణచుటకు బ్రిటీషు సామ్రాజ్యవాదులు తోడ్పడుతున్నారు.

చిట్టచివరకు ఇంతకాలం నుంచి తటస్థవిధానాన్ని సమర్ధించుతున్న వల్లభాయి పటేల్ రాజకోట పోరాటములో కలుగచేసుకొన్న బ్రిటిషు పభుత్వాన్ని నిరశించాడు. తటస్థ విధానానికి పోషకులైన గాంధీజీయే, బ్రిటిషు ప్రభుత్వము నరేంద్రులవైపు జోక్యము కల్గించుకొనుటను నిరశించాడు. బ్రిటిషు ప్రభుత్వము కాంగ్రెసు మంత్రుల సహకారాన్ని ఈ పరిస్థితులలో పొందజాలదన్నాడు. ఒరిస్సాలో కాంగ్రెసు ప్రధాని విశ్వనాధదాసు ప్రజా మండలి సేవకులను స ం స్థా న ప్ర భు త్వా ని కి అప్పజెప్ప నిరాకరింకాడు.

సర్దార్ పటేల్ గుజరాత్ రాష్ట్ర కాంగ్రెసు కమిటీకి ఉపన్యసించుతూ యిలా చెప్పాడు, "మనము యిదివరకు భారతదేశములో ఎన్నడు వీక్షించనంతటి భీకర సంగ్రామ సమీపములో వున్నాము. ఇది సంస్థానాలకు సంబంధించి నంతవరకు అంతిమ సంగ్రామము. పోరాటానికి సన్నిద్ధముగా ఉండండి."

• సంస్థాన ప్రజా పోరాట ప్రాముఖ్యతను గాంధేయులు గుర్తించినందులకు మనము సంతోషిస్తాము. కాని గాంధీజీ, "వైస్రాయిని ఈ సమస్యను చక్కగా పునరాలోచించమని కోరతాను. నేడు బ్రిటిషు యిండియాలో బ్రిటిషు ప్రభుత్వముతో సహకారము చేస్తున్న కాంగ్రెసు, సంస్థానాలలో శత్రువుగా యెంచబడుట సహింపరానిది" అని వ్రాస్తున్నాడు. అంటే హృదయ పరివర్తనములో భ్రమ వదలలేదనేగదా ? శత్రువును శత్రువుగా ఎంచక సామ్రాజ్యవాదులు స్వాతంత్ర్యాన్ని దయతలచి యిస్తారనుకోడము ఆత్మ వంచనయే !

"స్పష్టంగా చెప్పాలిసి వస్తే నేను సంస్థాన విషయములో జోక్యము కలుగజేసుకోను—అటులే పొలిటికల్ ఏజంటుకూడ తటస్థంగా ఉండాలి" అని ఆశిస్తు ఉన్నాడు గాంధీజీ. పోరాట గమనములో తటస్థ విధానము నాశనమయింది. అట్టి తటస్థ విధానం, మరల సూచించుట పోరాటానికి ద్రోహం జేయుటయే. కాన నేడు కాంగ్రెసు కర్తవ్యం—ఒక రాజకోట, జైపూరే కాదు—యావద్భారత సంస్థాన ప్రజా ఉద్యమాలకు నాయకత్వము వహించి, పోరాటాన్ని ముందుకు సాగించుట.

అంతేకాదు. స్వదేశ సంస్థానాల ప్రజా పోరాటానికి, బ్రిటీషు ఇండియానుండి వా ల ం టీ ర్ల ను, ధ న ము ను, ప ం పు లు చా ల దు. సంస్థానాధీశుల రక్షణ చట్టాన్ని ధిక్కరిస్తూ, బ్రిటీషు ఇండియాలో కూడ లక్షలకొలది జెయిళ్ళకు వెళ్లుట, లాఠీలకు తుపాకులకు గురిఅగుట కూడ చాలదు. స్వదేశ సంస్థానాలలో, బ్రిటీషు ఇండియాలోను, కార్మికుల హక్కులను, రైతుల హక్కులను, కాంగ్రెసు నిర్ణయిస్తూ, దానిని అమలు జరుపుకొమ్మని ప్రజా సామాన్యానికి ఉత్తరువు లివ్వాలి. అమలు జరుపమని కాంగ్రెసు సంఘాలకు, ఉత్తరువు లివ్వాలి. మన కాంగ్రెసు మంత్రులు రాజీనామా ఇవ్వకూడదు. డిస్మిసు చేయబడితే బ్రిటన్‌కు ప్రతిగా ప్రభుత్వాన్ని సాగించాలి. రాజ్యాంగ పరిషత్తును సమావేశపరిచి నూతన రాజ్యాంగాన్ని నిర్మించాలి. దీనికి బ్రిటీషు ప్రభుత్వము అడ్డమువచ్చి చేసే ప్రయత్నాలన్నింటిని భగ్నము చేయటానికి తయారు కావాలి.

ఈలా చేయనిచో తిరిగి మన స్వాతంత్ర్య పోరాటము 1920, 1930-32 లలో వలెనే సంకుచితమయి భగ్నమవుతుందని గాంధేయులు గ్రహించాలి. దేశములోని అతివాదులందరి కర్తవ్యము, స్వాతంత్ర్యము కోరే ప్రతి వ్యక్తి కర్తవ్యము ఇదివరకు మన పోరాటాలలో చేసిన తప్పిదాలను తిరిగి చేయకుండ ఉండుటయే: చేయనీయకుండ చూచుటయే.

ఇపుడు పోరాటాన్ని సంస్థానాలకే వర్తించునటుల చేయుటకు గాంధేయులు చూస్తున్నారు. రాజీకై సామ్రాజ్యవాదులవైపు వెనుదిరిగి జూస్తున్నారు. ఈభ్రమను వదలి రాజీ లేని విప్లవ పంథాను స్వాతంత్ర్య పోరాటాన్ని కొనసాగించాలి. బ్రిటీషు యిండియాలోని, సంస్థానాలలోని ప్రజా సామాన్యాన్ని, సామ్రాజ్యవాదానికి సంస్థానాధీశులకు వ్యతిరేకముగా, ఏకముఖాన భుజం భుజం కలిపి అంతిమ పోరాటానికి సంసిద్ధం చేయాలి.

మన రాజకీయాలు

మదరాసు జైళ్ళలో మజ్జిగ సప్లై

మదరాసు రాజధానిలో జైళ్ళ పరిపాలననుగురించి పబ్లిక్ ఇన్ఫర్మేషన్ మంత్రిగారు మొన్న 9 వ తేదీని ఒక ప్రకటన చేశారు. "సి" క్లాసు ఖయిదీ లందరికీ మజ్జిగ సప్లయి ఒక్కొక్కనికి 2½ ఔన్సుల పాలు ఈయ బడుతూన్నవని ఆ ప్రకటనలో వుంది. కాని, నెల్లూరు సబ్ జయిలులో ఆవిధముగా ఈయబడుటములేవనిన్నీ. ఖైదీల విచారణ కాలములో మాత్రమే. అనగా శిక్షించ బడక పూర్వము, మజ్జిగ సప్లయి చేయబడాలి అనే ప్రభుత్వపు టుత్తరువు నెల్లూరు జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షునికి చూపబడినదనిన్నీ — తెలుస్తోంది. ఇదే నిజమైతే, యింతకంటె గర్హనీయమైన విషయము మరొకటి ఉండదు. ఎందువల్లనంటే, మజ్జిగ సప్లయి విషయమై ప్రభుత్వం చేసే ప్రకటనలు నిజమే నని ప్రజలు విశ్వసిస్తున్నారు. మదరాసులో ఒక ప్రెస్ సమ్మె సందర్భములో జైలు శిక్ష విధించబడిన కామ్రేడ్ సోమేశ్వరరావు విడుదల అయి, యీ విధముగా చెప్పాడు: "ప్రజా ప్రతినిధుల ప్రభుత్వములో కూడా జైలు చాలా దుస్థితిలో ఉంది. జైల్లో నన్ను చాలా ఘోరముగా ట్రీట్ చేశారు. అప్పటికీ, యిప్పటికీ జైళ్ళ సంస్కరణ ఏమీ జరగలేదు."

కాంగ్రెసు మంత్రుల పరిపాలనను గురించి ఒక కాంగ్రెస్ కార్మికుడు యీ విధముగా పలుకుట కవకాశ మిచ్చి నందుకు మదరాసు మంత్రివర్గం సిగ్గుపడవలసి యుంది.

సంకుచిత దేశాభిమానం

ఇండియాకు—బర్మాకు మధ్య గల వర్తకపు ఒడంబడిక రద్దు చేయబడాలి—అంటూ కాంగ్రెసు సభ్యులు కేంద్ర శాసన సభలో ప్రతిపాదించిన తీర్మానము ఆమోదించ బడినది. కాని, కాంగ్రెసు సభ్యుల ఉపన్యాసాల ధోరణి చూస్తే మాత్రము విచారము, భయము కలుగక మానవు. భారతీయ వ్యాపారస్థులమీద బర్మన్ ప్రజలు దౌర్జన్యము సాగించినందువల్లనే బర్మా ప్రభుత్వము ఆ "అల్లరుల"ను సహించి ఊరుకొంది, అని ఒక సభ్యుడన్నాడు. తిరుమలరావుగారు బర్మా మంత్రుల చేతకాని తనాన్ని ఖండించారు.

ఇండియా, బర్మాదేశము కూడా బ్రిటిషు ప్రభుత్వాపివే; భారతీయులు, బర్మన్లు కూడా స్వాతంత్ర్యము కొరకు పెనుగులాడుతున్నారు. బర్మా ప్రజల యీ స్వాతంత్ర్య పోరాటములో అడ్డు తగిలిన భారతీయ పెట్టుబడిదార్లు బర్మన్లక్రోధానికి గురికావడములో ఆశ్చర్యము ఏముంది? అదీ గాక, బర్మన్ల ఉద్యమము ఎక్కువగా బ్రిటిషు పెట్టుబడిదార్లమీదను, బర్మన్ ప్రభుత్వము మీదను, బర్మా విద్యాలయాధికార్ల మీదనే గాని భారతీయుల మీద కాదని యీ కాంగ్రెసు సభ్యులు ఎందుకు గుర్తించలేరో! ఇప్పటికీ బర్మా జాతీయోద్యమాన్ని అణచడానికి బర్మా ప్రభుత్వము చేసూన్న నిరంకుశ చర్యలు సరిపోవు అని విలపించే ఎసంబ్లీ కాంగ్రెస్ సభ్యుల సంకుచిత దేశాభిమానాన్ని నిరసించ వలసి యున్నది.

రాజాజీ— ఐ సి ఎస్. ఆఫీసర్లు

ఒక భారతీయుణ్ణి బర్మా ఏజంటుగా పంపడానికి కేంద్ర ప్రభుత్వము నిశ్చయించుకొంటే, హచ్చిన్సన్ అనే ఒక యూరపియన్ ఐ. సి. యస్. ఆఫీసర్‌ని సిఫార్సు చేశాడట మన మదరాసు ప్రధాని రాజాజీ. దాని ప్రకారము హచ్చిన్సన్ బర్మాకు పంపబడ్డాడు. ఈవిషయము ఢిల్లీ ఎసంబ్లీలో ప్రభుత్వ సభ్యుడు తెలియ జేశాడు. బర్మాలో భారతీయులకీ, బర్మన్లకీ మధ్య గల తగాదాలను పరిష్కరించడానికి యూరపియన్ ఆఫీసరు కావలసి వచ్చాడు రాజాజీకి. ఇంత చిన్న విషయములో భారతీయుల యందు విశ్వాసము లేక యిట్టి ప్రజా ప్రతినిధులు, వర్తించడం గరహ్యనీయం.

ఒక కాంగ్రెస్ వాది తెలివి తక్కువ

మధ్యపరగణాలలో సదాశివ పండిట్ అనే ఒక కాంగ్రెస్ ప్రచారకుని మీద విదర్భ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ డిసిప్లినరీ చర్య తీసుకొంది. 2 సంవత్సరాల వరకూ యే కాంగ్రెసు అధికార స్థానానికి ఎన్నుకొనబడ కూడదని అతని మీద ఆంక్ష విధించినది. దాని మీద, అతడు అకోలా సబ్ జడ్జీ యెదుట రాష్ట్రకమిటీ అధ్యక్షుని ఉత్తరపును రద్దుపరచవలసినదని సివిల్‌దావా వేశాడు. జడ్జీ అంగీకరించలేదు.

దీనిని బట్టి, అసంతృప్తిచెందిన ఈ కాంగ్రెసువాది ఏవిధముగా బ్రిటిషు ప్రభుత్వోద్యోగిని ఆశ్రయించి తన తెలివితక్కువతనాన్ని వెల్లడిచేసుకొంటున్నాడో బోధపడుతుంది.

బ్రిటన్‌తో వర్తకపు ఒడంబడిక

ఢిల్లీ ఎసంబ్లీలో కాంగ్రెసు సభ్యులడిగిన ప్రశ్నలకు జఫరుల్లా (ప్రభుత్వ వ్యాపార సభ్యుడు) జవాబిస్తూ, గ్రేట్ బ్రిటన్‌తో ఇండియా ప్రభుత్వము చేసుకొనబోయే వరక ఒడంబడిక శాసన సభలో ప్రవేశపెట్టబడుననీ; దానిమీద ప్రభుత్వ ప్రతినిధి సంతకము చేసిన తరువాతనా, అంతకు పూర్వమా? అని అడిగిన ప్రశ్నకు జవాబుగా, ఆ విషయము ఇంకా పరిశీలనలో ఉన్నదనీ, శాసన సభ్యుల అభిప్రాయము ఏ విధముగా ఉన్నా, సంతకం చేసే బాధ్యత ప్రభుత్వానిదేననీ—చెప్పాడు.

శాసన సభ్యుల అభిప్రాయాలంటే ప్రభుత్వానికి ఎంత నిర్లక్ష్యముగా ఉందో యీ జవాబు తెల్పుతుంది. వ్యాపార విషయాలలో బ్రిటిషు పెట్టుబడిదార్ల లాభాలను కాపాడ్డానికే భారత దేశములో ప్రభుత్వం ఉంది. నీతికి అనుకూలమైన ఒడంబడికకే ఇండియా ప్రభుత్వము తల ఒగ్గుతుంది. వచ్చే ఫెడరేషన్‌లో కూడా బ్రిటిష్‌వ్యాపారస్థులకు ఎన్నోరక్షణలు కల్పించబడ్డాయి.

అమ్మకపు పన్నులు

సరకుల అమ్మకముమీద పన్నులు విధించే హక్కు ఇండియా ఆక్టు ప్రకారము రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్నదని ఆ మధ్య ఫెడరల్ కోర్టు ఒక తీర్పు యిచ్చింది. ఆదాయం తక్కువ, ఖర్చు ఎక్కువగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలకు యీ తీర్పు కొంతవరకు అనుకూలిస్తుంది. రేపు వచ్చే కొత్త బడ్జెటులో మదరాసు మంత్రివర్గమువారు పెట్రోలుమీద గ్యాలన్ 1కి అణన్నర చొప్పున అమ్మకపు పన్ను విధించడానికి నిశ్చయించుకొన్నట్లు తెలుస్తుంది. ఇదే విధముగా, యు. పి., సి. పి., బొంబాయి మొదలైన కాంగ్రెసు రాష్ట్రాలలో కూడా వేర్వేరు సరకులమీద అమ్మకపు పన్ను విధించడానికి పూనుకొన్నారు. కాని, యీ మాత్రం స్వల్ప విషయానికే కేంద్ర ప్రభుత్వము సహించేటట్లు కనపడ్డంలేదు. ఫెడరల్ కోర్టుయొక్క తీర్పువల్ల తనకు వచ్చే నష్టాన్ని రాకుండా చేసుకోడానికి ప్రీవీ కౌన్సిల్ లో అప్పీలు చేద్దామా, అని ఆలోచిస్తున్నారు. రాష్ట్ర స్వపరిపాలనలో భారతీయుల కిచ్చిన హక్కులు ఎంత స్వల్పమో రుజువు చేయడానికి ఈ ఒక్క ఉదాహరణ చాలు.

భారత నౌకా దళం.

భారత నౌకా దళానికి సంబంధించిన 'ఇండియన్ నావల్ రిజర్వు ఫోర్సెస్ డిసిప్లిన్ బిల్లు' ఢిల్లీ ఎసంబ్లీలో ప్రభుత్వ సభ్యుడు ప్రతిపాదించాడు. దాని ప్రకారము, భారతదేశానికి నిజమైన నౌకాదళము ఒకటి ఉన్నట్టూ, దాని మీద శాసన సభ్యులకు అధికారం ఉన్నట్టూ అర్థం వస్తోంది. అదనముగా కొన్ని లక్షల రూపాయలు నౌకాదళానికి ఖర్చు చేసి, సిబ్బందిని వృద్ధి చేసి, ప్రపంచములో ఏ మూల బ్రిటిషు సామ్రాజ్యానికి అవసరమని తోస్తుందో అక్కడికి తీసుకుపోయే అధికారము యీ బిల్లు ప్రభుత్వానికి యిస్తుంది. శాసన సభ్యులు 56 : 45 వోట్లతో ప్రభుత్వాన్ని ఓడించారు. కాని, డిఫెన్సు వ్యవహారాల్లో గవర్నర్ జనరల్ శాసనసభ్యుల అభిప్రాయానికి విరుద్ధముగా వెళ్ళవచ్చును. రాబోవు ప్రపంచ సంగ్రామములో భారతీయులు బ్రిటన్‌కి సహాయము చేయజాలరని మాత్రము ఎసంబ్లీ శాసనసభ్యులు స్పష్టంగా ప్రభుత్వానికి తెలియచేశారు.

బ్రిటిష్ వైఖరి

భారత సైనికదళములో తీసుకురావలసిన మార్పులను గురించి బ్రిటిష్ సభ్యులతో గూడిన ఛాట్‌ఫీల్డు కమిటీవారు ఏ యే సిఫార్సులు చేశారో అవి ఎసంబ్లీలో చర్చించకూడదనీ, నివేదిక అసలు ప్రకటించనేబడదని-తెలియచేశాడు. ఆఫ్ఘన్ విమానాలను నడిపే నిపుణులకు ఇండియాలో తరిఫీదు యివ్వడానికి ఎంత ఖర్చుఅవుతుందో అదంతా మన ప్రభుత్వమే భరించి తీరాలి, అంటూ ఓగిల్వీ (డిఫెన్సు సభ్యుడు) జవాబిచ్చాడు. 1936 నవంబరు మొదలు 1938 డిసెంబరువరకూ వజీరిస్థాన్ ప్రజల అశాంతిని అణచడానికై బ్రిటిషు ప్రభుత్వము మన ఖజానాలోనుంచి 242 లక్షల రూపాయలు ఖర్చు చేసినదని కూడా చెప్పాడు. ఈఅంశాలనుగురించి కాంగ్రెస్ సభ్యులు ఎడ్జర్నమెంటు తీర్మానాలు ప్రతిపాదించ దలచుకొంటే వైస్రాయి అనుమతి యివ్వలేదు. డిఫెన్సు విషయంలో బ్రిటిష్ వైఖరి ఎట్లా ఉన్నదో వీటివల్ల స్పష్టమౌతోంది. రాబోయే ప్రపంచ సంగ్రామములో

ఉపయోగానికి 20 కోట్ల యిసుక బస్తాలు బెంగాలు జూట్ మిల్లులలో తయారు చేయడానికి బ్రిటిషు ప్రభుత్వము ఆర్డరు చేసింది. ఇండియాను తమ స్వలాభానికి ఏ విధముగా ఉపయోగించు కొంటున్నారో యిది తార్కాణం. కాని, యుద్ధం వస్తే, మన కార్మికుల చైతన్య జ్వాలలు బ్రిటిషు సామ్రాజ్యాన్ని అంత మొందించగలవని ప్రభుత్వానికి యిప్పుడు తెలియదు!

బెంగాల్‌లో నిర్బంధ విధానం

బెంగాల్ ప్రభుత్వము తన నిర్బంధ విధానంద్వారా బ్రిటిష్‌ప్రభుత్వానికి అండయై నిలుస్తోంది. "బసుమతి" పత్రికా సంపాదకుని పైన, ప్రచురణకర్తపయిన రాజద్రోహ నేరము బనాయించింది. సంస్థాన ప్రజా ఉద్యమాన్ని గురించి వ్రాసిన వ్యాసానికి "యుగాంతర్"పత్రికకు వార్నింగ్ ఇచ్చింది. విమలప్రతిభాదేవిచే రచింపబడిన "నవయుగ జ్వాల" అనే గ్రంథాన్ని నిషేధించారు. ఎరస్టులు, శిక్షలు, యిండ్ల సోదాలు మితి మీరుతున్నాయి. మృత్యుశయ్యమీద నున్న తల్లిని చూడ్డానికి జోగేష్ ఛటర్జీ బెంగాల్ సరిహద్దులు దాటి రాకూడదని నిషేధించారు. 40 మంది రాజకీయ ఖయిదీలను గత 20 రోజులలో విడిచిపెట్టారు. కాని ఇంకా 200 మంది జయిళ్ళలో మ్రగ్గుతున్నారు. రేపో మాపో నిరసనవ్రతం ప్రారంభింప నున్నారు.

కలకత్తా మునిసిపల్ బిల్లు

వచ్చే బెంగాల్ శాసన సభలో హక్ మంత్రివర్గము "కలకత్తా మునిసిపల్ బిల్లు" ఒకటి ప్రతిపాదించబోతోంది. దాని ప్రకారము, కలకత్తా మునిసిపాలిటీలో 92 రు సభ్యులకు బదులు 99 గురు ఉంటారు. వారిలో 46 గురు సాధారణ నియోజక వర్గము వల్లనూ, మిగిలినవారు ప్రత్యేక నియోజక వర్గాల వల్లనూ ఎన్నుకొనబడతారు. మహమ్మదీయులకు 22, ఆంగ్లో ఇండియనులకు 2, యూరపియనులకు 12, కార్మికులకు 2 చొప్పున సీట్లు ప్రత్యేకించబడతాయి. పదిమంది నామినేటెడ్ సభ్యులుంటారు. బెంగాల్‌లోని జాతీయ ప్రతికూల మంత్రివర్గము తన స్థానాన్ని బలపరచుకోవడానికి యీవిధముగా ప్రత్యేక నియోజక వర్గాలు ఏర్పాటు చేయబోతోంది. రాష్ట్ర శాసన సభలలో నేడు అమల్లో ఉన్న ప్రత్యేక నియోజక వర్గాలు ఏవిధముగా జాతీయైక్యతకు విరుద్ధమో ఎల్లరికీ తెలిసిన విషయమే. ఈ సూత్రమువల్లనే హక్ మంత్రివర్గము అధికారానికి రాగలిగింది. తన, చేతిక్రింద ఉన్న కలకత్తా మునిసిపాలిటీలో కూడా యీ విష బీజాన్ని నాటి తన కర్తవ్యాన్ని నెరవేర్చ దలచుకొన్నాడు బెంగాల్ ప్రధాని హక్!

పశ్చిమ కృష్ణా కాంగ్రెస్

రద్దుచేయబడిన 35,000 మంది కాంగ్రెస్ సభ్యుల సభ్యత్వము విషయంలో తుదినిర్ణయము చేయబడే వరకు పశ్చిమ కృష్ణా జిల్లా కాంగ్రెసు ఎన్నికలను నిలిపియుంచవలసిందని సుభాస్‌బోసు ఆం. రా. కాం. కమిటీ అధ్యక్షునికి తెలియజేశాడు. సాధ్యమయినంత త్వరలో ఒక నిష్పాక్షిక విచారణ కమిటీని నియమించి రద్దుచేయబడిన వారి సభ్యత్వమును తిరిగి నెలకొల్పడానికి సుభాష్‌బోసు పూనుకొనవలసి యుంది.

రాజాజీ ఫెడరేషన్

మదరాసు ప్రధాని రాజాజీ మదరాసు నగరంలో షెడ్యూలు తరగతుల సంఘ వార్షికోత్సవంలో ఉపన్యసిస్తూ, ఫెడరేషన్ గురించి యీ విధముగా చెప్పాడు. "వారు (భారతీయులు) పోరాటము లేకుండా గెలుచుట సాధ్యమైన విషయమే. బ్రిటిషు ప్రభుత్వమే ఫెడరేషన్‌లో అవసరమైన మార్పులు చేయవచ్చు. అప్పుడు మనకే జయము లభిస్తుంది. పోరాటము కొరకు కుతూహలపడే యువకులు కొందరు దేశములో ఉన్న మాట నిజమే. ఎలుక స్వయముగా వచ్చి పిల్లి నోటిలో పడితే, పిల్లికి అంత సరదా ఉండదు. ఎలుకను మొదట విడిచిపెట్టి, తరువాత దాన్ని తరిమి తరిమి పట్టుకోవడమంటే పిల్లికి సరదా. ఆ విధముగా ఉన్నది దేశములో యువకుల ధోరణి."

భారత దేశ మొత్తంమీద ఏ కాంగ్రెసు ప్రధానికీ లేని కవిత్వ ధోరణి మన రాజాజీకి ఉన్నదనడములో అతిశయోక్తి ఏమీ లేదు. కాని, విచారించవలసిన విషయం ఏమంటే, ఆ కవిత్వాన్ని చూచి ప్రభుత్వమూ మోసపోవడంలేదు. బ్రిటిషు ప్రభుత్వాన్ని ఎలుకతోనూ, బానిస జీవితములో కృంగి కృశిస్తూన్న భారతీయుల్ని పిల్లితోను, పోల్చడము వినేవాళ్ళకు కులాసా యిస్తే యివ్వవచ్చునుగాని యదార్థ పరిస్థితుల్ని మరుగు పర్చడమే అవుతుంది. ఎలుకలు బుద్ధి పూర్వకముగా వచ్చి పిల్లుల నోట్లో పడ్డం ఎంత అస్వాభావికమో, బ్రిటిషు ప్రభుత్వానికి మన మీద దయ కలిగి ఫెడరేషన్‌లో మార్పులు తేవడముకూడా అంత అస్వాభావికమే. అయితే, గవర్నర్లతోనూ, ఐ. సి. యస్. ఆఫీసర్లతోను, రాజాజీకి అలవడిన స్నేహం అతన్ని యదార్థమేదో, కానిదేదో, తెలుసుకోలేకుండా చేసింది కాబోలు!

హిందూ-ముస్లిం సమస్య

నాగపూర్‌లో యీ మధ్య కొందరు మహమ్మదీయులు మధ్య పరగణాల కాంగ్రెసు మంత్రులమీద సత్యాగ్రహము ప్రారంభించారు. సుమారు 210 మంది ఎరస్టు చేయబడి, శిక్షలు పొందారు. మధ్య పరగణాలలో కొత్తగా ప్రారంభించబడిన "విద్యా మందిర్ స్కీం" అనే విద్యా విధానము మహమ్మదీయులకి అన్యాయము కలిగిస్తోందని వారి వాదన. కాని, యీ వాదన నిరాధారమయినదని అనేక సార్లు కాంగ్రెసు ప్రధాని ఋజువు చేసియున్నాడు. అయినా, ముస్లింలు తమ పట్టు విడువక, "విద్యా మందిర్" స్కీముని పూర్తిగా రద్దుచేయవలసినదని సత్యాగ్రహము ప్రారంభించారు. ప్రధానికీ—అ. భా. ముస్లింలీగ్ కార్యదర్శికి మధ్య సంప్రతింపులు జరిగాయి. "విద్యా మందిర్ స్కీము" యిష్టమయిన వారందరూ ఆ పాఠశాలలకు తమ పిల్లలను పంపించవచ్చుననీ; మహమ్మదీయులు ప్రత్యేకముగా మరొక సంస్థను లేవదీసి, దానికి అనుబంధించబడిన పాఠశాలలకు పిల్లలను పంపవచ్చుననీ; రెండు సంస్థలకు సమానముగా ప్రభుత్వము గ్రాంట్లు యిస్తుందనీ—కాంగ్రెసు ప్రధాని హామీ యివ్వగా, ముస్లిం సత్యాగ్రహము ఆపివేయబడింది. 210 మంది ముస్లిం ఖైదీలను ప్రభుత్వము విడిచిపెట్టింది.

ప్రత్యేక నియోజక వర్గాలతోబాటు ప్రత్యేక విద్యా సంస్థలు కూడా మహమ్మదీయులు కోరడంవల్ల, జాతీయైక్యతకు ఏవిధముగా భంగము కలుగచేస్తున్నారో ఇప్పుడు తెలుసుకొనజాలక పోయినా ముందయినా గ్రహించి తీరుతారు. అతి క్లిష్టమయిన హిందూ—మహమ్మదీయ సమస్యను పరిష్కరించలేక, మధ్యపరగణాల మంత్రివర్గం ముస్లిం ప్రజల ఒత్తిడికి లొంగిపోవలసి వచ్చింది. యు. పి. లో ప్రవేశపెట్టబోయే నూతన విద్యావిధానములో మతాలనుబట్టి విద్యాసంస్థలు ఏర్పాటు చేయకూడదని స్పష్టముగా సబ్ కమిటీ సభ్యులు తమ నివేదికలో తెలియచేశారు. కాని, మధ్య పరగణాలలో దీనికి విరుద్ధముగా జరుగబోతోంది. "విద్యామందిర్" అనే శబ్దములో "మందిర్" అంటే అర్థము, "దేవాలయము". ఈశబ్దమే తీసివేసి, మరొక శబ్దం పెడితే తగాదా చాలావరకు ఉండేదికాదు. మొట్ట మొదటనే కాంగ్రెసు ప్రభుత్వము అవిధముగా చేసి యుండవలసింది.

అయినా, దేశములో హిందూ—ముస్లిము పోరాటాలు ఉత్తర హిందూస్థానములో నానాటికీ ఎక్కువౌతున్నాయే గాని, తగ్గడము లేదు. కాన్పూరులో జరిగిన కొట్లాట సందర్భములో పోలీసులు తుపాకులు కాల్చవలసి వచ్చింది. కాల్పులలో సుమారు 20 మంది చనిపోయారు. 200 మందికి గాయాలు తగిలాయి. 500 మంది ఎరస్టు చేయబడ్డారు. ప్రజా సామాన్యంలో నేడు అమల్లో ఉన్న మూఢ విశ్వాసాలు ఈ దౌర్జన్యానికి కొంతవరకు కారణము అయినప్పటికీ, కొందరు ముస్లిము నాయకులు అమాయక ప్రజల మతోద్రేకాలను రెచ్చగొట్టి తమ పలుకుబడి ప్రజలనుండి పోకుండా కాపాడుకొన గల్గుతున్నారు. కాంగ్రెసు నాయకులు ముస్లిము ప్రజా సామాన్యానికి ధైర్యమయిన ఒక ప్రత్యక్ష కార్యక్రమము ఇవ్వనంతకాలము ఇది సాధ్యమవుతుంది.

ఏజన్సీ ప్రాంతాల సమస్య

భారత దేశములో వేర్వేరు రాష్ట్రాలలో ఉన్న ఏజన్సీ ప్రాంతాలను రద్దుచేసి, వెల్లడిలోకి రాష్ట్ర ప్రభుత్వాల పరిపాలన క్రిందికి తేవలసినదని వేమవరపు రామదాసు పంతులుగారు పై కేంద్రశాసనసభలో తీర్మానం ఒకటి ప్రవేశపెట్టబోతున్నారు. కాని, కాంగ్రెసు సభ్యులకు మెజారిటీ లేని కేంద్ర శాసనసభలో ప్రతిపాదించకపూర్వం కాంగ్రెసు మంత్రుల అధికారంలోఉన్న మదరాసు ఎసంబ్లీలో ప్రతిపాదించి యుండవలసింది. ఒరిస్సా, బొంబాయి శాసనసభలలో అట్టి తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడినది. మదరాసు ఎసంబ్లీ శాసన సభ్యులు, ప్రభుత్వం మాత్రం మూభావం వహించి ఊరుకున్నారు. తీర్మానాన్నిప్రభుత్వం అమలుపరచినా, పరచకపోయినా, ప్రజాభిప్రాయాన్ని తెలియజేయవలసిన కర్తవ్యం వారికి ఉంది. ఇప్పుడైనా రాజాజీ మంత్రివర్గం అందుకు పూనుకొంటుందా?

బొంబాయి ప్రభుత్వం-కమ్యూనిస్టు పార్టీ

కమ్యూనిస్టుపార్టీ మీద నిషేధము తొలగించవలసినదని బొంబాయి ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయడము ప్రజోపయోగానికి భంగము అంటూ హోం మంత్రి మురార్జీ దేశాయి బొంబాయి శాసనసభలో జవాబిచ్చాడు. ఇంగ్లండ్, అమెరికావంటి ప్రజాతంత్ర దేశాలలో కమ్యూనిస్టు పార్టీ మీద ఎట్టి నిషేధం లేనప్పుడు ప్రజాప్రతినిధులయిన కాంగ్రెసు మంత్రులు భారత కమ్యూనిస్టు పార్టీపై నిషేధము తొలగించడం ఏవిధంగా ప్రజోపయోగానికి భంగమో బోధపడదు. ఏప్రజలు తమకు అధికారము ఇచ్చారో వారిని యీవిధంగా అవమానించడం మురార్జీదేశాయికి తగని పని. కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో ప్రజలకు చేసిన వాగ్దానములను ఈ యన మరచాడు కాబోలు!

ఋణ నివారణ చట్టం ప్రామిసరీ నోట్లకు వర్తిస్తుంది!

మద్రాసు హైకోర్టు తీర్పు

మదరాసు శాసన సభలో ప్యాసైన రైతుల ఋణ పరిష్కార చట్టము ప్రామిసరీ నోట్ల బాకీలకు సంబంధించినంత వరకు శాస్త్రీయమైనదా, కాదా, అను విషయముపై వచ్చిన రిఫరెన్సులపై యీ నెల 7 వ తేదీని హైకోర్టు న్యాయమూర్తులు వాడ్సువర్తు, కృష్ణస్వామి అయ్యంగారలు తీర్పు చెప్పుచు, చట్టము శాస్త్రీయమైనదేనని తీర్పు యిచ్చారు.

గుంటూరు జిల్లా మునసబు, కడలూరు జిల్లా మునసబు, కాకినాడ సబార్డినేటు జడ్జీ. తమ యెదుటనున్న దావాల విచారణ సందర్భములో. ప్రామిసరీ నోటు బాకీలకు ఋణపరిష్కార చట్టం ఎంతవరకు వర్తించుననే విషయముపై సందేహములు తోచి. హైకోర్టుకు రిఫరెన్సులు పెట్టారు. డిసెంబరు, జనవరి నెలలలో యీ విషయమై న్యాయమూర్తుల యెదుట దీర్ఘమైన వాద-ప్రతివాదనలు జరిగాయి.

తీర్పు

హైకోర్టు న్యాయమూర్తులు తమ తీర్పులో యీ విధముగా చెప్పారు.

ఈ చట్టము అప్పుల మొత్తము, వడ్డీ మొత్తము, జమీందార్లకు చెల్లించవలసిన శిస్తు బకాయిల మొత్తం, తగ్గించడానికి చేయబడింది. అప్పులకు సంబంధించినట్టియు. వడ్డీకి సంబంధించినట్టియు, సెక్షన్లు కేంద్రశాసన సభలో ప్యాసైన నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్సు ఆక్టు (1918) కూ, హిందూ ధర్మశాస్త్రానికీ, విరుద్ధము కాదా అనే ప్రశ్న క్రింది కోర్టువారికి ఏర్పడినది. 1935 వ సంవత్సరపు నూతన ఇండియా రాజ్యాంగ చట్టాన్ని ఆధారముగా తీసుకొని ప్రతిపక్షులు వాదిస్తున్నారు. ఇండియా ఆక్టులో సెక్షన్ 100 ప్రకారము, ఏయే విషయాలపై ఫెడరల్ శాసనసభ చట్టాలు ప్యాస్ చేయవచ్చునో, ఏ విషయాలపై రాష్ట్రీయ శాసన సభల కిట్టి అధికారము కలదో, ఏవిషయాలపై ఉభయ శాసన సభలకు అధికారము ఉన్నదో స్పష్టముగా విశదీకరించబడి యున్నది. 107 వ శెక్షన్ ప్రకారము, ఫెడరల్ శాసనానికీ-రాష్ట్రీయ శాసనానికి గాని. లేక యిప్పుడు అమల్లో ఉన్న శాసనానికీ-రాష్ట్రీయ శాసనానికీ గాని పరస్పర స్పర్ధ ఏర్పడినప్పుడు ఫెడరలు శాసనమో, లేక యిప్పుడు అమల్లో ఉన్న శాసనమో, శాస్త్రీయమైనదని తెలియజేస్తూంది. కాని, ఆ సెక్షన్ లోనే రెండవ సబ్ సెక్షన్ ప్రకారము, ఏదైన ఒక రాష్ట్రీయ శాసనము ఫెడరల్ శాసనముతోగాని, యిప్పుడు అమలులో ఉన్న కేంద్రశాసన సభయొక్క శాసనములోగాని, వైరుధ్యం ఏర్పడినప్పుడు అది గవర్నరు జనరల్‌యొక్క అనుమతిని పొందితే, రాష్ట్రీయ శాసనమే శాస్త్ర సమ్మతమైనదిగా పరిగణించబడాలి. కాని తరువాత ఆ విషయమై ఫెడరల్ శాసన సభ మరొక శాసనము గావించడానికి అధికారం గలిగి యుంటుంది.

కాబట్టి, 107 వ సెక్షన్‌లో సబ్ సెక్షన్‌లు (1),(2) జాగ్రత్తగా పరిశీలిస్తే, ఉభయ శాసన సభలకు అధికారము ఉన్న విషయాలలోనూ, గవర్నర్ జనరల్ యొక్క అనుమతి పొందినప్పుడూ తప్ప మిగిలిన సందర్భాలలో ఫెడరల్ శాసనముగాని, నేడు అమల్లో ఉన్న కేంద్రశాసనము గాని శాస్త్ర సమ్మతమైనవని బోధపడగలదు. ఫెడరల్ శాసన సభకు 'చెక్కు'లు వ్యాపారపు బిల్లులు, ప్రామిసరీ నోట్లు వగైరా వాటిపై అధికారము ఈయబడింది. రాష్ట్రీయ శాసనసభ "వ్యవసాయా"నికి సంబంధించిన ప్రతి విషయముపైన శాసనము చేయవచ్చు. "భూమి"కి సంబంధించిన వ్యవహారాలను గురించి, వ్యవసాయదార్ల ఋణాలను గురించి, వడ్డీవ్యాపారాన్ని గురించీ కూడా రాష్ట్రీయ శాసనసభ శాసనములు చేయుట కధికారము ఈయబడింది.

ప్రామిసరీ నోట్లు

మదరాసు వ్యవసాయదారుల ఋణపరిష్కార చట్టములో, సాధారణ కంట్రాక్టు ఋణాలకు-ప్రామిసరీ నోట్లు వగయిరా నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్సుకు, ఎట్టి భేదము చూపబడలేదు. కాబట్టి, నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్సుకు కూడా యీ చట్టము వర్తించాలి. ఈ రాష్ట్రమున రైతుల బాకీలలో అత్యధిక భాగము ప్రామిసరీ నోట్ల ద్వారా చేయబడినవే. అందుచేత, ప్రామిసరీనోట్లకు ఈ శాసనము వర్తించకపోతే, దీని ప్రయోజనము యించుమించు శూన్యము. 1938 లో ప్యాసయిన ఋణపరిష్కారచట్టము రాజధానిలో ఋణబాధవల్ల కృశిస్తూన్న రైతాంగమునకు సదుపాయము కల్పించే ఉద్దేశముతో చేయబడింది. చట్టమందలి ప్రతి అంశమూ ఈ ఉద్దేశము నెరవేరుటకే ఏర్పాటు చేయబడినది. ఆక్టుయొక్క విధానము ఎట్టిదో పరిశీలించుట ఈ కోర్టుయొక్క కర్తవ్యము కాదు. చట్టముయొక్క ఉద్దేశము. అందలి నిబంధనల ఫలితమును మాత్రమే కోర్టువారు పరిశీలించవలసి యున్నది. మదరాసు రాజధానిలో వ్యవసాయదార్లు అధికమైన ఋణబాధతో కృంగిపోతున్నారనే విషయము అందరికీ తెలుసు. యిట్టి పరిస్థితులలో ఋణముల మొత్తాలను తగ్గించుట తమ విధి అని మదరాసు శాసన సభ్యులు నిర్ణయించారు. అప్పులలో మునిగియున్న రైతు వ్యవసాయాన్ని తగినంత చక్కగా నిర్వర్తించలేడు. పేదరికములో మునిగి యుండడమువల్ల వారి భూములు వ్యవసాయముతో సంబంధములేని ఋణదాతలకు స్వాధీనము అవుతున్నాయి. ఇందువల్ల వ్యవసాయవృత్తి పాడవుతోంది. కాబట్టి, ఈ చట్టము వ్యవసాయానికి సంబంధించినవే. వ్యవసాయముమీద అధికారము రాష్ట్రీయ శాసనసభది, ఇంతే కాదు. "వ్యవసాయదార్లతో జరిపే వడ్డీ వ్యాపారము" కూడా రాష్ట్రీయ శాసనసభలదే. దీనికీ-చట్టానికి ఉన్న సంబంధము నిర్వివాదాంశము ఎప్పుడయితే వడ్డీ వ్యాపారముమీద రాష్ట్ర ప్రభుత్వానికి అధికారము ఉన్నదో, అప్పుడు వడ్డీవ్యాపారము చేసే వ్యక్తి ఋణస్థుని వద్ద ఎంత సొమ్ము వసూలు చేసుకొనాలో నిర్ణయించే అధికారము కూడా రాష్ట్రప్రభుత్వానికి ఉండాలి. దీనికి ఎవరూ కాదనలేరు.

మదరాసు చట్టము అమలుపరిస్తే, నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్సు ఆక్టుకు భంగము వాటిల్లుననే వాదన ఆధార రహితమైనవి. ఈ ఆక్టు ప్రకారము, ప్రామిసరీ నోటులో ఉదాహరించబడిన సొమ్మును పూర్తిగావసూలుచేసుకొనే అధికారము ఉన్నది. ఇందలి ప్రధాన సూత్రాలను, ప్రధానోద్దేశాలను 1938 వ సంవత్సరపు చట్టము ఏమాత్రమూ భంగపరచడములేదు. ప్రామిసరీ నోట్లు నిషేధిస్తూ ఎక్కడా ఎట్టి నిబంధనలేదు. నోటు వ్రాసిన వ్యక్తి గాని, ఎండార్సు చేసిన వ్యక్తి గాని, ఆక్టుకు విరుద్ధముగా ప్రవర్తించేలాగు ఎక్కడా చెప్పబడలేదు. వ్యవసాయమే జీవనాధారముగా గలవారు మాత్రము ప్రామిసరీ నోటు ప్రకారము నిర్వర్తించవలసిన బాధ్యత కొంత తగ్గించబడినది. ఈ విధముగా శాసించడములో శాసన సభ్యుల ఉద్దేశము వ్యవసాయ వృత్తిని బాగుచేయడమే, వ్యవసాయదారులతో జరిపే వడ్డీ వ్యాపారాన్ని కొన్ని నిబంధనలలో ఉంచడమే. ఈ అంశాలు రెండూ రాష్ట్రీయ శాసనసభ అధికారములోనివే.

గవర్నరు జనరల్ అనుమతి

ఒక వేళ, ఋణపరిష్కార చట్ట మందలి నిబంధనలు రాష్ట్రీయ శాసన సభయొక్క అధికారములో లేవని ఊహించినప్పటికీ, మరొక కారణమువల్ల కూడా దానిని సమర్థించవచ్చు. ఆ అంశాలు 'కంకరెంటులిస్టు' లోనివే. అనగా, వాటిపై అధికారము ఫెడరల్ శాసన సభకూ, రాష్ట్రీయ శాసనసభకూ, కూడా ఉంది. 1935 సంవత్సరపు నూతన ఇండియా రాజ్యాంగ చట్టములో 107 వ సెక్షన్ ప్రకారము, నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్సు ఆక్టు నేడు అమలులో ఉన్న కేంద్ర శాసనములలో ఒకటి. కాని, మదరాసు ఋణపరిష్కార చట్టము ఇండియా రాజ్యాంగ చట్టమందలి 107 వ సెక్షన్, రెండవ సబ్ సెక్షన్, ప్రకారము గవర్నరు జనరల్‌యొక్క అనుమతిని పొందింది. కాబట్టి, యిందలి నిబంధనలు మారుస్తూ ఫెడరలు శాసన సభ మరొక చట్టము ప్యాస్ చేసే వరకూ యిది శాస్త్రీయమైనదేనని అంగీకరించక తప్పదు.

'యు జూరియస్ లోన్సు ఆక్టు'

'నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్సు ఆక్టు'ను ఆధారముగా తీసుకొని చేయబడిన వాదనయొక్క బలాబలములను బట్టే 'యు జూరియస్ లోన్సు ఆక్టు'ను ఆధారముగా తీసుకొని చేయబడిన వాదనయొక్క బలాబలములు కూడ ఆధారపడి ఉంటాయి. ఋణపరిష్కార చట్టము ప్యాసు చేయడానికి రాష్ట్రీయ శాసన సభలు అధికారము కలిగి యుంటే-కలిగియున్నవని మానిశ్చితాభిప్రాయము — వ్యవసాయ వృత్తికి సంబంధించినంత వరకు 'యు జూరియస్ లోన్సు ఆక్టు' యొక్క నిబంధనలు యీ చట్టానికి వర్తించవు. ఒకవేళ వర్తించినప్పటికీ, ఇండియా ఆక్టు 107 వ సెక్షన్ ప్రకారము మదరాసు ఋణపరిష్కార చట్టము శాస్త్ర సమ్మతమైన చట్టము.

హిందూ ధర్మశాస్త్రం

హిందూ ధర్మశాస్త్రం ప్రకారము, తండ్రి చేసిన అప్పులకు కుమారుడు బాధ్యుడౌతున్నాడు. లేక సమిష్టి

(మిగతా 22 వ పేజీలో)

ఆదర్శప్రాయులైన ఢెంకనాల్ వీరులు


కామ్రేడ్ పి. సి. జోషీ

(నేషనల్‌ఫ్రంటు సంపాదకుడు)

సారంగధర దాస్

ఢెంకనాల్ వాస్తవ్యుడు. ప్రస్తుతం ఒరిస్సా స్టేట్సు పీపుల్సు కాన్ఫరెన్సుకు కార్యదర్శిగా పని చేస్తున్నాడు. ఈయన రాజకీయాలకు కొత్త అయినా వృద్ధరాజకీయవేత్త. సారంగధర్ దాసు చిన్నతనంలో జపాన్ మొదలైన ఇతర దేశాలకు పోయిపంచదార పరిశ్రమలో పేరు గడించాడు. ఈయన పెద్ద పంచదార పరిశ్రమను ఒరిస్సాలోఏర్పాటు చేద్దామని మహాఉత్సాహపడ్డాడు పాపం. కాని ఢెంకనాల్ రాజా కళ్ళు ఈయన మీద పడ్డాయి. పొలం, మిల్లు అన్నీ రాజా తనవశం చేసుకొని సారంగధర దాస్‌ను సంస్థానంలోంచి లేవగొట్టేశాడు. ఈయననేకాదు, ఈయన తమ్ముడికికూడా అదే గతి పట్టింది.

ఢెంకనాల్ రాజా దౌష్ట్యానికి పాల్పడ్డ సంస్థాన ప్రజలంతా ప్రతి విషయంలోనూ సలహాకోసం సారంగధర దాసు దగ్గరకు వచ్చి పోతూండేవారు. "వాళ్ళ గోల వింటే పిచ్చెత్తిపోయేది నాకు. ఇంతదారుణం భూలోకంలోఎక్కడేనావుందా! అనిపించేదిఅన్నడాయన నాతో. దానితో ఒరిస్సా సంస్థానాలలోని ప్రజల కడగండ్లు విచారించడానికి ఒక విచారణ కమిటీని వేయించాడే గాని పని అంతా సారంగధర దాసుమీదే పడింది.



సారంగధర దాస్ — వైష్ణవ పట్నాయిక్ — సుబాహుసింగ్ — నాభా కృష్ణచౌదరి — వనమాలి

ఈ కమిటీ నివేదిక బయట పడటమే అనేది సంభవిస్తే, ఢెంకనాల్ భూలోక నరకమే అని స్పష్టమవుతుంది. ఈ విచారణ కమిటీ పనే పెద్ద ప్రజా ఉద్యమాన్ని బయలుదేర దీస్తుంది అని ఆయన ఎప్పుడూ ఊహించనేలేదు పాపం. అంతే ఉద్యమము ఒచ్చేసింది. దీని వ్యవహారాలు కూడా సారంగ బాబు మీదే పడింది. ఢెంకనాల్ ఉద్యమాన్ని ప్రచురణపరచి దేశాన్నంతా దాని వైపుకు మరల్చాడు.

"నేను సోషలిస్టులతో తిరుగుతానని చాలామంది చాలా విధాలుగా నన్ను మాటలు అంటారు. నేను అసలు సోషలిస్టునే గాదు. పాపం వీళ్ళు చూడండి ఎంతో పని చేస్తారు. ప్రజలంటే పడిచస్తారు అందుచేత నేను ఈకామ్రేడ్సుతోటే ఉంటాను. (అని అంటూ తన చుట్టూఉన్న సోషలిస్టులకేసి చూపించాడు.) నన్ను మాటలు అనేవాళ్ళున్నారే వాళ్ళకి కష్టపడే ప్రజలంటే బీమైనా కుద్దదండి." అన్నాడు ఆయన. ఆమాటలంటూంటే ఆయనలో సిన్సియారిటీ అంతా మొహంలో కనిపించింది. ఆయన సోషలిస్టు కాడు. (ప్రజాతంత్రవాది) డిమోక్రేట్.

"ఏమండీ! ఒరిస్సా ప్రభుత్వం మీకు గ్రాంటు చేసిన 50 వేలతోనూ ఫ్యాక్టరీ ఎప్పుడు పెడతారు!" అని సోషలిస్టులు ఆయనను వేళాకోళంగా ప్రశ్నించేవారు.

"ఇపుడేముందోయ్! పెద్ద పారిశ్రామికుని అయిపోదాం అని అప్పుడు ఆశపడ్డా! అంతా టప్పు మంది-ఇప్పుడా! ముసలాడనయి పోయాను. ప్రజా ఉద్యమం ప్రారంభమైంది. నా కెంతో ఆనందముగా వుంది సుమా. నా ప్రజలు నెగ్గితే....అదే పదివేలు. ఇంకేం కావాలినాకు" అన్నాడాయన. ఆ ధీర వచనాలు నన్ను వశపర్చుకున్నాయి.

వైష్ణవ పట్నాయిక్.

బి.యన్. రైల్వేలో ఒక పెయింటరు. మార్క్సిజమ్, లెనినిజం యీయనను ఆకర్షించింది. బాగా చదివాడు. తనకు ఖాళీ ఉన్నప్పుడల్లా పక్క చిన్న ఢెంకనాల్ గ్రామాలకు పోయి, ఆ ప్రజలకి — రష్యా, మార్క్సు, లెనిన్, స్వరాజ్యం అని చాలా చెప్పేవాడు వేరు వేరు మారువేషాలు వేసుకొని ఆయా గ్రామాలలో ఉన్న ప్రజల బాధలు కనుక్కొని వాటిని గూర్చి స్థానిక సోషలిస్టు పత్రిక కృషక్‌కు వ్రాసి, ఆ పత్రిక కాపీలు పట్టుకెళ్ళి ఆ ప్రజల కందరికీ [illegible] వచ్చేవాడు.

ఇదే ఉద్యమానికి అంకురార్పణ. సోషలిస్టు అయిన కార్మికుడు - వైష్ణవ పట్నాయక్ యీ ఉద్యమానికి ప్రధాన బీజం.

అంతేగాదు ఉద్యమానికి జీవము పోసి మెరుగు పెట్టిన వజ్రపు తునక. వైష్ణవ పట్నాయక్‌ను గూర్చి కథలు కింద చెప్పుకుంటూ వుంటారు, అక్కడ అందరూ. ఒక మాటు, కాండర్ సింగాలో కాల్పులు జరిగిన వెంటనే ఆ వూరు వెళ్ళి మీటింగు పెడతానన్నాడు. కాని అక్కడ నున్న "కామ్రేడ్" వారించాడు. ఆ తెల్లవారగట్ల "జయము ప్రజలకేగా" అని ఆ వూరి వీధులలో పాడుతూ తిరిగిగాడు. మరునాడు పొద్దున్నే ఆ వూళ్లో వాళ్ళంతా రాత్రి దేవతవచ్చి జయము మనకేనని జోస్యం చెప్పింది - అని చెప్పుకుంటున్నారట. అంతులేని సంస్థాన ప్రభుత్వ నిర్బంధ విధానమువల్ల ప్రజలందరూ ఒక వూళ్లో బెదిరిపోతూంటే మన వైష్ణవ పట్నాయక్ బహిరంగంగా ఆ వూరు వెళ్లాడు. పదిమంది ప్రభుత్వ పక్షీయులు ఆయనమీద పడ్డారు. కాని ఆయన చలించలేదు. ప్రజలంతా వచ్చి పట్నాయక్‌ను కాపాడారు. పట్నాయక్ ధైర్యం ఆ ప్రజలలో ధైర్యాన్ని నిలబెట్టించి.

పట్నాయక్ రాజకీయ ప్రతిభ ఎన్నదగినది. ఒక మాటు ఢెంకనాల్ ప్రభువు ప్రజల నందరినీ పిలిపించి "మీకేమి కావాలి" అనీ అడిగాడు. ఎవరూ నాయకుడు లేక పోవడమువల్ల ప్రజలు తెలతెల్ల బోతున్నారు అందరూ తలోటి చెపుతున్నారు. అంతా అభాసయేలాగుంది. అప్పుడింక లేచాడు పట్నాయక్. "తుపాకులు, కత్తులు పుచ్చుకొని ఏమి కావాలంటే ఏం చెప్పగలము. మమ్మల నందరిని సమావేశము కానీయండి. మాసంస్థను ప్రజామండలిని,కట్టుదిట్టం చేసుకొనీయండి మా కోర్కెలప్పుడు చెపుతాం" అన్నాడు. ప్రజలంతా హర్షధ్వానాలుచేశారు, అప్పటికాముప్పు తప్పింది. రాజా గూఢచారులు పోలీసులు పట్నాయిక్‌ను పట్టి నిర్బంధించమనికి వెంట పడ్డారు, కాని ప్రజలు దాచేశారు.

పట్నాయక్ ఢెంకనల్‌లోని అనేక మందిని ఉద్యమములోకి తీసుకొచ్చాడు. రాత్రులు ఢెంకనాల్ గ్రామాలలో గడుపుతాడు. పగలెక్కడో ఎవరికీ తెలియదు. ఢేంకానల్‌లో ఉద్యమానికి అసలు నాయకుడితడే. పట్నాయక్ వ్రాసిన జాబులు కొన్ని చదివాను. వాటిలో "మొక్కవోని ధైర్యం" ప్రత్యక్ష మవుతోంది. "ఎల్లాంటి వాడేమిటి? పట్నాయక్" అని అక్కడి వాళ్ళని అడిగాను. "ఒక్క చిరునవ్వుతో ఎంత వాడినయినా వశపరచుకుంటాడు" అన్నారు.

సుబాహుసింగ్

యీ 62 ఏళ్ళ వృద్ధుడిని ఢెంకనాల్ ప్రజలంతా తమ నాయకుడిని చేసుకున్నారు. బీహార్ రైతులకు సహజానంద అటు-ఢెంకనాల్ ప్రజలకు సుబాహుసింగ్ ఇటు.

సుబాహుసింగ్ ఒకప్పుడు పోలీసు పనిచేశాడు. 7 ఏళ్ళ సర్వీసు అయిన తరువాత రాజీనామా ఇచ్చి శిస్తుల హెచ్చింపు, అడవి రూల్సులకు వ్యతిరేకంగా 1921లో ఉద్యమం నడిపాడు. ప్రభుత్వము కుట్ర కేసు పెట్టి సుబాహుసింగ్‌కు రెండేళ్ల శిక్ష వేసింది.

సెప్టెంబరు 20 వ తేదీని ఢెంకనాల్ మిలిటరీ సుబాహుసింగ్ గ్రామము ముట్టడి వేశారు. సుబాహుసింగ్ కదలలేదు. రవీఘోషు అనే విద్యార్థి పారిపొమ్మని యితనిని ఎంతో బ్రతిమాలాడు. ముసలాడు వినడుగదా! చెప్పగా చెప్పగా ఆఖరికి ఒప్పుకొని రవీఘోషుతో వచ్చేశాడు. వీళ్ల వెళ్ళిపోయిన గంటకల్లా యితని యిల్లూ సామానూ అంతా ఏనుగులచేత తొక్కించేశారు మిలటరీ వాళ్లు. ఒక వేళ ఇతనే మిలిటరీకి పట్టుబడితే, ఇంక ఢెంకనాల్ ప్రజలను ఎవడూ ఆపలేక పోయేవాడు.

(మిగతా 22 వ పేజీలో)

ఇరిగేషను కాన్ఫరెన్సుల తంతు

యిరిగేషను కాన్ఫరెన్సు తంతు పి. డబ్లియు. వారు ఫలాని రోజున జరుగునని పంచాయితీ బోర్డు ప్రెసిడెంటులకు గ్రామ మునసబులకు నోటీసులద్వారా తెలియపర్చటం మూలముగా ప్రారంభమగును. గ్రామమునసబులు టమాటమా మూలముగా ప్రచురపరచెదరు. రైతులు తమకు గల యిబ్బందులన్నియూ అర్జీలు వ్రాయించు కొని; తాలూకా హెడ్ క్వార్టర్లకు బయలుదేరి వెళ్ళెదరు. తాలూకా ఆఫీసులో ఎగ్జిక్యూటివు యింజనీయరుగారు, సబుడివిజను ఆఫీర్లు, యిరిగేషను బోర్డుసభ్యులు, వారివారి ఆసనములయందు ప్రవిష్ఠులయ్యెదరు.

కుప్పలు కుప్పలుగా అర్జీలు వచ్చిపడును. ఎగ్జిక్యూటివు యింజనీయరుగారు ఒకొక్క అర్జీనిచూచి, ఆఅర్జీదార్లను పిలిపించి ఏమి మీకు కాలువ త్రవ్వించవలెనా? సరే చూస్తాము అని అందుకొని, యస్. డి. ఓ. కు అందజేయ బడినది. అని ఆర్డరువేసి, "తరువాత" అనెదరు. శ్రీ సబుడివిజను ఆఫీసరుగారు పిటీషనులపై వరుసనెంబరు వేయుచూ, రెండవపిటీషను యిచ్చెదరు. చిన్న చిన్న వ్యత్యాసములతో యిదే విధముగా పిటీషను లన్నియూ విచారించి సభ ముగించెదరు. కాన్ఫరెన్సంతయు సుమారు రెండు గంటలకాలములో ముగించి, యిరిగేషనుబోర్డు వారు తమ చాకచక్యమును, చురుకుదనమును ప్రదర్శించెదరు.

ఈ యిరిగేషను కాన్ఫరెన్సులయొక్క వుద్దేశ్యములేమిటో, అవి ఎంతవరకు నెరవేరుతున్నవో, యివి రైతులకు ఎంత ఉపయోగకారిగానున్నవో, యింకను వీటి ఆశయములు జయప్రదముగ నెరవేరవలెనన్న ఏ విధానమువలంభించవలెనో, మొదలగు విషయములు యిరిగేషను బోర్డుసభ్యులు గాని, పి. డబ్లియు. డి అధికారులుగాని రైతుల కెరుకపరుచుటకూడ లేదు. అసలు యీ విషయములు బోర్డు మెంబర్లకే తెలియదేమోయని సందేహము కలుగుచున్నది. ఎందువల్లననగా సభాప్రారంభమునుండి చివరవరకు సభ్యులు పెదిమ కదపకుండా యుండుటనుబట్టి యీ మెంబర్లు ప్రతిసంవత్సరముజరుగు కాన్ఫరెన్సునందు ఏవూరునుంచి ఎన్ని పిటీషన్లు వచ్చినవి. పిటీషన్‌దార్ల పేరు, పిటీషనులోని సారాంశము, సదరు పిటీషనుపై పి. డబ్లియు. అధికారులు ఎట్టిచర్య గైకొనుటకు అవకాశమున్నది మొదలుగాగల విషయములు తెలుసుకొని రికార్డుచేసుకొని, మరు సంవత్సరము సభాప్రారంభములో గత సంవత్సరమువారు రికార్డు చేసుకున్న పిటీషనులపై పి. డబ్లియు. అధికారులు ఎట్టిచర్య తీసుకొన్నదీ, తీసుకొన్నచర్య తృప్తికరముగా లేనిచో ఎందువల్లననన్నీ, చర్య తీసుకొననిచో ఎందువల్లనో కారణములు తెలుసుకొని తమ అభిప్రాయము ప్రభుత్వమువారికి తెలియజేయుట మొదలగు స్వకమాందోళనకూడ ఏమియు కనబడుటలేదు. ఒకవేళ మరు సంవత్సరమునకు వారు సభ్యులుగా నుండనిచో సభ్యులుగా నున్నవారిపేరునామాలు తెలుసుకొని తమ వద్దనున్న రికార్డు వారికిపంపి క్రమమైన చర్య తీసుకొనవలసినదిగా తెలియపర్చవచ్చునే: యీ మాత్రం శ్రద్ధతీసికొనలేని వారికి యీ పదవీ స్వీకరణ మెందులకు?

పి. డబ్లియు వారుగాని, ప్రభుత్వంవారుగాని యీతంతు జరుపుటలోగల ఉద్దేశ్యమేమి? రైతులకు రైళ్ళు, మోటార్ల ప్రయాణములకు, భోజనములు మొదలగు ఖర్చులకు ధనవ్యయమగుటయే గాక, కాలముకూడా వృధాయగుచున్నది. ఉదాహరణకొరకై ఒక చిన్నవిషయమును మనవిజేసెదను.

గుడివాడతాలూకా ముదినేపల్లి భూములు సకాలములో సాగు అయ్యేనిమిత్తం శ్రీ కృష్ణా యీస్టరన్ డివిజన్ ఎగ్జిక్యూటివు ఇంజనీయరుగారు సుమారు రెండు సంవత్సరముల క్రితము కోమూరు ఛానల్ రెండవడ్రాపుపైన ఒకక్రొత్త తూము మంజూరుచేసినారు. ఆ తూము నీరు పారుదల నిమిత్తము క్రొత్తగా ఒక పంట బోదెరైతుల భూములలో నుంచి త్రవ్వవలసియున్నది. సదరుభూములు ఎక్విజషను చేయవలసియున్నందున, భూమికిమ్మతు, తూములు బిగించుట మొదలగు ఖర్చులు మేమే భరించగలమని అందుకు సంభందించిన రైతుల తరపున రెండు సంవత్సరముల నాడే యిద్దరు రయితులు పండ్రెండణాల స్టాంపుమీద ఎగ్రిమెంటు వ్రాసియిచ్చి రు 50/-లు గుడివాడ తాలూకా సబు ట్రెజరీలో డిపాజిటుచేసినారు. ముదినేపల్లి పొలిమేరలో క్రొత్తగా త్రవ్వవలసిన బోదెకు కావలసిన భూములు ప్రయివేటుగా సదరు రయితులే రు 600/- లకు కొని బోదె త్రవ్వించుకొన్నారు. ఇదిగాక, కోడూరు పొలిమేరలో సుమారు 20 సెంట్లు కంపల్‌సరీ ఎక్విజిషను చేయవలసియున్నది. సదరు బోదె క్రింద సాగుకావలసిన ఆయకట్టుకూడా రివిన్యూ డిపార్టుమెంటువారివల్లను, పి. డబ్లియు డిపార్టుమెంటువారివల్లనూ నిర్ధారణ చేయబడి ఖాయపర్చినారు. సదరు కోడూరు పొలిమేరలో ఎక్వయిరు చేయవలసినభూములు త్వరగా ఎక్వరు చేయించుటకున్నూ, క్రొత్త తూము (కాంక్షను కాబడినది) త్వరగా పెట్టించవలసినదిగాను సదరు రయితులు, నిరుడు—యీ సంవత్సరముకూడా యిరిగేషను కాన్ఫరెన్సులకు హాజరై మనవి జేసికొనిన్నీ, అర్జీల ద్వారానున్నూ, గోలపెట్టుచునే యున్నారు. జరుగవలసిన పని మాత్రం రెండు సంవత్సరముల నుంచి గొర్రెకు బెత్తెడుపోకలాగు యధాప్రకారముగానే యున్నది. సదరు రైతులు రు 600 లు కోల్పోవుటయేగాక, సకాలములో వారిభూములు సాగుగాక తీరరాని నష్టమును పొందుచున్నారు. ఎవరిని విచారించినను యిట్టి కేసులే గోచరమగును.

ప్రజా ప్రతినిధులయిన కాంగ్రెసువారి ప్రభుత్వములోకూడా యిట్టి లోపభూయిష్టము లుండుట మా రైతుల దురదృష్టముగాన యికముందయినను ప్రభుత్వంవారు జిల్లా రైతు సంఘముల సలహాప్రకారం సదరు యిరిగేషను బోర్డులకు ప్రజాసేవచేయ నుత్సాహవంతులైనట్టిన్నీ, తమ విధులను పూర్తిగా తెలుసుకొని నిర్వర్తించగల విద్యావంతులను ఎన్నుకొని, యిరిగేషను బోర్డుల ధర్మములను క్రమముగ నిర్వర్తింపజేసి, యీ కాన్ఫరెన్సుల ఆశయములను ఫలవంతముగ జేసి, రైతుల కష్టముల నీడేర్చవలసినదిగా మనవి చేయుచున్నాను.

(ముదినేపల్లి రైతు)

* * *

రైతులోకం

టి. చదుములో భూస్వాముల దౌర్జన్యాలు.

మదనపల్లి తాలూకా, టి. చదుములో సుబ్బక్క అను ఆమె రైతు ఉద్యమంలో ప్రధానపాత్ర వహిస్తుంది. రైతులు ప్రారంభించిన సమ్మెలో ఈమెకూడా పాల్గొని, తనకున్న అయిదారు యకరముల భూమిని రైతులకు సాగు చేసుకొనుట కిచ్చినది. ఆమె భర్తచేసిన బుణాలకు భూస్వాములు ఆమెమీద దావాలు చేశారు. ఒకరోజున వారామెను తమ యింటికి పిలుచుకొని పోయి, భూములను వారి అధీనము చేయవలసినదని నిర్బంధించారు. నాలుగైదు రోజులవరకు ఆమె అగుపడలేదు. అయిదవ రోజున ఆమె మృతకళేబరం ఒక బావిలో తేలియుండెను. రొమ్ములు విపరీతంగా వాచియుండెను. పోలీసువారు వచ్చి, సాక్షులను విచారించారు. భూస్వాములు ఆమెను హత్యచేసి బావిలో పడవేసినట్లు సాక్ష్యంవల్ల స్పష్టమగుచున్నది.

జనవరి 25 వ తేదీ రాత్రి జరిగిన బహిరంగ సభలో వేగిరెడ్డి బాలిరెడ్డి, గౌతు లచ్చన్న, డి. యస్. వల్లభరావు గారలు భూస్వాముల దౌర్జన్యాలను ఖండిస్తూ ఉపన్యసించారు. సభలో కుంటపులు రాళ్ళు విసిరారు. కొందరికి దెబ్బలు తగిలాయి. అయినా, ప్రజలు శాంతముతో ఉపన్యాసాలు విని వెళ్ళిపోయారు.

చదుము సమీపమందలి అనంతపురం గ్రామ రైతులకు అనాది నుంచీ అనుభవంలో ఉన్న భూముల యందలి కానుగ ఆకును, చింతచెట్ల ఫలమును, యీనాందార్లు యితర గ్రామస్థుల సహాయంతో అక్రమంగా కొట్టించు కొంటున్నారు. స్థానిక రైతు నాయకులు రాజీ ప్రయత్నములు చేస్తున్నారు. కాని యీలోగా ఈనాందార్లు రైతుల మీద కేసులు బనాయిస్తున్నారు. వాయిదాలమీద వాయిదాలు జరుగుచున్నవి. పోలీసు సిబ్బంది కూడా దిగినది.

భూమిహక్కు, చెట్లమీదిహక్కు రైతులది. రెంటుహక్కు మాత్రం ఈనాందార్లది. రైతులను భూములనుండి తొలగించి, తాము ప్రొజెషన్ హక్కు సంపాదించు కొనడానికి ఈనాందార్లు కుట్రలు పన్నుతున్నారు.

* * *

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం.

అఖిలభారత రైతుసంఘంవారి సర్క్యులర్ ననుసరించి రైతు సంఘాలయందు సభ్యులను చేర్పించుట ఫిబ్రవరి 15-వ తేదీవరకు పొడిగించబడెను. ఆ కారణమువలన ది 29-1-39 వ తేదీ కాకినాడలో జరిగిన రైతుసంఘ కార్యనిర్వాహకవర్గ తీర్మానమునుగూడ ఈ క్రిందివిధముగా మార్చబడెను. గాన గమనించగోరెదను.

ప్రాథమిక సంఘసభ్యుల మొత్తపు సంఖ్యను జల్లాసంఘములు రాష్ట్రసంఘమునకు పంపవలసిన తేది (ఫిబ్రవరి 20)

రాష్ట్రసంఘము జిల్లావారీగ ప్రతినిధుల కోటాను ప్రకటించవలసిన ఆఖరుతేదీ (ఫిబ్రవరి 23)

జిల్లాసంఘములు నియోజకవర్గములు ప్రకటించవలసిన ఆఖరుతేదీ (ఫిబ్రవరి 27)

జిల్లా సంఘములు ప్రాథమికసంఘ సభ్యత్వ రుసుము తాలూకు రాష్ట్రకోటాను రాష్ట్రసంఘమునకు పంపవలసిన తేదీ (ఫిబ్రవరి 28)

ప్రతినిధుల ఎన్నికకై అభ్యర్ధి దరఖాస్తులను జిల్లాసంఘములకు పంపవలసిన ఆఖరుతేదీ (మార్చి 1)

ప్రతినిధుల ఎన్నికల ఆఖరుతేదీ (మార్చి 6)

ప్రతినిధుల లిస్టును జిల్లాసంఘములు రాష్ట్రసంఘమునకు పంపవలసిన తేదీ (మార్చి 8)

షరా:—ప్రాథమిక సభ్యులసంఖ్య మొత్తం 20 వ తేదీకి విధిగా తెల్పవలెను. అట్లు తెలపని పక్షమున ఫిబ్రవరి 23 వ తేదీకి కోటా ప్రకటించుట కష్టమగును. 25, 26 తేదీలయందు జిల్లా కార్యనిర్వాహకవర్గములు సమావేశమై నియోజకవర్గములను నిర్ణయించి ఫిబ్రవరి 27 వ తేదీని ప్రకటించ వలెను.

మిగిలినది 31-1-39 వ తేదీ సర్క్యులర్‌లో మార్పులేమియు లేవు.

ఇట్లు,
కొ॥ సత్యనారాయణమూర్తి,
అధ్యక్షుడు,
ఆం॥ రా॥ రైతుసంఘం,

సత్తెనపల్లి తాలూకా తృతీయ రైతు మహాసభ



వేల్పూరులో 24-1-39 వ జరిగినది. శ్రీ రంగాగారు ప్రారంభించారు.
శ్రీ కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తిగారు అధ్యక్షత వహించారు,

'ముదితల్ నేరగరాని విద్దె కలదే....?'

రష్యన్ సుప్రీమ్ సోవియట్ సభ్యురాలు పిచూజినా ఆత్మకధ.

పదిసంవత్సరాల క్రితం నా జీవితానికి ఇప్పటికి పోల్చి చూస్తే నాకే ఆశ్చర్యంగా వుంటుంది! అప్పుడు నేనొక చదువురాని 'మొరటు' రైతుకన్యని. విప్లవానికిపూర్వం మాదేశంలో రైతు స్త్రీల జీవితాలు ఎంత వెనుకబడి వుండేవో నా జీవితం అంతే!

నా జననం 1903 లో. పోలోవిస్కి గ్రామంలో మాదొక కడు బీద రైతుకుటుంబం. బహుశా, నా జననం మా తల్లిదండ్రులకు సంతోషం కలిగించి వుండదనుకుంటాను. ఎందుకంటే బీదరికానికితోడు మాయింట్లో తినడానికి చాలామంది ఉండేవారు. నేను వచ్చి ఆసంఖ్యకు ఒకటి కలుపుతున్నానే గాని మరేమీ లేదు.

స్వలాభాలకోసం సామ్రాజ్య వాదులు అంటించిన ప్రపంచ మహా సంగ్రామ జ్వాలలు అప్పుడప్పుడే చల్లారుతున్నాయి. కాని మా కుటుంబానికి పొట్ట గడవడమే కష్టమైపోయింది. మమ్ముల నందరినీ పోషించడానికి మా తండ్రి తడుములాడవలసివచ్చింది. సెయింట్ పీటర్సు బర్గు (ఇప్పుడు లెనిన్‌గ్రాడ్)కు కూలి జీవనానికి తరలిపోవలసివచ్చింది మేమంతా. మా తండ్రి పోర్టరుగా పనిచేసేవాడు. మాఅమ్మ దాసీపని చేసేది. మా యజమాను లింటికి ఎవరైనా అతిధులొచ్చినప్పుడు నాకు చక్కని మృదువైన పట్టు గౌను తొడిగేవారు. రంగు రంగుల రిబ్బన్లతో అలంకరించేవారు. ఆదుస్తులతో ఆవచ్చినవారికి భోజనం,కాఫీ మొదలైనవి 'సర్వ్'చేయించేవారు. వారూ వెళ్ళిపోగానే మళ్ళీ నా చింకి గుడ్డలు నేనూ వంట యింటి దగ్గర తయారు.

స్కూలుకు ఒకనాడు వెళ్ళి ఒకనాడు వెళ్ళక మెల్లిగా మూడోక్లాసు వరకూ ఈడ్చాను. కాని అంతటితో నా చదువుకు స్వస్తి చెప్పవలసి వచ్చింది. మా తండ్రి కూడా యుద్ధంలోకి పోవలసివచ్చింది. మాకిక సంపాదించిపెట్టేవాడు లేకపోయాడు. నేనే బహిరంగంగా కూలినాలిచేసి తీసుకు రావలసి వచ్చింది. తరువాత కొలదికాలానికి మాతండ్రి తిరిగివచ్చాడు. కాని అతడు వచ్చిన స్వల్పకాలంలోనే నేను నాతల్లిదండ్రులనుగోల్పోవలసి వచ్చింది. ఒకరోజున హటాత్తుగా మాఇంటికి నిప్పంటుకుంది. దానిలో మా తల్లిదండ్రు లిద్దరూ మరణించారు.

నాకు చిన్నతనంలోనే పెళ్ళి చేశారు. నా అత్తవారింటి జీవితం పుట్టింటికంటె పదిరెట్లు కష్ట భూయిష్టంగా కనపడింది. మామామగారొక కఠిన హృదయుడు, ఆడవాళ్ళని దయతో చూడడమంటే ఆయన దృష్టిలో ఒక మహాపరాధం చేసినట్లు. అంతేకాదు, అటువంటి పనుల వల్ల తన్ను తాను అవమానించుకుంటున్నట్లుకూడా భావించే వాడాయన. పూర్వకాలపు రైతు పద్ధతులు, మొరటు జీవనం ఆయనలోని మానవత్వాన్ని నాశనం చేశాయి. నేను వాళ్ళింట్లో అడుగు పెట్టింది మొదలు కుటుంబ పోషణంతా నాఒక్కతె కాయ కష్టంమీదనే జరగాలనుకునేవాడు కాబోలు, అస్తమానం ఎదోపని చేయిస్తూనే వుండేవాడు. ఆయన నిర్దయత్వాన్ని నిరూపించే ఒక సంఘటన మాత్రం నేనింత వరకు మరచి పోలేకపోయాను. ఒకసారి. నేను ప్రసవించిన మూడో రోజునే నీళ్ళు మోసుకురమ్మని ఆజ్ఞాపించాడు. ఆయింట్లో ఎవ్వరూ ఆయనమాటకు ఎదురు చెప్పడానికి వీలు లేదు. అదొక ప్రచండ శాసనం, నేనా పని చేయలేనంత బలహీనంగా వున్నానని తెలిసి వుండికూడా ఎదురాడలేక పోయాను. సరేనని బిందె తీసుకున్నాను. పాపం! నాభర్తకు నా అసహాయస్థితి చూస్తే జాలివేసింది కాబోలు. నాచేతిలోని బిందెను తీసుకుని తానే తెస్తానని బయలుదేరాడు. ఇంతలో మామామ ప్రత్యక్షమయ్యాడు. "ఏమిటి నాయనా, పెళ్ళానికి ప్రేమను ప్రదర్శిస్తున్నావా? చాలు చాలు! దానిని పాడుచేయకు" అని కొడుకును కసిరాడు. ఇంకనాకు తప్పదుకదా అని బిందె తీసుకుని నీళ్ళుతెచ్చి పోశాను.

ఇంకొకసారి పని చెయ్యలేక కళ్ళు తిరిగి పడిపోయాను. కొంచం స్పృహ రాగానే మామామ "ఏంతల్లీ, విశ్రాంతి అయిందా? లే" అని ఇంకో పనికి పురమాయించాడు. అయినా నేనుమాత్రం నిస్పృహచెందే దానిని కాదు.

1917 అక్టోబరు విప్లవము నాలో ఒక నూతన జ్యోతిని వెలిగించింది. ప్రతి గ్రామానికి పాకిన అదివిప్లవ చైతన్యం నాజీవితాన్నిపూర్తిగా మార్చివేసింది. పబ్లిక్ వ్యవహారాలలో తీవ్రంగా పని చేయడము మొదలుపెట్టాను. గ్రామ సోవియట్‌కు స్త్రీల ప్రతినిధిగా ఎన్నుకోబడ్డాను. ఉత్సాహవంతులైన యువకుల సహాయంతో ఆడవాళ్ళంటే వుండే సంకుచిత దృక్పధాన్ని రూపు మాపడానికి పోరాడేదాన్ని.

1929 లో మా గ్రామంలోని సమిష్టి వ్యవసాయ క్షేత్రంలో నేనుకూడా చేరాను. కాని సమిష్టి క్షేత్రంలో ఒక సంవత్సరముకంటె ఎక్కువ కాలం పని చేయలేకపోయాను. నా భర్త మాస్కోలో ఉద్యోగం సంపాదించాడు. అందుచేత మా కాపురం మాస్కోకు మార్చవలసి వచ్చింది.

నాజీవితంలో నూతనాధ్యాయం 1930 తోటే ప్రారంభం. ఆ సంవత్సరమే మాస్కోలో నిర్మింపబడుతూన్న కాగ్నోవిచ్ ప్రభుత్వ ఉక్కు పరిశ్రమలో కూలీగా చేరాను. ఆపరిశ్రమలో బేరింగులు తయారు చేసే విధానము అంతా నేర్చుకున్నాను. 1932 లో కార్మికవర్గ మంతా, పరిశ్రమలనభివృద్ధి చెయ్యడంలో 'సోషలిస్టు కాంపిటీషన్' ప్రారంభించారు. నేను ఆ సంవత్సరమే కమ్యూనిస్టు పార్టీలో సభ్యురాలిగా చేరాను. అప్పటినుండి నా సాంఘిక జీవితములో అభివృద్ధికి ఎక్కువ అవకాశాలు నాకు లభించాయి. ఈ అవకాశాలు నా విజ్ఞానాభివృద్ధికి కూడా ఎక్కువ సహాయపడ్డాయి. కొంతకాలము ఆయినతరావాత మా పరిశ్రమలోనే నాలుగు షాపులలో ప్రచారము చేయడానికి నన్ను నియమించారు. తరువాత బేరింగులు ప్రోగు చేసే బ్రిగేడ్‌కు కెప్టెన్‌ను చేశారు. నా చురుకుతనానికి, పనితనానికి అంతా మెచ్చుకుంటూఉండేవారు. బహుశా ఫిబ్రవరి 17 వ తేదీని అనుకుంటాను, ఒకరు వచ్చి నాతో "కామ్రేడ్! నీకు బిరుదు నివ్వడానికి క్రెమ్లిన్ రమ్మని ఆజ్ఞ అయింది" అన్నారు.

క్రెమ్లిన్‌లో, యు. యస్. యస్.ఆర్. కేంద్ర కార్య నిర్వాహక వర్గము ముందు ఎలా నా ఉపన్యాసము ప్రారంభించానో చెప్పలేను. కాని ఒక విషయము మాత్రం బాగా జ్ఞాపకముంది. పట్టలేని సంతోషముతో, ముందుముందు ఇంతకంటె ఎక్కువ ఉత్సాహముతోను, చాకచక్యముతోను పనిచేస్తాననీ, నాయీనిశ్చయాన్ని కామ్రేడ్ స్టాలిన్‌కు, ప్రభుత్వానికి తెలియజేయవలసిందిగానూ కోరాను.

"ఇప్పుడు నిజంగా మన దేశములో ప్రతివారికీ కావలసినదీ కార్యదీక్షయే" అని నన్నభినందించాడు, కేంద్ర కమిటీ అధ్యక్షుడయిన కామ్రేడ్ కాలినిన్. కామ్రేడ్ స్టెఖనోవ్ కార్మికులకిచ్చే సందేశాలుకూడా నన్నప్పుడప్పుడు పులకాంకితను చేస్తూండేవి.

1934 లో మాస్కో సోవియటుకు ప్రతినిధిగా ఎన్నుకోబడ్డాను. నా కా సోవియటు పరిపాలనా విధానాన్ని గురించి బోధచేసే ఒక పాఠశాలలాగ వుండేది. లెనిన్ సోదరి మేరియా ఇల్‌నిచ్ యులియనోవా నాకు మేష్టారు. ఆమె సెంట్రల్ కంప్లెయింట్స్ బ్యూరో పని అంతా నిర్వహిస్తూ వుండేది.

1937 సంవత్సర ప్రారంభములో, కాగ్నోవిచ్ పారిశ్రామిక విద్యా పీఠంలో చదువు నిమిత్తం పంపారు. ప్రవేశ పరీక్షలో ప్యాసయాను. కాని మాస్కో కార్మిక కర్షకుల నుండి, టగన్కా జిల్లాసోవియటుకు చైర్‌మన్‌గా ఎన్నుకోబడడముచేత చదువును కొంతకాలం కట్టిపెట్టవలసివచ్చింది. ఈ కొత్త ఉద్యోగమే నాకు యూనివర్సిటీ అయింది. ఒక్కొక్కప్పుడు నేనొక మేష్టారుని, డాక్టరు గారిని అనుకుంటూ వుండేదాన్ని. ఎందుకంటే, మా జిల్లాలో విద్యాశాఖ, ఆరోగ్య శాఖ కూడా మా లోకల్ సోవియటుచేతనే నిర్వహింపబడుతూ వుండేవి.

1937 డిసెంబరు నెలలో జరిగిన సుప్రీమ్ సోవియట్ ఎన్నికలు నాలోని ఉత్సాహాన్ని మరింత ఎక్కువజేశాయి. ఎన్నికరోజున (డిసెంబరు 12 వ తేదీని) మా స్టేట్ బేరింగ్ పరిశ్రమలో పనిచేసే కొన్ని వందలవేల కార్మికుల ప్రదర్శనం ఏర్పాటుచేశాను. మా పరిశ్రమలో బేరింగులు చేయడంలో మొట్టమొదట ప్రవేశించిన నాకే ఈ గౌరవము దక్కడం నా కెంతో సంతృప్తి నిచ్చింది.

ఆ ఎన్నికలలోనే, నన్ను సుప్రీమ్ సోవియటుకు ఎన్నుకున్నారు. మా మామ బ్రతికివున్నప్పుడు, అత్తవారింటిలోని పనికంటె ఇది కష్టతరమైనదేఅయినా, ప్రజలు నాపై వుంచిన విశ్వాసం దీనిని సులభమైనదిగా మార్చి వేసింది. అగమ్యగోచర జీవితాన్నుండి పైకి తీసి, మానవకల్యాణానికి నా కర్తవ్యాన్ని గుర్తింప జేసిన మా కమ్యూనిస్టు పార్టీ, నాకింతకంటె ఎక్కువ శక్తినే ఇవ్వగలదనికూడా నాకు తెలుసు!

కమ్యూనిస్టులు కోరేదేమిటి?



కామ్రేడ్ మారిస్ థోరే

[మారిస్ థోరే ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ నాయకుడు. అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీలో ఒక ప్రముఖుడు. అతడు వ్రాసిన "సన్ ఆఫ్ ది పీపుల్" అనే ఆత్మకథలో ఒక భాగం ఇది. "సన్ ఆఫ్ ది పీపుల్" ను గురించి బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి హారీపాలిట్ ఇలా అన్నాడు. " 'సన్ ఆఫ్ ది పీపుల్' ఒకసారి, రెండుసార్లు, చాలాసార్లు చదివి అర్థం చేసికోదగిన గ్రంథం.]

[illegible] మానవ సంఘాన్ని సైన్సు (విజ్ఞానం) పరిశీలించింది. పరస్పర విరుద్ధమైన సాంఘిక శక్తుల అప్రతిఘట ప్రభావం క్రింద సంఘాలు మారుతూ ఉంటాయని గుర్తించింది. వర్గ కలహమే చరిత్ర యొక్క మూల శక్తి. సైంటిఫిక్ (శాస్త్రీయ) సోషలిజాన్ని స్థాపించిన మార్క్సు, ఎంగెల్సులు కనపెట్టిన గొప్ప సిద్ధాంతమే యిది.

కమ్యూనిస్టుపార్టీ సైన్సు బోధలకు తల యొగ్గి ఉంటుంది. కమ్యూనిస్టుపార్టీ కర్తవ్యం—దాని శత్రువులు ప్రచారం చేస్తున్నట్లు—విప్లవాలను సృష్టించడం కాదు. విప్లవాలు ఏదో ఒక పార్టీపైన ఆధారపడి వుండవు. కాని సంఘానికి అవసరమైన సాంఘిక పరిణామాలకు కమ్యూనిస్టు పార్టీ దోహద మిస్తుంది.

మార్క్సు ఇలా అన్నాడు. "బ్రదుకుదెరువు కవసరమైన వస్తూత్పత్తి విధానమే సాంఘిక, రాజకీయ, ఇంటలెక్చ్యుయల్ (మేధావి) జీవిత పరిణామాన్ని నిర్ణయిస్తుంది. మానవుల అస్తిత్వాన్ని (ఎగ్జిస్టెన్సు) నిర్ణయించేది వారి చైతన్యం (కాంషస్‌నెస్) కాదు. అందుకు బదులుగా, సంఘ అస్తిత్వమే వారి చైతన్యాన్ని నిర్ణయించుతుంది. అభివృద్ధి ఒకానొక దశకు వచ్చేసరికి, అప్పుడమలులో నున్న ఉత్పత్తి విధానములతో—అంటే వారిదివరకు తిరిగిన ఆస్థి సంబంధాలతోనే—సాంఘిక వస్తూత్పత్తి శక్తులకు ఘర్షణ వస్తుంది. ఉత్పత్తి శక్తుల అభివృద్ధి యొక్క (వివిధ) రూపముల నుండి ఈ సంబంధాలే సంకెళ్లుగా మారతాయి. అపుడు ఒక సాంఘిక విప్లవ యుగం ప్రారంభ మవుతుంది."

కమ్యూనిస్టు పార్టీయొక్క ఉద్దేశ్యం నేటి సంఘాన్నుండి భవిష్యత్ సంఘానికి విముక్తి కల్గించడం. గొంగళి పురుగు నుండి సీతాకోక ఎలా విడబడుతుందో, అలాంటి విముక్తినే సంఘానికి కల్గేటట్లు సహాయం చేయడం కమ్యూనిస్టుల ఉద్దేశ్యం. మానవ చరిత్రలో తర్వాత మెట్టు ఎలా వేయాలో నిర్ణయించుకొన్న శక్తులకు—చరిత్రలో తమ తమ పాత్రలను ప్రదర్శించడాన్ని బాగా గుర్తెరిగిన శక్తులకు—ప్రతిబింబమే కమ్యూనిస్టు పార్టీ. ఇంజనీర్ల టెక్నిక్ లాగానే సైంటిఫిక్ (శాస్త్రీయ) పద్ధతుల నవలంబించి, వచ్చిన తుది నిర్ణయాల బట్టి ఏర్పరిచినదే కమ్యూనిస్టు పార్టీ పాలసీ—(విధానం). కాబట్టి సహజంగా, ఇవాళ పనేమిటో—రేపటి పనేమిటో; నేటి ఆశయ మేమిటో—భవిష్యదాశయ మేమిటో; కమ్యూనిస్టు పార్టీ గుర్తించుతుంది.

మా ఆర్థిక ఆశయం, యుక్తి యుక్తమైన (రేషనల్) ఆర్థిక విధానం. నిర్ణీతమైన ఆర్థిక విధానం. దీనివలన మానవులు వారి అవసరాల ననుసరించి ఉత్పత్తిని నిర్ణయించుతారు, కంట్రోల్ చేస్తారు. నేటి వరకూ మానవులు, తామే సృష్టించిన ఆర్థిక శక్తుల యొక్క ఆట వస్తువులైపోయారు. అభివృద్ధికరమైన కొన్నిదశలు గడచిపోయాక మళ్ళా మానవుడు క్లిష్ట స్థితులలో తగుల్కొంటున్నాడు. దాన్ని తప్పించుకోడం అతనికి దుస్సాధ్యం....మా గొప్ప 'యుటోపియన్' సిద్ధాంత కర్త 'ఫేరిర్' చెప్పినట్లు "మహాసంపత్తు మధ్య దరిద్ర తాండవించడమనే విపరీత విషాద దృశ్యాన్ని చూచే తుచ్ఛుడు—నిర్వీర్యుడు—మానవుడు. పంచభూతాల్ని (ఎలిమెంట్సు) జయించిన మానవ జాతి, విచిత్రమైన ప్రతిరోధక ఆర్థిక శక్తుల దయా దాక్షిణ్యం పైన బ్రతుకుతూన్నది ఇంకా. (ఒక్క సోవియట్ యూనియన్ మినహా.)

అయినా ఈ మర్మాన్ని తేలికగా విశదపరచవచ్చు. కేపిటలిస్టు సంఘం యొక్క ఆస్థి సంబంధ పరిస్థితులలో, నవీన ఉత్పత్తి విధానాలు, సరిపుచ్చుకోలేవు. టెక్నికల్‌గా చూస్తే మనం విమానాల వరకు పోయాం. కాని సాంఘికంగా, ఆర్థికంగా చూస్తే, ఇంకా మనం ఎడ్లబండి మీదనే ప్రయాణం చేస్తున్నామన్నమాట. కేపిటలిస్టు ఉత్పత్తి విధానంలోనే ఒక పరస్పర విరుద్ధమైన విషయ మున్నది: సంఘ మంతా కలిసి ఉత్పత్తి చేసిన దానిని, ఉత్పత్తి సాధనాలు కల కొద్దిమంది యజమానులు దోచుకొంటున్నారు. మెషినరీ వృద్ధి చెందింది, పెద్ద పెద్ద ఫ్యాక్టరీలలో వేలకొలది కార్మికులు గుంపులు గుంపులుగా కూడి పని చేస్తున్నారు—ఇదే ఉత్పత్తికి సాముదాయక స్వభావం (సోషలైజ్‌డ్ కారక్టర్) వచ్చిందని చూపించుతోంది. అయినా ఆస్థి వ్యక్తుల చేతుల్లో ప్రైవేటుగా ఉండిపోతున్నది. పెద్ద పరిశ్రమలయిన ఫ్రెంచి రేనాల్ట్ వర్క్సు, మధ్య యుగంనాటి చేతి పనివాని వర్కుషాపు లాగానే—ప్రైవేట్ యాజమాన్యం క్రింద ఉంటున్నది. సాముదాయకంగా గాక, వ్యక్తిగతంగా ఉత్పత్తి చేయు రోజుల లాగానే, నేడు కూడ సోషలైజ్ చేయబడిన పరిశ్రమల యొక్క ఉత్పత్తి కూడా ప్రైవేటు యాజమాన్యం క్రిందనే ఉంది.

కాని, అట్టి ఆస్థిసంబంధ నిర్బంధాలకు, నవీన ఉత్పత్తి శక్తులు వ్యతిరేకించుతున్నాయి. పెద్దపెద్ద ఫ్యాక్టరీలు, సోషలైజ్ చేయబడిన ఉత్పత్తి విధానాలూ, ప్రైవేటు యాజమాన్యాన్ని పూర్తిగా వ్యతిరేకించుతున్నాయి. ఆర్థిక క్షోభ అంటే ఏమీలేదు. మెషిన్లూ, ఉత్పత్తిసాధనాలూ, ప్రైవేట్ యాజమాన్యాన్ని తిరస్కరించడం అన్నమాట; సాముదాయిక స్వభావం గల్గిన ఉత్పత్తికీ- వ్యక్తుల యాజమాన్యంలో ఉండే వస్తు వినియోగానికీ- జరిగే సంఘర్షణ అన్నమాట.

పెద్దపెద్ద ఉత్పత్తిసాధనాలకు యాజమాన్యం యావత్‌దేశ ప్రజల చేతిలో పెట్టాలని కమ్యూనిస్టుపార్టీ కోరుతుంది.

ఆర్థిక క్షోభను పరిష్కరించడానికి కేపిటలిజంచేసిన వివిధప్రయత్నాలన్నీ విఫలమయినాయి. దాని 'ప్లాన్'లూ, 'ప్లానెడ్ ఎకానమీ'కి ప్రయత్నమూ-అన్నీ తప్పక విఫలమయి తీరుతాయి. ఆర్గనైజ్‌డ్ (సంఘటితమైన) కేపిటలిజం ఎక్కడా లేదు, ఎక్కడ ఉండబోదు. దేశీయ మార్కెట్‌లోనూ, విదేశ మార్కెట్లలోను 'ట్రస్టు'ల మధ్య పోటీ ఇంకా కొనసాగుతూనే ఉంది, ఉత్పత్తి విధానములలోను, వినిమయములలోను, ఉండే ప్రధానవిభేదం ఇంకా ఉండనేఉంది. ప్రాత లిబరల్ ఆర్థిక విధానాన్ని నాశనం చేస్తూన్న అరాజకమైన పోటీ నుండి ట్రస్టులూ, కార్టెల్సూ, తప్పించుకో లేవు.

సోషలైజ్‌డ్ ఎకానమీ (సంఘ అధీన ఆర్థిక విధానం)ని కమ్యూనిస్టులు కోరుతారు. మనం స్థాపించదలచిన పరిణామ దశలోని ప్రభుత్వం (ట్రాన్సిషనల్ స్టేట్) అంటే కాపిటలిస్టులు వాడే అర్థంలో మనం వాడుటలేదు. ఈ ప్రభుత్వం, ప్రజలప్రభుత్వాన్ని ప్రతిబింబింపజేస్తుంది. వర్గరహిత సంఘానికి-తుదకు ప్రభుత్వాన్నే రద్దుచేయడానికి-కృషిచేసే ప్రభుత్వం (స్టేట్) ఇది.

పెద్ద పెద్ద వస్తూత్పత్తి సాధనాలను కమ్యూనిస్టులు సోషలైజ్ చేయదలచుతారు, నిజమే. కాని చిన్న చిన్న వ్యవసాయ క్షేత్రాల్ని, చిన్న చిన్న వర్తక పారిశ్రామిక సంస్థల్ని కొట్టి పారవేయరు. చిన్న రైతులకు, దుకాణదార్లకు, చేతిపనివారలకు కమ్యూనిస్టులు స్నేహితులు, చిన్న రైతుల, దుకాణదారుల, చిల్లర వ్యాపారస్థుల సహకారం కార్మిక వర్గానికి లేనిదే, పెద్ద పరిశ్రమలు సోషలైజ్ చేసే విధానంపై ఆధారపడిన ఆర్థిక నిర్మాణ సంఘటన, పొందజాలమని కమ్యూనిస్టులు భావించుతారు. ఆ సహకారం ఎలాంటి రూపం తీసుకోవాలో ఆ యా వ్యక్తులకే వదలిపెడతారు. ఎవరినీ నిర్బంధించాలని వారు కోరరు. ఎంగెల్సు ఇలా చెప్పాడు. "కొద్ది భూమిగల పేదరైతు సమిష్టి వ్యవసాయం వల్ల కలిగే లాభాన్ని గ్రహించాలి మొదట. ఈ నూత్న దృక్పథం కల్గేవరకూ, అతని భూమి మీద అతన్ని ప్రశాంతంగా బ్రతకడానికి అవకాశం ఈయాలి."

దేనిలో సాంఘికంగా అందరూ సమాన మర్యాద గల్గి వుంటారో, దేనిలో వర్గకలహంవలన చీల్చి చెండాడబడటం వుండదో, అలాంటి సంఘానికై కమ్యూనిస్టులు పోరాడుతున్నారు. టెక్నికల్ పద్ధతులు క్రొత్తవి కనిపెట్టకముందు మానవుని శ్రమ చాలాకొద్ది. ఉత్పత్తి సాధనాలూ అభివృద్ధి కాలేదు. అందుచేత పని విభజన, వర్గవిభజన తప్పనిసరి యైనవి. టెక్నికల్ అభివృద్ధి, ఉత్పత్తియొక్క నవీనపద్ధతుల అభివృద్ధి, వర్గ విభేదాలను తీవ్రతమం జేసినాయి. దానితోపాటు, వర్గాలను రద్దుచేయడానికి రహదారిని నిర్మించాయి. నవీన ఉత్పత్తియొక్క అవకాశం, [illegible] నవశ్రమలో పెరిగిన ఉత్పత్తి జేసే శక్తి, వర్గరహిత సంఘాన్ని స్థాపిం[illegible] సంభవమనే గాక అవశ్యకమని కూడా ఋజువు చేశాయి. వర్గరహిత [illegible]ఘంలో ఆర్థిక క్షోభలు, సామ్రాజ్యవాద యుద్ధాలు అంతరించిపోతాయి. చిట్ట చివరకు మానవులు సౌభాగ్యాన్ని తెలిసికోగలరు.

కమ్యూనిస్టులమైన మేము సాంఘిక తారతమ్యాలను పోగొట్ట కోరతాం. మనశ్శరీర శాస్త్రాల ననుసరించి మానవుని స్వభావంలో అనేక విభేదాలు ఉంటాయని మాకు తెలుసు. కమ్యూనిస్టులు పోగొట్టదలచింది సాంఘిక విభేదాలు. కేపిటలిస్టు సంఘంలో వ్యక్తు లభివృద్ధి కావడానికి సమాన అవకాశా లుండవు. దోపిడి చేయబడే వర్గాలలోనే ఎక్కువమంది వ్యక్తులుంటారు. కొద్దిమంది పరాన్న భుక్తులచేత, వీరు అణచబడి, పీడింపబడి, దౌర్భాగ్య స్థితికి వస్తారు. వర్గాల్ని రద్దు చేయడం వలన వ్యక్తిగతంగా మానవుడు సంపూర్ణ వికాసం పొందేటందుకు అవకాశం ఏర్పడుతుంది. భవిష్యత్‌లో మానవుడు "మెకానికల్"గానూ, ఎదుగు బొదుగులు లేకుండానూ ఉండడు. బలవంతుడూ, స్వేచ్ఛా వ్యక్తీ అవుతాడు. తన నేర్పరితనాన్నీ, శక్తినీ సంపూర్ణంగా వృద్ధిచేసుకోగల వ్యక్తి అవుతాడు. మార్క్సు 'క్రిటిక్ ఆఫ్ ది గోథా ప్రోగ్రాం'లో ఇలా చెప్పాడు. "బాగా అభివృద్ధి చెందిన కమ్యూనిజంలో, 'ఎవడు ఎంత చేయగలడో అంతచేయడానికీ, ఎవనికి ఎంత అవసరమో అంత పొందడానికీ' హక్కును అడగవచ్చు." ఈ అంతిమ కమ్యూనిస్టు దశకు వచ్చే ముందు మన మింకోదశ దాటాలి. ఆ దశలో మానవుడు 'తాను చేసిన పని ననుసరించి' ఫలితం పొందుతాడు. మానవుణ్ణి మానవుడు దోపిడీ చేయడం, దొంగతనం, హింస మొదలయిన వాటిపైన ఆధారపడ్డ ప్రస్తుత సంఘంకంటె ఈ దశ చాలా అభివృద్ధికరమైనది. అతని పని ననుసరించి ఫలిత మిచ్చే సంఘం నిజంగా వర్గరహిత సంఘం అనవచ్చు. ఎందుకంటే, దోపిడీ చేసేవారు, చేయబడేవారూ లేరు గనుక—కేపిటలిస్టుల అధికారం నశించింది గనుక. పీడితులయొక్క—ముఖ్యంగా "సంకెళ్ళు తప్ప మరేమీ పోగొట్టుకొనజాలని" శ్రామికుల యొక్క ఆశయమే వర్గ రహిత సంఘం. శ్రామికులు (ప్రొలిటేరియేట్) కేపిటలిజం వలన బాధపడే వారందరి సాయంతో, ఈ వర్గ రహిత సంఘాన్ని స్థాపించుతారు. దానికిని, నేటి మన సంఘానికిని మధ్య ప్రజలే తమంత తాము అధికారం చేయగల ప్రభుత్వం గల్గిన ఒక పరిణామ దశ వస్తుంది.

క్లుప్తంగా చెప్పాలంటే కమ్యూనిజం యొక్క రాజకీయ ఆశయం, నాగరీకత, సంపదలపైన ఆధారపడిన స్వాతంత్ర్యం. దీన్ని సంపాదించాలంటే, మానవ సంఘ సంపూర్ణ వికాసానికి అడ్డుగా ఉన్న కేపిటలిస్టు ఉత్పత్తి విధానాన్ని తొలగించాలి.

బెజవాడ బండ్ల సంఘ సమస్య

షుమారు 18 మాసాలనుంచి బెజవాడలో 1000 మంది బండ్లవారు సంఘముగా ఏర్పడి కాంగ్రెస్ నాయకులగు శ్రీ చిట్టి, గణపతిరావుగార్ల ఆధిపత్యము క్రింద పనిచేయుచున్నారు. కాని దురదృష్టవశాత్తు, కొంతమంది వేరే సంఘముక్రింద కొన్నాళ్ళు పనిచేసిరి. మున్సిపల్ ఎన్నికల పూర్వమే ఈ సంఘము ఏర్పడుట వలన, కొంతమంది ఈ సంఘ నాయకులకు వ్యతిరేకముగా అపోహలు కల్పించిరి. మున్సిపల్ ఎన్నికల అనంతరము కూడ ఈ రెండు సంఘములవారికి ఏవిధముగా రాజీ కుదరలేదు.

ఈ సంఘమువారు సంవత్సరమునుంచి పనిచేయుచున్ననూ, పనివారల కోర్కెలు ప్రజానీకము మధ్య ప్రచారము చేయలేదు. ఈకారణమువల్ల కూడ, యీ సంఘములో చేరనివారి మధ్య కల్గిన అపోహలు పోలేదు. ఈ బండ్ల సంఘమువారు ప్రతి నెల చివర ఆదివారము సెలవు దినముగా పరిగణించాలని, యజమానులను కోరిరి. కాని వీరికి వ్యతిరేకులు తమకు అమావాశ్యయే సెలవు దినముగా నుండాలని వాదించుచున్నారు. పనివారల మధ్య ఈవిధమైన చీలికలు కల్గడమువలన, యజమానులకు అనుకూలమైన వాతావరణము కల్గినది. లేనియెడల యజమానులకు, పని కట్టివేయుటకు అమావాశ్య అయిననూ, ఆదివారమైననూ ఒకటే, కాని సంఘమువారి కోర్కెను పాటించితే సంఘము బలపడునని యజమానులకు భయము.

ఇదివరకు సమ్మె జరిగినప్పుడు షుమారు 50 మంది మీద 144 సెక్షను జారీచేశారు. ఈ జిల్లా గవర్నమెంటు అధికారుల యెదుట, సంఘ నాయకులు యజమానులందరు సమావేశమై అమావాస్యో, ఆదివారమో నిర్ణయించినయెడల అందుకు తాము అంగీకరించుతామని, ఈ సంఘ నాయకులు తెలియచేసిరి. కాని రాజీ విఫలమైనది. అందువలన తిరిగి ఈ సంఘమువారు అమావాశ్యనాడు బండ్లు కట్టకూడదని పికెటింగు చేయడము ప్రారంభించిరి. పికెటింగు కార్మికుల న్యాయ సమ్మతమైన హక్కుఅని అందరు అంగీకరించిన విషయమే. కాని, పోలీసు ఉద్యోగస్థులు, యీ సమ్మె హక్కును భంగ పరచుటకు షుమారు 60 మంది మీద దొమ్మీ కేసులు పెట్టిరి.

బండ్ల సంఘంవారు, కార్మికవర్గ శ్రేయోభిలాషులూ, ఈ కేసుల విషయము తగు శ్రద్ధ తీసుకోవాలి. జరిగిన విషయములను బట్టి, సర్వసాధారణముగా యజమాన్ల సంఘము యొక్క నిర్ణయములకు వ్యతిరేకముగనే తీర్పులు యిచ్చుచుందురని పనివారలు గ్రహించాలి.

పనివారల మధ్య భేదాభిప్రాయములు ఏర్పడినప్పుడు యజమానుల తీర్పుకు వదలుటకంటె యేవిధముగానైననూ, తమలో తాము సర్దుకొని, యజమానుల ధాటిని యేకోన్ముఖముతో యెదుర్కోవాలి. అమావాస్యో, ఆదివారమో సెలవు దిన మనునది, బండ్ల సంఘమువారు, సంఘము లేనివారిని కూడను ఆహ్వానించి, సభ జరిపి, చర్చించుకొని తమ నిర్ణయసును యజమానులకు తెలియజేసి, ఆ నిర్ణయమును అంగీకరించుటకు యజమానుల మీద ఒత్తిడితెచ్చి ఈ 60 మంది మీద కేసు ఉపసంహరించుకొనుటకు గవర్నమెంటు మీద ఒత్తిడి కల్గించుటకుఆందోళన జరపాలి. అవసరమయిన బండ్లవారందరు జనరల్ స్ట్రయికు చేయుటకు కూడ తయారు కావాలి. కాని యజమానుల తీర్పుమీద ఆధారపడటము పనివారలకు శ్రేయస్కరము కాదు. కేసులు ఉపసంహరించుకొననియెడల, డిఫెన్సు కమిటీ ఏర్పాటుచేసి కేసు నడపాలి. పనివారల పక్షమునకు ప్రజాసామాన్యంయొక్క సానుభూతి నంతటిని చేకూర్చాలి.

బండ్లవారితో కలసియే ముఠా పనివారు కూడ పని బండ్ల సంఘమువారి కోర్కెలు నెరవేరేటందుకు అవసరమైనయెడల ముఠావారిచేతకూడా సమ్మె చేయించాలి.

వర్గ పోరాట సూత్రముల ననుసరించి యీ సంఘ నాయకులు పనిచేసినయెడల, పట్టణ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులగు శ్రీ చిట్టి, మున్సిపల్ కౌన్సిల్ ఉపాధ్యక్షులగు గణపతిరావుగార్లు ప్రజాసామాన్యపు సానుభూతిని కార్మికులవైపు మరల్చి, పనివారల కోర్కెలు నెరవేర్చుట కష్టసాధ్యము కాదు.

కాటలోనియా సంతటిని ఫ్రాంకో సేనలు ఆక్రమించాయి. ఫ్రాంసు సరిహద్దువరకు వశపర్చుకున్నారు. ఒకరిద్దరు స్పెయిను ప్రభుత్వ సేనానాయకులు ఇంకను పోరాటము సాగిస్తున్నారు. ఇది కేవలము, విద్రోహులకు ప్రభుత్వపు ఆయుధాలు దొరకనివ్వకుండా ఫ్రాంసుకు చేరవేయుటకును, విద్రోహుల వాతబడకుండా ఫ్రాంసుకు వెళ్ళుతూఉన్న స్పెయిను ఆర్తులు సురక్షితంగా ఫ్రాంసును చేరువరకును విద్రోహుల సేనను ఆపడానికి సాగుతూఉంది. ఇంటర్నేషనల్ బ్రిగేడ్ సేనలను ఫ్రాంసులోకి రానిచ్చారు.

స్పెయిను ప్రభుత్వములో చీలికలు ఏర్పడ్డాయి. ఫ్రాంసు సరిహద్దుననున్న కాటలోనియా అంతయు శత్రువుల వశమయిన పిదప ఆయుధ సహాయము లేనప్పుడు, తిరిగి మాడ్రిడ్ వాలెన్షియా ప్రాంతాన పోరాటము సాగించడము సాధ్యముకాదని, స్పెయిను ప్రభుత్వ అధ్యక్షుడు అజానా అభిప్రాయం. అందుచే యుద్ధం మానేసి శాంతిని ఏర్పరుస్తాము. మాడ్రిడు, వేలెన్షియాలను తిరుగుబాటుదారులకు అప్పజెప్పుతాము అని అంటున్నాడు. ప్రధాని నెగ్రిన్ తదితర మంత్రులు అంగీకరించడములేదు. కాటలోనియా పడిపోడానికి కారణము, మనకు ఆయుధాలు లేకపోవడమే. అవి ఈమధ్య వచ్చినందున తప్పక మాడ్రిడ్ ప్రాంతాన పోరాటము సాగించాలని వారు పట్టుపట్టారు. అజానా పరివారము ఫ్రాంకో క్రింద ఉన్న స్పెయినుకు మరలారు.

కాని నెగ్రిన్, డెల్ వాయో (విదేశాంగ మంత్రి) తదితర మంత్రులు మాడ్రిడ్‌కు వెళ్ళారు. దానిని ప్రభుత్వ కేంద్రముగా చేసుకొని పోరాటమునకు తయారయ్యారు. మాడ్రిడ్‌ను గత 25 మాసాలుగ శత్రువుల నుండి రక్షిస్తూ ఉన్న జనరల్ మియాజాను సర్వసేనాధిపతిగ ప్రకటించారు. ఫ్రాంకో సేనాని స్పెయినులో ఎట్టిప్రభుత్వముండాలో నిర్ణయించడానికి ప్లెబిసైట్ (ప్రజాభిప్రాయాన్ని) తీసుకోడానికి నిరాకరించినప్పుడు పూర్తిగా స్పెయిన్ ప్రభుత్వము ఎట్టి షరతులు పెట్టక లొంగిపోవాలని పట్టు పట్టినప్పుడు, స్పెయిను ప్రభుత్వము పోరాటముసాగించడానికి నిశ్చయించింది. బ్రిటిషు ఫ్రెంచి రాయబారులతో డెల్‌వాయో సంప్రదించినప్పుడు, ఈవిషయాన్ని స్పష్టము చేశాడు.

బ్రిటను-ఫ్రాంసుల వైఖరి.

కాని బ్రిటిషు, ఫ్రెంచి ప్రభుత్వాలు అనవసర "రక్తపాతాన్ని" ఆపుచేయాలని ప్రయత్నిస్తున్నాయని వార్తలు వస్తూ ఉన్నాయి. ఫ్రెంచి ప్రభుత్వము బెరార్డు అనునతని బర్గోస్ ప్రభుత్వము (ఫ్రాంకో విద్రోహప్రభుత్వము) వద్దకు తన రాయబారిగ పంపింది. అతడు వచ్చి ఫ్రాంకో, స్పెయినులో యుద్ధము ముగిసినపిమ్మట ఇటలీ సేనలు స్పెయినును వదలి పోయేటట్లు చేస్తానని వాగ్దానమిచ్చినట్లు ఫ్రెంచిప్రభుత్వానికి తెలియజేసాడు. దలడీర్ ఫ్రాంకో ప్రభుత్వాన్ని గుర్తించడానికి ఆలోచిస్తున్నాడు. బ్లూమ్, (ఫ్రెంచి సోషలిస్టునాయకుడి)తో మాట్లాడాడు. స్పెయిను నుండి ఇటలీపోయేవరకు గుర్తించవద్దన్నాడు. ఫాసిస్టు పక్షపాతి ఫ్లాండిన్, ఇప్పుడే గుర్తించాలని సలహాయిచ్చాడు.

బ్రిటిషు ప్రభుత్వముకూడ ఫ్రాంకో ప్రభుత్వాన్ని గుర్తించాలని ఆలోచిస్తూంది. బ్రిటను ఫ్రాంసులు ఫ్రాంకోను గుర్తించడానికి ఇంత అదుర్దాపడడానికి కారణము లేక పోలేదు. స్పెయిను ప్రభుత్వ మింక యుద్ధములో గెలువ లేదు. గెల్చినా ఫ్రాంకోను వెంటనే గుర్తించినట్లయితే, అతనిని ఇటలీ జర్మనుల పలుకుబడినుండి తమ పలుకుబడిలోకి తీసుకోవచ్చుననే ఆశ. ఈ విధంగా తమ మధ్యధరా ప్రయాణ మార్గాలను రక్షించుకో డానికి యెత్తులువేశాయి. ఇవి నిష్ఫలమయ్యాయి. హిట్లరుతో తన సంబంధాలు మునుపటివలె ఉంచుకుంటానని తెలియజేస్తూ ఫ్రాంకో ఒక రాయబారిని హిట్లరు వద్దకు పంపాడు.

ఇటలీ-ఫ్రాంసుల వివాదం

బ్రిటను ఫ్రాంసుల యెత్తుల చూచి జర్మనీ ఇటలీలు పండి పడ్డాయి. ఉత్తరాఫ్రికాను, ఫ్రాంసుకు మధ్యనున్న బాలరిక దీవులలో (స్పెయినువి) మెజార్కాను ఈవరకే ఇటలీ ఆక్రమించి ఉంది. మైనార్కాను ఫ్రాంసు ఆక్రమించాలని అమధ్య అనుకుంది. కాని ఇటలీ బెదిరింపుతో భయపడి ఆగి ఉండినది. కాటలోనియా పడిపోగానే, బ్రిటను అదీవిని ఇట్టి యుద్ధము లేకనే ఫ్రాంకోకు అప్పగించ డానికి యుద్ధనావలపై ఫ్రాంకో రాయబారిని తీసుకొని సంప్రదించడానికి అచ్చటికి వెళ్ళింది. కాని ఈ లోపలనే ఇటలీ విమానాలు, మైనార్కాను బాంబులతో ముంచెత్తి వేశాయి. పిమ్మట వశపర్చుకున్నాయి. దీనినిబట్టే ఇటలీ సేనలు యుద్ధము ముగిసిన వెంట నే స్పెయినును వదలవని స్పష్టమవుతూ ఉంది.

ఇటాలియను పత్రికలు, "లండను, ఇటలీ దండెత్తుతుందని ఫ్రాంకోను బెదరించి, తన ఆర్థిక రాజకీయౌన్నత్యాన్ని అంగీకరించేటట్లు చేయులని చూస్తూ ఉంది. ఇది అసంభవము. ఈవిషయమై ఒకవేళ యుద్ధమువస్తే, ఫ్రాంసు బ్రిటనులతో ఢీ కోడానికి జర్మను, జపానులతో కలసి తయారుకావాలి. మన యుద్ధప్రయత్నాలు ఈ సత్యాన్ని గుర్తించే చేయబడుచున్నాయి" అని వ్రాశాయి.

"రిలేజియాన్ ఇంటర్నేషనల్" అనే ఇటాలియనుపత్రిక : ట్యూనిస్, సూయజు, జిబోటిని, "ఇటలీ, తనకు చారిత్రకంగా వచ్చిన హక్కును బట్టి అడుగుతూఉంది. కార్సికా ఇటలీకొనిదే. కార్సికా ఇటలీ సంరక్షణకు చాలాముఖ్యము, కాబట్టి ఇటలీకి ఇచ్చివేయక తప్పదు. నైస్‌కూడ ఇటలీలోదే. ఈ సమస్యలను ఫ్రాంసు పరిష్కరించకపోతే ఫ్రాంసు మా జన్మశత్రువులలో ఒకటి అవుతుంది. అప్పుడు దానిని ఆయుధాలతోనైనా నాశనము గావిస్తాము." అని వ్రాసింది.

ఇటలీ లిబియాకు (ట్యూనిస్ ప్రక్కఉన్న ఇటలీ అధీన రాజ్యమునకు) 30 వేలమంది సైన్యాన్ని పంపింది. సోమాలిలాండు, బ్రిటిషు సోమాలిలాండు సమీపమున 80 వేల సైన్యాన్ని చేకూర్చి ఉంది.

ముస్సోలినీ యుద్ధకమిటీకి అధ్యక్షత వహించి "త్వరలో ఇతరదేశాలలో దేనియందునూలేని సమగ్రమైన పట్టాలను, యుద్ధంలో పాల్గొన్నప్పుడు, లేక తటస్థముగా ఉన్నప్పుడు చేయవలసిన పనులను గూర్చి చేస్తాము"ని ప్రకటించాడు.

ఛాంబర్లేను ఓదార్పులు

ఈబెదిరింపులతో మునిగిఉన్న ఫ్రాంసును ఓదార్చడానికి కాబోలు ఛాంబర్లేను పార్లమెంటులో ఒక ప్రకటనచేశాడు. "ఫ్రాంసుయొక్క ప్రధాన లాభాలకు, ప్రాణప్రదమగు పరిస్థితులకు అపాయము కలిగేటట్లు ఉంటే, దానికి సహాయము చేయడానికి ఈదేశము వెంటనే తయారవుతుంది. బ్రిటిషు సేనలన్నీ ఫ్రాంసును రక్షించడానికి తయారుగ ఉంటాయి."

ఫ్రెంచి పత్రికలు ఈ ప్రకటనచూచి చాల సంతోషించాయి. ఫ్రెంచి సోషలిస్టు పత్రిక కూడ ఛాంబర్లేను ఈ ప్రకటనచేసి ప్రపంచ శాంతికి దోహదమిచ్చాడని ప్రకటించింది. ఇవన్నీ కేవల భ్రమలు. జర్మను అధికారులు ఈ ప్రకటనకు ఏమీ విలువ నివ్వడములేదు, యుద్ధమువస్తే, జర్మనీ ఏవిధంగా ఇటలీకి సాయము చేస్తానని వాగ్దానమిచ్చిందో అదే విధంగా బ్రిటనుకూడ ఫ్రాంసుకు సాయము చేస్తానని వాగ్దానమిచ్చినట్లు ఫ్రెంచి పత్రికలు పేర్కొనడాన్ని ఇటలీ పత్రికలు లక్ష్యము చేయలేదు. "ఈలాంటి సాయము, ఈలాంటి మిలిటరీ ఒడంబడిక, బ్రిటను ఫ్రాంసుల మధ్య ఈవరకే ఉందని మాకుతెలుసు. కాని బ్రిటను ఫ్రాంసుయొక్క మూర్ఖపు పట్టుదలను బలపరుస్తుందని మేమనుకోము. జర్మనీకి, ఇటలీకి వ్యతిరేకంగా ఫ్రాంసు విధానాన్ని బ్రిటను బలపర్చడానికే నిశ్చయించుకున్నట్లు ఈ ప్రకటనయొక్క అర్థమయితే, మొన్న మొన్నటివరకు ఛాంబర్లేను అవలంబిస్తున్న శాంతి విధానాన్ని మానుకొని,అంతర్జాతీయ పోరాటానికి ఛాంబర్లేను దారీ తీస్తున్నాడన్న మాట." అని గెయిడా వ్రాస్తున్నాడు.

ఛాంబర్లేను ఈ ప్రకటనయొక్క నిజమైన ఉద్దేశమేమిటి?

మ్యూనిక్ ఒడంబడికతో మధ్యయూరపు, ఆగ్నేయ యూరపులో జర్మనీబలము, ప్రాబల్యము పొంది యుక్రెయినుపై అంతే సోవియటు రష్యాపై దండెత్తుతుంది. ఆయుద్ధములో అదిమునిగి బలహీనమై పోతుంది మన ఔన్నత్యాన్ని ప్రాబల్యాన్ని కాపాడుకోవచ్చునని బ్రిటిషు, ఫ్రెంచి ధనికవర్గాలు ఆలోచించాయి. కాని ఆఆలోచనలన్నీ భగ్నమయ్యేటట్లున్నాయి.

యుద్ధ సన్నాహాలు

యుక్రెయినుపై దాడివెడలడానికి, రుమేనియాను హంగరీకిగాని, పోలండుకుగాని ఇవ్వక ప్రత్యేక రాష్ట్రముగానే హిట్లరు వుంచాడు. పోలెండులోని యుక్రెయినులను సైన్యముగా తయారుచేసి యుక్రెయిను జాతీయసంస్థనుకూడ నెలకొల్పాడు. జర్మనీనుండి జెకొస్లొవేకియాగుండా, రుమేనియా సరిహద్దువరకు మిలటరీ రస్తాకూడ వేస్తున్నాడు. పోలండును, హంగరీని, జకొస్లొవేకియాను తన ఇష్టమువచ్చినట్లు నడపడానికి ఒప్పుకొనేటట్లు చేశాడు. రుమేనియాను కూడ దారికి తీసుకొని వస్తున్నాడు. బల్గేరియాను సంతృప్తిపరచి బాల్కను రాజ్యాలతోపాటు తనకు లొంగి ఉండడానికి ప్రయత్నిస్తున్నాడు. యుగోస్లొవియాతో వర్తకపు సంప్రదింపులు బెర్లినులో ఆరంభించాడు.

యుక్రైన్‌పై దాడిని హిట్ల[illegible] ప్రస్తుతం మానివేశాడు!

ఫ్రాంసు బ్రిటన్ లు [illegible]లీని ఎదిరించునా?

యుద్ధం ఎలా[illegible]యినా తప్పదు.

దేశము మరియొక దేశముపై దండెత్తినప్పు[illegible] దానికి వ్యతిరేకంగా జాతిసమితి నిర్ణయించిన[illegible] తన దేశముగుండా సైన్యాన్ని పోనివ్వ[illegible] హాలండు ప్రకటించింది. జర్మనీతో మైత్రి[illegible] ఉండాలంది. అంటే జర్మనీ, రష్యా పైని[illegible] దెత్తినా, బెల్జియమువలెనే తాను ఇతర [illegible] సైన్యాలను జర్మనీపైకి రానివ్వనని వాగ్దానమి[illegible]నది. అయినా రష్యాపై యుద్ధముచేయడా[illegible] ముందు ఉపక్రమించక ఫ్రాంసును బ్రిటన[illegible] కాలనీల నిమ్మని జర్మనీ ఇటలీలు అల్లరి అ[illegible]భించడానికి కారణ మేమిటి?

1. ఇటలీలో నిరుద్యోగు లధికమయ్యార[illegible] అందుచే వారి అసంతృప్తిని కొంతవరకు [illegible]ర్చడానికి వారికిచ్చే భృతులను ఈమధ్య [illegible] చేయాలసివచ్చింది. ఈఅసంతృప్తి విప్లవ[illegible] పరిణమించకుండా ఉండాలంటే ఇటలీకి [illegible] కాలనీలు ఇప్పించి, ముస్సోలినీ ప్రతిష్ఠ[illegible]డాలి. దానికోసం ఫ్రాంసుపై ఒత్తిడి [illegible] చేయకతప్పదు.

2. జర్మనీలోనూ ఆర్థికస్థితి చాలాదా[illegible] ఉంది. అందుచేతనే షాక్ట్‌ను, అతని [illegible]యులను తొలగించి, డాక్టర్ ఫంకు[illegible]

నేటి ప్ర[illegible]పంచం

[illegible] బ్యాంకు డైరెక్టరుగా చేశారని చూచాము[illegible] అతడు జీతాలు తగ్గించక, వెలలు ఎక్కువ[illegible]గాకుండ, మారకపురేటుకు మార్పుచేయక పన్నులు ఎక్కువచేయక, ఆర్థిక నిర్మాణాన్ని సాగించాలి. దీనికోసం దీర్ఘవాయిదాలమీద అప్పులు తీయడానికి పూనుకున్నాడు. కాని ఇది[illegible] చాలదు. ముఖ్యముగా విదేశ నాణెములు విదేశ[illegible] మారకము గావలసివచ్చింది. విదేశమా[illegible] లేనిదే కావలసిన ముడిసరకులను కొ[illegible] వీలులేకుండా పోతుంది.

షాక్ట్, జర్మనీలోని యూదులను, [illegible] లకు పోనిస్తే అప్పుఇస్తారా అని [illegible] పెట్టాడు. ఆ అప్పును యూదుల ఆస్తిని [illegible] వరకు తమతో తీసికొని పోనిచ్చి [illegible] మన్నాడు. కాని లాభము లేకపోయింది దానిక[illegible] తన పదవికూడ పోగొట్టుకున్నాడని పాఠకు[illegible] లందరికి తెలిసిందే, యూదులకు జర్మనీలో ఇక స్థానములేదు. వారికి తగిన ఏర్పాటులు త్వరగా చేయండని జర్మను మంత్రి రోసన్‌బెర్గ్ బెదిరిస్తూ ఉన్నాడు.

జర్మనీకి కాలనీలువస్తే సంవత్సరానికి 20 కోట్ల మార్కులు వెంటనే మిగులుతుందనీ రానురాను 60 కోట్ల మార్కులు మిగలవచ్చునని అంచనాలు వేయబడ్డాయి. అందుచేతనే కావలసిన ముడిసరకులను వెంటనే పొంద[illegible]డానికి, కాలనీలపై కన్నువేయక తప్పింది కాదు.

3. రష్యాపై యుద్ధము చేయడానికి జర్మనీ వెనుకాడింది. కారణము లేకపోలేదు. రుథేనియా గుండా రుమేనియా సరిహద్దు వరకు వేస్తున్న మిలిటరీ రస్తా ఇంకా పూర్తికాలేదు. అంతేగాక రష్యా సైనికబలము కూడ విపరీతముగా ఉంది. 9000 యుద్ధవిమానాలు, 6,000 టాంకులు, ఒకకోటి 10 లక్షల సైన్యముఉంది. నాజీ పత్రికలే వ్రాశాయి. ఒకవేళ విమానాలు జర్మనీకి ఎక్కువ ఉన్నాయని రష్యాతో యుద్ధము ఆరంభిస్తే, రష్యా చాల విశాలదేశము కొబట్టి ఆట్టే ప్రయోజనముండదు. ఫ్రాంసు [illegible] తమ విమానలోటును పూర్తి చేసు[illegible]క పూర్వమే వారివద్దనుండి తనకు కావల[illegible] కాలనీలను లాక్కోవడము మంచిదను[illegible]డు.

[illegible] యుక్రెయినుపై నేడు దాడి వెడలితే, [illegible]క్రమముగా తాను చెప్పినట్లు చేయడానికి [illegible]గాఉన్న పోలండు, రుమేనియా, హం[illegible] అనవసరముగా వ్యతిరేకులుగా చేసు[illegible] కూడ అంత మంచిదికాదు.

[illegible] కాటలోనియా పతనముతో ఫ్రాంసును మూడువైపుల చుట్టివేయవచ్చు. మైనార్కాను ఆక్రమించి, ఇటలీ కోటలు కట్టడమువలన, స్పెయిను పతనము వలన మెడిటెరేనియను సముద్రములో జర్మను ఇటలీలకు, యుద్ధము సాగించడానికి, బ్రిటను ఫ్రాంసుల నావికామార్గాలను అరికట్టడానికి మరింత అనుకూలముగు పరిస్థితులు ఏర్పడ్డాయి. అందుచే ఇప్పుడే [illegible]లను కోరడము లాభకరము.

[illegible] అంతేగాక, బ్రిటిషు ఫ్రెంచి కాలనీల[illegible]లన సరిగాలేదని అతివాదులు ఆక్షేపిస్తు[illegible], వానిని ఇవ్వడానికి బ్రిటిషు, ఫ్రాంసులు [illegible]కరిస్తే, బ్రిటను, ఫ్రాంసుల సామ్రాజ్యాన్ని [illegible]పాడడానికి కార్మికులు అంత ఉత్సాహముగా [illegible]ముందుకురారని ఆశ.

6. అంతేగాక తన పూర్వపు కాలనీలే కావాలని గాని, వానితో సమానమైన కాలనీ లివ్వండినా సరేనని జర్మను పత్రికలు ఆమధ్య ఆందోళన చేయనున్నాయని వదంతులున్నాయి. అందుచే బ్రిటను జర్మనీకి కాలనీల నిప్పిస్తుందని గట్టినమ్మకము.

[illegible] బ్రిటను ఫ్రాంసులు, మ్యూనిక్ కాలములో వలెనే లొంగి జర్మనీకి కోరిన కాలనీల నన్నింటిని ఇచ్చి నాలుగు రాజ్యాల ఒడంబడికను ఏర్పరచు కుంటాయని జర్మనీఆశ. ఇదేరకంగా జరిగితే ముందుముందు రష్యాపై దండెత్తడానికి వీలుంటుందని జర్మనీ ఎత్తు.

ఛాంబర్లేను తమ కాలనీలను ఇవ్వడానికి ముందుగనే రష్యాపై జర్మనీ దండెత్తునట్లు చేయాలని ప్రయత్నిస్తున్నాడు. అందుచే హిట్లరును బెదరించడానికి ఫ్రాంసు, బ్రిటను, అమెరికాలు కలిసి పనిచేస్తాయిసుమా అని ప్రకటనగావించాడు. కాని నిజంగా జర్మనుతో కయ్యానికి దిగడు. కామన్సు సభలో బ్రిటిషు ప్రభుత్వము తరఫున ఒక ప్రశ్నకు జవాబు చెపుతూ, జర్మను కార్యక్రమము బ్రిటనుకు నష్టకరము కాదన్నాడు. దీనినిబట్టి ఛాంబర్లేను యొక్క ఉద్దేశ్యము బయటపడుతుంది.

కాని బ్రిటనులోను ఫ్రాంసులోను ప్రజాభిప్రాయం తిరుగుబాటుకు తయారయ్యే స్థితిలోనైనా, లేక జర్మనీ ఇటలీ కోర్కెల వల్ల తమ సామ్రాజ్యహక్కులకు భంగము కలుగుతుందనే భయముతోనైనా బ్రిటను ఫ్రాంసులు జర్మనీ ఇటలీలతో యుద్ధము చేయవచ్చు.

బ్రిటిషు ఫ్రెంచి ప్రభుత్వాల, ఫాసిస్టుల సంతృప్తి పరచే విధానము గెలుస్తుందా? లేక బ్రిటిషు ఫ్రెంచి ప్రజాభిప్రాయము, ప్రజా శక్తులు గెలుస్తాయా? దీనిపై ప్రపంచ నాగరికత, రాబోవు ప్రపంచ యుద్ధపు తీవ్రత, ఫలితము ఆధారపడి ఉంది.

ప్రజా స్వాతంత్ర్య పోరాటాలు

ఇంగ్లండులో నిరుద్యోగులసంఖ్య 20 లక్షలకు మించినది. గతమూడేండ్లలో ఏప్పుడూ ఇంతమందిలేరు. వీరు ప్రతిరోజూ లండను నగరములో తమకు పనినైనా గల్పించాలి, లేదా తిండియైనా పెట్టాలని ప్రదర్శనాలు చేస్తూనే ఉన్నారు.

బ్రిటను : ఐర్లండు

ఐర్లండులో ఐరిషు రిపబ్లికను ఆర్మీ ఐర్లండులోని ఉత్తరభాగము (అల్‌స్టరు) కూడమిగతా ఐర్లండుతో కలిపివేయాలని, ఆలా నాలుగురోజులలో చేయకపోతే బ్రిటన్ పని పట్టుతామని నోటీసులు హాలిఫాక్సుకు పంపింది. పిదప లండనులో అనేక స్థలాలలో బాంబులు ప్రయోగించసాగింది. విమానాశ్రయాలను, వివిధ ప్రజోపయోగకరములగు యంత్రాలను, ముఖ్య పరిశ్రమలను, వర్తక సంస్థలను, బ్యాంకులను, నౌకాశయాలను, బట్టల మిల్లులు, ధాన్యపుగాదులను, మోటారు టైరులస్టోరులను, రైలురోడ్డులను, కడకు ఇంగ్లీషు పత్రికా కార్యాలయాలను, బకింగుహాము రాజభవనాన్ని, స్కాట్లండు యార్డు అనే బ్రిటిషు సి. ఐ. డి. శాఖ భవనాలను బాంబులతో నాశనము గావించడానికి ప్లానులు తయారుచేసారు. వీని నన్నింటిని బ్రిటిషు పోలీసులు పట్టుకున్నారు.

డివెలరా, ఈ ఐరిషు రిపబ్లికను ఆర్మీని అణచివేయడానికి ప్రత్యేక నిర్బంధ బిల్లులను రెంటిని తెచ్చాడు. వీరిని విచారించడానికి మిలిటరీ ట్రిబ్యునల్సును ఏర్పాటు చేయుచున్నాడు. జ్యూరీవిధానాన్ని వీరికేసులలో రద్దుచేయడానికి కూడ ఈ బిల్లులు అధికారమిస్తాయి. ఈ బిల్లులకు ఐరిషు కార్మికపార్టీ వ్యతిరేకిస్తూ ఉంది.

డివెలరా ఐరిషు రిపబ్లికను పార్టీయొక్క బాంబువాదాన్ని అణచడానికి ప్రయత్నించినా బ్రిటనుకుమాత్రము హెచ్చరికచేశాడు, ఐర్లండును రెండుగా విభజించడము చాల అపాయకరమన్నాడు. ఈ విభజనకు కారణము బ్రిటనే కాబట్టి, ఇప్పుడు ఈ విభజనను కూడ బ్రిటను త్వరలో రద్దుచేయడానికి పూనుకోకపోతే ప్రమాదకరమన్నాడు.

బ్రిటను : పాలస్టయిను

పాలెస్టయిను అరబ్బులలో చీలిక కల్పించాలని బ్రిటను ఎంతో ప్రయత్నించి నైషిషిబీ పార్టీనికూడ లండను కాన్ఫరెన్సులో పాల్గొనడానికి పిలిచింది, ముఫ్తీపార్టీవారికోర్కెలు తీవ్రంగా లేకుండ చేయడానికి అరబ్బు రాజులనుకూడ కాన్ఫరెన్సుకు పిలిచింది. నైషిషిబీ లండనుకు వచ్చి, తమపార్టీ పాలస్టయినులో సగంమంది అరబ్బులకు ప్రతినిధిని ఆనీ, అచ్చటి సంపదలలో నూటికి 75 వంతులు గలవారి తరఫున తాముగూడ మాట్లాడగలమని ప్రకటించాడు. కాని ఇతనిపార్టీవారిని లండను కాన్ఫరెన్సులో పాల్గొనడానికి ఆహ్వానించినందులకు అసమ్మతి తెలియజేయడానికిముఫ్తీతరఫునపాలస్టయినులో మూడురోజులు సమ్మెచేయబడ్డాయి అనేకరోడ్లు బాంబులతో భగ్నము చేయబడ్డది. గూడ్సు బండ్లు రైలు పట్టాలనుండి తొలగించబడ్డాయి, అనేకస్థలాలలో అరబ్బులు, బ్రిటిషు సైనికుల మీద, యూదులమీద తుపాకులు ప్రేల్చారు. కడకు పాలస్టయిను గవర్నరు విసిగి, ఇంకా ఇదేవిధంగాసాగితే అరబ్బుల బస్సులకు లైసెన్సులివ్వననీ, వారి ప్రయాణ పర్మిట్లుల నన్నింటిని లాగుకుంటానని కూడ బెదిరించాడు.

ఈలోపల నైషిషిబీపార్టీకూడ లండనులో ముఫ్తీపార్టీవారితో కలసి ఏకగ్రీవంగా తమ కోర్కెలను బ్రిటిషు ప్రభుత్వానికి తెలియజేయడానికి ఒప్పుకొన్నారు. అరబ్బులు తమ ప్రధాన కోర్కెలేమిటో తెలియ జేశారు : అవి

1. పాలస్టయినుకు సంపూర్ణ స్వాతంత్ర్యం,
2. ప్రస్తుతమున్న మాండేటును రద్దుపరచి, అరబ్బు స్వాతంత్ర్యాన్ని గుర్తిస్తూ ఒక ఒడంబడికను చేసుకోవడము.
3. బాల్ఫరు ప్రకటనను, పాలస్టయినును యూదుల జన్మదేశముగా చేస్తున్నామన్న ప్రకటనను రద్దుచేయడము.
4. వెంటనే యూదులను పాలస్టయినులోకి రాకుండా చేయాలి. వారికి పొలాలను అమ్మకుండా నిషేధించాలి.

యూదులుకూడ తమ కోర్కెలు తెలియజేశారు. తాము పాలెస్టయినుతో అనాదిగ ఉన్న సంబంధాన్ని తెలియజేసి అరబ్బులకు స్వాతంత్ర్యాధికారము పాలెస్టయినులో ఇవ్వకూడదన్నారు. మాండేటు ఉండాలన్నారు. యూదులు పాలెస్టయినుకు నివాస మేర్పరచుకోడానికి ఎట్టి ప్రతిబంధకము ఉండకూడదు. వారు పొలాలను కొనుక్కోడానికి ఎట్టి అడ్డంకులు పెట్టకూడదు. తమకు పాలెస్టయిను మీద రాజ్యాధికారము అవసరములేదు. కాని మైనారిటీగా అరబ్బుల పాలనక్రింద ఉండమన్నారు. యూదుల నాయకుడు డాక్టరు వీజ్‌మన్.

మన దేశములోకూడ బ్రిటిషు ప్రభుత్వాన్ని ఎదుర్కోడానికి సుభాషు అధ్యక్షతన జరుగుతూ ఉన్న ప్రయత్నాలందరూ ఎరిగినవే.

జపాను : చైనా

జపాను చైనాలో గొరిల్లా యుద్ధాలుచేసే వారిని అణచడానికి విశ్వప్రయత్నాలు చేస్తూ ఉంది. గ్రామాలు గ్రామాలు కాల్చివేస్తూఉంది. జపాను సైన్యము వెళ్ళినచోటల్లా నిర్మానుష్యం గావించివేస్తుంది. క్వియాంగ్ అనే పట్టణముపై బాంబులు వేసింది. 500 మంది చనిపోయారు, చైనా ప్రభుత్వానికి ప్రస్తుతము ముఖ్యపట్టణమైన చుంకింగుపై కూడ విమానదాడులు చాల తఱుచుగా జపాను ఆరంభిస్తుందని ప్రజలను చుంకింగును వదిలి పోవలసినదిగా చైనా ప్రభుత్వము ఆజ్ఞ ఇచ్చింది.

జంగు-కే-షేకు మాత్రము, జపానుల క్రౌర్యము ఎక్కువయ్యేకొంది కమ్యూనిస్టులు కోరినట్లు ప్రజాసామాన్యానికి కంతకూ ఇంకను ఆయుధాలిచ్చి పోరాటానికి పంపడములేదు. కమ్యూనిస్టులను కుమింగొటాంగ్ పార్టీలోకి తీసుకోమన్నాడు. చైనా యుద్ధవ్యవహారాలు, రాజకీయ వ్యవహారాలు నడుపడానికి పన్నెండుమందితో ఒక సుప్రీము కమిటీని ఏర్పరచాడు. దానిలో కమ్యూనిస్టుల నెవరినీ తీసుకోలేదు. బ్రిటను అమెరికాలు ఇచ్చిన అప్పుతో, వాని బలము చూచుకొని కమ్యూనిస్టులను జంగు-కే-షేక్ తిరిగి నిర్లక్ష్యిస్తున్నాడు.

జపాను, అమెరికా, ఫ్రాంసు బ్రిటనులు తన విధానాన్ని ఖండిస్తూ పంపిన నోటులకు జవాబు చెప్పింది. వారి కోర్కెల నిరాకరించింది. వారుకోరిన అంతర్జాతీయ కాన్ఫరెన్సును కూడ అంగీకరించలేదు. సైగా ఫ్రెంచి ఇండో చైనాకు సమీపములోఉన్న హైనాన్ అను దీవినికూడ ఆక్రమించుకుంది. ఈదీవిని త్వరలో నౌకా శ్రయముగా చేస్తుందనీ, అప్పుడు సింగపూరు-హాంకాంగు మార్గానికి (బ్రిటిషు నౌకా మార్గము), ఫిలిప్పైను దీవులకు, ఫ్రెంచి ఇండో చైనాకు కూడ ముప్పు గల్గుతుందనీ, పసిఫికు మహాసముద్రములో జపాను తన ఔన్నత్యాన్ని నెలకొల్పుతుందని జంగుకేషేకు బ్రిటను ఫ్రాంసు అమెరికాలకు హెచ్చరిక పంపాడు.

జపానులోని సోషల్‌మాస్ పార్టీ (ఒక విధముగా కార్మికుల పార్టీ అని చెప్పవచ్చు) కూడ మిగిలిన పార్టీలతో కలసి జపానులో ఫాసిస్టు ప్రభుత్వస్థాపనకు పూనుకుంది. జపాను పార్లమెంటు రష్యాకు జపానుకు మధ్య చాల విషమస్థితి యేర్పడిందని సోవియటు యూనియనులోని జపాను హక్కులను, ముఖ్యముగా చేపలు పట్టుకొనే హక్కులను సంరక్షించాలని తీర్మానము చేసింది. మంచూకో సరిహద్దున మరియొక పర్యాయము, సోవియటు సేనలకు జపాను సేనలకు ఒకచిన్న ఘర్షణ మరల జరిగింది.

కాకినాడ స్టీవ్‌డోర్ కూలీల సమ్మె.

కంపెనీ యజమానుల కుయుక్తులు

కామ్రేడ్ ఆర్. సత్యనారాయణగారిట్లు వ్రాయుచున్నారు.

"సమ్మె 12 రోజుల నుంచి రోజురోజు బల పడుచున్నది. పట్టణములోని, ప్రక్క పల్లెలలోని కూలీలందరు విశేష సానుభూతి చూపుచున్నారు. ఇతర పోర్టులలోని కార్మికులు, కార్మిక సంఘములు సర్వవిధముల సహాయం చేయుచున్నారు. అందు విశాఖపట్టణం హార్బరు యూనియన్ యొక్క సహాయము ప్రశంసనీయము. ఇతర ప్రజాహిత సంఘములు, విద్యార్థులు కార్మికశ్రేయోభిలాషులు 'సమ్మె సహాయ నిధి'కి విరివిగా విరాళము లొసగుచున్నారు.

ఇక యజమానుల ఎత్తులు చూద్దాం. ప్రథమములో 'రిప్లే' కంపెనీ 'దుబాష్'వచ్చి సమ్మె షరతులన్ని అంగీకరించి, అటుల వ్రాతమూలముగా యిచ్చెదనని చెప్పి, కాకీకనివెళ్ళి మరల కనుపించలేదు. 'రిప్లే' 'కోరమాండల్' 'బాబు' కంపెనీల దుబాషీలందరు కూలీల దగ్గరకువచ్చి మనమంతా ఒక కులమువాళ్లము. మీకు బాగుండేనే మాకుడబ్బు వస్తుంది. మేము తప్పకుండా మీకు సహాయము చేస్తామని మాయమాటలు చెప్పి, కంపెనీ యజమానుల దగ్గర డబ్బు తీసుకొని కూలీలను త్రాగించి ఆ నిషాసమయములో కాపుపైవేసి తీసుకువచ్చి పనికి పంప ప్రయత్నించుచున్నారు కాని ఆకూలీలు, నిషాలోను, తరువాత కూడ సమ్మె చేయుచున్న కూలీల మొరలాలకించి వారితో చేరిపోవుచున్నారు. ఈ దుబాషులు కులతత్వము, బంధుత్వములను గురించి ఎన్నిచెప్పినా కూలీలు అంతకంతకు పురుకొని వారి మాయల నెదుర్కొనుచున్నారు "సమ్మె చాలరోజులు సాగిన, కూలీలలో కొట్లాటలు బయలుదేరుతాయి. అప్పుడు వారే మనం చెప్పిన కూలికి వస్తారు" అని యీ దుబాష్‌లు కంపెనీలకు సలహాలిస్తుంటే, కూలీలు, యితర పనులు చేసుకుంటూ సమ్మె ఎన్నిమాసములైనా పట్టుదలతో సాగించదలచుకున్నారు.

పలుకుబడిగల కూలీలను త్రాగించి ఒక్కొక్కనికి వంద, రెండువందలు రూపాయిలు యిస్తామని, సంఘము అవసరములేదని, సమ్మె చెయ్యవద్దని ప్రచారము చేయవలసినదని కొందరిని "రాయ్ అండ్ చటర్జీ" కంపెనీ ప్రోత్సహించింది. వారంతా ఆ సంగతులు సంఘమునకు, కూలీలందరికి చెప్పిరి. అందు ఒకడు మాత్రము రహస్యముగా ఒకరిద్దరితో చెప్పగా వారు అందరికి చెప్పిరి. అంత సుమారు వెయ్యి మంది కూలీలు అతని దగ్గరకువెళ్ళి సంజాయిషీ యిమ్మని, పిమ్మట అతని వెంబడి యిద్దరు వారంటీర్లను కాపలా యుంచిరి.

కల్లుకొట్లకు, కూలీలకు ఎక్కువ సంబంధము యుంటుదని, ఎంత ఖర్చు అయినాసరే కొట్లమందిపైనా కూలీలను సప్లయి చెయ్యమన్నారు. తాగేటప్పుడు ఎవరో కొద్దిమంది వస్తామని కోటితో అన్నా క్రమములో ఒక్కరు పనికి పోలేదు.

పైనచెప్పిన కంపెనీల దుభాష్‌లు, రాయ్ & చటర్జీ కంపెనీ బ్రాంచి మేనేజరు కూలీ శ్రేయోభిలాషులవలె. కూలీ సంఘము దగ్గరకువచ్చి, వీరి సంగతులు, యుద్దేశ్యములు తెలుసుకొనుటకు చక్క వినయముతో ప్రవర్తిస్తున్నారు. ఇట్టి ఎత్తులకు చిక్కక సంఘమువారు తమ యొక్క షరతులను, తు. చ. తప్పకుండా అంగీకరించిన నాడే సమ్మె ముగియునని సమాధానము చెప్పుచున్నారు.

సంఘముయొక్క షరతులకు సమాధాన మిచ్చుటకై యజమానులంతా ఛాంబర్ అవ్ కామర్సులో సమావేశమై ఆలోచించి తెలియజేసెదమని చెప్పి, సమాధాన మివ్వలేదు. సంగదా కంపెనీలన్ని కలసి సంఘమును గుర్తించకుండా తండేళ్ళ (మేస్త్రీలు) వచ్చి మాట్లాడవలెనని కూలీసంఘ కార్యదర్శికి ఉత్తరము వ్రాసెను.

తండేళ్ళ అట్లు వెళ్ళుట కంగీరించ లేదు. తండేళ్ళ యావన్మంది సభ్యులుగానున్న సంఘాధ్యక్షులే తమ ప్రతినిధి యనియు, ఏదైన మాట్లాడ వలసిన అవసరముంటే అధ్యక్షులతోనే మాట్లాడ వలెననియు తెలియజేసిరి. యజమానులంతా గూడి ఆవేళనే సంఘముగా ఏర్పడి, ఏ ఉత్తర ప్రత్యుత్తరములుగాని మాట్లాడుటగాని తమ సంఘాధ్యక్షులతో మాత్రమే జరుపమని వ్రాస్తూ, 2000 వేలమంది కూలీలు 77 గురు తండేళ్ళకలని ఎన్నో రోజులక్రితం సంఘముగా ఏర్పడి, ప్రజాస్వామిక సూత్రముల ననుసరించి ఎన్నుకొనిన అధ్యక్షుని వదలి 77 గురు తండేళ్ళను రాయబారములకు రమ్మనుటలోని రహస్యమేమిదో; చివరకు గత్యంతరములేక కూలీ సంఘాధ్యక్షులు కామ్రేడ్ సి. వి. కృష్ణారావుగారికి యజమానులు ఆహ్వానము పంపగా వారువెళ్ళిరి. కంపెనీ యజమానులు, ప్రతినిధులు, మధ్యవర్తులులాగ గవర్నమెంటు ఉద్యోగులు, కూర్చొని సమ్మెషరతులకు సమాధానముగా వాటివలన కంపెనీలకు నష్టము వచ్చునని కూలీ సంఘాధ్యక్షులే ఈ షరతులుగాకుండా వేరేమైనా మార్పులు సూచించమనిరి. అంత కామ్రేడ్ కృష్ణారావుగారు ఈ షరతులవల్ల నష్టములాదనియు, ఒకవేళ నష్టము వచ్చునని భయముంటే లాభనష్టములన్నియు కూలీ సంఘమే భరించి, కంపెనీ మేనేజరు 1కి నెల 1కి రు 100 లు జీతము లిచ్చెదిమని చెప్పెను. ఇది మన దేశములో ఎక్కట లేదు. బొంబాయి, కలకత్తా, మద్రాసు మొదలగు పెద్దపోర్టులలోనే అట్టి ఆచారములేదు. ఈ చిన్న పోర్టులో అది ఎటుల సాధ్యమనిరి. అంత కూలీ సంఘాధ్యక్షులు కో-ఆపరేటివ్, పద్ధతి మనదేశములో కూడ యితర సందర్భములలోయున్నది. అవే సూత్రముల ననుసరించి స్టీవిడోర్ కంపెనీల విషయములలో కూడ వర్తింపచేయవచ్చును అనిరి.

రాయ్ అండు చటర్జీ కంపెనీ మేనేజరు తాను జాతీయవాదినే ననియు, దేశములో చాలమంది మధ్యతరగతికి చెందిన నిరుద్యోగులురనియు రావుగారుకూడ మధ్యతరగతివారేయని కూలీసంఘాధ్యక్షునితో చెప్పగా కార్మికులలోగూడ కోట్ల కొలది నిరుద్యోగులున్నారు. దేశములో అందరిలోను నిరుద్యోగము పోవాలంటే తాను సూచించిన కో-ఆపరేటివ్' పద్ధతి ఒక్కటియే సరియైన మార్గమనియు, తాను కార్మిక ప్రతినిధినని కూలీ సంఘాధ్యక్షులు సమాధాన మిచ్చిరి.

కార్మిక సమస్యలు

ఎన్నో తంటాలుపడి రు 700 లు ఖర్చుపెట్టి విశాఖపట్నం, కశిన్‌కోట నుంచి 80 మందిని ఓడంటే ఏమిటో ఎరుగని కూలీలను బస్సుల మీద తీసుకువస్తే, వారు సమయానికిరాలేదు. అందువలన ఆ రాయ్ అండ్ చటర్జీ కంపెనీ సమ్మె షరతులు పూర్తిగా అంగీకరించి, వ్రాతమూలముగా యిచ్చి, కలెక్టరు ఎదుటకూత ఒప్పుకొని, యీ 80 మంది రావడంతోటే వారిని వద్దుఅని చెప్పెను. అంత జిల్లాకలెక్టరు అట్లు పనికిరాదని వార్నింగ్‌యివ్వగా ఆ విశాఖపట్నం కూలీలకు తిండికి బేడడబ్బులైనా ఇవ్వక కంపెనీ తిరిగి పంపివేసెను.

సమ్మె తీవ్రముగా సాగుచున్న రోజులలో కూడా కూలీలను సప్లయి చేయగలిగితినని చెప్పుకొని ఇతర కంపెనీల ఏజెన్సీలు కూడా తానే అపహరిద్దామనెడి యుద్దేశ్యముతో"లరీవ్" కంపెనీ భీమునిపట్నం నుంచి 125 గురు కూలీలను మాయచేసి తీసుకువచ్చి, ఖయిదీలవలె తమ కొట్లలో బంధించి, పోలీసుల కాపలా పెట్టింది, వీరు కాలకృత్యాలకు వెళ్లుటకు కూడా పోలీసులు కాపలాయే. వీరిని ఓడమీదకు పంపించాలంటే ఒక రిజర్వులారీ, 50 మంది ఎర్ర టోపీ పోలీసులు, జిల్లా కలెక్టరు, మామూలు ఉద్యోగులు లెక్కలేనంత మంది కాపలా. అదే విధముగ ఆరు ఓడలు చేయించుకొని చివరకు ఒక చిన్న అంగవస్త్రము, మూడు రూపాయిల పావులాయిచ్చి, ఓడమీద డెక్‌పై మడవొక్క పంపించారు. న్యాయానికి వారికి ఏ 25 రుులో రావాలసింది.

తెలుగుబాష వచ్చిన వాళ్ళయితే సమ్మెచేసే కూలీలు పెట్టేగోలకు మనస్సు కరగి పనిచేయుటలేదని "కోరమాండల్" కంపెనీ 65 గురు ఓఢ్ర కూలీలను ఓడమీద తీసుకువచ్చింది. కాని వారికి కూడా సమ్మె సంగతులు తెలిసినతోడనే వెనుకకు వెళ్ళిపోయిరి. ఇదివరలో కలకత్తాలో సమ్మె జరిగినపుడు యిచ్చటి నుంచి కూలీలను తీసుకువెళ్ళిరి. కావున యిప్పుడు కలకత్తాలో కూలీలకు పురియెక్కించి, మీసమ్మె చెడగొట్టిన వాళ్ళసమ్మె మీరు ఎందుకు చెడగొట్ట కూడదు? అని బోధించి కలకత్తానుంచి కూలీలను తీసుకు వచ్చుటకు ప్రయత్నించుచున్నారు. కాని అట్టి ఆటలేవియు సాగకుండా కార్మిక సంఘములు సోషలిస్టు పార్టీలు మిక్కిలి పట్టుదలతో పని చేయుచున్నవి.

ఈపనికి సంబంధించిన పడవల పనివారు కూడా సమ్మె చేయుదురనే భయముతో వారిలో సంఘముగా ఏర్పడినవారిని కొందరిని పనినుండి తప్పించి బెదరించుచున్నారు. కాని వారు ఆబెదరింపులకు లొంగక కొద్ది రోజులలో సమ్మెచేయ సంసిద్ధులై యున్నారు.

గ్రామాలనుంచి కూలీలను మాయచేసి మోటారు బస్సులమీద తీసుకువద్దామంటే, బస్సులవారు ఎన్ని రూపాయిలు యిచ్చినా రామనిచెప్పిరి. ఇక కార్మిక రక్షకభటులు సుమారు 200 మంది కాలినడకను పల్లెపల్లెకు వెళ్ళి ప్రచారము చేయుచున్నారు.

6 వ తేదీని జరిగిన స్టీవ్‌డోర్ కంపెనీల సంఘముయొక్క తీర్మానము 10 వ తేదీ సాయంకాలము కూలీ సంఘమునకు అందజేశారు. కార్మికుల కోర్కెలను నిరాకరించారు కార్మికుల పట్టుదల ఎక్కువైంది. తూర్పుతీరములోని ఇతర రేవులనుండి కార్మికులను తీసుకువచ్చి సమ్మె పాడుచేయాలని యజమానులు చూస్తున్నారు. అందుచే ఆయా ప్రాంతాలలోని కార్మికులు యజమానుల కుట్రలకు మోసపడకుండ మెలకువతో నుండవలయును. తూర్పు గోదావరి జిల్లా కలెక్టరుగారికి కార్మిక సంఘము తమ కనీసకోర్కెలను తెలియ చేశారు.

ఢిల్లీ

12 సంవత్సరములకు తక్కువ వయస్సున్నవారిని యీ దిగువ పరిశ్రమలలో పనిచేయించరాదు; అను ఒక బిల్లును కేంద్రశాసనసభలో ప్రభుత్వ సభ్యులు ప్రతిపాదించారు. బీడీ, తివాసీనేత, సిమెంటు పరిశ్రమ, సిమెంటు బాగింగ్, బట్టల అద్దకం, బట్టల నేత, అగ్గిపెట్టెలు, మందుగుండు సామానులు, బాణసంచా, తోళ్ళమరమ్మత్తు, ఉన్ని శుభ్రపరచుట, అభ్రకం కత్తిరించుట, చీల్చుట, షెల్లాక్ పరిశ్రమలకు యీ నియమములు వర్తించునట్లు యీబిల్లులో ఏర్పాటుచేయబడింది.

కార్మికసమస్యలను విచారించుటకు ఏర్పాటు చేయబడ్డ రాయల్ కమీషన్ చేసిన సూచనలను అమలు జరుపుటకు యీబిల్లు తేబడుచున్నదట.

కాని శాసనసభలలో గావించబడిన శాసనములు స్టాట్యూట్ బుక్కులో పేరుకుమాత్రమే ఉంటున్నాయి గాని అవి ఆచరణలోకి వచ్చుట లేదు. ఫ్యాక్టరీ ఆక్టునే యజమానులు చాలా ప్రాంతాలలో అమలు జరుపుట లేదు. ప్రభుత్వమైనా వాటిని అమలు జరిపించుటకు తగు శ్రద్ధ తీసుకొనుటలేదు. అందుచే యిట్టి శాసనములను చేయుటేగాక వాటిని అమలు జరిపించుటకు కూడ తగు సూత్రాలను ప్రభుత్వము అవలంభించాలి.

నెల్లూరు

ప్రెస్ వర్కర్సు యూనియన్

యూనియన్‌యొక్క సామాన్య సభ్యులు ది 29—1—1939 సాయంత్రం 4 గంటలకు కామ్రేడ్ జి. రామయ్యా గారి అధ్యక్షతను సమావేశమై యీక్రింది వారిని కార్యనిర్వాహకులుగా యెన్నుకొనిరి.

అధ్యక్షుడు:-అశీ హరికేశవులు
ఉపాధ్యక్షుడు:-ఆర్. బాలాజిసింగు
ప్రధాన కార్యదర్శి:-రావి ఆదిశేషయ్య
సహాయ కార్యదర్శి:-జి. రామయ్య

కార్యనిర్వాహక వర్గమునకు మరి 7 గురిని ఎన్నుకొనిరి. యీ యూనియన్‌ను రాష్ట్రప్రెస్ వర్కర్సు యూనియనుకు అనుబంధముగా నుంచుటకు తీర్మానించిరి. మరికొన్ని తీర్మానములు చేసిన తదుపరి సభ ముగింపబడినది.

భారతదేశంలో నాజీ ప్రచారం.

బ్రిటీషు సామ్రాజ్యవాదులు ఛాంబర్లేను నాయకత్వం క్రింద నాజీ హిట్లరు సామ్రాజ్య కాంక్షను సంతృప్తి పరచడానికి ఆస్ట్రియా జకోస్లోవేకియా ఆక్రమణకు తలలూపినా హిట్లరు సంతృప్తిపడుటలేదు. బ్రిటీషు సామ్రాజ్యాంతర్గత దేశాలన్నిటిలోనూ నాజీ ప్రచారం విరివిగా సాగుతోంది. దక్షిణాఫ్రికాలో, తూర్పు ఆఫ్రికాలో టాంగనీకాయాలో అచట నివసించు జర్మనుల ద్వారా జర్మనీ ప్రచారక మంత్రి గోబెల్సు పలుకుబడి ప్రోత్సాహం క్రింద నాజీ ప్రచారం సాగింపబడుతోంది. ఈజిప్టు, అరేబియా, పాలస్టయిన్ దేశాలలో అరబ్బులు ఆర్యన్ సంతతివారే ననియు, బ్రిటీషు సామ్రాజ్యంలో అరబ్బు లనుభవించుచున్న బాధలను వర్ణించుతూ ప్రచారం చేస్తున్నారు.

భారతదేశంలోకూడ నాజీ ప్రచారం జరపడానికి తీవ్రప్రయత్నాలు చేస్తున్నారు. ఇచట నాజీ పార్టీ నాయకుడు వర్తకకంపెనీలో పనిచేస్తున్న డాక్టర్ ఉర్క్‌న్, ఎం. డి. ఇతడు స్టట్‌గర్డ్‌లో 1937 లో జరిగిన నాజీ పార్టీ కాంగ్రెసులో ప్రాచ్యదేశాల నాజీ పార్టీలకు ప్రాతినిధ్యం వహించాడు. బొంబాయిలో ఒక నాజీ ఇన్‌ఫర్మేషన్ బ్యూరో ఏర్పాటు చేయబడింది. ఇచటి నుండి ఉచితంగా వ్యాసాలు, ఫోటోలు పంచిపెట్టబడతాయి. ఆలిఘర్ ముస్లిమ్ విశ్వవిద్యాలయంలో నాజీలు ఒక జర్మన్ సంఘాన్ని స్థాపించారు. వీరు ప్రకటించు పత్రికలో "నాజీజానికి" ఇస్లామ్‌కువున్న సాదృశ్యాలను ప్రచారము చేస్తున్నారు. మ్యూనిక్‌లోని జర్మన్ సాహిత్య షరిషత్తులో భాగమైన 'ఇండియా కమిటీ', జర్మన్ విశ్వవిద్యాలయాల్లో చదువుకొంటున్న భారత విద్యార్థులలో, ఉచిత విద్యార్థివేతనాలు (స్కాలర్‌షిప్‌లు) స్వస్తికా (నాజీ జెండా) యొక్క ఆర్యన్ సాంప్రదాయాన్ని గురించి చక్కని వ్యాసాలు వ్రాసిన వారికి యిస్తామని ప్రకటించింది. ఇండియాలో ఉపన్యాసాలు, చర్చలు సాగించడానికి జర్మనీ అసోసియేషన్ ఏర్పరచాలనీ, నాజీ సాహిత్యం ప్రచారక పత్రాలు, ఫోటోలు ప్రదర్శించడానికి ఒక శాశ్వత జర్మన్ మ్యూజియం ఏర్పాటు చేయాలనీ ప్రయత్నించుతున్నారు. వియన్నాలో ఇండియా హౌస్ నిర్మించడానికి ఏర్పాటులు పూర్తిఅయ్యాయి. ఒక జర్మన్‌పత్రిక భారతీయ ప్రముఖులు యీ ప్రయత్నాలకు తమ సహకారాన్ని తెలిపారని ప్రకటించింది.

పత్రికా సంపాదకులకు నాజీ ప్రచారానికి సంబంధించిన అచ్చుపైపు వ్యాసాలు వస్తూవుంటాయి. సాధారణంగా యివి చిత్తుకాగితాల బుట్టలోకి పోతూంటాయి. అపుడపుడు "కాంటినెంటల్ ప్రెస్ డయిస్ట్" నుండి యూరప్, "మధ్య యూరప్, జర్మన్‌ను గురించి వ్యాసాలు పంపుతాము కావాలా?" అని జాబులువస్తాయి. కావాలంటే ప్రతివారం వ్యాసాలు, ఫోటోలు పంపుతామంటారు. అవి ప్రకటించితే జర్మన్ అడ్వర్టైజ్‌మెంట్లు ఆశజూపుతారు. సాధారణంగా ఆర్థిక చిక్కుల్లోవుండే పత్రికల సంపాదకులు యీ యెత్తులో పడతారని వారి ఆశ.

భారతదేశంలో నివసించు జర్మనులు ముఠాలుగా యేర్పడుతున్నారు. వారికి "డెర్ డుయిట్స్‌కే ఇన్ యిండియన్" (Der Deutsche in Indian) అను పత్రికవుంది. అది 24 రాంపార్ట్‌రో, బొంబాయినుండి హెచ్. పి. ఫ్రాహన్ గారిచే ప్రకటించబడుతూంది. గత డిసెంబరు సంచిక కలకత్తా నాజి గ్రూప్ చర్యలను తెలుపుతోంది. క్రిందటి సంవత్సరం కలకత్తాలో జరపిన జర్మన్ చిత్రప్రదర్శనం చాలా జయ ప్రదమైనదని తెలుపుతోంది. ఈ వార్తలన్నీ పైకి నిరపాయకరంగానే కాన్పించుతాయి. కాని ఇండియాలోవున్న జర్మనులందరు నాజీపార్టీకి విశ్వాసాన్ని తెలుపుతూ, గ్రూపులుగా యేర్పడి ఒకనాయకుని క్రింద తయారగుటకు గల ఉద్దేశాన్ని మనం గ్రహించవచ్చును.

లండనులోని 'ఈవెనింగు స్టాండర్డు' పత్రిక ఇండియాలో 250 పత్రికలలో బెర్లిన్ లేఖలను పేరుతో నాజీప్రచారం గావించబడుతూందని వ్రాసింది. హిట్లరువ్రాసిన 'మైన్ కాంఫ్' (My struggle) భారతదేశీయభాషలు 18 లోకి అనువదించటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఆ పుస్తకం అరణాల నామకః ఖరీదుకు విక్రయించ బడనున్నదనీ తెలుపుతూంది.

కొందరు అమాయకులు నాజీప్రచారం బ్రిటనుకు వ్యతిరేకంగా కాన్పించుటచే ఆకర్షింపబడవచ్చును. బ్రిటీషు సామ్రాజ్యవాదంపై ద్వేషం అందుకు తోడ్పడవచ్చును. కాని నాజీలను, సామ్రాజ్యవాదాన్ని ఎదిరించి పోరాడి స్వాతంత్ర్యం సంపాదించుట మనవిధి; దుంగను దింపి మొద్దు నెత్తినిడికొనుట అగు నాజీ ప్రచారానికి లొంగుటకాదు. కాన, సామ్రాజ్యవాద వ్యతిరేకులంతా జాగ్రత వహించాలి; నాజీప్రచారానికి ఏమీ తోడ్పడకూడదు.

జిల్లా సోషలిస్టు పార్టీ మహాసభలు.

పశ్చిమ గోదావరి జిల్లా సభ.

ఈ నెల 4, 5 తేదీల యందు జిల్లా కాంగ్రెసు సోషలిస్టుపార్టీ ప్రతినిధుల మహాసభ తణుకులో శ్రీ యర్రమిల్లి రామనాథంగారి భవనములో కామ్రేడ్ అల్లూరి సత్యనారాయణ గారి అధ్యక్షతన జరుపబడెను. సభకు జిల్లా అన్ని ప్రాంతముల నుండి 50 మంది ప్రతినిధులు వచ్చిరి. ప్రతినిధులు కాని పార్టీసభ్యులను కొందరిని సభకు రానిచ్చిరి. రాష్ట్ర సోషలిస్టు పార్టీ కార్యనిర్వాహక సభ్యులును, రాష్ట్ర రైతు సంఘ కార్యదర్శియు అగు కామ్రేడ్ ... వాసు దేవరావుగారు మహాసభకు వచ్చి ... హాలనిచ్చి తోడ్పడిరి.

4 వ తేదీ ఉదయం గ 10-0 లకు కార్యనిర్వాహకవర్గము సమావేశమై మహాసభలో ప్రవేశపెట్టు తీర్మానములను గురించియు, కార్యదర్శియొక్క గత సంవత్సర రిపోర్టు, ముందు కార్యక్రమాన్ని గురించి చర్చించిరి.

మధ్యాహ్నం 2 గం॥లకు ప్రతినిధుల సభ సమావేశమైనది. మొదటలో అధ్యక్షులు అంతర్జాతీయ పరిస్థితులు సంవత్సరము నుండీ ఏవిధంగా మారుచున్నదియు, స్పెయిన్‌లో ప్రజా ప్రభుత్వాన్ని నాశనం గావించేందుకు ఫాసిస్టు రాజ్యాలతో బ్రిటను ఏకమై ఏవిధంగా ఎదుర్కొంటున్నదీ, చీనాపై జపాను వారి దండయాత్ర, హిందూదేశ పరిస్థితులు, సంస్థానాలలో బాధ్యతాయుత ప్రభుత్వం కొరకు సంస్థాన ప్రజల పోరాటం, బ్రిటిషు సామ్రాజ్యవాదులచే దేశంపై రుద్దబడుచున్న ఫెడరేషను వల్ల మనకు కలిగే నష్టాలు, దాని నెదుర్కొనుటలో అతివాదుల, మితవాదుల దృక్పథాలు, దానిని ఎదుర్కొనుటకై ఎట్టి సంకోచము లేకుండా పోరాటాన్ని సాగించవలసిన పరిస్థితులలో త్రిపురి కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక, ఆఎన్నిక ఫలితంగా దేశంలో కలుగుతూన్న మార్పులను గురించి మాట్లాడిరి. పిమ్మట తీర్మానములను గురించి చాల తీవ్రంగా, విపులంగా చర్చలు రాత్రి 10 గంటల వరకు జరుపబడెను.

5 వ తేదీ ఉదయం గం॥ 8-30 లకు ఒక ఊరేగింపు వందమంది బాలుర ఊరేగింపు ... నడుస్తూ వుండే అపూర్వ సైన్యమా అనిపించింది. ఊరేగింపు ముఖ్య వీధుల వెంబడి తాలూకా ఆఫీసుకు ఎదురుగా బజారులో బహిరంగసభ జరుపబడెను. సభకు కామ్రేడ్ అల్లూరి సత్యనారాయణగారు అధ్యక్షతవహించిరి. అధ్యక్షుడు, కామ్రేడ్ బసిశెట్టి అప్పారావు కొవ్వలి గోపాలరావుగార్లు సోషలిస్టుపార్టీ సిద్ధాంతాలను గురించీ, ప్రపంచపరిస్థితులను గురించి విపులంగా మాట్లాడిరి. సభాప్రారంభంలో కామ్రేడ్ మైలవరపు రామారావు "లాఠీ" "మహోప్రసంగం" పాటలతో సభికులను మైమరపించినారు.

తిరిగి గం॥ 10-0 లకు మహాసభ ప్రారంభమై మిగిలిన తీర్మానములు గావించబడెను. సభ 5 వ తేదీసాయంత్రం గం॥ 4-0 లకు పూర్తియయ్యెను.

సభలో గావించబడిన తీర్మానములు.

1. మంత్రి రాజుపిటీషన్. ఏమవరం తాలూకా కాంగ్రెస్ వర్కరు అల్లూరి సుబ్బరాజుగార్ల అకాలమరణానికి తమ గాఢ సంతాపాన్ని వెలిబుచ్చుచూ, వార్ల కుటుంబాలకు సానుభూతిని తెలుపుతూ యీ సభవారుతీర్మానించుచున్నారు

2. ఫెడరేషన్:—భారతదేశమందలి అధిక సంఖ్యాకులచే నిరసించబడినప్పటికినీ, భారతీయుల స్వయం నిర్ణయమునకు వ్యతిరేకముగా నూతన ఇండియా చట్టములోని ముఖ్యభాగమైన ఫెడరేషను భాగమును సామ్రాజ్యవాదమును వచ్చే యుద్ధములో రక్షించుకొనుటకుగాను నిరంకుశముగా దేశీయులపై రుద్దుటకుగాను బ్రిటిషు ప్రభుత్వము చాల తొందరపడుచున్నట్లు యిటీవల వైస్రాయిగారి స్టేటుమెంట్లే చెప్పుచున్నవి. ఈ సందర్భములో ప్రజలందరు ఫెడరేషనును యే పరిస్థితులలోను స్థాపించకుండచేయుటకుగాను తీవ్రకృషి తమ తమ సంఘాలద్వారా కాంగ్రెసు నాయకత్వము క్రింద చేయవలెననియు యిందులకుగాను కాంగ్రెసు సోషలిస్టు, కాంగ్రెసుసంఘాలు ప్రజలను యిప్పటినుండే ఆలస్యంలేకుండా తయారుచేయవలయునని యీ సభవారు సోషలిస్టులు, కాంగ్రెసు సంఘాలను ముఖ్యంగా కృషిచేయవలసినదిగా కోరుచున్నారు.

నిర్మాణము.

3. జిల్లాపార్టీని పునర్నిర్మాణము చేయుటకుగాను ఈక్రింది ఏర్పాట్లను చేయవలెను.

(1) పార్టీ ఆర్గనైజరు నొకరిని నియమించవలెను.

(2) ఏ తాలూకాకు ఆ తాలూకా సంఘము సమావేశమై పార్టీ తరుపున చేయవలసిన వివిధ రంగములలోని పనిని విభజించుకొనవలెను. అనివార్య పరిస్థితులలోను, జిల్లాసంఘము మార్చినప్పుడును తప్ప ఆ విభజన ప్రకారం పనియెల్లప్పుడూ జరుగుచుండవలెను.

(3) అస్థలములోనే మరల మార్పుచేయబడువరకు పనిచేయుచుండవలెను.

(4) పార్టీకి సంబంధించిన విషయములను గూర్చి పార్టీకార్యదర్శిగారికి ప్రతి నెలరోజుల కొకపర్యాయము తప్పనిసరిగా నివేదికను పంపుచుండవలెను. ప్రజాసామాన్య సంఘాలపై పంపుచుండవలెను. ప్రజాసామాన్య సంఘాలలో బాధ్యత స్థానమందున్న పార్టీసభ్యులుమాత్రమే అట్టి సంఘములంగూర్చి నివేదికలు పార్టీకి పంపుచుండవలెను.

(5) తప్పనిసరిగా ప్రతి 15 రోజుల కొకపర్యాయము రాజకీయచర్చలు ప్రతిసెంటరులోను జరుపుచుండవలెను.

ఆర్థికము.

(6) పై నిర్మాణకార్యక్రమాన్ని పూర్తిగా అమలు జరపాలంటే ఆర్థికసహాయం కావాలి. అందుకు పార్టీ కామ్రేడ్సు, ముఖ్యంగా డెలిగేట్సుగా వచ్చిన కామ్రేడ్సు పూర్తిగా శ్రద్ధతీసుకోవాలి. ప్రతి పార్టీకామ్రేడ్ తానుచేయుపనికి అడ్డురాకుండా నెలకు రు 0-8-0 లు యిస్తూ వుండేటే మనం అనుకున్న నిర్మాణకార్యం జరగడానికి వీలుంటుంది గాన పార్టీ కామ్రేడ్సు ఏవిధంగానైనా సరే యీ మొత్తాన్ని ప్రతి నెలా చెల్లించితీరాలి.

(7) పార్టీ కార్యదర్శులుగా యుండువారు మరియే యితర సంఘాలలోను అధ్యక్ష కార్యదర్శులుగా యుండరాదు.

పార్టీపత్రిక

4. రాష్ట్రి కాంగ్రెసు సోషలిస్టుపార్టీ పత్రిక "నవశక్తి"ని యింతవరకు అనేక ఆర్థికచిక్కులకు లోనైకూడ యింతవరకు చాల జయప్రదంగా నడిపించిన రాష్ట్రిపార్టీని యీసభవారు అభినందించు చున్నారు.

(1) పార్టీ పత్రికపై కనీసం ప్రతి 15 రోజులకు ప్రతిసభ్యుడు విమర్శలు వ్రాస్తూ వుండాలి.

(2) జిల్లాకి ఏర్పరచబడిన కోటాను పూర్తి చేయుటకుగాను ప్రతి సభ్యుడు పూర్తి కృషి గావించాలి.

(3) ప్రతి గ్రామంలోను ప్రజా సామాన్యం నుండి ప్రతికకు చందాలు వసూలు చేయవలెను.

సుభాషు విజయానికి అభివందనములు.

5. అఖిలభారత కాంగ్రెసు మహాసభకు అతివాదియైన శ్రీ సుభాష్ చంద్రబోసును అధ్యక్షునిగా ఎన్నుకొని భారతకాంగ్రెసు ప్రతినిధులు ఫెడరేషన్‌పట్ల తమ నిశ్చితాభిప్రాయమును ఘంటాపథంగా చాటినందులకు యీ సభవారు ప్రతినిధుల నభినందించుచున్నారు.

భారత ప్రజాపరిషత్తును స్థాపించుటకు తగిన కార్యక్రమమును నిర్ణయింప త్రిపురీ కాంగ్రెసు ప్రతినిధులను గోరుచున్నాము. నూతన కార్యనిర్వాహక వర్గమును ఏర్పరచు కొనడములో కాంగ్రెసు ఐక్యతను, స్వాతంత్ర పోరాటమును మనమునందిడుకొని ఫెడరేషన్ వ్యతిరేకులగు అతివాదుల మెజారిటీ తప్పక వర్కింగు కమిటీలో నుండునట్లు చూడమని సలహా నిచ్చుచున్నాము. అట్టి యావత్తు కార్యక్రమములకు సుభాష్‌బాబూ యిచ్చే నాయకత్వమునకు సంపూర్ణ సహకార మిచ్చుటకు సోషలిష్టులను, ప్రజా సామాన్యమును, కాంగ్రెసు వాదులను తదితర సామ్రాజ్య వ్యతిరేకులందరినీ కోరుచున్నారు.

ఇంకనూ, కాశీపట్నం, గుంటుపల్లి, జమీందారీ రైతుల పోరాటాన్ని బలపరుస్తూ రైతులకు సంపూర్ణ సహాయం చేయుటకు ఒక వుపసంఘమును నియమించుచునూ; సంస్థాన ప్రజల పోరాటాన్ని బలపరుస్తూ వచ్చే త్రిపురీ కాంగ్రెసు మహాసభలో సంస్థాన ప్రజా పోరాటాని కాంగ్రెస్సే ప్రత్యక్ష పోరాటాన్ని నడుపవలసినదనియూ; ప్రకాశం కమిటీ రిపోర్టును రాష్ట్రి రైతుసంఘ సూచనలతో ఏప్రియల్ నెలలో చట్టం గావించమనియు, చట్టమయ్యే లోపల జమీరైతుల హక్కులు హరింపబడకుండా తగిన రక్షణ కలుగచేయమనియు; బొంబాయి ట్రేడ్ డిస్పూట్సుబిల్లు కార్మికోద్యమమునకు భంగమని యెంచి సమ్మెచేసిన కార్మికుల నభినందించుచూ, ఆచట్టాన్ని మార్చవేమని కాంగ్రెసు మంత్రుల చర్యలకు అసమ్మతి వెల్లడిస్తూను, యీ జిల్లాలో నిరంతర ప్రజాసేవకులగు అల్లూరి, గారపాటి గార్లపై రాష్ట్రి కాంగ్రెసువారు తీసుకొన్న డిసిప్లినరీ చర్యలను తొలగించిమని రాష్ట్రి కాంగ్రెసు సంఘాన్ని కోరుతూను; విశాఖపట్నలో యీమధ్య ఏర్పడిన సంచనలముతోబాటు యీజిల్లాలో కొడవలూరు, తణుకు, పాలకొల్లులలో వార్ల హక్కులపై సమ్మెల గావించినందుకు అభినందిస్తూ సంఘాలను ఏర్పరచుకోమనియు; బెజవాడలో ఆంధ్ర పార్లమెంటరీ కమిటీలో కొందరు సభగావించి సుభాస్‌చంద్రబోసు, శ్రీనివాసయ్యంగారలు ఆంధ్రదేశమువచ్చినప్పుడు బెజవాడవస్తే నల్లజెండాలు చూపెట్టాలని తీర్మానించుటను తీవ్రంగా గర్హిస్తూ, యిట్టి అభివృద్ధి నిరోధకులను జాగ్రత్తగా కనిపెట్టుచుండవలయునని ప్రజాసామాన్యాన్నికోరుతూ వారు మొదట శ్రీనివాసయ్యంగారికి స్వాగతమివ్వ తీర్మానించి, తిరిగి రద్దు చేసుకొనుటకు కాంగ్రెసు మెజారిటీనున్న పురపాలక సంఘము వారికి తగనిపని యనియూ; తీర్మానించబడెను.

పిమ్మట క్రొత్త కార్యనిర్వాహకులను, పార్టీ ఆర్గనైజరును ఎన్నుకొనబడిరి.

1. ఉద్దరాజు రామం (ఆర్గనైజరు)
2. గారపాటి సత్యనారాయణ (కార్యదర్శి)
3. గొట్టుముక్కల వెంకట్రామరాజు
4. అల్లూరి సత్యనారాయణ
5. పేటేటి వెంకటరత్నం
6. కలిదిండి సుబ్రహ్మణ్యం
7. భూపతిరాజు వెంకమ్మ
8. మల్లంపల్లి సుబ్బారావు
9. దాట్ల సూర్యనారాయణరాజు
10. బసిసెట్టి అప్పారావు
11. కృత్తివెంటి వెంకటేశ్వరరావు

రాష్ట్రపార్టీ మహాసభకు ఇరువైమంది ప్రతినిధులను ఎన్నుకొనబడిరి.

మహాసభకువచ్చిన ప్రతినిధులకు భోజన వగైరా సదుపాయాలుచేసి అన్నివిధాల తోడ్పడిన శ్రీ ఇందుకూరి సుబ్బరాజుగారికి అభివందనాలు తెలిపి సభ ముగింపబడెను.

ఇట్లు,

ఏలూరు, 2-2-39. } గా॥ సత్యనారాయణ, కార్యదర్శి

* * *

కృష్ణాజిల్లా కాంగ్రెసు సోషలిస్టు పార్టీ కాన్ఫరెన్సు.

కృష్ణాజిల్లా తృతీయ కాంగ్రెసు-సోషలిస్టు పార్టీ కాన్ఫరెన్సు ఫిబ్రవరి 25, 26 తేదీల యందు గుడివాడ తాలూకా జమీ గొల్వేపల్లిలో జరుగును. ఫిబ్రవరి 25 వ తేదీ మధ్యాహ్నం 11 గం॥లకు ప్రారంభించబడును. ప్రాథమిక కాంగ్రెసు సోషలిస్టు పార్టీ సభ్యులందరును కాన్ఫరెన్సునకు ప్రతినిధులే. ప్రతినిధి రుసుము రు 0-2-0 లు. ప్రాథమిక సభ్యులందరును తప్పకుండ కాన్ఫరెన్సునకు రాగోరుచున్నాను

కార్యనిర్వాహకవర్గ సభ

కృష్ణాజిల్లా కాంగ్రెసు సోషలిస్టుపార్టీ కార్యనిర్వాహకవర్గం ఫిబ్రవరి 25 వ తేదీ ఉదయం 8 గం.లకు జమీ గొల్వేపల్లిలో సమావేశమగును. గాన కార్యనిర్వాహకవర్గ సభ్యులందరును రాగోరుచున్నాను.

ఇట్లు,
వెల్లంకి విశ్వేశ్వరరావు,
ప్రధాన కార్యదర్శి
కృ. జి. కాం. సో. పార్టీ.

నెల్లూరు జిల్లా

నెల్లూరు జిల్లా కాంగ్రెసు సోషలిస్టు పార్టీ తృతీయ కాన్ఫరెన్సు కామ్రేడ్ పి. సుందరయ్యగారి అధ్యక్షతను 4, 5 తేదులలో పార్టీ కార్యాలయములో సమావేశమై యీక్రింది తీర్మానములు గావించినది.

1. కార్యదర్శి రిపోర్టు చర్చించి అంగీకరించడమైనది.

2. ఆల్‌యిండియా నేషనల్ కాంగ్రెసుఅధ్యక్షపోటీలో సుభాసుచంద్ర బోసుగారికి కలిగిన విజయము కేవలము అతివాదుల విజయము కాదు. ఫెడరేషనుకు వ్యతిరేకముగానున్న చాలమంది కాంగ్రెసు మితవాదులుకూడా సుభాసుకు వోటుచేయుట వల్లనే వారికి విజయము కల్గింది. డాక్టరు పట్టాభి వోటమి, తన వోటమి తన సిద్ధాంతాల వోటమి అందుచేతను అనుయాయులగు కాంగ్రెసు మితవాద నాయకులను కాంగ్రెసు నుండి బయటికి రావలయునని గాంధీజీ సూచించాడు. కాంగ్రెసులో చీలికలు యేర్పడు స్థితికి తీసుకొని వచ్చినది. పట్టాభి వోటమి గాంధీజీ సిద్ధాంతముల వోటమికాదు.

కాంగ్రెసు యెన్నికల ప్రణాళికను కాంగ్రెసు తీర్మానాలను ఆచరణలో పెట్టక ఫెడరేషనును అంగీకరించే యత్నాలు మితవాద నాయకులు చేయు విధానానికి వోటమి. ఈ పరిస్థితులలో కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గమునందుగాని కాంగ్రెసు నీతియందుగాని తీవ్రమార్పు జరుగదు. యీవరకుచేసిన తీర్మానాలే ఖచ్చితముగా ఆచరణలో పెట్టెదరు. అయినా కాంగ్రెసు మితవాద నాయకులు వర్కింగు కమిటీలో నుండకపోయినను సుభాషు చంద్రబోసు యేమాత్రము జంకక తన యిష్టము వచ్చిన వర్కింగు కమిటీని వేసుకొని కాంగ్రెసుతీర్మానాలు పూర్తిగా తన దృక్పథము ప్రకారము ఆచరణలో పెట్టి పని చేయవలసినదిగా కోరుచున్నాము.

3. ఆంధ్రరాష్ట్రి కాంగ్రెసు సోషలిస్టు పార్టీ రాబోవు వార్షిక సమావేశమునకు యీ క్రింది వారిని డెలిగేట్లగా ఎన్నుకొనడమైనది.

1. బి. శంకరయ్య
2. పి. నరసింహం
3. యస్. శంకరయ్య
4. ఆర్. ఆదిశేషయ్య

4. నెల్లూరు జిల్లా కాంగ్రెసు సోషలిస్టుపార్టీ కార్యనిర్వాహక వర్గమునకు యీక్రింది వారిని యెన్నుకొనడమైనది.

1. బి. శంకరయ్య, జనరల్ కార్యదర్శి
2. యం. హనుమంతరావు సహాయ కార్యదర్శి
3. యస్. శంకరయ్య
4. ఏ. రంగయ్య
5. ఆర్. ఆదిశేషయ్య
6. గంగా చినకొండయ్య
7. యం. బాలసుబ్రమణ్యం
8. బి. రామనాథం
9. ఎ. వి కిష్టయ్య

కార్యనిర్వాహక కమిటీ మెంబర్లు.

5. పార్టీలెక్కలు పరిచూచిన మీదట అంగీక రింపబడినవి.

6. సామ్రాజ్య వ్యతిరేక సంస్థయైన కాంగ్రెసు తరపున వెళ్లిన మదరాసురాష్ట్ర మంత్రులైన శ్రీ గౌరవనీయులు బెజవాడ గోపాలరెడ్డి, రామనాథన్, మునిస్వామిపిళ్ళెగార్లు ట్రొక్లవేషన్ పెరేడ్‌లో సామ్రాజ్యచిహ్నమైన యూనియన్ జాక్‌కు 1-1-39 తేది సాల్యూటు చేసినందులకు వారి చర్యలను తీవ్రముగా ఖండించుచూ ఆల్‌యిండియా కాంగ్రెసు కమిటీవారు తగిన చర్య తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది.

బి. శంకరయ్య,
కార్యదర్శి 6-2-39

* * *

రేపల్లెతాలూకా సోషలిస్టుపార్టీ సమావేశం.

ఫిబ్రవరి 5వ తేదీన రేపల్లెలో నూతనముగా తెరువబడిన ఆఫీసులో కామ్రేడ్ కె. సత్యనారాయణగారి అధ్యక్షతక్రింద సమావేశమై యీ క్రింద తీర్మానములు గావించిరి.

1. రాబోవు త్రిపురి కాంగ్రెసుకు అధ్యక్షులుగా ఎన్నుకోబడిన కామ్రేడ్ సుభాసుబోసు గారిని అభినందించుచు స్వతంత్ర్య పోరాటమును తీవ్రతరము చేయటకుగాను యీ క్రిందవిషయములను గుర్తించవలసినదిగా యీ సభవారు కోరుచున్నారు.

(1) యెట్టి మినహాయింపులులేక 1935 యిండియాఆక్టులో సూచింపబడిన ఫెడరేషన్‌ను పూర్తిగా బహిష్కరించి దాని స్థానే ప్రజాపరిషత్తుచే నిర్ణయింపబడిన రాజ్యాంగమును స్థాపించుటకు తీవ్రతరమగు ప్రజాపోరాటమును ప్రారంభించవలెను.

(2) అఖిలభారత పార్లమెంటరీ కమిటీ కార్యనిర్వాహకవర్గములో తీవ్రవాదుల సంఖ్యను హెచ్చించి, కాంగ్రెస్ యెన్నిక ప్రణాళిక సాధ్యమైనంతత్వరలో అమలుపరచునట్లుచేయవలెను.

(3) కార్మిక, కర్షకసంఘాలకు ప్రాతినిధ్యమిచ్చి, జాతీయ ఐక్య సంఘటనను బలపరచవలెను.

2. తీవ్రవాదులందరు జాతీయఐక్య సంఘటనకు పాటుపడుచున్నారు. ఈ సమయములో గాంధిగారి స్టేటుమెంటు జాతీయఐక్యతను భంగపరచునని యీ సభవారభిప్రాయపడుచు కాంగ్రెసులో యేవిధమైన ఐక్యతాభంగము కలిగినను దానికి బాధ్యులు తీవ్రవాదులు కారనిన్నీ, దానికి మూలము అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్ష యెన్నికసందర్భములో గాంధిగారి స్టేట్‌మెంటును వారి అనుచరబృంధముయొక్క చర్యలు అని యీ సభవారు హెచ్చరించుచున్నారు.

3. కార్మికవర్గమునకు ప్రతికూలంగా సమ్మె చేయుహక్కును ఇతరసామాన్య కార్మికహక్కులను నిర్మూలముచేయు బొంబాయిప్రభుత్వ కార్మిక బిల్లును రద్దుచేసి కార్మికులకుఅనుకూలమైనట్టి బిల్లును ప్యాసుచేయవలసినదిగా బొంబాయి మంత్రివర్గమువారిని యీ సభవారు కోరుచున్నారు.

4. ఆంధ్రరాష్ట్ర రైతుసంఘము యొక్క సూచనలను ఆమోదిస్తూ ప్రకాశం కమిటీ బిల్లును వెంటనే శాసనము చేయవలెననియు, రైతువారీ ప్రాంతములలోని రైతుల కష్టములను విచారించుటకు ఒక కమిటీని నియమించుమని మదరాసు మంత్రివర్గమువారిని కోరుచున్నారు.

5. పశ్చిమకృష్ణాజిల్లాలోని 35000 కాంగ్రెస్ ప్రాథమిక సభ్యుల సభ్యత్వమును రద్దుచేయుట అన్యాయమని ఖండించుచు ఆ విషయమును నిష్పక్షపాత విచారణకమిటీద్వారా పరిష్కరించమని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘమువారిని కోరుచున్నారు.

6. కాంగ్రెసేతర మంత్రివర్గమువారిచే నిషేధింపబడిన గ్రంధముల నన్నింటిమీద నిషేధము తొలగించకపోగా "1905 రష్యావిప్లవము" "అల్లూరి సీతారామరాజు, అన్నా" మొ॥ గ్రంధములను కాంగ్రెసు మంత్రివర్గమువారు నిషేధించుట పౌరసత్వహక్కులకు భంగకరము గాన, వెంటనే పై గ్రంధములమీద నిషేధమును తొలగించవలసినదిగా మదరాసు మంత్రివర్గమువారిని హెచ్చరించుచున్నారు.

7. ఈ క్రింది సమ్మెలలో పాల్గొనుచున్న కార్మికసోదరులకు యీ సభవారి నభినందించుచు వారిపోరాటమును తుదివరకు సాగించమని పుత్సాహపరచుచున్నారు.

(1) కాకినాడ "డాక్" కార్మికులసమ్మె

(2) "దయోసీజన్"ప్రెస్ కార్మికుల సమ్మె ఈ సమ్మెలో అరెస్టు కాబడిన కార్మికులను విడుదలచేసి కేసుల నుపసంహరించుకోవలసినదని మదరాసు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

8. రేపల్లె తాలూకాలోని రైతాంగము యొక్క కష్టములను పరిస్థితులను వివరముగా తెలుసుకొని రిపోర్టును వీలైనంత త్వరలో పార్టీ కందజేయుటకు కామ్రేడ్ కుడితిపూడి సత్యనారాయణగారి ప్రతిగ్రామములోను యువజన సంఘమును స్థాపించుటకు కామ్రేడ్ చదలవాడ పిచ్చయ్యగారిని నియమించడమైనది.

9. నిజాంపట్నం ప్రాంతములో ఫారెస్టు ఫిషరీ అధికారుల దుండగములను, లంచగొండితనమును ఖండిస్తూ వాటిని గురించి విచారణ చేసి పైదుండగముల నరికట్టుటకై "డిపార్టు మెంటల్" విచారణజరుప వలసినదిగా ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

10. డెల్టాతాలూకాలలో చాల మాగాణి భూమి మంజూరు కానందున "రెట్లుశిస్తు" విధించుచున్నారుగాన జిల్లా మొత్తముమీద పై విషయమునుగురించి రైతుసంఘాలద్వారా ఆందోళన జరిపి "రెట్లుశిస్తు"ను తీసివేయించుటకును, మంజూరుకాని భూమి మంజూరుచేయుటకును ఆందోళనచేయవలసినదిగా జిల్లారైతుసంఘము వారిని యీ సభవారు కోరుచున్నారు.

ఇట్లు,
కంఠంనేని వెంకటసుబ్బయ్య,
సహాయకార్యదర్శి.
6—2—39.

* * *

బెజవాడ సోషలిస్టు పార్టీ సమావేశము

22-1-39 ఆదివారం సాయంత్రము 3 గంటలకు ప్రెస్ వర్కర్సు యూనియన్ ఆఫీసులో కామ్రేడ్ పిల్లలమర్రి వెంకటేశ్వరరావుగారి అధ్యక్షత క్రింద బెజవాడ సిటీ కాంగ్రెసు సోషలిస్టు పార్టీ సాధారణ సమావేశము జరిగెను.

(1) నూతన సంవత్సరమునకు ప్రధాన కార్యదర్శిగా కృత్తివెంటి కుటుంబరావుగారిని ఏకగ్రీవముగా ఎన్నుకొనడమయినది.

(2) జాయంటు కార్యదర్శులుగా 1. వడ్రాసి సన్నయ్య 2. సి. హెచ్. వెంకటేశ్వరరావుగార్లను ఏకగ్రీవముగా ఎన్నుకొనిరి.

* * *

జిల్లా రాజకీయ-ఆర్థిక వేసంగి పాఠశాల

సామ్రాజ్య ప్రతికూల పోరాటము బలపడవలెనంటే, సంపూర్ణ స్వాతంత్ర్యము సాధ్యమైనంత త్వరలో భారతదేశానికి చేకూరవలెనంటే మనలను నేడు ఎదుర్కొనే వివిధ రాజకీయ ఆర్థిక సమస్యలను శాస్త్రీయపద్ధతిని మనము బోధ చేసుకోవాలి. ప్రజాసామాన్యంలో ఏవిధముగా పని చేయవలెనో, సిద్ధాంతరీత్యా ఆచరణ రీత్యాకూడా స్పష్టంకావలె. అందుకొరకై తగు రాజకీయనేతలను స్వాతంత్ర్య యోధులను తయారుచేయుటకై విశాఖపట్నం జిల్లా రాజకీయ ఆర్థిక పాఠశాల యొకటి మేనెలలో ఆరోగ్యకరమైన తావులో స్థాపింపబడును. పాఠశాల జయప్రదముగా సాగుటకై జిల్లా ప్రజలందరు సర్వవిధముల తోడ్పడ ప్రార్థితులు. యువజనులు, విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తగు శిక్షణ పొందగలరని ఆశించుచున్నాము.

ఇట్లు,

విశాఖపట్నం 31-1-39 } కొత్తమాసు సత్యనారాయణ, కార్యదర్శి.

జిల్లా కాంగ్రెసు సోషలిస్టు పార్టీ.

* * *

కొవ్వూరుతాలూకా కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ సమావేశము.

దివి 7 వ తేదీని నిడదవోలుగ్రామ కాంగ్రెస్ ఆఫీసులో కామ్రేడ్ యస్. ఆర్. దాట్లవారి అధ్యక్షతక్రింద కొవ్వూరుతాలూకా కాంగ్రెసు సోషలిస్టుపార్టీ సుమారు రాత్రి 8 గంటలకు సమావేశమైనది. ఈ దిగువతీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదింపబడినవి.

1. గౌరవనీయులయిన రామనుమీననుగారి అకాలమరణమునకు ఈ సభవారు చింతించుచూ వారి కుటుంబమునకు సానుభూతి తెలియపర్చుచున్నారు.

2. మితవాద హెమాహెమీలతో ఢీకొని కాంగ్రెస్ అధ్యక్షతకు పోటీచేసి దేశమునకు ఆదర్శప్రాయమైన విజయముపొందిన సుభాసు బాబును అభినందించుచున్నారు.

(బి) ఈ విజయము ప్రత్యేకము సుభాసు బాబువ్యక్తికికాని, సోషలిస్టులదికాని కాదనియు ఫెడరేషను ప్రతికూలవాదులదిమాత్రమే ననియు ఈసభవారు అభిప్రాయపడుచున్నారు.

(సి) వర్కింగుకమిటీ యందు అతివాదులను, సోషలిస్టులను చేర్చుకొని, ఫెడరేషనును ప్రతిఘటించుటకును, సత్వర సంపూర్ణ స్వరాజ్య సాధనమునకును, అవసరమైన తీవ్రకార్యక్రమమునకు అమలు పెట్టమని సుభాసుబాబును, అట్టికార్యక్రమమునకు సంసిద్ధులుగా నుండమని ప్రజలను హెచ్చరించుచున్నారు.

4. కాంగ్రెసు అధ్యక్షుని విజయముపై మహాత్మాజీ ఇచ్చిన ప్రకటనను ఈ సభవారు తమ విచారమును వెలిబుచ్చుచూ అట్టివిధానము కాంగ్రెసునందు చీలికలు తీసుకొనివచ్చి సామ్రాజ్యవ్యతిరేక సంయుక్త సంఘటనను బలహీనపర్చునని అభిప్రాయపడుచున్నారు.

4. కస్తూరిబాయి గాంధి, జమునలాల్ బజాజ్, మణిబాయి పటేల్ మున్నగు దేశనాయకీ నాయకులను అరస్టు చేసినందుకు స్వదేశ సంస్థానాధిపతుల చర్యను ఈ సభవారు తీవ్రముగా ఖండించుచున్నారు.

(బి) ఇదివరలో స్వదేశ సంస్థానాల విషయములో జాతీయకాంగ్రెసు తటస్థముగా నుండవలయునని కాంగ్రెసు వర్కింగు కమిటీవారు చేసిన తీర్మానమును రద్దుపరచి ప్రత్యక్షముగా పాల్గొనవచ్చునని తీర్మానించవలసినదిగా హరిపుర కాంగ్రెసు ప్రతినిధులను ఈ సభవారు కోరుచున్నారు.

నిడదవోలు 11-2-39 } యస్. రామరాజు, కార్యదర్శి.

సంయుక్త రాష్ట్రాలలో లంచగొండితన నిర్మూలనం

మన మంత్రులు, శాసన సభ్యులు కూడ అందుకు శ్రద్ధ వహించాలి.

కామ్రేడ్ దర్శి చెంచయ్య

సంయుక్త రాష్ట్రంలో కాంగ్రెసు మంత్రుల ప్రభుత్వం ఏర్పడగానే, ఉద్యోగస్థులలో లంచగొండి తనము నిర్మూలము చేయవలెనని శాసనసభ్యుల కమిటీని ఏర్పాటుచేసిరి. వారు విచారణచేసి ఒక రిపోర్టును తయారుచేసిరి. లంచములు యిచ్చుటకు కారణములు, ఎలాంటి ఉద్యోగస్థులలో యీవాపుక ఎక్కువగా ఉన్నది లేకుండా చేయుటకు ప్రభుత్వం ఇంతవరకు చేసిన ప్రయత్నములు ఎలాంటివి. వాటి ఫలితమేమి. ఇప్పుడు ఏయే డిపార్టు మెంటులలో ఎలాటి సందర్భాలలో లంచాలు పుచ్చుకొనుచున్నారు. ఇకమీదట ఎలాటి పద్ధతులతో నిర్మూలం చేయవలసియుండును. అను విషయములను స్పష్టముగా వ్రాసి ప్రచురించిరి. దానిని చదివితే తెలిసేదేమనగా, యునైటెడ్ ప్రావిన్సులు అనే మాట తీసివేసి మద్రాసు రాజధాని అని మార్చితే ఆ రిపోర్టు మనకు పూర్తిగా అన్వయించును. లంచగొండి తనము, అప్పట యిచ్చుట ఒకేమోస్తరుగా ఉన్నవనుటకు ఎంతమాత్రము సంశయము లేదు.

లంచగొండి తనమునకు కారణములు.

లంచగొండి తనమునకు ముఖ్యకారణములు వారి రిపోర్టు ప్రకారం ఏవంటే:—

1. లంచములు యిచ్చేవారు సాక్ష్యమివ్వక పోవడం.

2. చిల్లర లంచాల విషయంలో ప్రజాభిప్రాయం ప్రతికూలంగా లేకపోవడం

3. కొందరు గొప్ప ఉద్యోగస్థులు లంచాల విషయంలో తటస్థంగా ఉండడం

4. కొందరు గొప్ప ఉద్యోగస్థులు లంచాలకు అలవడిన కారణంచేత వారి క్రిందివారు చెడిపోవడం

5. లంచపుకేసుల విచారణలో గట్టిసాక్ష్యం కొరకు ప్రయత్నించడం

యీ కారణాలవల్ల లంచగొండితనం ప్రభుత్వపు ఉద్యోగస్థులలో ప్రబలియున్నదని కమిటీవారు వ్రాయడం, మన ప్రెసిడెన్సీ పరిస్థితులకు సహితము పూర్తిగా అన్వయించుచున్నది.

ఒక్కొక డిపార్టుమెంటులో లంచములు పుచ్చుకొను సందర్భములు.

లంచగొండితనం సర్వసామాన్యంగా ప్రబలియుండడంచేత, ఏయే డిపార్టు మెంటులలో ఏయే సందర్భాలలో లంచాలు పుచ్చుకునేది వ్రాసియుండిరి. వాటిని ఉదహరించెదను:—

1. రివిన్యూ డిపార్టుమెంటులో:— రివిన్యూ రికార్డులలో అసత్యాలు వ్రాసియుంచడం, టకావి (Tagavi) పంచిపెట్టడం, క్రింది ఉద్యోగస్థులు పైవారికి కొంతభాగం పంచిపెట్టుచుండడము, విచారణలు, విభాగపు విషయములు, ఆఫీసర్లకు జమీందార్లు యిచ్చేడి మామూళ్ళు ముఖ్య సందర్భాలుగా తీర్మానించబడినవి.

2. పోలీసు డిపార్టుమెంటులో:—ఠాణాలవద్ద రిపోర్టులు, విచారణలు, నేరములు మోపడం, సమన్లు వారంట్లు జారిచేయడం, మోటార్లు రిజష్టర్లు చేయడం, ఖయిదీలను బెయిలుమీద విడుదల చేయడం, జూదమాడువారి వద్దను, నల్లమందు మొదలగు నిషా వస్తువులను దొంగతనముగా అమ్మువారి వద్దను మామూళ్ళు పుచ్చుకోవడం, తనిఖీల కాలంలో లంచాలు పుచ్చుకోవడం, బండ్లవాళ్ల వద్ద చిల్లర లంచాలు, లంచాలు పుచ్చుకొనుటకు ముఖ్య సందర్భాలు.

3. కోర్టులలో:—అర్జీలు దాఖలుచేసికొనడం కేసులు వాయిదాలు వేయడం, ప్రభుత్వపు రికార్డులలోనుండి రహస్యాలు తెలుపడం, సమన్లు, వారంట్లు జారిచేయడం, జప్తులుచేయడం, చిల్లర ఉద్యోగస్థులు న్యాయ సంబంధమైన స్టేటుమెంటులు రికార్డుచేయడం, లంచములు పుచ్చుకొనుటకు ముఖ్యమైన అవకాశాలు.

4. కలెక్టర్ల ఆఫీసులలో :— ఉద్యోగాలు యివ్వడం, నకళ్లు రికార్డులు సంపాదించియివ్వడం గవర్నమెంటు డాక్యుమెంటును చూపించడం, బల్లలు, కుర్చీలు కొనడం, బిల్డింగులు రిపేరుచేయించడం.

5. జెయిళ్ళలో:— నిషేధింపబడిన వస్తువులను యితరవస్తువులను ఖయిదీలకు సప్లయి చేయడం, వారి ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపించడం వారిని బయటివాళ్ళతో కలిసేలాగు చేయడం, జెయిళ్ళకు అవసరమయిన భోజనపదార్థములను యితరవస్తువులను కొనడం, ఖయిదీల విడుదల మొదలగు సందర్భాలలో లంచములు యివ్వబడుచున్నవి.

6. మెడికల్ డిపార్టుమెంటులో:— రోగుల వద్ద డబ్బులాగడం, మెడికల్ సర్టిఫికేట్లుయివ్వడం, కోర్టులలో సాక్ష్యం యివ్వడం మొదలగు సందర్భాలలో లంచాలు పుచ్చుకొనుచుందురు.

7. యక్సయిజు (Excise) డిపార్టుమెంటులో:—కంట్రాక్టర్లవద్ద, నిషావస్తువుల అమ్మే డిపోలవారివద్ద దొంగతనంగా వస్తువులను అమ్మేవారివద్ద లంచాలు పుచ్చు కొందురు.

8. రిజిష్ట్రేషను డిపార్టుమెంటులో:— డాక్యుమెంట్ల వెలను అనుసరించి, నూటికి కొన్ని రూపాయలవంతున నిర్ణయించి పుచ్చుకోవడం. రికార్డులు చూడనివ్వడం

9. అడవి యిలాకాలో:— కేసులుపెట్టి జరిపించడం, వాటిని విచారించడం, పశువులు మేయు సందర్భాలు, కంట్రాక్టులు, చెట్లకు గుర్తులు నంబర్లు వేయడం.

10. పబ్లికువర్కులు, పి. టి. సప్లయి యిలాకాలో:— కంట్రాక్టులు యివ్వడం, టెండర్లు చూపించడం, బిల్లులలో నూటికి కొంత నిర్ణయించి తీసికోవడం, తప్పు లెఖలు ప్యాసు చేయడం, పయిర్లకు నీరు యివ్వడం మానడం సందర్భాలలో లంచములు పుచ్చుకొందురు.

10. వ్యవసాయం యిలాకాలో:-విత్తనాలు కొనడం పంచిపెట్టడం, పనిముట్లు సప్లయి చేయడం, నూతులు త్రవ్వించడం, కట్టించడం వగైరా సందర్భాలలో లంచములు తీసికొందురు.

11. విద్యాశాఖలో:— స్కూళ్ళ పుస్తకాలు తీర్మానించడం, టీచర్లను మార్చడం.

12. పబ్లికు హెల్తు డిపార్టుమెంటులో:— టీకాలు వేయడం, తప్పు చలానాలు యివ్వడం నేరస్థులమీద కేసులు మానడం.

13. స్థానిక ప్రభుత్వంలో:- కంట్రాక్టులు, వేలాలు, బిల్డింగులను బాడుగకు పుచ్చుకోవడం, సామానులను కొనడం, ఉద్యోగాలు యివ్వడం, ట్రాన్సుఫర్లు చేయడము, పనులు చేయించడం, దొడ్లలోవేసిన పశువుల అమ్మకము.

పైన వ్రాయబడిన లంచాలకు సందర్భాల లిస్టు ఉదాహరణ పూర్వకంగా యివ్వబడినవే గాని, పూర్తిలిస్టుకాదని, రిపోర్టులో వ్రాయబడినది.

మద్రాసు రాజధానికిన్నీ, యు. పి. రాష్ట్రానికిన్నీ, ఈవిషయంలో ఎంతమాత్రము భేదము కనుపడదు.

చికిత్సలు

అయితే యీ రోగానికి చికిత్సయేలాగు? యిదివరకు ప్రభుత్వాలు, ఎన్నో ప్రయత్నాలు చేసి యుండినవి. కాని, ప్రయత్నాలు ఎంతమాత్రం సఫలంకాలేదు. కొంతకాలానికి ప్రజాభిప్రాయం మారిపోవుననిన్నీ, అప్పుడు మార్పులు వాటంతట అవి వస్తవని, అంతవరకు వారు చేయగలిగినది ఏమిలేదని, నిర్లక్ష్యముగా నుండిరి. ప్రభుత్వమే గట్టిగా ప్రయత్నించితే ప్రజలు ఆఫీసర్లమీద అర్జీలు పెట్టుతారని అందువలన కొందరు మంచి ఆఫీసర్లకు సయితం కష్టములు రాగలవనిన్నీ, ఉద్యోగస్థులలో న్యాయవంతునికి ఒక్కనికైనను కష్టములు రాకుండా యుండేలాగు చేయడమే వారి కర్తవ్యమని తీర్మానించుకొనుచుండిరి.

ఇప్పుడు ఆ వేదాంతాలకు తావులేదు; వెంటనే లంచగొండితనం నిర్మూలం చేయవలెను; అని కమిటివారు తీర్మానించి, క్రొత్త ఏర్పాట్లను వెంటనే చేయమనికోరిరి. ఆ యేర్పాట్లలో కొన్ని ముఖ్యమయిన వేవనగా:-

(ఎ) లంచాలు తీసుకోకుండా చేయడం.

(బి) తీసుకున్నవారిని కనిపెట్టి శిక్షించడం

లంచాలు తీసుకోకుండా చేయటానికి ఏర్పాట్లలో కొన్ని ఏవనగా:-

1. ఉద్యోగంలో చేరేటప్పుడు వానికి, వానిమీద ఆధారపడి యుండేవారికి గల స్థిరాస్థుల జాబితా దాఖలుచేయడం; అటుతరువాత తాను కొన్ని ఆస్థుల విషయంపై అధికారికి వెంటనే తెలియచేయడం. చిరునామా వ్యవహారాలు కూడ తెలియచేయాలి.

2. ఏలాంటి బహుమతులయినను ఎంతమాత్రము పుచ్చుకోకూడదు. వివాహాలలో చదివింపులు వగైరాలు తీసికోకూడదు. షికార్లకు సహాయం తీసికోరాదు వ్యక్తులవల్ల పబ్లికుగా విందులు చేయించుకోకూడదు; కాని సభలవల్ల సంఘాలవల్ల చేయబడ్డ యేర్పాట్లకు వెళ్ళవచ్చును. అయితే ముందుగా పై అధికార్లకు వ్రాసి, ఉత్తరువు పొందవలెను.

3. క్యాంపులలో గాని, యింటివద్ద గాని కొన్న సరకులకు వెంటనే వెల యివ్వవలెను. తన క్రింది అధికారుల ద్వారా ఏమిన్నీ కొనకూడదు.

4. యితరుల బండ్లుగాని, కార్లుగాని, తన క్రింది అధికారులవిగాని ఉపయోగించు కొనకూడదు.

5. ఉచితంగా ప్రయాణాలు చేయకూడదు.

6. ఉద్యోగాలు యిచ్చేటప్పుడు, సిఫారసు ఉత్తరాలుగాని, సిఫారసు మాటలుగాని ఎంతమాత్రము రానివ్వకూడదు; వాటిని లక్ష్యపెట్టకూడదు.

7. ప్రతి సంవత్సరాంతములోను, "తనకు తెలిసినంతవరకు ఎంతమాత్రము తప్పిదము చేయలేదని" పైఅధికారివద్ద సర్టిఫికేటు పుచ్చుకొనవలెను. యీలాంటివి మొత్తముమీద 16 సిఫారసులు ఉన్నవి.

లంచములకు సంబంధించిన నేరములను కనిపెట్టుటకును, శిక్షించుటకును చేయవలసిన ఏర్పాట్లు:-

(1) ఇంతవరకు సర్వీసు రికార్డును వెదకి చూచి, లంచాలు పుచ్చుకొని యుండినవారికి వెంటనే వార్నింగు యిచ్చి కనిపెట్టియుండడం.

(2) లంచగొండి తన నిర్మూలనకు జిల్లా కమిటీలను ఏర్పాటుచేయడం. డిస్ట్రిక్టు మేజస్ట్రేటు దానికి ప్రెసిడెంటు; మెంబర్లు:-డిస్ట్రిక్టు జడ్జీ పోలీసు సూపరింటెండెంటు, యిద్దరు బారు అసోసియేషను (వకీళ్ళ సంఘం) మెంబర్లు డిస్ట్రిక్టుబోర్డుతరపున ఒకరు, మునిసిపాలిటీల తరపున ఒకరు ఆ జిల్లాలోని శాసనసభ్యులందరును యీ కమిటీకి సభ్యులు. దీని ప్రారంభ దశలో ప్రతి రెండునెలలకు కనీసము ఒక పర్యాయము అయినను కలుసుకోవలెను. కమిటీలోని ఏ మెంబరుకయినను అర్జీ పెట్టుకొనవచ్చును. కమిటీలకు చాలా అధికారములు యివ్వబడినవి.

(3) మిగిలిన డిపార్టుమెంటులలాగే, ఆంటి కరప్షన్ డిపార్టుమెంటును ఒకదానిని ప్రత్యేకంగా రాజధాని నగరంలో ఏర్పాటు చేయవలెను. జిల్లా కమిటీలపైన అధికారం యీ డిపార్టుమెంటుకు యివ్వబడినది.

(4) ఏ అధికారిపైనను బలమైన సంశయం ఉండగానే అయనను సస్పెండుచేసి అటుతరువాత విచారణ జరుపవలెను.

(5) పోలీసు ఉద్యోగస్థులపైన పోలీసు ఆ డిపార్టుమెంటువారు చేసే విచారణపద్ధతి చాల క్లిష్టంగా ఉన్నదనిన్నీ, యితర డిపార్టుమెంటులలోవలెనే సులభంగా యుండవలెననిన్నీ ఏర్పాటుచేయబడింది.

(6) ఆ టికరప్షన్ కమిటీ విచారణపద్ధతి కోర్టులలోవలె కఠినంగా ఉండనవసరంలేదనిన్నీ సాక్ష్యమువల్ల అనుమానం ఉన్నట్టుతోచిన యెడల శిక్షచేయవచ్చునని తీర్మానించిరి.

(7) విచారణలో నేరస్థుడని తీర్మానం చేయబడక పోయినను, ఉద్యోగంలోనుండి తొలగించవచ్చును.

(8) 15 సంవత్సరముల పైగా ఉద్యోగం చేసినవారి విషయంలో నేరంచేసియుంటే నిష్క—

(మిగతా 22 వ పేజీలో)

యువజన సంఘాలు ఎలా పని చేయాలి?

కామ్రేడ్ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు

1935 సంవత్సరము మొదలు '37 సంవత్సరము చివరవరకు యువజనోద్యమ మందు మనపార్టీ సభ్యులు పనిచేసి,మనము యువజనోద్యమమందు నెరవేర్చిన కార్యకలాప మంతటినీ పరిశీలించి, విమర్శించుకొని యువజనోద్యమమును యభివృద్ధి పరచుటకు కొన్ని సూత్రములు యేర్పరచుకొంటిమి. ఈ నిర్ణయములను యేర్పరచుకొని యైదారుమాసములు కావచ్చుచున్నది. ఈ మాసములందు నెరవేర్చిన కార్యకలాపమంతటిని తిరిగి పరిశీలించుదాము. ఇందుకు మనము సెక్టేరియన్ దృక్పథముతో నడిపిన యువజన సంఘములన్ను, నేడు నూతన పంథాతో యువజన సంఘముపేరట నెరవేర్చుచున్న కార్యకలాపమును పోల్చి సరిచూచుకొనవలెను.

సెక్టేరియన్ దృక్పథముతో పనిచేసిన రోజులలో రాష్ట్ర, పట్టణ, గ్రామ, సంఘములు కమిటీలు యేర్పడి యుండినవి. కొన్నిచోట్ల తాలూకా కమిటీలుకూడ యేర్పడినవి. సంఘ సభ్యత్వముకూడ సక్రమముగా (regular) వుంటూ వుండేది. యువజన సంఘాలు గాలిగోపురములాగా రాష్ట్ర, జిల్లా, పట్టణ, గ్రామ కమిటీలు యేర్పడి 2200 మంది సభ్యులు. 170 ప్రాథమిక సంఘాలు, 40 యాక్టివ్ సంఘాలు యేర్పడినవి. ఈ 2200 మందిలో షుమారు సగము కృష్ణాజిల్లా సంఘ సభ్యులు. రాష్ట్ర కాంగ్రెస్ సంఘము వారు కూడ యువజన సంఘాలను గమనింపదగిన శక్తిగా పరిగణించారు. మంత్రిపదవులు స్వీకరించక పూర్వము 'గుడివాడలో జరిగిన రాష్ట్రకాంగ్రెస్ కమిటి సమావేశము నందు శ్రీ కాశేశ్వరరావుగారు యువజన సంఘాలకుకూడ కాంగ్రెస్ యందు ప్రాతినిధ్యము కావలెనని తీర్మానము వుపపాదించారు. రెండు మూడు సంవత్సరాలలోనే యువజన సంఘాలు యింత యభివృద్ధి చెందినట్లు మనము పని చేసినందులకు మనలను మనమే యభినందించుకొనవచ్చును. రాజకీయాలలో రెండు మూడు సంవత్సరాలు మామూలుగా రెండుమూడు నెలలతో గూడ తులతూగవు. 50 సంవత్సరాల నుంచి పని చేయుచున్న కాంగ్రెస్ సంస్థకు కూడ మంత్రిపదవులు స్వీకరించకపూర్వము మనరాష్ట్రములో 170 ప్రాథమిక సంఘాలున్నవాయను అనుమానముకలదు. చురుకుగా పనిచేయునవి 40 ప్రాథమిక సంఘాలైనా లేవనేచెప్పవచ్చును.

కాని మన సమావేశమందు యువజన సంఘాలు నెరవేర్చిన కార్యక్రమముతో తృప్తిచెందలేదు. యువజనసంఘాలు స్థంభించినవనికూడ తలచితిమి. ఇందుకు కారణము యువజన సంఘాలుసోషలిస్టులకు రాజకీయ వేదికగా వుపయోగింప బడుటయే యని నిశ్చయించితిమి.

సెక్టేరియన్ దృక్పథము నాటి కార్యకలాపమునకు ప్రత్యామ్నాయంగా యువజన సంఘాలకు యీ క్రిందికార్యక్రమమును సూచించితిమి.

"యువజన సంఘాలు వర్గసంఘాలుకావు. అన్నివర్గాలలోని యువకులను సంఘటనచేసి తరిఫీదు ఇవ్వాలి. యువకుల సాధారణ కోర్కెలకోసం ఆందోళన చెయ్యాలి.

కార్యక్రమము

(1) ఆటలు (2) అధ్యయన తరగతులు (3) రాత్రి పాఠశాలలు (4) లైబ్రరీలు (5) దినోత్సవాలు (6) వాలంటీరు దళం (7) యువకులను యెదుర్కొనుచున్న ప్రధాన సమస్యయయిన యువకుల విద్యాభివృద్ధి, నిరుద్యోగమును తొలగించడానికి ప్రభుత్వమును ఒత్తిడి చేయుట (8) కాంగ్రెస్, తదితరసంఘాలకు సహాయముచేయుట.

ఈ కార్యక్రమము నెరవేర్చడానికి పాటుపడి రాష్ట్ర, జిల్లా కమిటీలకు ఆఫీసు తీసుకొనుటకు ఒకరిని ఈ పనిచూచుటకు నియమించి, ఆయా సంఘాలలో బాధ్యులుగా పనిచేసేటట్లుచూడాలి.

సెక్టేరియను దృష్టితో పనిచేసిననూ సోషలిస్టుల నాయకత్వము క్రింద యువజన సంఘాల యభివృద్ధిస్థంభించుటకు కారణము పార్టీలో చురుకుగా పనిచేయువారి సంఖ్య యభివృద్ధిచెందక పోవటము వలన పార్టీ కార్యకలాపము విస్తరించుటవలన, యువజనసంఘాలలో పార్టీ సభ్యులు తగినంతగా పని చేయజాలకపోవుటయే కారణము. మన సమావేశమందు సూచించిన కార్యక్రమము యేమాత్రము క్రొత్తదికాదు కాని బాధ్యతతీసుకొని పనిచేయు పార్టీసభ్యులలో యువజన సంఘాలు యభివృద్ధిచెందుటకు స్పోర్టు్సు, ఒలెంపిక్సు, ట్రైయినింగుక్యాంపులు నడపాలనే భావాలు యగుపించుచున్నవి.

ఆరోజులలోకూడ నిబంధనావళిలో యువజనసంఘాలు యువజనుల శారీరిక యభివృద్ధికై తోడ్పడాలను యంశముకలదు. కాని యీనియమమును రెండుమూడు సంవత్సరములలో ఆచరణలో పెట్టలేదని నాటి యువజనసంఘాలను ఆక్షేపించుట సమంజసముకాదు. ఈ నియమము అమలుజరుపకపోవుటకు కారణములేకపోలేదు. రాజకీయ ఒడుదుడుకులతో వూగులాడుచున్న మనదేశములో శరీరాభివృద్ధి, ఆటపాటలు రాజకీయవుబుకును త్రొక్కివేయజాలదు. కాంగ్రెస్ యెన్నికలందు పాల్గొనుచున్నప్పుడు యువజన సంఘాలు వ్యాయామసాధనలందు శ్రద్ధవహించజాలవు; ముఖ్యముగా యువజన సంఘాలు జాతీయసంఘాలుగా నున్నంతవరకు ఈ అంశము కార్మికసంఘ నిబంధనావళియందుకూడా వుండును. కాని అమలు జరుపుటకు మాత్రం తగిన యవకాశములుండవు.

అభివృద్ధిచెందుతూవచ్చిన యువజన సంఘాలు అంతటితో స్థంభించిపోయినవి. ప్రస్తుతము (షుమారు 1 సం॥ నుండి) యువజనసంఘాలలో సక్రమమైన (Regular) సభ్యత్వము కూడలేదు. గ్రామతాలూకా సంఘాలమాటయటుంచి జిల్లాకమిటీలు నామకామాత్రముకూడా లేకుండాపోయినవి. (కృష్ణాజిల్లాకమిటితప్ప)

ప్రస్తుతము యువజన సంఘాలలో బాధ్యత తీసుకొని పనిచేయుచున్నవారికి ఆటలు, మిలిటరి, డ్రిల్లు, వ్యాయామాభివృద్ధి యువజనులకు గరిపి, తద్వారా యువజనులను ఆకర్షించి యువజనోద్యమమును యభివృద్ధిచెయ్యాలను సంకల్పము యగుపడుచున్నది. దీనికి తార్కాణము కృష్ణాజిల్లాలోని, గ్రామ, తాలూకా సంఘాలను పునర్జీవితులనుగా చేసి, సభ్యత్వము యభివృద్ధిచేయుటకుమారుగా నేషనల్ ఒలెంపిక్ జరుపుట, రాష్ట్ర యువజనసంఘము తనపున వ్యాయామశిక్షణగరుపుటకు నిశ్చయించటము.

కృష్ణాజిల్లా ఒలెంపిక్సువల్ల కల్గిన లాభము చాలామంది ప్రజలు తిరణాలను చూచుటకు వచ్చినప్పుడు వారిచేత రాజకీయ వుపన్యాసాలు వినిపించడము. వచ్చిన యువకులతో మనకు పరిచయము కల్గటము. ఆటలు చూచుటకు వచ్చినవారు, మామూలు వుపన్యాసకులిచ్చు వుపన్యాసములను యెంత శ్రద్ధతో ఆలకించెదరో యోచించాలి. నాలుగైదు రోజుల పరిచయమువలన ఆయువకులను క్రీడా రంగముల నుండి రాజకీయ రంగములో దింపుటకు యెంతవరకు వినియోగించునో యోచించాలి. దేహదారుఢ్యముగల యువకులే యీ ఆటలందు పాల్గొనుచుందురు. దేహదారుఢ్యములేని వారికి యివి యేవిధముగనూ వుపయోగపడవు.

ఈ ఆటలవలన చక్కటి పరిచయము మనకు గల్గునని యంగీకరించిననూ, ఈ యువజన సంఘాలు కేవలము సంవర్గ సంఘాలుగా మారుచున్నవి కాని యువజనోద్యమమునకు సహకారిగా లేవు.

ఈ ఒలెంపిక్సు పరిచయముకొరకు, యువకులను సమకూర్చుటకొరకు మాత్రమే అయిన యెడల. ఇది పార్టీ దృక్పథమునకు వ్యతిరేకమని చెప్పాలి. యెందుకంటే? సోషలిస్టు పార్టీ చేసిన కాన్ఫరెన్సులమీద తీర్మానము జ్ఞాపకము చేసుకొనాలి. కాన్ఫరెన్సులు కూడ తిరనాలలాగా జనసమూహమును ఆకర్షించి వారితో యిలాంటి పరిచయము యేర్పరచు కొనవచ్చును; హాజరయిన వారిచేత వుపన్యాసాలు వినిపించవచ్చును. కాని నిర్మాణముగా నిరుపయోగమగుటవలననే. అలాంటి కాన్ఫరెన్సులు మానివెయ్యాలని తీర్మానించితిమి. కాని ఆచరణలో కాన్ఫరెన్సు పదమును తొలగించి, ఒలెంపిక్సు పదమును కలుపుటతప్ప మరేమీకాదు.

ఈ ఆటపాటలు జయప్రదముగా జరుపుటకు అత్యధికమగు ధనమవసరము. యువజన సంఘాలే యీ ఆటపాటలను నెరవేర్చాలంటే దుర్లభము, అనవసరముకూడాను.

రాష్ట్ర యువజన సంఘము ఆధిపత్యము క్రింద శిక్షాశిబిరము నడుపుటకు తీర్మానించిరి. ఈ శిబిరమందు శిక్షణ పూర్తికాగానే వారి వారి తాలూకాలలో యువజనుల మధ్య ప్రచారకులుగా నుండాలని శిబిరము ఆర్గనైజరుగారు తెలియచేశారు. కాని ఇప్పటివరకు శిబిరము ప్రారంభించనైనూ లేకపోయిరి. ఇందుకు కారణము ఆర్గనైజరుగారి అశ్రద్ధయని తలచకూడదు. దేశములోని వివిధవర్గములకు చెందిన యువకులు వారివారి వర్గసమస్యలలో యెక్కువ నిమగ్నులైపోయిరి వెంటనే యీ వ్యాయామ శిక్షణ యవసరమని భావించలేదు. ఈ రోజులలో జాతీయ పోరాటములో అంతర్భాగమైన వర్గపోరాటము యభివృద్ధి పరచుటకు వర్గ సంఘాల నిర్మాణావశ్యకతను గుర్తించునట్లు వ్యాయామ శిక్షణ శిబిరము యవసరమని తలచరు. కొత్తపట్టణము, మంతెనవారిపాలెం పాఠశాలలు జయప్రదముగా జరుగుటకు కారణము సోషలిస్టు నూతన భావాలు యువకులను ఆకర్షించుటయే. దేశములో రైతు కూలీ పోరాటాలు యభివృద్ధిచెంది, వర్గసమస్యలేకాక, దేశసమస్యలను కూడ పరిష్కరించుటకు వర్గ దృక్పథముతో చూచుచున్నప్పుడు, యీ శిక్షా శిబిరములు, డ్రిల్లులు, యువకులను వర్గపంథా నుండి మరల్చజాలవు.

యువజనసంఘాల అవసరము లెనిన్ మహాశయుడుగూడ అంగీకరించి, అవి పార్టీసభ్యుల పలుకుబడిలో నుండాలన్నాడు. సోషల్‌డిమాక్రేట్లు పలుకుబడి క్రిందవున్న సంఘములను పార్టీపలుకుబడిలోనికి తీసుకొనిరావలెనన్నాడు. మనపార్టీ పలుకుబడిలోవుండుటకు మనపార్టీయే ఆటపాటలు, శిక్షాశిబిరములు నడుపుటవల్లకాదు. పార్టీదృక్పథము ననుసరించి, దైనందిన పోరాటంలో యువజనులు పాల్గొనేటట్లు చెయ్యాలి. యువజనసంఘాలను యే విధముగా పని చేయించవలయునో ఆలోచించాలి.

వలంటీరు దళమును యేర్పాటు చేయుట యువజనసంఘ కార్యక్రమము దంతటిలోను అతిప్రాముఖ్యమైనది. ఈదళమును కాంగ్రెస్ ఆధిపత్యము క్రింద యేర్పాటుచేయుటకు అంగీకరించితిమి. కాని, ప్రతిగ్రామములోను రైతు సంఘములు బలపడుచున్నవి. సర్వసాధారణముగా కాంగ్రెస్ సంఘములున్నచోట్ల రైతు సంఘములు బలపడుచున్నవి. రైతుసంఘములు తమ వర్గకోర్కెలను నెరవేర్చుటకు ఆందోళన జరుపుచున్నవి. జమిందారీప్రాంతాల, రైతులు ప్రత్యక్ష సంఘర్షణసమయములందు వాలంటీరు దళము యత్యవసరము. సర్వసాధారణముగా సమ్మెసమయములందే లేబరువాలెంటీరుదళము యేర్పడును. అదేవిధముగా యీ సంఘర్షణ సమయమందు వాలెంటీరుదళమును యేర్పాటు చేసినయెడల బాగుండెడిది. అందుకు శిక్షాశిబిరములకూపని వుండదు. వర్గ సైనికదళమే, స్వాతంత్ర సైనికదళముకదా!

యువజనసంఘాలు నిర్మాణముగాయభివృద్ధి చెందుటకు యెక్కువకృషిచెయ్యాలి. పదవులు స్వీకరించకపూర్వము కాంగ్రెస్ సభ్యత్వము కూడ చాల తక్కువగా వుండేది. అంతమాత్రముచేత కాంగ్రెస్ ప్రజాప్రతినిధికాదని ఎవరును చెప్పజాలరు. అదేవిధముగా యువజన సంఘాలుకూడ అన్నివర్గాల యువకుల ఆదర్శములను భావములను ప్రతిబింబింపచేయును. యువజన సంఘాలు అతివాద తీర్మానములు లేని యీ రోజులలో సభ్యత్వమే లేదుగదా! ఈరోజులలో కాంగ్రెస్ రైతుసంఘాల సభ్యత్వము యధికమగుటకు కారణము మితవాద దృక్పథము ననుసరించి నవనికాదు. పౌరసత్వపుహక్కులు యధికమగుటవలన ప్రజా హక్కులకొరకు పాటుబడుటవలననూ సభ్యత్వముకూడ యధికమయినది. యువజన సంఘాలుకూడ పనిచేసి వుండినయెడల శిబిరములు, స్పోర్టుు అవసరములేకుండగనే బలపడెడి నిర్మాణముగా యభివృద్ధిచెంది సభ్యత్వము అధికమయ్యేడిది.

యువజనసంఘాలు యువకుల "ఆర్థిక, శారీరిక, రాజకీయ విషయాలందు తరిఫీదు యిచ్చు రంగాలుగా వుండుటకు స్థానిక గ్రామ సంఘాలుయేర్పడి, బలపడాలి. స్థానికసంఘాలు కృషిచేసిననే గాని, ఆ ప్రదేశమునకు చెందిన యువకులందరికీ శారీరికాభివృద్ధియయిననూ గలుగదు. కాని కాన్ఫరెన్సు తిరనాళలుమాని స్పోర్టుు తిరనాలలు జరిపినయెడల యీ పని జరుగదు.

(మిగతా 22 వ పేజీలో)

లిండీసంస్థానంలో

3,000 రైతుల ప్రాయోపవేశం.

రాజకోటలో వెనుక రాజీ జరిగిన తరువాత, కథియవార్ సంస్థానాల ప్రభువులందరూ సమావేశమై తమ సంస్థానాలలోని ప్రజాపుద్యమాలను అణచివేయడానికి ఒక ప్లాన్ వేసుకొన్నారు. ఆ ప్రకారంగా ప్రజామండలి నాయకులను, సేవకులను, వారిసానుభూతిపరులను హింసించడం ప్రారంభించారు.

లిండీ సంస్థానంలో సుమారు 80 మంది దోపిడిగాండ్రు తుపాకులతో మోటారుకారులలో వెళ్ళి గ్రామాలమీద పడి ప్రజల ఆస్థులను అపహరించుచున్నారు. ప్రజామండలి నాయకులు, సానుభూతిపరులను కొట్టుచున్నారు. వీరిలో చాలామంది సంస్థానాధీశుని నౌకర్లు, ఉద్యోగులు ఉన్నారని ప్రజలు గుర్తుపట్టారు.

యీ అక్రమాలను ఆపవలసిందని సంస్థానాధికారులకు ప్రజలు విన్నవించుకొనగా వారు మూకీభావము వహించారు. అందుచే ఇక గత్యంతరములేక 3,000 మంది రైతులు, రాజావద్దకు పోయి, వారి మకాం ఎదుట 6 వ తేదీనుండి సత్యాగ్రహం సాగిస్తున్నారు. తమ ఇబ్బందులనుగూర్చి విచారించి తగురీతిని నివారణచేసే వరకు అచ్చటనే ప్రాయోపవేశము చేయుటకు నిశ్చయించుకొన్నారు. 2 రోజులు నిరాహారంగానే ఉన్నారు. 8 వ తేదిని కథియవార్ సంస్థాన ప్రజామండలి అధ్యక్షుడయిన దర్బార్ గోపాలదాస్ దేశాయిగారు లిండీవెళ్ళి విచారించి, సత్యాగ్రహులచేత నిరాహార దీక్షను మాన్పించారు.

సంస్థానంలోని ప్రజల ఇబ్బందులను గూర్చి వైస్రాయికి, మహాత్మా గాంధిగారికి తంతివార్తలు పంపారు. రాజాభవనంయెదుట సత్యాగ్రహం సాగుతూనే ఉంది.

గోడసార్

గుజరాత్‌లోని గోడసార్ సంస్థానంలో ప్రజలు తయిబ్బందులను గూర్చి రాజాకు మనవి చేయడానికి వెళ్ళగా రాజా వారిపై లాఠీచార్జి చేయించాడు అనేకమందికి గాయాలు తగిలాయి. యీ అక్రమంపట్ల అసమ్మతిని తెలుపుతూ హర్తాలు జరిగింది. విఠల్‌గడ్‌లో 500 మంది రైతులు, తాలూకాదార్ ఇంటివద్దకుపోయి, పన్నులు తగ్గించవలసినదని నిరశనవ్రతం పట్టారు.

ప్రజలలో బయలుదేరుతూన్న యీ ఉద్యమాన్ని అణచివేయడానికి రాజా నిర్బంధ విధానాన్ని వృద్ధిచేశాడు. యీ బాధలు పడలేక 1000 మంది రైతులు తమ కొంపాగోడూ విడచి, సంస్థానంలోనుండి బ్రిటిషు సరిహద్దులలోకి పారిపోతున్నారు.

రాజకోట

రాజకోటలో సత్యాగ్రహం సాగుతోంది. 33 వ డిక్టేటరుకూడ అరెస్టు అయాడు. సంస్థాన ప్రభుత్వం అవలంబిస్తూన్న నిర్బంధ విధానం అమానుషంగా ఉంది. వలంటీర్లను అరెస్టుచేసి దూరప్రాంతాలకు తీసుకొనిపోయి వారిసవట విగతవస్త్రులను గావించి చావగొట్టి అచ్చటనే వదలి వచ్చివేస్తున్నారు. లాఠీచార్జీలు అరెస్టులు సామాన్య వ్యవహారాలయాయి. రాజకోట శాసనసభాధ్యక్షులయిన పోపట్లాల్ అనేగారు సత్యాగ్రహంచేసి అరెస్టుఅయారు. వారికి 6 మాసములు శిక్ష 500 రూపాయిలు జరిమానా విధించారు. ఒక వకీలుకు 2 సంవత్సరములు శిక్ష 500 రూపాయిలు జరిమానా విధించారు. ఇప్పటికి సుమారు 250 మంది అరెస్టు చేయబడ్డారు.

సంస్థానంలో రాజబందీలుగా నిర్బంధింపబడిన మణిబేన్‌పటేల్, కస్తూరిబాయి గాంధీగార్లను "సానోసారా" ఒక మారుమూల గ్రామములోని ఒక చీకటి కోణంలో నిర్బంధించారు. అగ్రామంలో ఏవిధమైన ఆరోగ్య పరిస్థితులు లేవు. వైద్యసదుపాయం మొదటే సున్న. రాజబందీలనే ఇంతటి అమానుష పరిస్థితులలో ఉంచితే సామాన్య రాజకీయ ఖైదీలు ఎంత బాధలు పడుతున్నారో ఊహించుకోవచ్చు. శ్రీమతి కస్తూరిబాయి గాంధీగారిని అమె కుమారుడు దర్శించి తనతోవచ్చిన సంస్థాన ప్రభుత్వ అధికారికి వారి ఇబ్బందులను గూర్చి రిపోర్టు చేయగా వారిని సర్దార్ దర్బార్‌ఘర్‌కు మార్చారు. మణిబెన్ పటేల్‌ను రాజకోట జైలుకు మార్చారు. తనను కస్తూరిబాయిగారి వద్దనుండి విడదీసినందులకు అసమ్మతిని తెలుపుతూ శ్రీమతి మణిబేన్ పటేల్‌గారు నిరశన వ్రతము ప్రారంభించారు.

ఫిబ్రవరి 10 వ తేదీని శ్రీమతి మృదులాబేన్ సారాభాయిగారు మరి 3 గ్గురు స్త్రీలు సత్యాగ్రహంచేసి అరెస్టు అయారు. వీరి అరెస్టు పట్ల అసమ్మతిని తెలుపుతూ 7,000 మంది ప్రజలు పెద్ద ప్రదర్శనం చేశారు. అధికారులు మణిబేన్, మృదులాబేన్, కస్తూరిబాయి గాంధిగార్లను తంలోత్రాంబాగ్రామంలో నిర్బంధించారు.

జయపూర్

జయపూర్ సత్యాగ్రహం విషయమై సంస్థాన ప్రభుత్వం విచిత్రవైఖరిని అవలంబించింది. బజాజ్ గారు ప్రభుత్వంతనపై గావించిననిషేధాన్ని ఉల్లంఘించి జయపూర్ వెళ్ళిన రెండు పర్యాయాలుకూడా వారిని అరెస్టుచేసి సంస్థానం వెలుపలదించివేసింది. రెండవ పర్యాయం బజాజ్ గారు ప్రతిఘటించగా వారిని దౌర్జన్యంగా కారులోకూ చోబెట్టి బయటదించివేసినది. బజాజ్ గారు తిరిగి 3 వ పర్యాయం జయపూర్ సంస్థానం ప్రవేశించగా 12 వ తేదీని వారిని తిరిగి ప్రభుత్వం అరెస్టుచేసింది.

జయపూర్ సంస్థానములోని ప్రజామండలి సేవకులను సంస్థాన పోలీసులు అరెస్టుచేసి, సంయుక్త పరగణాలలోని బ్రిటిషు సరిహద్దులలో వదలివేస్తున్నారు. యిట్టి పనులు జరగకుండా సంయుక్త పరగణాల సరిహద్దులలో నున్న బ్రిటిషు పోలీసువారు శ్రద్ధ తీసుకొనవలసినదని యు. పి. ప్రధాన మంత్రి గోవిందవల్లభపంతుగారు పోలీసులకు హుకుం జారీ చేశారు. జయపూర్ ప్రజామండలిపట్ల అసత్య ప్రచారంచేస్తూ ఆగ్రాలో కరపత్రాలను పంచిపెట్టుచున్నారు. ఇట్టి ప్రచారాన్ని అరికట్టవలసినదని యు. పి. కాంగ్రెసు కమిటీ కార్యదర్శి కాంగ్రెసువాదులకు హెచ్చరిక నిచ్చాడు.

జయపూర్‌లో ప్రజామండలి తరపున ప్రభాత భేరీలు, ఊరేగింపులు, సభలు, జరుగుచున్నాయి. 12 వ తేదీని కొందరు ప్రజామండలి నాయకులు అరెస్టు చేయబడ్డారు.

తిరువాన్కూరు

తిరువాన్కూరు స్టేట్ కాంగ్రెసు సత్యాగ్రహాన్ని విరమించుకున్నా, ప్రభుత్వం నిర్బంధ విధానాన్ని విరమించుకోలేదు. సుమారు 300 పైగా స్టేట్ కాంగ్రెసు సేవకులు ఖైదులలో మ్రగ్గుతున్నారు. వలంటీరు దళంపై నిషేధాలు ప్రయోగించి వారిని అరెస్టు చేస్తుంది. గత సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని శిక్షింపబడిన ప్లీడర్ల పట్టాలు రద్దుచేసింది. అట్టి శాసనసభా సభ్యులను పదభ్రష్టులను గావించింది. 19 మంది వారిస్థానాలకు తిరిగి ఎన్నికలు జరుపలేదు. బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పాటు గావించే సూచనలు కూడా కన్పించడం లేదు.

జనవరి 17 వ తేదీని స్టేట్ కాంగ్రెసు వర్కింగుకమిటీ సమావేశమై, 4 దినములు చర్చ జరిపి, జనవరి 21 వ తేదీని ప్రభుత్వానికి తుదిసవాలును ఇచ్చింది.

1. బాధ్యతాయుత ప్రభుత్వమును ఏర్పాటు చేయడానికి వలసిన ప్రయత్నాలు త్వరలో చేయాలి; 2. రాజకీయ ఖైదీలను - విచారణ క్రిందనున్నవారిని శిక్షింపబడ్డవారిని - విడుదల చేయాలి. వారిపై శిక్షలవల్ల కలుగనున్న ఆటంకాలన్నీ రద్దుచేయాలి. క్రిమినల్ లా-అమెండుమెంటువట్టాన్ని రద్దుచేయాలి; 3. రాయబారాలు సాగించటానికి ఒడంబడికలకు స్టేట్ కాంగ్రెస్ ప్రజల ప్రతినిధి అని ఆమోదించాలి; 4. లైసెన్సులు ధరావతులు కోల్పోయిన పత్రికలకు వాటిని తిరిగి ఇచ్చివేయాలి; నిషేధింపబడిన పత్రికలపై గల ఆంక్షలను తొలగించాలి. 5. ప్రభుత్వం వశంచేసుకొన్న ఆస్తులు, జరిమానాలు తిరిగి ఇచ్చివేయాలి; 6. సంస్థానంలో జరిగిన కాల్పులు మిలిటరీ, పోలీసుల దుండగాలు, విషయమై విచారణ వెంటనే జరపాలి; 7. కార్మికుల సమ్మెల సందర్భంలో పెట్టబడ్డ కేసులన్నీ ఉపసంహరించుకోవాలి; 8. విద్యార్థులపైగల కేసులను ఉపసంహరించుకొని, వారిపై తన్మూలంగా సంభవించిన ఆటంకాలన్నీ తొలగించాలి.

యీ షరతులను 6 వారాలలో అమలు జరుపకపోయినచో వెంటనే సత్యాగ్రహాన్ని సాగించుటకు స్టేట్ కాంగ్రెస్ పూనుకుంటుంది. అని ప్రభుత్వానికి స్టేట్ కాంగ్రెసు వర్కింగు కమిటీ తెలియజేసింది.

సత్యాగ్రహంలో పాల్గొన్న 19 శాసనసభా సభ్యులపై గల ఆంక్షనుగూర్చి చర్చించడానికి తిరువాన్కూరు శాసనసభలో అడ్జరన్‌మెంటు ప్రతిపాదించగా శాసనసభాధ్యక్షుడు సర్. సి. పి. గారు దానిని త్రోసివేశారు. విద్యార్థుల విషయమై కూడ ఇట్టి ప్రతిపాదన ఒకటి శాసనసభలో నిరాకరించ బడినది.

నీలగిరి

నీలగిరి సంస్థానప్రజలు గత సంవత్సరం తమ హక్కులకై ప్రజామండలి నాయకత్వం క్రింద పోరాడారు. గత సెప్టెంబరు నెలలో నీలగిరి ప్రజామండలికిని ప్రభుత్వానికి ఒడంబడిక జరిగింది. ఆ ఒడంబడికపై అప్పటి పొలిటికల్ ఏజంటు, బజిల్‌గెట్టికూడ దస్కత్తుచేశాడు.

కాని రాజామాత్రం రాజీషరతులను అమలు జరుపలేదు. వాటిని అమలు జరుపవలసినదని మాటిమాటికి ప్రజామండలి సంస్థాన ప్రభువుకు హెచ్చరికలు పంపుతోంది. రాజా లెక్కచేయలేదు. సరిగదా ఈ బాధనుకూడ తొలగిచుకొనే ఉద్దేశ్యంతో ప్రజామండలిపై నిషేధాజ్ఞప్రయోగించి దాని అధ్యక్షుని అరెస్టు చేయించాడు.

రాజా యిట్లు యీ ఒడంబడికను భగ్నంచేశాడు. బ్రిటిషుప్రభుత్వ ప్రతినిధి కూడా దీనికి బాధ్యుడే.

సంస్థానాధీశుల కుట్ర

అఖిలభారత సంస్థానాధీశుల సభ ఇటీవల బొంబాయిలో జరిగింది. వివిధ సంస్థానాలలో ప్రబలుతూన్న ప్రజా ఉద్యమాలను అణచడానికి, ఫెడరేషన్‌లో తమ అధికారాలు ఎక్కువ చేసుకోడానికిగల వివిధ మార్గాలనుగూర్చి చర్చించారు. అందు ప్రజా ఉద్యమం పట్ల వారవలంబించ దలచుకున్న విధానం మాత్రం ప్రతివారు గమనించాలి.

"వివిధ ప్రాంతాలలోని సంస్థానాలన్నీ తమ పోలీసు.మిలిటరీ సిబ్బందీలన్నీ కలిపి ఒక్కొక్క కేంద్ర దళంగా ఏర్పాటు చేసి, ప్రబలుతూన్న ప్రజా ఉద్యమాలను అణచడానికి వినియోగించాలి. వివిధ రాష్ట్రాలలో కాంగ్రెసు మంత్రి వర్గాలుండడంవల్ల సంస్థానాధీశులకు వారినుండి ఏ సహాయమూరాదు.ఆస్థితిలో తమతమ సంస్థానాలలోని చాలీ చాలని ఆధారాలతో ప్రజా ఉద్యమాలని అణచివేయడానికి యిది బాగా పనికి వస్తుందని ఒక నిర్ణయం. సంస్థానాలలో ఆందోళన చేస్తూన్న పైవారిని సంస్థానం నుండి తరిమివేయాలి. సంస్థాన నివాసులయిన ఆందోళకుల నోటిని అప్పుడప్పుడు తడుపుతూ గొంతు పెద్దదైనప్పుడు ఒకముద్ద నోట్లోకుక్కి ఆనోట్ల కుట్టివేయాలి. ప్రజామండలులను తల ఎత్తకుండా పుట్టుకలోనే తుంచివేయాలి. పలుకుబడి సంపాదించుకొన్న ప్రజామండలుల కార్యక్రమాన్ని సాంఘిక సమస్యలవైపు త్రిప్పి పెడదారిని పెట్టాలి. మొత్తంమీద ఈ విషయములో, సంస్కరణలు—నిర్బంధం అనే పద్ధతి అవలంబించాలి. గాంధీ పటేలు మొదలయిన కాంగ్రెసువాదులు బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పాటు కావాలంటూ సంస్థానాలలో యీ ఉద్యమాలను ప్రోత్సహిస్తున్నారు. బాధ్యతాయుత ప్రభుత్వాన్ని మాత్రం ఏ పరిస్థితిలోనూ ప్రజలకు ఇవ్వరాదు, సమయం వచ్చినపుడల్లా ప్రజలలో మత, కుల ద్వేషాలను రగుల్కొల్పి వారిలో వారికి పేచీలు పెట్టి ప్రజాఉద్యమాన్ని ధ్వంసంచేయాలి" అని సంస్థానాధీశులు బొంబాయిలో జరిగిన తమ సభలో నిర్ణయించుకున్నారు.

యిదివరలోనే అనేకమంది సంస్థానాధీశులు యీ ఎత్తులువేశారు. బ్రిటిషు ప్రభుత్వం కూడా వారికి తోడ్పడింది. కాని సంస్థానం వెలుపల ప్రజలు, రాజకీయ సంస్థలు, సంస్థాన ప్రజలకు బాగా సహాయంచేసిన ఒరిస్సా, రాజకోట మొదలయిన ప్రాంతాలలో వారు యీ ఎత్తుల వల్ల ప్రజలను చీల్చలేకపోయారు. అందు సంస్థాన ప్రజా ఉద్యమం విజయవంతంకావాలంటే కాంగ్రెసే స్వయంగా దానిని కూడానడిపించాలి. తాటస్థ్యపద్ధతి ఆపు చేయాలి.

కృష్ణాజిల్లా రైతుసంఘము
—మీటింగు నోటీసు—

కృష్ణాజిల్లా రైతుసంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశము యీ నెల 26 వ తేదీ మధ్యాహ్నము 12 గంటలకు జమీగొల్వేపల్లి గ్రామములో శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావుగారి యింటివద్ద జరుగును గాన సభ్యులందరు తప్పక విచ్చేయప్రార్థన.

చర్చనీయాంశములు:—

1. కైకలూరు గుడివాడ తాలూకాలలో రెమిషన్ ఆజమాయిషీ సందర్భంలో ప్రభుత్వోద్యోగులు పుచ్చుకున్న లంచములవిషయమై విచారించుట.
2. రైతాంగ విద్యాలయపు జమాఖర్చులు.
3. మునగాల ఎస్టేటు వ్యవహారములనుగురించి
4. సంఘంయొక్క జమాఖర్చులు.
5. యితరవిషయములు.

ఆరోజుననే అదే చోట 1 గంటకు రైతు, యువజన, విద్యార్థి, మహిళాసంఘముల సంయుక్త కార్యనిర్వాహకవర్గ సమావేశము జరుగును.

చర్చనీయాంశములు:—పయోజన విద్యావ్యాపకోద్యమము.

మార్గము:—జమీగొల్వేపల్లి, గుడివాడ, పామర్రు బస్సు లైనులో నున్నది.

బెజవాడ, 13-2-39. } కామినేని వెంకటప్పయ్య, అధ్యక్షుడు.

* * *

బెజవాడ ప్రెస్‌వర్కర్సు యూనియన్, బెజవాడ.

సాధారణ సమావేశము.

ది 5-2-39 తేదీన సాయంత్రం 5 గంటలకు దాసరి అప్పలస్వామిగారి అధ్యక్షతను సమావేశము ప్రెస్‌వర్కర్సు యూనియన్ ఆఫీసులో జరిగెను.

తీర్మానములు:—

1. చిత్తరంజన్ ప్రెస్‌లో పనిచేయుచున్న ఎ. దుర్గారావు అనే పనివానిని అక్రమంగా పనినుండి తొలగించినందులకు యజమానిచర్యను నిరశించుచూ అతనిని తిరిగి పనిలో ప్రవేశపెట్టుటకు అప్రెస్‌లోని పనివారలు తగు ఒత్తిడి చేయవలెనని హెచ్చరించుచున్నాము.

2. త్రిపురి కాంగ్రెసుకు శ్రీ సుభాస్‌బోసు గారు అధ్యక్షులుగా ఎన్నుకొనబడినందులకు యీ సభవారు సంతోషమును వెలిబుచ్చుచూ, కార్మికుల హక్కులు నెరవేర్చుటకు కాంగ్రెస్ మహాసంస్థ కార్మికవర్గమునకు అండగా నిలబడి సంపూర్ణ సహకారమొసర్చవలెనని కోరుచున్నాము.

3. దయోసిషియన్ ప్రెస్ కార్మికులు తమ సక్రమమైన కోర్కెలకై సమ్మెచేయుచున్నందులకు వారిని అభినందించుచూ, పికెటింగ్ చేయుచున్న 10 మంది పనివారలను అరెస్టుచేసి 2 నెలలు కఠినశిక్ష విధించినందులకు ప్రభుత్వపు చర్యను నిరశించుచూ, వారిని వెంటనే విడుదల చేయవలెనని ప్రభుత్వమును కోరుచున్నారు.

నూతన కార్యనిర్వాహకవర్గము.

కామ్రేడ్ పంచకర్ల కనకయ్య (అధ్యక్షుడు) యన్. సోమేశ్వరరావు (కార్యదర్శి) షేకు మహమ్మద్ ఖాందుసాహెబ్ (ఉపాధ్యక్షుడు) పాకాద లక్ష్మయ్య (సహాయకార్యదర్శి) మరి 13 గురు కార్యనిర్వాహక వర్గసభ్యులను ఎన్నుకొనిరి.

గమనించండి

ఆంధ్రరాష్ట్ర విద్యార్థులకు హెచ్చరిక.

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషను ఏ యితర పార్టీయొక్కగాని, వ్యక్తియొక్కగాని చెప్పుచేతలలోలేదు. కేవలం విద్యార్థుల సమస్యల పరిష్కారానికై ఏర్పడ్డ సంస్థ అది. "స్వాతంత్ర్యము, శాంతి, అభివృద్ధి" అను ఆశయాన్ని అంగీకరించే ప్రతి విద్యార్థికి, వ్యక్తిగతంగా తానేపార్టీకి చెందినాసరే, యీ సంస్థలో సభ్యత్వానికి అర్హత ఉంది.

ఆంధ్రరాష్ట్ర మందలి విద్యార్థుల దినదిన సమస్యలను పరిష్కరించే టందుకుకే సంస్థ కృషిచేస్తుంది. సంకుచితమైన రాష్ట్రాభిమానానికిది తావివ్వదు. పంద్రంగి కేశవరావుగారు బెజవాడలో దీనిపై గావించిన ఆక్షేపణలు నిరాధారాలు. పంద్రంగి కేశవరావుగా రాశించినట్లు ఆంధ్రదేశంలో వేరొకరాష్ట్ర విద్యార్థి సంస్థకు తావులేదని ఆంధ్ర విద్యార్థులందరూ చాటాలి. వీరినాయకత్వం మాకేమీ అక్కరలేదు. బెజవాడ ఆంధ్రా పార్లమెంటు రాజకీయాలను విద్యార్థులలోకి దిగుమతి చేయడం. పంద్రంగి కేశవరావుగారు మానివేస్తే పరువుదక్కుతుంది. నామం, రూపంకూడాలేని, ఆంధ్ర విద్యార్థి అసోసియేషన్‌ను ఒకదానిని కొత్తగా సృష్టించడానికి వీరుచేస్తూన్న ప్రయత్నాన్ని విద్యార్థులందరూ ప్రతిఘటించి దానిదరికి చేరవద్దని విద్యార్థులను హెచ్చరిస్తున్నాము.

ఇట్లు
వై. వి. కృష్ణారావు,
జాయింటు సెక్రటరీ,
ఆంధ్ర స్టూడెంట్సు ఫెడరేషన్.
యస్. వి. చలపతిరావు
ఆం. రా. వి. ఫె. కార్యనిర్వాహక సభ్యుడు
టి. వెంకటేశ్వరరావు
గుంటూరుజిల్లా విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి

* * *

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్.

యీనెల 19 వ తేదీ ఆదివారం నాడు రాష్ట్రమంతటా విద్యార్థి హక్కులనుగూర్చి సభలు జరిపి యీదిగువ కార్యక్రమం కొనసాగించవలసినదని విద్యార్థి సోదరులను కోరుచున్నాను. రిపోర్టు రాష్ట్రసంఘానికి

కార్యక్రమం

1. స్థానిక సెనెటర్లు, శాసనసభ్యుల దగ్గరకు డెమాన్‌స్ట్రేషన్.
2. విద్యార్థి సభ.

జి. రామకోటేశ్వరరావు.

* * *

బారువ జమీన్ రైతుల మహాసభ.


ప్రకాశం కమిటీ నివేదికను గురించి జమీన్ రైతుల అభిప్రాయాలను తెలియజేయుటకై గతమాసం 15 వ తేదీని మదరాసు మంత్రి వర్గము వద్దకు రాయబారం వెళ్ళి, తిరిగివచ్చిన జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ గౌతు లచ్చన్నగారిని దర్శించుటకై యీనెల 1 వ తేదీని బారువలో సాయంత్రం 6 గంటలకు అనేకమంది జమీన్ రైతుల సమావేశముకాగా తాలూకా కాంగ్రెసు కమిటీవారి యాజమున బహిరంగసభ జరిగెను. లచ్చన్నగారు ఉపన్యసిస్తూ, మంత్రులతో జరిపిన రాయబారమును గురించి, శాసన సభలో జరిగిన వాద ప్రతివాదనలను గురించి ప్రజలకు తెలియజేశారు. 31 వ తేదీని కాకినాడలో సమావేశమైన ఆం. రా. రైతుసంఘ తీర్మానాలను గురించి కూడా వివరించారు. పిమ్మట, ప్రకాశంకమిటీ నివేదికయందలి సూత్రాలను అంగీకరిస్తూ, బిల్లు యే తేదీని శాసనసభలో ప్రవేశపెట్టుదురో స్పష్టపరచనందుకును, రాష్ట్ర రైతు సంఘమువారి సూచనలను అంగీకరించినదీ—లేనిదీ ప్రకటించనందుకును విచారమును తెలియపరచుచు తీర్మానించబడెను.

* * *

తాడేపల్లి

సిమెంటు ఫ్యాక్టరీ లేబరు యూనియన్ ప్రధాన కార్యదర్శి మొదలగు వారిమీద కేసులు

డిశంబరు 17 వ తేదిని జరిగిన సమ్మె సమయమందు పనివారలలో నొకరు మరణించెను. తత్ఫలితానుసారముగా (యూనియన్ స్థాపించిన 10 రోజులకే) పోలీసువారు 7 గురుమీద కేసులు పెట్టిరి. వీరిలో లేబరు యూనియన్ ప్రధాన కార్యదర్శిగారగు పి. అమరేశ్వరావు గారుకూడ కలరు. ఫిబ్రవరి 9 వ తేదిన ముద్దాయిలకు సమనులు అందచేయబడినవి. 11 వ తేదిన నరసారావుపేటలో యీ 7 గురును డిప్యూటీ కలెక్టరుగారి యెదుట హాజరుకాగా పూచీకత్తులు తీసుకొని కేసు యీనెల 16 వ తేదికి వినుకొండలో తిరిగి వాయిదా వేయబడెను. పనివారిమీద కేసుల డిఫెన్సుకు యూనియన్ తగు శ్రద్ధ వహించి తీవ్రమైన ఆందోళన కూడ రాష్ట్రమంతటా జరిగేటట్లు చూడాలి.



ఆంధ్ర విద్యార్థి ఫెడరేషన్ మహాసభ—బెజవాడ.

ఢెంకనాల్ వీరులు

([illegible] వ పేజీ తరువాయి)

[illegible] సింగ్ [illegible] చూడలేదు. [illegible] [illegible] ల వారికి [illegible]. 20 [illegible] అని చెప్పాడు.

[illegible] [illegible] "[illegible]" [illegible] "[illegible]" [illegible] అన్నాడు [illegible] [illegible].

[illegible] సింగ్ [illegible] చేయడి ? అని అడిగాను.

[illegible] సింగ్ [illegible] వారి నాయకు. అది పోగొట్టడం. ఇతర రాజకీయ తీవ [illegible] "మా ప్రజలకు [illegible] ఉంటే ఎంత బలమో తెలుసు. [illegible] రాజా [illegible]" అన్నాడు. పోరాటం [illegible] ప్రభు [illegible], తను ఆయనాన్ని గురించి [illegible] చెప్పడం నేను [illegible] వినలేము [illegible].

ప్రతి ముఖ్య విషయం మీద సంస్థానం [illegible] ప్రజల [illegible] పోగుచేయ [illegible] మాలం. ఇల్లాంటివి రెండు [illegible]. ఆగస్టు 18 వ తేదీని [illegible]. దీనితో రాజా [illegible] గడిచింది. రెండవది [illegible] 12 వ తేదీన. [illegible] ప్రజా మండలి [illegible] రాజాధిరాజయింది. 8 [illegible] సంస్థా [illegible] 50 వేలకు [illegible] ప్రాయ [illegible].

నాథ [illegible]

ఒరిస్సా కాంగ్రెసు సోషలిస్టుపార్టీ నాయకు డీయన. [illegible] ఒరిస్సా కాంగ్రెసు సోషలిస్టుపార్టీ అంతా [illegible] మాట మీద కట్టి గట్టుకొని సంస్థాన ప్రజా ఉద్యమంలో అడుగు పెట్టి [illegible]. [illegible] నాథ [illegible] సంస్థాన ఉద్యమానికి కాంగ్రెసు [illegible]. [illegible] నాథ [illegible], ఇతర పార్టీ సభ్యుల మధ్య [illegible] అనాడు నాసం దోషానికి [illegible]. [illegible] సమ్మేళనంచి అప్పుడప్పుడే వచ్చిన నేను వారితో [illegible] ఐపోయాను.

వ న మా లి

మెజిస్ట్రేటు [illegible] దేశం [illegible]. [illegible] జైలు నుంచి బయటికి రాగానే కాంగ్రెసు సోషలిస్టు పార్టీలో చేరాడు [illegible] సంస్థానం [illegible] ప్రజామండలి ఏర్పాటు చేశాడు. దానికి కార్యదర్శి [illegible]. ఒరిస్సా సంస్థా నాలలో ప్రజా పోరాటానికి [illegible] ప్రథమం [illegible]. ఢెంకనాల్‌లో పోరాటం విజృంభిస్తే [illegible] అక్కడా [illegible]. [illegible] [illegible]. [illegible] ప్రస్తుతం [illegible] క్యాంపులో (అంటే పోరాట [illegible]) ఉన్నాడు. [illegible] ఆశ్చర్యపోయాను. [illegible] తడిసాను. [illegible] బాగా తెలిసి [illegible] చూశాను. [illegible] సమానా అది.

" [illegible] అంటే [illegible] నాకు [illegible] బాగా అర్థమైంది.

"[illegible]" [illegible] ఉంది" అన్నాడు [illegible]. [illegible] ప్రతిచోటా యీ విషయాన్ని [illegible] చేసింది.

యువ [illegible] చట్టం

([illegible] వ పేజీ తరువాయి)

[illegible] "[illegible]" [illegible].

[illegible] హిందూ ధర్మ శాస్త్రానికి [illegible] [illegible] ఎంత [illegible] చేయవచ్చునో అంత

యువజన సంఘాలు ఎలా పని చేయాలి?

(19 వ పేజీ తరువాయి)

యువజన సంఘాల [illegible] యువకుల [illegible]. కాంగ్రెస్ [illegible] [illegible] కాంగ్రెస్ నాయకత్వము [illegible] యువజన సంఘాల [illegible].

యువజన సంఘాలు, [illegible]. 1908 [illegible]. 1916 లో [illegible] యువజన [illegible].

[ఈ [illegible] పార్టీ వారి ఫైలులో పడియుంటోంది. అందుచే దీనికి [illegible] ప్రకటించుచున్నాము. — సం.]

[illegible] మెంబర్లు [illegible]. ఇండియా చట్ట [illegible] 'కంటిన్యూ లెజిస్లేటివ్ లిస్టు' ప్రకారం, రాష్ట్రీయ శాసన సభలు ఏజంట్ల [illegible] అన్నింటిలోను జోక్యం కలు

యిన్ స్వరూపముతో చేసిన తీర్మానములు మనసులేని [illegible] మార్చబోగినవి. [illegible] యువజన సంఘాలు జాతీయోద్యమాభి వృద్ధికి [illegible] నాయకత్వమునే అంగీకరించును. [illegible] విధానమును ప్రయోగించును.

యువజన సంఘాలు సర్వసాధారణముగా [illegible] స్వరూపముతో [illegible]. వారిని ప్రజానంద్ధ [illegible] రైతు కూలీ ఉద్యమా [illegible] కలిపేదు యువ్వాలి. అతడు [illegible] సహాయకారులుగాచెయ్యాలి. అప్పుడు జాతీయ విధానము యువజన సంఘాలు ఆచరణలోనికి తెచ్చుటేగాక, రైతు కూలీ ఉద్యమాలపట్ల ప్రతికూలుడు (ఒకమాదిరి) అయినవారిని తప్పుటయిగా చేయుటకు [illegible].

ప్రతి వర్గమునకు చెందిన యువకులు, వారి [illegible] శ్రద్ధ [illegible] యువజన సంఘాలు చూడాలి [illegible] కాంగ్రెస్‌చే ప్రజా సామాన్యమునకు [illegible] కార్యక్రమమును యువజన సంఘాలు ఆచరణలోనికి తెచ్చుటకు సహకారము చేసిన యెడల యువజనోద్యమము జాతీయ విధానమును [illegible] సహాయపడి యువజనోద్యమము తన పని నెరవేర్చిన [illegible]

గజేయగానవచ్చు.

ఈ అన్ని కారణాలను బట్టి, మద రాసు [illegible] పరిష్కార చిట్టాన్ని ప్యాసు చేయడానికి మదరాసు శాసన సభ్యులు అధికారాన్ని కలిగియున్నారు.

లంచగొండితనం

(18 వ పేజీ తరువాయి)

[illegible] ఉద్యోగమునుండి తొలగించవలసినదే. యీలాంటివి షుమారు 19 సిఫారసులను కమిటీవారు చేసియుండిరి.

మంత్రుల కర్తవ్యము

యీ రిపోర్టు ప్రకారం చట్టం ఏర్పడినదని నా నమ్మకం. మద్రాసు రాజధానిలో లంచగొండి తనం తక్కువగా లేకపోయినను, ప్రభుత్వ సహాయం లేకుండా పోగొట్టజాలము. మన మంత్రులలో కొందరు యీవిషయమై తీవ్రంగా యోచన చేయుటలేదు. మరికొందరు ప్రజలను మంచివారు కావలసినదని వేదాంతమును బోధ చేయుచున్నారు. మంత్రి వర్గమువారును, శాసన సభ్యులును శ్రద్ధ వహించనంతవరకు, లంచ గొండి తనము పోజాలదు.

శాసన సభ్యుల విధి.

[illegible] శాసనసభ్యులు ప్రజోపకారమైన [illegible] విషయములను ఏంతమాత్రము చదువుటగాని [illegible]. ఒక్కొక్కరు ఒక్కొక విషయము [illegible] బాగుగ చదివి, ప్రజలకు మేలుచేయు [illegible] మంత్రివర్గమును బలవంతపెట్టవలెను. మీటింగులకు వెళ్ళి చేతులెత్తినంత మాత్రమున [illegible] నెరవేర్చుకొనలేరు. యీ లంచ గొండి తనమును గురించి కొందరు శ్రద్ధ వహించి ప్రజలకు మేలుచేయుమని నా ప్రార్థన. లంచగొండి తనంవలన మనము చాల బాధపడు చున్నాము ముఖ్యంగా పల్లెలలో బాధలు ఎక్కువగా యున్నవి. పోలీసు, యక్సయిజు, అడవులు, [illegible] రిజిష్ట్రేషను డిపార్టుమెంటు [illegible] కాంగ్రెసు ఉద్యమాలలోపాల్గొని [illegible] నవారు సయితము, జిల్లా గ్రామ ములలో సీటి సప్లయికిగాను తాము లంచాలు యివ్వడమేగాక, తమ గ్రామం మొత్తంమీద జమచేసి యిరిగేషన్ ఉద్యోగస్థులకు ముడుపు చెల్లించుచునే యున్నారు. వీరికష్టాలే యీలా గుంటే ఇతరుల కష్టాలను గురించి చెప్పనవసర ముండదు. కాంగ్రెసు సంస్థకే అగౌరవ మయిన పని ప్రతి పల్లెను మీటింగులోను, మంత్రులకు యిచ్చే ప్రతి అడ్రసులోను లంచ గొండితనం మాన్పివేయుటకు ప్రయత్నములను చేయమని కోరవలెను.

జమీందారీ
రైతుల హక్కులకై
పోరాడేది
నవశక్తి

నవశక్తి

కార్మిక, కర్షక
రాజ్యం
కావాలంటుంది
నవశక్తి

నవశక్తి

త్రిపురీ సంచిక

మార్చి 8 బుధవారం

1857 నుండి **1938** వరకు

★

కాంగ్రెసు చరిత్ర

టెర్రరిస్టు ఉద్యమం

కమ్యూనిస్టు ఉద్యమం

సోషలిస్టు ఉద్యమం

★

కార్మిక కర్షకోద్యమాలు

ఇంకా ఎన్నో విప్లవ జీవితాలు! వీరగాధలు!!

త్రిపురీ కాంగ్రెసుకు స్వాతంత్ర్య శంఖారావం వినబడుతుంది। ఆనాడు, మరుగువడిన మన వీర చరిత్రల—ఉద్యమాల సంస్మరించుకోవాలంటే నవశక్తి ప్రత్యేక సంచిక చదవండి।

క్రౌన్ ¼ సైజున **100** పేజీలు – వెల పావలా

మీ ప్రకటనలకు మహదవకాశం! టారిఫ్‌కు నేడే వ్రాయండి!

మేనేజరు,
నవశక్తి,
గవర్నరుపేట, బెజవాడ.


Published by M. Chandrasekhara Rao } at Navasakti Press, Governorpet, Bezwada.
Printed by Tummala Venkata Ramiah }

సంస్థాన ప్రజా పోరాటం ఎలా నడపాలి? Regd. No. M. 3824

నవశక్తి

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ వారపత్రిక

సంపుటం 2 | బుధవారం 15-2-39 | బెజవాడ | సంచిక 10



స్పైన్ రిపబ్లిక్ ప్రభుత్వం మాడ్రిడ్‌ను కేంద్రంగా జేసికొని ఫేసిస్టుల నెదుర్కుంటున్నది.

నవశక్తి

చందా వివరాలు

సంవత్సర చందా	రూ 3-0-0
అర్ధ సంవత్సర చందా	1-10-0
విడిప్రతి	0-1-0

బర్మా రేట్లు

సంవత్సర చందా	రు 5-0-0
విడి ప్రతి	0-1-6

ప్రకటన రేట్లు

"కాలం" వెడల్పు 2" (2 అంగుళాలు)

20 అం॥ లోపల ప్రతి అంగుళానికి	రూ.	0-6-0
20" అం॥ పైన	,,	0-4-0
100" అం॥ పైన	,,	0-3-0
పేజీ	రు 10-0-0 లు	
½ పేజీ	6-0-0 లు	
¼ పేజీ	3-0-0 లు	

షరా:—ఈ రేట్లుపైన కమిషన్‌లు. డిస్కౌంటులు ఇవ్వబడవు. రు 0-8-0 లకు తక్కువ ప్రకటనలు తీసుకొనబడవు. నెలకగు డబ్బు ముందుగా ఇవ్వవలెను.

ప్రత్యేక చోటునకు, ప్రత్యేక రేట్లు.

* * *

చందాదారులను చేర్పించాలి!

ఫిబ్రవరిలో ఈ క్రింది విధంగా జేర్పించాలని ...లో లిస్టు ఇచ్చినాం. ఈ "కోటా"ను పూర్తి అయేటట్లు పార్టీ సభ్యులు, సోషలిస్టు అభిమానులు, ప్రజాసామాన్యము పని చేస్తారని ఆశిస్తున్నాం. ముఖ్యంగా పార్టీసభ్యులు తీవ్రంగా పనిచేసి 'కోటా' పూర్తిచేస్తారని నమ్ముతున్నాం.

	ఫిబ్రవరి నెల కోటా	మొదటి వారంలో చేర్పించినది.
...శాఖపట్టణం	5	2
...గోదావరి	30	1
...గోదావరి	50	12
...ష్ణా జిల్లా	50	10
...ంటూరు	30	12
...ల్లూరు	20	12
...యలసీమ	10	0
...తర స్థలాలు	5	0
	200	49

విదేశాలలో మా ఏజెంట్లు

ఉ. కాళిదాసు, 209 ఫేయర్ స్ట్రీట్
రంగూన్.

వర్కర్సు బుక్ షాప్, 14 కింగ్సు స్ట్రీట్,
లండన్. W. C. 2.

హోనా స్టీఫెన్ సాంటిసావ్, 112 ఈస్ట్ 19 వ స్ట్రీట్,
న్యూయార్కు సిటీ.

అచ్చయిపోయింది!

పాలస్టైన్

పాలస్టైన్

...లస్టయిన్ కాన్ఫరెన్సు ఫలితాలు కూడా చేర్చి అందిస్తాం.
మీకాపీకి ఇపుడే వ్రాయండి!

నవశక్తి కార్యాలయం,
గవర్నర్‌పేట, బెజవాడ.

సంపుటం 2 — సంచిక 10

నవశక్తి

బుధవారం — 15-1-39

సంపాదకవర్గం: మద్దుకూరి చంద్రశేఖరరావు (సంపాదకుడు). కంభంపాటి సత్యనారాయణ. పుచ్చలపల్లి సుందరయ్య. తుమ్మల వెంకట రామయ్య.

సంస్థాన ప్రజా పోరాటం ఎలా నడపాలి?

కాంగ్రెసు ఏకైక ప్రతినిధిగా వెళ్ళిన గాంధి మహాత్ముడు రౌండుటేబిలు సభలో, సంస్థాన ప్రజలు మొత్తుకొన్నా సంస్థాన ప్రజా ప్రాతినిధ్యాన్ని గురించి తలపెట్టలేదు. ఆసంగతి సంస్థానాధీశుల సుహృద్భావానికే వదలాలన్నాడు. 1935 లో కాంగ్రెసు ఎసెంబ్లీ పార్టీ నాయకుడైన భూలాభాయిదేశాయి మైసూరు ఉపన్యాసంలో "రాజు భారతీయుడగుటచే ప్రజలు స్వాతంత్ర్యానికి పునాది యిదివరకే కల్గివున్నారని" శెలవిచ్చాడు. నాడు భారతీయులు అంతా ఒకటేనని గాంధేయుల భ్రమ.

1857 ప్రధమ భారత స్వాతంత్ర్య పోరాటము రాజ్యాలు గోల్పోయిన భారత నరేంద్రుల నాయకత్వాన జరిగింది. దాన్ని అణచివేసిన తరువాత బ్రిటీషు ప్రభుత్వం తన రాజనీతిలో ఒక మార్పు తెచ్చింది. విప్లవ సమయములో తమకు నైజాం, మైసూరు వగయిరా నరేంద్రులు గావించిన సహాయాన్ని గమనించింది. సంస్థానాలను ఏదో వంకతో రద్దుచేసి సామ్రాజ్యంలో కలుపుకొను ప్రయత్నాలను మానింది. నాటినుండి బ్రిటీషు యిండియాలో ప్రజా తిరుగుబాట్లు నడచుటకు సామ్రాజ్యవాదులకు సంస్థానాధీశుల సహకారముంది. సంస్థానాలలో ప్రజాఉద్యమాల నడంచుటకు బ్రిటీషు పటాలాల తోడువుంది. బ్రిటీషు సైన్యాలచే రక్షింపబడనిచో మధ్యయుగపు నిరంకుశత్వానికి ఆటపట్టయిన యీ సంస్థానాలు ఏనాడో ప్రజా విప్లవాలకు ఆహుతి అయ్యేవి. యీ సత్యాన్ని గాంధేయులు గమనించక పోవుటయే పై భ్రమకు కారణము.

హరిపురా కాంగ్రెసులో స్వదేశ సంస్థానాల ప్రజా ఉద్యమానికి కాంగ్రెసే నాయకత్వం బూని నడపాలనీ, ఫెడరేషన్‌కు వ్యతిరేక పోరాటములో అది ఒక భాగమని సోషలిస్టులు, కమ్యూనిస్టులు వాదించారు. గాంధేయులు సంస్థానాలలోని కాంగ్రెసు సంఘాలు బలహీనమైనవనీ, కాంగ్రెసు జెండా గౌరవాన్ని కాపాడజాలవనీ అన్నారు. అందుచే కాంగ్రెసు సంస్థానాలలో జోక్యం కల్గించుకోరాదన్నారు : తటస్థ విధానమే శరణ్యమన్నారు.

సంస్థానాలు భారత భూమిని మూడవవంతు నాక్రమించాయి. వానిలో భారతీయులలో నాల్గవ వంతు ప్రజలు వున్నారు, ఈ యేడాది దేశ మంతటా సంస్థానాలలోని ప్రజలు యుగాలనుండి తామనుభవించుచున్న కష్టాలను తొలగించుకోడానికి, పౌరసత్వ హక్కుల కొరకు, బాధ్యతాయుత ప్రభుత్వం కొరకు పోరాటం సాగించుతున్నారు. మైసూరు సంస్థానంలో విదురాశ్వద్ధం కాల్పులలో ప్రజల ప్రాణాలు బలిగొనబడ్డాయి : కాని గాంధేయులు ప్రజలకు పోరాటం మాని పిటీషన్లతో తృప్తిపడమన్నారు. తిరువాన్కూరులో ప్రజాసామాన్య మంతా ఐక్యతతో పోరాటం సాగించుతూంటే, గాంధీజీ దివాన్‌పై ఆరోపణలున్నాయి గాన పోరాటం చాలించా లన్నాడు. ఒరిస్సాలోని 70 వేల జన సంఖ్యలో 50 వేల మంది ప్రజలు నరేంద్రుని నిరంకుశత్వాన్ని సహించలేక బాధ్యతాయుత ప్రభుత్వంకోసం రెండు సభలలో పాల్గొన్నారు. అనేక భీభత్సాలకు గురి అయ్యారు. టల్చేరు అనే మరియొక ఒరిస్సాసంస్థానంలో 30 వేలమంది సంస్థానాన్నే వదలి వెళ్ళారు. బ్రిటిషు ప్రభుత్వం రాజా సహాయానికి పటాలాలను పంపింది. ఐనా అఖిల భారత కాంగ్రెసు కమిటీ ఢిల్లీ సమావేశంలో సోషలిస్టులు, కమ్యూనిస్టుల వాదనలను తోసివేసి, గాంధేయులు తటస్థవిధానాన్నే పునశ్చరణ చేసింది.

నరేంద్రులు ప్రజా ఉద్యమాలను దౌర్జన్యయుత మని సాకు చెప్పి బ్రిటీషు సామ్రాజ్య సైన్యాల సహాయం పొందుతున్నారు. కాని సంస్థాన ప్రజా ఉద్యమంలో బయటి కాంగ్రెసు వాదులు పాల్గొనరాదని గాంధీజీ సలహాపై కాంగ్రెసు వర్కింగు కమిటీ సలహా నిచ్చింది. ఒరిస్సా రాష్ట్ర కాంగ్రెసు కమిటీ నిషేధాన్నే ప్రకటించింది. గాంధేయుల ఈతటస్థ విధానము ఇటు ఫెడరేషనుకు వ్యతిరేకముగా పోరాడవలసిన మన పక్షములో బ్రిటీష్ యిండియా ప్రజలను, సంస్థాన ప్రజలను వేరుపరచింది. అటు మనను దోచుకొనే బ్రిటీషువారు, వారిని దోచుకొనే నరేంద్రులు కలసారు. సంస్థాన ప్రజా ఉద్యమాన్నిఅణచుటకు బ్రిటీషు సామ్రాజ్యవాదులు తోడ్పడుతున్నారు.

చిట్టచివరకు ఇంతకాలం నుంచి తటస్థవిధానాన్ని సమర్ధించుతున్న వల్లభాయి పటేల్ రాజకోట పోరాటములో కలుగచేసుకొన్న బ్రిటిషు పభుత్వాన్ని నిరశించాడు. తటస్థ విధానానికి పోషకులైన గాంధీజీయే, బ్రిటిషు ప్రభుత్వము నరేంద్రులవైపు జోక్యము కల్గించుకొనుటను నిరశించాడు. బ్రిటిషు ప్రభుత్వము కాంగ్రెసు మంత్రుల సహకారాన్ని ఈ పరిస్థితులలో పొందజాలదన్నాడు. ఒరిస్సాలో కాంగ్రెసు ప్రధాని విశ్వనాధదాసు ప్రజా మండలి సేవకులను సంస్థాన ప్రభుత్వానికి అప్పజెప్ప నిరాకరింకాడు.

సర్దార్ పటేల్ గుజరాత్ రాష్ట్ర కాంగ్రెసు కమిటీకి ఉపన్యసించుతూ యిలా చెప్పాడు. "మనము యిదివరకు భారతదేశములో ఎన్నడు వీక్షించనంతటి భీకర సంగ్రామ సమీపములో వున్నాము. ఇది సంస్థానాలకు సంబంధించి నంతవరకు అంతిమ సంగ్రామము. పోరాటానికి సన్నిద్ధముగా ఉండండి."

సంస్థాన ప్రజా పోరాట ప్రాముఖ్యతను గాంధేయులు గుర్తించినందులకు మనము సంతోషిస్తాము. కాని గాంధీజీ, "వైస్రాయిని ఈ సమస్యను చక్కగా పునరాలోచించమని కోరతాను. నేడు బ్రిటిషు యిండియాలో బ్రిటిషు ప్రభుత్వముతో సహకారము చేస్తున్న కాంగ్రెసు, సంస్థానాలలో శత్రువుగా యెంచబడుట సహింపరానిది" అని వ్రాస్తున్నాడు. అంటే హృదయ పరివర్తనములో భ్రమ వదలలేదనేగదా ? శత్రువును శత్రువుగా ఎంచక సామ్రాజ్యవాదులు స్వాతంత్ర్యాన్ని దయతలచి యిస్తారనుకోడము ఆత్మ వంచనయే !

"స్పష్టంగా చెప్పాలిసి వస్తే నేను సంస్థాన విషయములో జోక్యము కలుగజేసుకోను—అటులే పొలిటికల్ ఏజంటుకూడ తటస్థంగా ఉండాలి" అని ఆశిస్తు ఉన్నాడు గాంధీజీ. పోరాట గమనములో తటస్థ విధానము నాశనమయింది. అట్టి తటస్థ విధానం, మరల సూచించుట పోరాటానికి ద్రోహం జేయుటయే. కాన నేడు కాంగ్రెసు కర్తవ్యం—ఒక రాజకోట, జైపూరే కాదు—యావద్భారత సంస్థాన ప్రజా ఉద్యమాలకు నాయకత్వము వహించి, పోరాటాన్ని ముందుకు సాగించుట.

అంతేకాదు. స్వదేశ సంస్థానాల ప్రజా పోరాటానికి, బ్రిటీషు ఇండియానుండి వాలంటీర్లను, ధనమును, పంపులు చాలదు. సంస్థానాధీశుల రక్షణ చట్టాన్ని ధిక్కరిస్తూ, బ్రిటీషు ఇండియాలో కూడ లక్షలకొలది జెయిళ్ళకు వెళ్లుట, లాఠీలకు తుపాకులకు గురిఅగుట కూడ చాలదు. స్వదేశ సంస్థానాలలో, బ్రిటీషు ఇండియాలోను, కార్మికుల హక్కులను, రైతుల హక్కులను, కాంగ్రెసు నిర్ణయిస్తూ, దానిని అమలు జరుపుకొమ్మని ప్రజా సామాన్యానికి ఉత్తరువు లివ్వాలి. అమలు జరుపమని కాంగ్రెసు సంఘాలకు, ఉత్తరువు లివ్వాలి. మన కాంగ్రెసు మంత్రులు రాజీనామా ఇవ్వకూడదు. డిస్మిసు చేయబడితే బ్రిటన్‌కు ప్రతిగా ప్రభుత్వాన్ని సాగించాలి. రాజ్యాంగ పరిషత్తును సమావేశపరిచి నూతన రాజ్యాంగాన్ని నిర్మించాలి. దీనికి బ్రిటీషు ప్రభుత్వము అడ్డమువచ్చి చేసే ప్రయత్నాలనన్నింటిని భగ్నము చేయటానికి తయారు కావాలి.

ఈలా చేయనిచో తిరిగి మన స్వాతంత్ర్య పోరాటము 1920, 1930-32 లలో వలెనే సంకుచితమయి భగ్నమవుతుందని గాంధేయులు గ్రహించాలి. దేశములోని అతివాదులందరి కర్తవ్యము, స్వాతంత్ర్యము కోరే ప్రతి వ్యక్తి కర్తవ్యము ఇదివరకు మన పోరాటాలలో చేసిన తప్పిదాలను తిరిగి చేయకుండ ఉండుటయే: చేయనీయకుండ చూచుటయే.

ఇపుడు పోరాటాన్ని సంస్థానాలకే వర్తించునటుల చేయుటకు గాంధేయులు చూస్తున్నారు. రాజీకై సామ్రాజ్యవాదులవైపు వెనుదిరిగి జూస్తున్నారు. ఈభ్రమను వదలి రాజీ లేని విప్లవ పంథాను స్వాతంత్ర్య పోరాటాన్ని కొనసాగించాలి. బ్రిటీషు యిండియాలోని, సంస్థానాలలోని ప్రజా సామాన్యాన్ని, సామ్రాజ్యవాదానికి సంస్థానాధీశులకు వ్యతిరేకముగా, ఏకముఖాన భుజం భుజం కలిపి అంతిమ పోరాటానికి సంసిద్ధం చేయాలి.

వారంరోజు విశేషాలు

మదరాసు జైళ్ళలో మజ్జిగ సప్లై

మదరాసు రాజధానిలో జైళ్ళ పరిపాలననుగురించి పబ్లిక్ ఇన్ఫర్మేషన్ మంత్రిగారు మొన్న 9 వ తేదీని ఒక ప్రకటన చేశారు. "సి" క్లాసు ఖయిదీ లందరికీ మజ్జిగ సప్లయి ఒక్కొక్కనికి 2¾ ఔన్సుల పాలు ఈయ బడుతూన్నవని ఆ ప్రకటనలో వుంది. కాని, నెల్లూరు సబ్ జయిలులో ఆవిధముగా ఈయబడటములేదనిన్నీ. ఖైదీల విచారణ కాలములో మాత్రమే, అనగా శిక్షించబడక పూర్వము, మజ్జిగ సప్లయి చేయబడాలి అనే ప్రభుత్వపు ఉత్తరువు నెల్లూరు జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షునికి చూపబడినదనిన్నీ — తెలుస్తోంది. ఇదే నిజమైతే, యింతకంటె గర్హనీయమైన విషయము మరొకటి ఉండదు. ఎందువల్లనంటే, మజ్జిగ సప్లయి విషయమై ప్రభుత్వం చేసే ప్రకటనలు నిజమే నని ప్రజలు విశ్వసిస్తున్నారు. మదరాసులో ఒక ప్రెస్ సమ్మె సందర్భములో జైలు శిక్ష విధించబడిన కామ్రేడ్ సోమేశ్వరరావు విడుదల అయి, యీ విధముగా చెప్పాడు: "ప్రజా ప్రతినిధుల ప్రభుత్వములో కూడా జైలు చాలా దుస్థితిలో ఉంది. జైల్లో నన్ను చాలా ఘోరముగా ట్రీట్ చేశారు. అప్పటికీ, యిప్పటికీ జైళ్ళ సంస్కరణ ఏమీ జరగలేదు."

కాంగ్రెసు మంత్రుల పరిపాలనను గురించి ఒక కాంగ్రెస్ కార్మికుడు యీ విధముగా పలుకుట కవకాశ మిచ్చి నందుకు మదరాసు మంత్రివర్గం సిగ్గుపడవలసి యుంది.

సంకుచిత దేశాభిమానం

ఇండియాకు—బర్మాకు మధ్య గల వర్తకపు ఒడంబడిక రద్దు చేయబడాలి—అంటూ కాంగ్రెసు సభ్యులు కేంద్ర శాసన సభలో ప్రతిపాదించిన తీర్మానము ఆమోదించబడినది. కాని, కాంగ్రెసు సభ్యుల ఉపన్యాసాల ధోరణి చూస్తే మాత్రము విచారము, భయము కలుగక మానదు. భారతీయ వ్యాపారస్థులమీద బర్మన్ ప్రజలు దౌర్జన్యము సాగించినందువల్లనే బర్మా ప్రభుత్వము ఆ "అల్లరుల"ను సహించి ఊరుకొంది, అని ఒక సభ్యుడన్నాడు. తిరుమలరావుగారు బర్మా మంత్రుల చేతకాని తనాన్ని ఖండించారు.

ఇండియా, బర్మాదేశము కూడా బ్రిటిషు ప్రభుత్వాపిపే; భారతీయులు, బర్మన్లు కూడా స్వాతంత్ర్యము కొరకు పెనుగులాడుతున్నారు, బర్మా ప్రజల యీ స్వాతంత్ర్య పోరాటములో అడ్డు తగిలిన భారతీయ పెట్టుబడిదార్లు బర్మన్ల క్రోధానికి గురికావడములో ఆశ్చర్యము ఏముంది? ఆదీ గాక, బర్మన్ల ఉద్యమము ఎక్కువగా బ్రిటిషు పెట్టుబడిదార్లమీదను, బర్మన్ ప్రభుత్వము మీదను, బర్మా విద్యాలయాధికార్ల మీదనే గాని భారతీయుల మీద కాదని యీ కాంగ్రెసు సభ్యులు ఎందుకు గుర్తించరేరో! ఇప్పటికీ బర్మా జాతీయోద్యమాన్ని అణచడానికి బర్మా ప్రభుత్వము చేసూన్న విరంకుశ చర్యలు సరిపోవు అని విలపించే ఎసంబ్లీ కాంగ్రెస్ సభ్యుల సంకుచిత దేశాభిమానాన్ని నిరసించవలసి యున్నది.

రాజాజీ—ఐ సి ఎస్. ఆఫీసర్లు

ఒక భారతీయుణ్ణి బర్మా ఏజంటుగా పంపడానికి కేంద్ర ప్రభుత్వము నిశ్చయించుకొంటే, హచ్చిన్సన్ అనే ఒక యూరపియన్ ఐ. సి. యస్. ఆఫీసర్ని సిఫార్సు చేశాడట మన మదరాసు ప్రధాని రాజాజీ. దాని ప్రకారము హచ్చిన్సన్ బర్మాకు పంపబడ్డాడు. ఈవిషయము ఢిల్లీ ఎసంబ్లీలో ప్రభుత్వ సభ్యుడు తెలియ జేశాడు. బర్మాలో భారతీయులకీ, బర్మన్లకీ మధ్య గల తగాదాలను పరిష్కరించడానికి యూరపియన్ ఆఫీసరు కావలసి వచ్చాడు రాజాజీకి. ఇంత చిన్న విషయములో భారతీయుల యందు విశ్వాసము లేక యిట్టి ప్రజా ప్రతినిధులు, వర్తించడం గర్హనీయం.

ఒకకాంగ్రెస్ వాది తెలివి తక్కువ

మధ్యపరగణాలలో సదాశివ పండిట్ అనే ఒక కాంగ్రెస్ ప్రచారకుని మీద విదర్భ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ డిసిప్లినరీ చర్య తీసుకొంది. 2 సంవత్సరాల వరకూ యే కాంగ్రెసు అధికార స్థానానికి ఎన్నుకొనబడ కూడదని ఆతని మీద ఆంక్ష విధించినది. దాని మీద, అతడు అకోలా సబ్ జడ్జీ యెదుట రాష్ట్ర కమిటీ అధ్యక్షుని ఉత్తరవును రద్దుపరచవలసినదని సివిల్ దావా వేశాడు. జడ్జీ అంగీకరించలేదు.

దీనిని బట్టి, అసంతృప్తిచెందిన ఈ కాంగ్రెసువాది ఏవిధముగా బ్రిటిషు ప్రభుత్వోద్యోగిని ఆశ్రయించి తన తెలివితక్కువతనాన్ని వెల్లడిచేసుకొంటున్నాడో బోధపడుతుంది.

బ్రిటన్ తో వర్తకపు ఒడంబడిక

ఢిల్లీ ఎసంబ్లీలో కాంగ్రెసు సభ్యులడిగిన ప్రశ్నలకు జఫరుల్లా (ప్రభుత్వ వ్యాపార సభ్యుడు) జవాబిస్తూ, గ్రేట్ బ్రిటన్ తో ఇండియా ప్రభుత్వము చేసుకొనబోయే వర్తక ఒడంబడిక శాసన సభలో ప్రవేశపెట్టబడుననీ; దానిమీద ప్రభుత్వ ప్రతినిధి సంతకము చేసిన తరువాతనా, అంతకు పూర్వమా? అని అడిగిన ప్రశ్నకు జవాబుగా, ఆ విషయము ఇంకా పరిశీలనలో ఉన్నదనీ, శాసన సభ్యుల అభిప్రాయము ఏ విధముగా ఉన్నా, సంతకం చేసే బాధ్యత ప్రభుత్వానిదేననీ—చెప్పాడు.

శాసన సభ్యుల అభిప్రాయాలంటే ప్రభుత్వానికి ఎంత నిర్లక్ష్యముగా ఉందో యీ జవాబు తెల్పుతుంది. వ్యాపార విషయాలలో బ్రిటిషు పెట్టుబడిదార్ల లాభాలను కాపాడ్డానికే భారత దేశములో ప్రభుత్వం ఉంది. నీతికి అనుకూలమైన ఒడంబడికకే ఇండియా ప్రభుత్వము తల ఒగ్గుతుంది. వచ్చే ఫెడరేషన్ లో కూడా బ్రిటిష్ వ్యాపారస్థులకు ఎన్నో రక్షణలు కల్పించబడ్డాయి.

అమ్మకపు పన్నులు

సరకుల అమ్మకముమీద పన్నులు విధించే హక్కు ఇండియా ఆక్టు ప్రకారము రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్నదని ఆ మధ్య ఫెడరల్ కోర్టు ఒక తీర్పు యిచ్చింది. ఆదాయం తక్కువ, ఖర్చు ఎక్కువగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలకు యీ తీర్పు కొంతవరకు అనుకూలిస్తుంది. రేపు వచ్చే కొత్త బడ్జెటులో మదరాసు మంత్రివర్గమువారు పెట్రోలుమీద గ్యాలన్ 1కి అణన్నర చొప్పున అమ్మకపు పన్ను విధించడానికి నిశ్చయించుకొన్నట్లు తెలుస్తుంది. ఇదే విధముగా, యు. పి., సి. పి., బొంబాయి మొదలైన కాంగ్రెసు రాష్ట్రాలలో కూడా వేర్వేరు సరకులమీద అమ్మకపు పన్ను విధించడానికి పూనుకొన్నారు. కాని, యీ మాత్రం స్వల్ప విషయానికే కేంద్ర ప్రభుత్వము సహించేటట్లు కనపడ్డంలేదు. ఫెడరల్ కోర్టుయొక్క తీర్పువల్ల తనకు వచ్చే నష్టాన్ని రాకుండా చేసుకోడానికి ప్రీవీ కౌన్సిలో అప్పీలు చేద్దామా, అని ఆలోచిస్తున్నారు. రాష్ట్ర స్వపరిపాలనలో భారతీయుల కిచ్చిన హక్కులు ఎంత స్వల్పమో రుజువు చేయడానికి ఈ ఒక్క ఉదాహరణ చాలు.

భారత నౌకా దళం.

భారత నౌకా దళానికి సంబంధించిన 'ఇండియన్ నావల్ రిజర్వు ఫోర్సెస్ డిసిప్లిన్ బిల్లు' ఢిల్లీ ఎసంబ్లీలో ప్రభుత్వ సభ్యుడు ప్రతిపాదించాడు. దాని ప్రకారము, భారతదేశానికి నిజమైన నౌకాదళము ఒకటి ఉన్నట్టూ, దాని మీద శాసన సభ్యులకు అధికారం ఉన్నట్టూ అర్థం వస్తోంది. అదనముగా కొన్ని లక్షల రూపాయలు నౌకాదళానికి ఖర్చు చేసి, సిబ్బందిని వృద్ధి చేసి, ప్రపంచములో ఏ మూల బ్రిటిషు సామ్రాజ్యానికి అవసరమని తోస్తుందో అక్కడికి తీసుకుపోయే అధికారము యీ బిల్లు ప్రభుత్వానికి యిస్తుంది. శాసన సభ్యులు 56 : 45 వోట్లతో ప్రభుత్వాన్ని ఓడించారు. కాని, డిఫెన్సు వ్యవహారాల్లో గవర్నర్ జనరల్ శాసనసభ్యుల అభిప్రాయానికి విరుద్ధముగా వెళ్ళవచ్చును. రాబోవు ప్రపంచ సంగ్రామములో భారతీయులు బ్రిటన్ కి సహాయము చేయజాలరని మాత్రము ఎసంబ్లీ శాసనసభ్యులు స్పష్టంగా ప్రభుత్వానికి తెలియచేశారు.

బ్రిటిష్ వైఖరి

భారత సైనికదళములో తీసుకురావలసిన మార్పులను గురించి బ్రిటిష్ సభ్యులతో గూడిన ఛాట్ ఫీల్డు కమిటీవారు ఏ యే సిఫార్సులు చేశారో అవి ఎసంబ్లీలో చర్చించకూడదనీ, నివేదిక అసలు ప్రకటించనేబడదని-తెలియచేశాడు. ఆఫ్ఘన్ విమానాలను నడిపే నిపుణులకు ఇండియాలో తరిఫీదు యివ్వడానికి ఎంత ఖర్చుఅవుతుందో అదంతా మన ప్రభుత్వమే భరించి తీరాలి, అంటూ ఓగిల్వీ (డిఫెన్సు సభ్యుడు) జవాబిచ్చాడు. 1936 నవంబరు మొదలు 1938 డిసెంబరువరకూ వజీర్ స్థాన్ ప్రజల అశాంతిని అణచడానికై బ్రిటిషు ప్రభుత్వము మన ఖజానాలోనుంచి 242 లక్షల రూపాయలు ఖర్చు చేసినదని కూడా చెప్పాడు. ఈఅంశాలనుగురించి కాంగ్రెస్ సభ్యులు ఎడ్జర్నమెంటు తీర్మానాల్ని ప్రతిపాదించ దలచుకొంటే వైస్రాయి అనుమతి యివ్వలేదు. డిఫెన్సు విషయంలో బ్రిటిష్ వైఖరి ఎట్లా ఉన్నదో వీటివల్ల స్పష్టమౌతోంది. రాబోయే ప్రపంచ సంగ్రామములో

ఉపయోగానికి 20 కోట్ల యిసుక బస్తాలు బెంగాలు జూట్ మిల్లులలో తయారు చేయడానికి బ్రిటిషు ప్రభుత్వము ఆర్డరు చేసింది. ఇండియాను తమ స్వలాభానికి ఏ విధముగా ఉపయోగించు కొంటున్నారో యిది తార్కాణం. కాని, యుద్ధం వస్తే, మన కార్మికుల చైతన్య జ్వాలలు బ్రిటీషు సామ్రాజ్యాన్ని అంతమొందించగలవని ప్రభుత్వానికి యిప్పుడు తెలియదు.

బెంగాల్ లో నిర్బంధ విధానం

బెంగాల్ ప్రభుత్వము తన నిర్బంధ విధానంద్వారా బ్రిటిష్ ప్రభుత్వానికి అండయై నిలుస్తోంది. "బసుమతి" పత్రికా సంపాదకుని పైన, ప్రచురణకర్తపయిన రాజద్రోహ నేరము బనాయించింది. సంస్థాన ప్రజా ఉద్యమాన్ని గురించి వ్రాసిన వ్యాసానికి "యుగాంతర్" పత్రికకు వార్నింగ్ ఇచ్చింది. విమలప్రతిభాదేవిచే రచింపబడిన "నవయుగ జ్వాల" అనే గ్రంథాన్ని నిషేధించారు. ఎరస్టులు, శిక్షలు, యిండ్ల సోదాలు మితి మీరుతున్నాయి. మృత్యుశయ్యమీద నున్న తల్లిని చూడ్డానికి జోగేష్ ఛటర్జీ బెంగాల్ సరిహద్దులు దాటి రాకూడదని నిషేధించారు. 40 మంది రాజకీయ ఖయిదీలను గత 20 రోజులలో విడిచి పెట్టారు. కాని ఇంకా 200 మంది జయిళ్ళలో మ్రగ్గుతున్నారు. రేపో మాపో నిరసనవ్రతం ప్రారంభింప నున్నారు.

కలకత్తా మునిసిపల్ బిల్లు

వచ్చే బెంగాల్ శాసన సభలో హక్ మంత్రివర్గము "కలకత్తా మునిసిపల్ బిల్లు" ఒకటి ప్రతిపాదించబోతోంది. దాని ప్రకారము, కలకత్తా మునిసిపాలిటీలో 92 రు సభ్యులకు బదులు 99 గురు ఉంటారు. వారిలో 46 గురు సాధారణ నియోజక వర్గము వల్లనూ, మిగిలినవారు ప్రత్యేక నియోజక వర్గాల వల్లనూ ఎన్నుకొనబడతారు. మహమ్మదీయులకు 22, ఆంగ్లో ఇండియనులకు 2, యూరపియనులకు 12, కార్మికులకు 2 చొప్పున సీట్లు ప్రత్యేకించబడతాయి. పదిమంది నామినేటెడ్ సభ్యులుంటారు. బెంగాల్ లోని జాతీయ ప్రతికూల మంత్రివర్గము తన స్థానాన్ని బలపరచుకోవడానికి యీవిధముగా ప్రత్యేక నియోజక వర్గాలు ఏర్పాటు చేయబోతోంది. రాష్ట్ర శాసన సభలలో నేడు అమల్లో ఉన్న ప్రత్యేక నియోజక వర్గాలు ఏవిధముగా జాతీయైక్యతకు విరుద్ధమో ఎల్లరికీ తెలిసిన విషయమే. ఈ సూత్రమువల్లనే హక్ మంత్రివర్గము అధికారానికి రాగలిగింది. తన, చేతిక్రింద ఉన్న కలకత్తా మునిసిపాలిటీలో కూడా యీ విష బీజాన్ని నాటి తన కర్తవ్యాన్ని నెరవేర్చ దలచుకొన్నాడు బెంగాల్ ప్రధాని హక్!

పశ్చిమ కృష్ణా కాంగ్రెస్

రద్దుచేయబడిన 35,000 మంది కాంగ్రెస్ సభ్యుల సభ్యత్వము విషయంలో తుదినిర్ణయము చేయబడే వరకు పశ్చిమ కృష్ణా జిల్లా కాంగ్రెసు ఎన్నికలను నిలిపియుంచవలసిందని సుభాస్ బోసు అం. రా. కాం. కమిటీ అధ్యక్షునికి తెలియజేశాడు. సాధ్యమయినంత త్వరలో ఒక నిష్పాక్షిక విచారణ కమిటీని నియమించి రద్దుచేయబడిన వారి సభ్యత్వమును తిరిగి నెలకొల్పడానికి సుభాష్ బోసు పూనుకొనవలసి యుంది.

రాజాజీ ఫెడరేషన్

మదరాసు ప్రధాని రాజాజీ మదరాసు నగరంలో షెడ్యూలు తరగతుల సంఘ వార్షికోత్సవంలో ఉపన్యసిస్తూ, ఫెడరేషన్ గురించి యీ విధముగా చెప్పాడు. "వారు (భారతీయులు) పోరాటము లేకుండా గెలుచుట సాధ్యమైన విషయమే. బ్రిటిషు ప్రభుత్వమే ఫెడరేషన్ లో అవసరమైన మార్పులు చేయవచ్చు. అప్పుడు మనకే జయము లభిస్తుంది. పోరాటము కొరకు కుతూహలపడే యువకులు కొందరు దేశములో ఉన్న మాట నిజమే. ఎలుక స్వయముగా వచ్చి పిల్లి నోటిలో పడితే, పిల్లికి అంత సరదా ఉండదు. ఎలుకను మొదట విడిచిపెట్టి, తరువాత దాన్ని తరిమి తరిమి పట్టుకోవడమంటే పిల్లికి సరదా. ఆ విధముగా ఉన్నది దేశములో యువకుల ధోరణి."

భారత దేశ మొత్తంమీద ఏ కాంగ్రెసు ప్రధానికీ లేని కవిత్వ ధోరణి మన రాజాజీకి ఉన్నదనడములో అతిశయోక్తి ఏమీ లేదు. కాని, విచారించవలసిన విషయం ఏమంటే, ఆ కవిత్వాన్ని చూచి ప్రభుత్వమూ మోసపోవడంలేదు. బ్రిటిషు ప్రభుత్వాన్ని ఎలుకతోనూ, బానిస జీవితములో కృంగి కృశిస్తూన్న భారతీయుల్ని పిల్లితోను, పోల్చడము వినేవాళ్ళకు కులాసా యిస్తే యివ్వవచ్చునుగాని యదార్థ పరిస్థితుల్ని మరుగు వర్చడమే అవుతుంది. ఎలుకలు బుద్ధి పూర్వకముగా వచ్చి పిల్లుల నోట్లో పడ్డం ఎంత అస్వాభావికమో, బ్రిటిషు ప్రభుత్వానికి మన మీద దయ కలిగి ఫెడరేషన్ లో మార్పులు తేవడముకూడా అంత అస్వాభావికమే. అయితే, గవర్నర్లతోనూ, ఐ. సి. యస్. ఆఫీసర్లతోను, రాజాజీకి అలవడిన స్నేహం అతన్ని యదార్థమేదో, కానిదేదో, తెలుసుకోలేకుండా చేసింది కాబోలు!

హిందూ-ముస్లిం సమస్య

నాగపూర్ లో యీ మధ్య కొందరు మహమ్మదీయులు మధ్య పరగణాల కాంగ్రెసు మంత్రులమీద సత్యాగ్రహము ప్రారంభించారు. సుమారు 210 మంది ఎరస్టు చేయబడి, శిక్షలు పొందారు. మధ్య పరగణాలలో కొత్తగా ప్రారంభించబడిన "విద్యా మందిర్ స్కీం" అనే విద్యా విధానము మహమ్మదీయులకి అన్యాయము కలిగిస్తోందని వారి వాదన. కాని, యీ వాదన నిరాధారమయినదని అనేక సార్లు కాంగ్రెసు ప్రధాని ఋజువు చేసియున్నాడు. అయినా, ముస్లింలు తమ పట్టు విడువక, "విద్యా మందిర్" స్కీముని పూర్తిగా రద్దుచేయవలసినదని సత్యాగ్రహము ప్రారంభించారు. ప్రధానికీ—అ. భా. ముస్లింలీగ్ కార్యదర్శికి మధ్య సంప్రతింపులు జరిగాయి. "విద్యా మందిర్ స్కీము" యిష్టమయిన వారందరూ ఆ పాఠశాలలకు తమ పిల్లలను పంపించవచ్చుననీ; మహమ్మదీయులు ప్రత్యేకముగా మరొక సంస్థను లేవదీసి, దానికి అనుబంధించబడిన పాఠశాలలకు పిల్లలను పంపవచ్చుననీ; రెండు సంస్థలకు సమానముగా ప్రభుత్వము గ్రాంట్లు యిస్తుందనీ—కాంగ్రెసు ప్రధాని హామీ యివ్వగా, ముస్లిం సత్యాగ్రహము ఆపివేయబడింది. 210 మంది ముస్లిం ఖైదీలను ప్రభుత్వము విడిచిపెట్టింది.

ప్రత్యేక నియోజక వర్గాలతోబాటు ప్రత్యేక విద్యాసంస్థలు కూడా మహమ్మదీయులు కోరడంవల్ల, జాతీయైక్యతకు ఏవిధముగా భంగము కలుగచేస్తున్నారో ఇప్పుడు తెలుసుకొనజాలక పోయినా ముందయినా గ్రహించి తీరుతారు. అతి క్లిష్టమయిన హిందూ—మహమ్మదీయ సమస్యను పరిష్కరించలేక, మధ్యపరగణాల మంత్రివర్గం ముస్లిం ప్రజల ఒత్తిడికి లొంగిపోవలసి వచ్చింది. యు. పి. లో ప్రవేశపెట్టబోయే నూతన విద్యావిధానములో మతాలనుబట్టి విద్యాసంస్థలు ఏర్పాటు చేయకూడదని స్పష్టముగా సబ్ కమిటీ సభ్యులు తమ నివేదికలో తెలియచేశారు. కాని, మధ్యపరగణాలలో దీనికి విరుద్ధముగా జరుగబోతోంది. "విద్యామందిర్" అనే శబ్దములో "మందిర్" అంటే అర్థము, "దేవాలయము". ఈశబ్దమే తీసివేసి, మరొక శబ్దం పెడితే తగాదా చాలావరకు ఉండేదికాదు. మొట్టమొదటనే కాంగ్రెసు ప్రభుత్వము ఆవిధముగా చేసి యుండవలసింది.

అయినా, దేశములో హిందూ—ముస్లిము పోరాటాలు ఉత్తర హిందూస్థానములో నానాటికి ఎక్కువౌతున్నాయే గాని, తగ్గడము లేదు. కాన్పూరులో జరిగిన కొట్లాట సందర్భములో పోలీసులు తుపాకులు కాల్చవలసి వచ్చింది. కాల్పులలో సుమారు 20 మంది చనిపోయారు. 200 మందికి గాయాలు తగిలాయి. 500 మంది ఎరస్టు చేయబడ్డారు. ప్రజా సామాన్యంలో నేడు అమల్లో ఉన్న మూఢ విశ్వాసాలు ఈ దౌర్జన్యానికి కొంతవరకు కారణము అయినప్పటికీ, కొందరు ముస్లిము నాయకులు అమాయక ప్రజల మతోద్రేకాలను రెచ్చగొట్టి తమ పలుకుబడి ప్రజలనుండి పోకుండా కాపాడుకొన గల్గుతున్నారు. కాంగ్రెసు నాయకులు ముస్లిము ప్రజా సామాన్యానికి ధైర్యమయిన ఒక ప్రత్యక్ష కార్యక్రమము ఇవ్వనంతకాలము ఇది సాధ్యమవుతుంది.

ఏజన్సీ ప్రాంతాల సమస్య

భారత దేశములో వేర్వేరు రాష్ట్రాలలో ఉన్న ఏజన్సీ ప్రాంతాలను రద్దుచేసి, వెల్లడిలోకి రాష్ట్ర ప్రభుత్వాల పరిపాలన క్రిందికి తేవలసినదని వేమవరపు రామదాసు పంతులుగారు పై కేంద్రశాసనసభలో తీర్మానం ఒకటి ప్రవేశపెట్టబోతున్నారు. కాని, కాంగ్రెసు సభ్యులకు మెజారిటీ లేని కేంద్ర శాసనసభలో ప్రతిపాదించకపూర్వం కాంగ్రెసు మంత్రుల అధికారంలో ఉన్న మదరాసు ఎసంబ్లీలో ప్రతిపాదించి యుండవలసింది. ఒరిస్సా, బొంబాయి శాసనసభలలో అట్టి తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడినది. మదరాసు ఎసంబ్లీ శాసన సభ్యులు, ప్రభుత్వం మాత్రం మౌనం వహించి ఊరుకున్నారు. తీర్మానాన్ని ప్రభుత్వం అమలుపరచినా, పరచకపోయినా, ప్రజాభిప్రాయాన్ని తెలియజేయవలసిన కర్తవ్యం వారికి ఉంది. ఇప్పుడైనా రాజాజీ మంత్రివర్గం అందుకు పూనుకొంటుందా?

బొంబాయి ప్రభుత్వం-కమ్యూనిస్టు పార్టీ

కమ్యూనిస్టుపార్టీ మీద నిషేధము తొలగించవలసినదని బొంబాయి ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయడము ప్రజోపయోగానికి భంగము అంటూ హోం మంత్రి మురార్జీ దేశాయి బొంబాయి శాసనసభలో జవాబిచ్చాడు. ఇంగ్లండ్, అమెరికావంటి ప్రజాతంత్ర దేశాలలో కమ్యూనిస్టు పార్టీ మీద ఎట్టి నిషేధం లేనప్పుడు ప్రజాప్రతినిధులయిన కాంగ్రెసు మంత్రులు భారత కమ్యూనిస్టు పార్టీపై నిషేధము తొలగించడం ఏవిధంగా ప్రజోపయోగానికి భంగమో బోధపడదు. ఏప్రజలు తమకు అధికారము ఇచ్చారో వారిని యీవిధంగా అవమానించడం మురార్జీదేశాయికి తగని పని. కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో ప్రజలకు చేసిన వాగ్దానములను ఈ యన మరచాడు కాబోలు!

ఋణ నివారణ చట్టం ప్రామిసరీ నోట్లకు వర్తిస్తుంది!

మద్రాసు హైకోర్టు తీర్పు

మదరాసు శాసన సభలో ప్యాసైన రైతుల ఋణ పరిష్కార చట్టము ప్రామిసరీ నోట్ల బాకీలకు సంబంధించినంత వరకు శాస్త్రీయమైనదా, కాదా, అను విషయముపై వచ్చిన రిఫరెన్సులపై యీ నెల 7 వ తేదీని హైకోర్టు న్యాయమూర్తులు వాడ్సువర్తు, కృష్ణస్వామి అయ్యంగారలు తీర్పు చెప్పుచు, చట్టము శాస్త్రీయమైన దేనని తీర్పు యిచ్చారు.

గుంటూరు జిల్లా మునసబు, కడలూరు జిల్లా మునసబు, కాకినాడ సబార్డినేటు జడ్జీ. తమ యెదుటనున్న దావాల విచారణ సందర్భములో. ప్రామిసరీ నోటు బాకీలకు ఋణపరిష్కార చట్టం ఎంతవరకు వర్తించుననే విషయముపై సందేహములు తోచి. హైకోర్టుకు రిఫరెన్సులు పెట్టారు. డిసెంబరు, జనవరి నెలలలో యీ విషయమై న్యాయమూర్తుల యెదుట దీర్ఘమైన వాద—ప్రతివాదనలు జరిగాయి.

తీర్పు

హైకోర్టు న్యాయమూర్తులు తమ తీర్పులో యీ విధముగా చెప్పారు.

ఈ చట్టము అప్పుల మొత్తము, వడ్డీ మొత్తము, జమీందార్లకు చెల్లించవలసిన శిస్తు బకాయిల మొత్తం, తగ్గించడానికి చేయబడింది. అప్పులకు సంబంధించినట్టియు. వడ్డీకి సంబంధించినట్టియు, సెక్షన్లు కేంద్రి శాసన సభలో ప్యాసైన నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్సు ఆక్టు (1918) కూ. హిందూ ధర్మశాస్త్రానికీ, విరుద్ధము కాదా అనే ప్రశ్న క్రింది కోర్టువారికి ఏర్పడినది. 1935 వ సంవత్సరపు నూతన ఇండియా రాజ్యాంగ చట్టాన్ని ఆధారముగా తీసుకొని ప్రతిపక్షులు వాదిస్తున్నారు. ఇండియా ఆక్టులో సెక్షన్ 100 ప్రకారము, ఏయే విషయాలపై ఫెడరల్ శాసనసభ చట్టాలు ప్యాస్ చేయవచ్చునో, ఏ విషయాలపై రాష్ట్రీయ శాసన సభల కిట్టి అధికారము కలదో, ఏవిషయాలపై ఉభయ శాసన సభలకు అధికారము ఉన్నదో స్పష్టముగా విశదీకరించబడి యున్నది. 107 వ సెక్షన్ ప్రకారము, ఫెడరల్ శాసనానికీ—రాష్ట్రీయ శాసనానికీ గాని. లేక యిప్పుడు అమల్లో ఉన్న శాసనానికీ—రాష్ట్రీయ శాసనానికీ గాని పరస్పర స్పర్థ ఏర్పడినప్పుడు ఫెడరలు శాసనమో, లేక యిప్పుడు అమల్లో ఉన్న శాసనమో, శాస్త్రీయమైనదని తెలియజేస్తోంది. కాని, ఆ సెక్షన్ లోనే రెండవ సబ్ సెక్షన్ ప్రకారము, ఏదైన ఒక రాష్ట్రీయ శాసనము ఫెడరల్ శాసనముతోగాని, యిప్పుడు అమలులో ఉన్న కేంద్రి శాసన సభయొక్క శాసనములోగాని, వైరుధ్యం ఏర్పడినప్పుడు అది గవర్నరు జనరల్‌యొక్క అనుమతిని పొందితే, రాష్ట్రీయ శాసనమే శాస్త్ర సమ్మతమైనదిగా పరిగణించబడును. కాని తరువాత ఆ విషయమై ఫెడరల్ శాసన సభ మరొక శాసనము గావించడానికి అధికారం గలిగి యుంటుంది.

కాబట్టి, 107 వ సెక్షన్‌లో సబ్ సెక్షన్‌లు (1),(2) జాగ్రత్తగా పరిశీలిస్తే, ఉభయ శాసన సభలకు అధికారము ఉన్న విషయాలలోనూ, గవర్నర్ జనరల్ యొక్క అనుమతి పొందినప్పుడూ తప్ప మిగిలిన సందర్భాలలో ఫెడరల్ శాసనముగాని, నేడు అమల్లో ఉన్న కేంద్రశాసనము గాని శాస్త్ర సమ్మతమైనవని బోధపడగలదు. ఫెడరల్ శాసన సభకు 'చెక్కు'లు వ్యాపారపు బిల్లులు. ప్రామిసరీ నోట్లు వగైరా వాటిపై అధికారము ఈయబడింది. రాష్ట్రీయ శాసనసభ "వ్యవసాయా"నికి సంబంధించిన ప్రతి విషయముపైన శాసనము చేయవచ్చు. "భూమి"కి సంబంధించిన వ్యవహారాలను గురించి, వ్యవసాయదార్ల ఋణాలను గురించి, వడ్డీవ్యాపారాన్ని గురించీ కూడా రాష్ట్రీయ శాసనసభ శాసనములు చేయుట కధికారము ఈయబడింది.

ప్రామిసరీ నోట్లు

మదరాసు వ్యవసాయదారుల ఋణపరిష్కార చట్టములో, సాధారణ కంట్రాక్టు ఋణాలకు—ప్రామిసరీ నోట్లు వగయిరా నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్సుకు, ఎట్టి భేదము చూపబడలేదు. కాబట్టి, నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్సుకు కూడా యీ చట్టము వర్తించాలి. ఈ రాష్ట్రమున రైతుల బాకీలలో అత్యధిక భాగము ప్రామిసరీ నోట్ల ద్వారా చేయబడినవే. అందుచేత, ప్రామిసరీనోట్లకు ఈ శాసనము వర్తించకపోతే, దీని ప్రయోజనము యించుమించు శూన్యము. 1938 లో ప్యాసయిన ఋణపరిష్కారచట్టము రాజధానిలో ఋణబాధవల్ల కృశిస్తూన్న రైతాంగమునకు సదుపాయము కల్పించే ఉద్దేశముతో చేయబడింది. చట్టమందలి ప్రతి అంశమూ ఈ ఉద్దేశము నెరవేరుటకే ఏర్పాటు చేయబడినది. ఆక్టుయొక్క విధానము ఎట్టిదో పరిశీలించుట ఈ కోర్టుయొక్క కర్తవ్యము కాదు. చట్టముయొక్క ఉద్దేశము. అందలి నిబంధనల ఫలితమును మాత్రమే కోర్టువారు పరిశీలించవలసి యున్నది. మదరాసు రాజధానిలో వ్యవసాయదార్లు అధికమైన ఋణబాధతో కృంగిపోతున్నారనే విషయము అందరికీ తెలుసు. యిట్టి పరిస్థితులలో ఋణముల మొత్తాలను తగ్గించుట తమ విధి అని మదరాసు శాసన సభ్యులు నిర్ణయించారు. అప్పులలో మునిగియున్న రైతు వ్యవసాయాన్ని తగినంత చక్కగా నిర్వర్తించలేడు. పేదరికములో మునిగి యుండడమువల్ల వారి భూములు వ్యవసాయముతో సంబంధములేని ఋణదాతలకు స్వాధీనము అవుతున్నాయి. ఇందువల్ల వ్యవసాయవృత్తి పాడవుతోంది. కాబట్టి, ఈ చట్టము వ్యవసాయానికి సంబంధించినవే. వ్యవసాయముమీద అధికారము రాష్ట్రీయ శాసనసభది, ఇంతే కాదు. "వ్యవసాయదార్లతో జరిపే వడ్డీ వ్యాపారము" కూడా రాష్ట్రీయ శాసనసభలదే. దీనికీ—చట్టానికి ఉన్న సంబంధము నిర్వివాదాంశము ఎప్పుడయితే వడ్డీ వ్యాపారముమీద రాష్ట్ర ప్రభుత్వానికి అధికారము ఉన్నదో, అప్పుడు వడ్డీవ్యాపారము చేసే వ్యక్తి ఋణస్థుని వద్ద ఎంత సొమ్ము వసూలు చేసుకొనాలో నిర్ణయించే అధికారము కూడా రాష్ట్రప్రభుత్వానికి ఉండాలి. దీనికి ఎవరూ కాదనలేరు.

మదరాసు చట్టము అమలుపరిస్తే, నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్సు ఆక్టుకు భంగము వాటిల్లుననే వాదన ఆధార రహితమైనవి. ఈ ఆక్టు ప్రకారము, ప్రామిసరీ నోటులో ఉదాహరించబడిన సొమ్మును పూర్తిగావసూలుచేసుకొనే అధికారము ఉన్నది. ఇందలి ప్రధాన సూత్రాలను, ప్రధానోద్దేశాలను 1938 వ సంవత్సరపు చట్టము ఏమాత్రమూ భంగపరచడములేదు. ప్రామిసరీ నోట్లు నిషేధిస్తూ ఎక్కడా ఎట్టి నిబంధనలేదు. నోటు వ్రాసిన వ్యక్తి గాని, ఎండార్సు చేసిన వ్యక్తి గాని, ఆక్టుకు విరుద్ధముగా ప్రవర్తించేలాగు ఎక్కడా చెప్పబడలేదు. వ్యవసాయమే జీవనాధారముగా గలవారు మాత్రము ప్రామిసరీ నోటు ప్రకారము నిర్వర్తించవలసిన బాధ్యత కొంత తగ్గించబడినది. ఈ విధముగా శాసించడములో శాసన సభ్యుల ఉద్దేశము వ్యవసాయ వృత్తిని బాగుచేయడమే, వ్యవసాయదారులతో జరిపే వడ్డీ వ్యాపారాన్ని కొన్ని నిబంధనలలో ఉంచడమే. ఈ అంశాలు రెండూ రాష్ట్రీయ శాసనసభ అధికారము లోనివే.

గవర్నరు జనరల్ అనుమతి

ఒక వేళ, ఋణపరిష్కార చట్ట మందలి నిబంధనలు రాష్ట్రీయ శాసన సభయొక్క అధికారములో లేవని ఊహించినప్పటికీ, మరొక కారణమువల్ల కూడా దానిని సమర్థించవచ్చు. ఆ అంశాలు 'కంకరెంటులిస్టు' లోనివే. అనగా, వాటిపై అధికారము ఫెడరల్ శాసన సభకూ, రాష్ట్రీయ శాసనసభకూ, కూడా ఉంది. 1935 సంవత్సరపు నూతన ఇండియా రాజ్యాంగ చట్టములో 107 వ సెక్షన్ ప్రకారము, నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్సు ఆక్టు నేడు అమలులో ఉన్న కేంద్ర శాసనములలో ఒకటి. కాని, మదరాసు ఋణపరిష్కార చట్టము ఇండియా రాజ్యాంగ చట్టమందలి 107 వ సెక్షన్, రెండవ సబ్ సెక్షన్. ప్రకారము గవర్నరు జనరల్‌యొక్క అనుమతిని పొందింది. కాబట్టి, యిందలి నిబంధనలు మారుస్తూ ఫెడరలు శాసన సభ మరొక చట్టము ప్యాస్ చేసే వరకూ యిది శాస్త్రీయమైనదేనని అంగీకరించక తప్పదు.

'యు జూరియస్ లోన్సు ఆక్టు'

'నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్సు ఆక్టు'ను ఆధారముగా తీసుకొని చేయబడిన వాదనయొక్క బలాబలములను బట్టే 'యు జూరియస్ లోన్సు ఆక్టు'ను ఆధారముగా తీసుకొని చేయబడిన వాదనయొక్క బలాబలములు కూడ ఆధారపడి ఉంటాయి. ఋణపరిష్కార చట్టము ప్యాసు చేయడానికి రాష్ట్రీయ శాసన సభలు అధికారము కలిగియుంటే—కలిగియున్నవని మానిశ్చితాభిప్రాయము — వ్యవసాయ వృత్తికి సంబంధించినంత వరకు 'యు జూరియస్ లోన్సు ఆక్టు' యొక్క నిబంధనలు యీ చట్టానికి వర్తించవు. ఒకవేళ వర్తించినప్పటికీ, ఇండియా ఆక్టు 107 వ సెక్షన్ ప్రకారము మదరాసు ఋణపరిష్కార చట్టము శాస్త్ర సమ్మతమైన చట్టము.

హిందూ ధర్మశాస్త్రం

హిందూ ధర్మశాస్త్రం ప్రకారము, తండ్రి చేసిన అప్పులకు కుమారుడు బాధ్యుడౌతున్నాడు. లేక సమిష్టి

(మిగతా 22 వ పేజీలో)

ఆదర్శప్రాయులైన ఢెంకనాల్ వీరులు


కామ్రేడ్ పి. సి. జోషీ

(నేషనల్‌ఫ్రంటు సంపాదకుడు)

సారంగధర దాస్

ఢెంకనాల్ వాస్తవ్యుడు. ప్రస్తుతం ఒరిస్సా స్టేట్స్ పీపుల్సు కాన్ఫరెన్సుకు కార్యదర్శిగా పని చేస్తున్నాడు. ఈయన రాజకీయాలకు కొత్త అయినా వృద్ధరాజకీయవేత్త. సారంగధర్ దాసు చిన్నతనంలో జపాన్ మొదలైన ఇతర దేశాలకు పోయిపంచదార పరిశ్రమలో పేరు గడించాడు. ఈయన పెద్ద పంచదార పరిశ్రమను ఒరిస్సాలోఏర్పాటు చేద్దామని మహాఉత్సాహపడ్డాడు పాపం. కాని ఢెంకనాల్ రాజా కళ్ళు ఈయన మీద పడ్డాయి. పొలం, మిల్లు అన్నీ రాజా తనవశం చేసుకొని సారంగధర దాస్‌ను సంస్థానంలోంచి లేవగొట్టేశాడు. ఈయననేకాదు, ఈయన తమ్ముడికికూడా అదే గతి పట్టింది.

ఢెంకనాల్ రాజా దౌష్ట్యానికి పాల్పడ్డ సంస్థాన ప్రజలంతా ప్రతి విషయంలోనూ సలహాకోసం సారంగధర దాసు దగ్గరకు వచ్చి పోతూండేవారు. "వాళ్ళ గోల వింటే పిచ్చెత్తిపోయేది నాకు. ఇంతదారుణం భూలోకంలోఎక్కడేనావుందా! అనిపించేదిఅన్నడాయన నాతో. దానితో ఒరిస్సా సంస్థానాలలోని ప్రజల కడగండ్లు విచారించడానికి ఒక విచారణ కమిటీని వేయించాడే గాని పని అంతా సారంగధర దాసుమీదే పడింది.



సారంగధర దాస్ — వైష్ణవ పట్నాయిక్ — సుబాహుసింగ్ — నాభా కృష్ణచౌదరి — వనమాలి

ఈ కమిటీ నివేదిక బయట పడటమే అనేది సంభవిస్తే, ఢెంకనాల్ భూలోక నరకమే అని స్పష్టమవుతుంది. ఈ విచారణ కమిటీ పనే పెద్ద ప్రజా ఉద్యమాన్ని బయలుదేర దీస్తుంది అని ఆయన ఎప్పుడూ ఊహించనే లేదు పాపం. అంతే ఉద్యమము వచ్చేసింది. దీని వ్యవహారాలు కూడా సారంగ బాబు మీదే పడింది. ఢెంకనాల్ ఉద్యమాన్ని ప్రచురణపరచి దేశాన్నంతా దాని వైపుకు మరల్చాడు.

"నేను సోషలిస్టులతో తిరుగుతానని చాలామంది చాలా విధాలుగా నన్ను మాటలు అంటారు. నేను అసలు సోషలిస్టునే గాదు. పాపం వీళ్ళు చూడండి ఎంతో పని చేస్తారు. ప్రజలంటే పడిచస్తారు అందుచేత నేను ఈకామ్రేడ్సుతోటే ఉంటాను. (అని అంటూ తన చుట్టూఉన్న సోషలిస్టులకేసి చూపించాడు.) నన్ను మాటలు అనేవాళ్ళున్నారే వాళ్ళకి కష్టపడే ప్రజలంటే బీమైనా కుద్దదండి." అన్నాడు ఆయన. ఆమాటలంటూంటే ఆయనలో సిన్సియారిటీ అంతా మొహంలో కనిపించింది. ఆయన సోషలిస్టు కాడు. (ప్రజాతంత్ర వాది) డిమోక్రేట్.

"ఏమండీ! ఒరిస్సా ప్రభుత్వం మీకు గ్రాంటు చేసిన ౕ౦ వేలతోనూ ఫ్యాక్టరీ ఎప్పుడు పెడతారు!" అని సోషలిస్టులు ఆయనను వేళాకోళంగా ప్రశ్నించేవారు.

"ఇపుడేముందోయ్! పెద్ద పారిశ్రామికుని అయిపోదాం అని అప్పుడు ఆశపడ్డా! అంతా టప్పు మంది-ఇప్పుడా! ముసలాడనయి పోయాను. ప్రజా ఉద్యమం ప్రారంభమైంది. నా కెంతో ఆనందముగా వుంది సుమా. నా ప్రజలు నెగ్గితే....అదే పదివేలు. ఇంకేం కావాలినాకు" అన్నాడాయన. ఆ ధీర వచనాలు నన్ను వశపర్చుకున్నాయి.

వైష్ణవ పట్నాయిక్-

బి.యన్. రైల్వేలో ఒక పెయింటరు. మార్క్సిజమ్, లెనినిజం యీయనను ఆకర్షించింది. బాగా చదివాడు. తనకు ఖాళీ ఉన్నప్పుడల్లా పక్క చిన్న ఢెంకనాల్ గ్రామాలకు పోయి, ఆ ప్రజలకి — రష్యా, మార్క్సు, లెనిన్, స్వరాజ్యం అని చాలా చెప్పేవాడు వేరు వేరు మారువేషాలు వేసుకొని ఆయా గ్రామాలలో ఉన్న ప్రజల బాధలు కనుక్కొని వాటిని గూర్చి స్థానిక సోషలిస్టు పత్రిక కృషక్‌కు వ్రాసి, ఆ పత్రిక కాపీలు పట్టుకెళ్ళి ఆ ప్రజల కందరికీ పంచిపెట్టేవాడు. ఇదే ఉద్యమానికి అంకురార్పణ. సోషలిస్టు అయిన కార్మికుడు - వైష్ణవ పట్నాయక్ యీ ఉద్యమానికి ప్రధాన బీజం.

అంతేగాదు ఉద్యమానికి జీవము పోసి మెరుగు పెట్టిన వజ్రపు తునక. వైష్ణవ పట్నాయక్‌ను గూర్చి కథలు కింద చెప్పుకుంటూ వుంటారు, అక్కడ అందరూ. ఒక మాటు, కాండర్ సింగాలో కాల్పులు జరిగిన వెంటనే ఆ వూరు వెళ్ళి మీటింగు పెడతానన్నాడు. కాని అక్కడ నున్న "కామ్రేడ్" వారించాడు. ఆ తెల్లవారగట్ల "జయము ప్రజలకేగా" అని ఆ వూరి వీధులలో పాడుతూ తిరిగిగాడు. మరునాడు పొద్దున్నే ఆ వూళ్లో వాళ్ళంతా రాత్రి దేవతవచ్చి జయము మనకేనని జోస్యం చెప్పింది - అని చెప్పుకుంటున్నారట. అంతులేని సంస్థాన ప్రభుత్వ నిర్బంధ విధానమువల్ల ప్రజలందరూ ఒక వూళ్లో బెదిరిపోతూంటే మన వైష్ణవ పట్నాయక్ బహిరంగంగా ఆ వూరు వెళ్లాడు. పదిమంది ప్రభుత్వ పక్షీయులు ఆయనమీద పడ్డారు. కాని ఆయన చలించలేదు. ప్రజలంతా వచ్చి పట్నాయక్‌ను కాపాడారు. పట్నాయక్ ధైర్యం ఆ ప్రజలలో ధైర్యాన్ని నిలబెట్టించి.

పట్నాయక్ రాజకీయ ప్రతిభ ఎన్నదగినది. ఒక మాటు ఢెంకనాల్ ప్రభువు ప్రజల నందరినీ పిలిపించి "మీకేమి కావాలి" అని అడిగాడు. ఎవరూ నాయకుడు లేక పోవడమువల్ల ప్రజలు తెలతెల్ల బోతున్నారు అందరూ తలోటి చెపుతున్నారు. అంతా అభాసయే లాగుంది. అప్పుడింక లేచాడు పట్నాయక్. "తుపాకులు, కత్తులు పుచ్చుకొని ఏమి కావాలంటే ఏం చెప్పగలము. మమ్ముల నందరిని సమావేశము కానీయండి. మాసంస్థను ప్రజామండలిని,కట్టుదిట్టం చేసుకొనీయండి మా కోర్కెలప్పుడు చెపుతాం" అన్నాడు. ప్రజలంతా హర్షధ్వానాలుచేశారు, అప్పటికాముప్పు తప్పింది. రాజా గూఢచారులు పోలీసులు పట్నాయిక్‌ను పట్టి నిర్బంధించమనికి వెంట పడ్డారు, కాని ప్రజలు దాచేశారు.

పట్నాయక్ ఢెంకనల్‌లోని అనేక మందిని ఉద్యమములోకి తీసుకొచ్చాడు. రాత్రులు ఢెంకనాల్ గ్రామాలలో గడుపుతాడు. పగలెక్కడో ఎవరికీ తెలియదు. ఢేంకానల్‌లో ఉద్యమానికి అసలు నాయకుడితడే. పట్నాయక్ వ్రాసిన జాబులు కొన్ని చదివాను. వాటిలో "మొక్కవోని ధైర్యం" ప్రత్యక్ష మవుతోంది. "ఎల్లాంటి వాడేమిటి? పట్నాయక్" అని అక్కడి వాళ్ళని అడిగాను. "ఒక్క చిరునవ్వుతో ఎంత వాడినయినా వశపరచుకుంటాడు" అన్నారు.

సుబాహుసింగ్

యీ 62 ఏళ్ళ వృద్ధుడిని ఢెంకనాల్ ప్రజలంతా తమ నాయకుడిని చేసుకున్నారు. బీహార్ రైతులకు సహజానంద అటు—ఢెంకనాల్ ప్రజలకు సుభాహు సింగ్ ఇటు.

సుబాహుసింగ్ ఒకప్పుడు పోలీసు పనిచేశాడు. 7 ఏళ్ళ సర్వీసు అయిన తరువాత రాజీనామా ఇచ్చి శిస్తుల హెచ్చింపు, అడవి రూల్సులకు వ్యతిరేకంగా 1921లో ఉద్యమం నడిపాడు. ప్రభుత్వము కుట్ర కేసు పెట్టి సుబాహుపింగ్‌కు రెండేళ్లు శిక్ష వేసింది.

సెప్టెంబరు 20 వ తేదీని ఢెంకనాల్ మిలిటరీ సుబాహుంసిగ్ గ్రామము ముట్టడి వేశారు. సుబాహు సింగ్ కదలలేదు. రవీఘోష అనే విద్యార్థి పారిపొమ్మని యితనిని ఎంతో బ్రతిమాలాడు. ముసలాడు వినడుగదా! చెప్పగా చెప్పగా ఆఖరికి ఒప్పుకొని రవీ ఘోషతో వచ్చేశాడు. వీళ్లు వెళ్ళిపోయిన గంటకల్లా యితని యిల్లూ సామానూ అంతా ఏనుగులచేత తొక్కించేశారు మిలటరీ వాళ్లు. ఒక వేళ ఇతనే మిలిటరీకి పట్టుబడితే, ఇంక ఢెంకనాల్ ప్రజలను ఎవడూ ఆపలేక పోయేవాడు.

(మిగతా 22 వ పేజీలో)

ఇరిగేషను కాన్ఫరెన్సుల తంతు

యిరిగేషను కాన్ఫరెన్సు తంతు పి. డబ్లియు. వారు ఫలాని రోజున జరుగునని పంచాయితీ బోర్డు ప్రెసిడెంటులకు గ్రామ మునసబులకు నోటీసులద్వారా తెలియపర్చటం మూలముగా ప్రారంభమగును. గ్రామమునసబులు టమాటమా మూలముగా ప్రచురపరిచెదరు. రైతులు తమకు గల యిబ్బందులన్నియూ అర్జీలు వ్రాయించుకొని; తాలూకా హెడ్ క్వార్టర్లకు బయలుదేరి వెళ్ళెదరు. తాలూకా ఆఫీసులో ఎగ్జిక్యూటివు యింజనీయరుగారు, సబుడివిజను ఆఫీర్లు, యిరిగేషను బోర్డుసభ్యులు, వారివారి ఆసనములయందు ఉపవిష్టులయ్యెదరు.

కుప్పలు కుప్పలుగా అర్జీలు వచ్చిపడును. ఎగ్జిక్యూటివు యింజనీయరుగారు ఒక్కొక్క అర్జీనిచూచి, ఆఅర్జీదార్లను పిలిపించి ఏమి మీకు కాలువ త్రవ్వించవలెనా? సరే చూస్తాము అని అందుకొని, యస్. డి. ఓ. కు అందజేయబడినది. అని ఆర్డరువేసి, "తరువాత" అనెదరు. శ్రీ సబుడివిజను ఆఫీసరుగారు పిటీషనులపై వరుసనెంబరు వేయుచూ, రెండవపిటీషను యిచ్చెదరు. చిన్న చిన్న వ్యత్యాసములతో యిదే విధముగా పిటీషను లన్నియూ విచారించి సభ ముగించెదరు. కాన్ఫరెన్సంతయు సుమారు రెండు గంటలకాలములో ముగించి, యిరిగేషనుబోర్డు వారు తమ చాకచక్యమును, మరుపు దనమును ప్రదర్శించెదరు.

ఈ యిరిగేషను కాన్ఫరెన్సులయొక్క వుద్దేశ్యములేమిటో, అవి ఎంతవరకు నెరవేరుతున్నవో, యివి రైతులకు ఎంత ఉపయోగకారిగా నున్నవో, యింకను వీటి ఆశయములు జయప్రదముగ నెరవేరవలెనన్న ఏ విధానమువలం భింపవలెనో, మొదలగు విషయములు యిరిగేషను బోర్డుసభ్యులు గాని పి. డబ్లియు. డి అధికారులుగాని రైతుల కెరుకపరుచుటకూడ లేదు. అసలు యీ విషయములు బోర్డు మెంబర్లకే తెలియదేమోయని సందేహము కలుగుచున్నది. ఎందువల్లననగా సభారంభమునుండి చివరవరకు సభ్యులు పెదిమ కదపకుండా యుండుట నుబట్టి యీ మెంబర్లు ప్రతిసంవత్సరముజరుగు కాన్ఫరెన్సునందు ఏవూరునుంచి ఎన్ని పిటీషన్లు వచ్చినవి. పిటీషన్‌దార్ల పేరు, పిటీషనులోని సారాంశము, సదరు పిటీషనుపై పి. డబ్లియు. అధికారులు ఏమీచర్య గైకొనుటకు అవకాశమున్నది మొదలుగాగల విషయములు తెలుసుకొని రికార్డుచేసుకొని, మరు సంవత్సరము సభాప్రారంభములో గత సంవత్సరమువారు రికార్డు చేసుకున్న పిటీషనులపై పి. డబ్లియు. అధికారులు ఏమీచర్య తీసుకొన్నదీ, తీసుకోన్నచర్య తృప్తికరముగా లేనిచో ఎందువల్లననన్నీ, చర్య తీసుకోననిచో ఎందువల్లనో కారణములు తెలుసుకొని తమ అభిప్రాయము ప్రభుత్వమువారికి తెలియజేయుట మొదలగు స్వకమాందోళన కూడ ఏమియు కనబడుటలేదు. ఒకవేళ మరు సంవత్సరమునకు వారు సభ్యులుగా నుండనిచో సభ్యులుగా నున్నవారిపేరునామాలు తెలుసుకొని తమ వద్దనున్న రికార్డు వారికిపంపి క్రమమైన చర్య తీసుకోవలసినదిగా తెలుపపర్చవచ్చునే; యీ మాత్రం శ్రద్ధతీసికొనలేని వారికి యీ పదవీ స్వీకరణ మెందులకు?

పి. డబ్లియువారుగాని, ప్రభుత్వంవారుగాని యీపంతు జరుపుటలోగల ఉద్దేశ్యమేమి? రైతులకు రైళ్ళు, మోటార్ల ప్రయాణములకు, భోజనములు మొదలగు ఖర్చులకు ధనవ్యయమగుటయే గాక, కాలముకూడా వృధాయగుచున్నది. ఉదాహరణకొరకై ఒక చిన్నవిషయమును మనవిజేసెదను.

గుడివాడతాలూకా ముదినేపల్లి భూములు సకాలములో సాగు అయ్యేనిమిత్తం శ్రీ కృష్ణా యీష్టరన్ డివిజన్ ఎగ్జిక్యూటివు ఇంజనీయరుగారు సుమారు రెండు సంవత్సరముల క్రితము కోడూరు ఛానల్ రెండవగ్రాపుపైన ఒకక్రొత్త తూము మంజూరుచేసినారు. ఆ తూము నీరు పారుదల నిమిత్తము క్రొత్తగా ఒక వంట బోదెరైతుల భూములలో నుంచి త్రవ్వవలసియున్నది. సదరుభూములు ఎక్విజషను చేయవలసియున్నందున, భూమికిమ్మతు, తూములు బిగించుట మొదలగు ఖర్చులు మేమే భరించగలమని అందుకు సంభందించిన రైతుల తరఫున రెండు సంవత్సరముల నాడే యిద్దరు రయితులు పంద్రెండణాల స్టాంపుమీద ఎగ్రిమెంటు వ్రాసియిచ్చి రు 50/-లు గుడివాడ తాలూకా సబు ట్రెజరీలో డిపాజిటుచేసినారు. ముదినేపల్లి పొలిమేరలో క్రొత్తగా త్రవ్వవలసిన బోదెకు కావలసిన భూములు ప్రయివేటుగా సదరు రయితులే రు 600/- లకు కొని బోదె త్రవ్వించుకొన్నారు. ఇదిగాక, కోడూరు పొలిమేరలో సుమారు 20 సెంట్లు కంపల్‌సరీ ఎక్విజిషను చేయవలసియున్నది. సదరు బోదె క్రింద సాగుకావలసిన ఆయకట్టుకూడా రివిన్యూ డిపార్టుమెంటువారివల్లను, పి. డబ్లియు డిపార్టుమెంటువారివల్లనూ నిర్ధారణ చేయబడి భాయపర్చినారు. సదరు కోడూరు పొలిమేరలో ఎక్వయిరు చేయవలసినభూములు త్వరగా ఎక్వయిరు చేయించుటకున్నూ, క్రొత్త తూము (శాంక్షను కాబడినది) త్వరగా పెట్టించవలసినదిగానున్ను సదరు రయితులు, నిరుడు—యీ సంవత్సరము కూడా యిరిగేషను కాన్ఫరెన్సులకు హాజరై మనవి జేసికొనిన్నీ, అర్జీల ద్వారానున్నూ, గోలపెట్టుచునే యున్నారు. జరుగవలసిన పని మాత్రం రెండు సంవత్సరముల నుంచి గొర్రెకు బెత్తెడుపోకలాగు యధాప్రకారముగానే యున్నది. సదరు రైతులు రు 600 లు కోల్పోవుటయేగాక, సకాలములో వారిభూములు సాగుగాక తీరరాని నష్టమును పొందుచున్నారు. ఎవరిని విచారించినను యిట్టి కేసులే గోచరమగును.

ప్రజా ప్రతినిధులయిన కాంగ్రెసువారి ప్రభుత్వములోకూడా యిట్టి లోపభూయిష్టము లుండుట మా రైతుల దురదృష్టముగాన యికముందయినను ప్రభుత్వంవారు జిల్లా రైతు సంఘముల సలహాప్రకారం సదరు యిరిగేషను బోర్డులకు ప్రజాసేవచేయ నుత్సాహవంతులైనట్టిన్నీ, తమ విధులను పూర్తిగా తెలుసుకొని నిర్వర్తింపగల విద్యావంతులను ఎన్నుకొని, యిరిగేషను బోర్డుల ధర్మములను క్రమముగ నిర్వర్తింపజేసి, యీ కాన్ఫరెన్సుల ఆశయములను ఫలవంతముగజేసి, రైతుల కష్టముల నీడేర్చవలసినదిగా మనవి చేయుచున్నాను.

(ముదినేపల్లి రైతు)

* * *

రైతులోకం

టి. చదుములో భూస్వాముల దౌర్జన్యాలు.

మదనపల్లి తాలూకా, టి. చదుములో సుబ్బక్క అను ఆమె రైతు ఉద్యమంలో ప్రధానపాత్ర వహిస్తుంది. రైతులు ప్రారంభించిన సమ్మెలో ఈమెకూడా పాల్గొని, తనకున్న అయిదారు యకరముల భూమిని రైతులకు సాగు చేసుకొనుట కిచ్చినది. ఆమె భర్తచేసిన ఋణాలకు భూస్వాములు ఆమెమీద దావాలు వేశారు. ఒకరోజున వారామెను తమ యింటికి పిలుచుకొని పోయి, భూములను వారి అధీనము చేయవలసినదని నిర్బంధించారు. నాలుగైదు రోజుల వరకు ఆమె అగుపడలేదు. అయిదవ రోజున ఆమె మృతకళేబరం ఒక బావిలో తేలియుండెను. రొమ్ములు విపరీతంగా వాచియుండెను. పోలీసువారు వచ్చి, సాక్షులను విచారించారు. భూస్వాములు ఆమెను హత్యచేసి బావిలో పడవేసినట్లు సాక్ష్యంవల్ల స్పష్టమగుచున్నది.

జనవరి 25 వ తేదీ రాత్రి జరిగిన బహిరంగ సభలో చేగిరెడ్డి బాలిరెడ్డి, గౌతు లచ్చన్న, డి. యస్. వల్లభరావు గారలు భూస్వాముల దౌర్జన్యాలను ఖండిస్తూ ఉపన్యసించారు. సభలో కుంటపలు రాళ్ళు విసిరారు. కొందరికి దెబ్బలు తగిలాయి. అయినా, ప్రజలు శాంతముతో ఉపన్యాసాలు విని వెళ్ళిపోయారు.

చదుము సమీపమందలి అనంతపురం గ్రామ రైతులకు అనాది నుంచీ అనుభవంలో ఉన్న భూముల యందలి కానుగ ఆకును, చింతచెట్ల ఫలమును, యీనాందార్లు యితర గ్రామస్థుల సహాయంతో అక్రమంగా కొట్టించుకొంటున్నారు. స్థానిక రైతు నాయకులు రాజీ ప్రయత్నములు చేస్తున్నారు. కాని యీలోగా ఈనాందార్లు రైతుల మీద కేసులు బనాయిస్తున్నారు. వాయిదాలమీద వాయిదాలు జరుగుచున్నవి. పోలీసు సిబ్బంది కూడా దిగినది.

భూమిహక్కు చెట్లమీదిహక్కు రైతులది. రెంటుహక్కు మాత్రం ఈనాందార్లది. రైతులను భూములనుండి తొలగించి, తాము ప్రొటెక్షన్ హక్కు సంపాదించు కొనడానికి ఈనాందార్లు కుట్రలు పన్నుతున్నారు.

* * *

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం.

అఖిలభారత రైతుసంఘంవారి సర్క్యులర్ ననుసరించి రైతు సంఘాలయందు సభ్యులను చేర్పించుట ఫిబ్రవరి 15-వ తేదీవరకు పొడిగించబడెను. ఆ కారణమువలన ది 29-1-39 వ తేదీ కాకినాడలో జరిగిన రైతుసంఘ కార్యనిర్వాహకవర్గ తీర్మానమునుగూడ ఈ క్రిందివిధముగా మార్చబడెను. గాన గమనించగోరెదను.

ప్రాధమిక సంఘసభ్యుల మొత్తపు సంఖ్యను జిల్లాసంఘములు రాష్ట్రసంఘమునకు పంపవలసిన తేది (ఫిబ్రవరి 20)

రాష్ట్రసంఘము జిల్లావారీగ ప్రతినిధుల కోటాను ప్రకటించవలసిన ఆఖరుతేదీ (ఫిబ్రవరి 23)

జిల్లాసంఘములు నియోజకవర్గములు ప్రకటించవలసిన ఆఖరుతేదీ (ఫిబ్రవరి 27)

జిల్లా సంఘములు ప్రాధమికసంఘ సభ్యత్వ రుసుము తాలూకు రాష్ట్రకోటాను రాష్ట్రసంఘమునకు పంపవలసిన తేదీ (ఫిబ్రవరి 28)

ప్రతినిధుల ఎన్నికకై అభ్యర్థి దరఖాస్తులను జిల్లాసంఘములకు పంపవలసిన ఆఖరుతేదీ (మార్చి 1)

ప్రతినిధుల ఎన్నికల ఆఖరుతేదీ (మార్చి 6)


ప్రతినిధుల లిస్టును జిల్లాసంఘములు రాష్ట్ర సంఘమునకు పంపవలసిన తేదీ (మార్చి 8)

షరా: —ప్రాధమిక సభ్యులసంఖ్య మొత్తం 20 వ తేదీకి విధిగా తెల్పవలెను. అట్లు తెలపని పక్షమున ఫిబ్రవరి 23 వ తేదీకి కోటా ప్రకటించుట కష్టమగును. 25, 26 తేదీలయందు జిల్లా కార్యనిర్వాహకవర్గములు సమావేశమై నియోజకవర్గములను నిర్ణయించి ఫిబ్రవరి 27 వ తేదీని ప్రకటించ వలెను.

మిగిలినది 31-1-39 వ తేదీ సర్క్యులర్‌లో మార్పులేమియు లేవు.

ఇట్లు,
కొ॥ సత్యనారాయణమూర్తి,
అధ్యక్షుడు,
ఆం॥ రా॥ రైతుసంఘం,

సత్తెనపల్లి తాలూకా తృతీయ రైతు మహాసభ



వేల్పూరులో 24-1-39 వ జరిగినది. శ్రీ రంగాగారు ప్రారంభించారు.
శ్రీ కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తిగారు అధ్యక్షత వహించారు.

'ముదితల్ నేరగరాని విద్దె కలదే....?'

రష్యన్ సుప్రీమ్ సోవియట్ సభ్యురాలు పిచూజినా ఆత్మకథ.

పదిసంవత్సరాల క్రితం నా జీవితానికి ఇప్పటికి పోల్చి చూస్తే నాకే ఆశ్చర్యంగా వుంటుంది! అప్పుడు నేనొక చదువురాని 'మొరటు' రైతుకన్యని. విప్లవానికిపూర్వం మాదేశంలో రైతు స్త్రీల జీవితాలు ఎంత వెనుకబడి వుండేవో నా జీవితం అంతే!

నా జననం 1903 లో. పోలోవిస్కి గ్రామంలో మాదొక కడు బీద రైతుకుటుంబం. బహుశా, నా జననం మా తల్లిదండ్రులకు సంతోషం కలిగించి వుండదను కుంటాను. ఎందుకంటే బీదరికానికితోడు మాయింట్లో తినడానికి చాలామంది ఉండేవారు. నేను వచ్చి ఆసంఖ్యకు ఒకటి కలుపుతున్నానే గాని మరేమీ లేదు.

స్వలాభాలకోసం సామ్రాజ్య వాదులు అంటించిన ప్రపంచ మహా సంగ్రామ జ్వాలలు అప్పుడప్పుడే చల్లారుతున్నాయి. కాని మా కుటుంబానికి పొట్ట గడవడమే కష్టమైపోయింది. మమ్మల నందరినీ పోషించడానికి మా తండ్రి తడుములాడవలసివచ్చింది. సెయింట్ పీటర్సు బర్గ (ఇప్పుడు లెనిన్‌గ్రాడ్)కు కూలి జీవనానికి తరలిపోవలసివచ్చింది మేమంతా. మా తండ్రి పోర్టరుగా పనిచేసేవాడు. మాఅమ్మ దాసీపని చేసేది. మా యజమాను లింటికి ఎవరైనా అతిధు లొచ్చినప్పుడు నాకు చక్కని మృదువైన పట్టు గౌను తొడిగేవారు. రంగు రంగుల రిబ్బన్లతో అలంకరించేవారు. ఆదుస్తులతో ఆవచ్చినవారికి భోజనం,కాఫీ మొదలైనవి 'సర్వు'చేయించేవారు. వారూ వెళ్ళిపోగానే మళ్ళీ నా చింకి గుడ్డలు నేనూ వంట యింటి దగ్గర తయారు.

స్కూలుకు ఒకనాడు వెళ్ళీ ఒకనాడు వెళ్ళక మెల్లిగా మూడోక్లాసు వరకూ ఈడ్చాను. కాని అంతటితో నా చదువుకు స్వస్తి చెప్పవలసి వచ్చింది. మా తండ్రి కూడా యుద్ధంలోకి పోవలసివచ్చింది. మాకిక సంపాదించిపెట్టేవాడు లేకపోయాడు. నేనే బహిరంగంగా కూలినాలిచేసి తీసుకురావలసి వచ్చింది. తరువాత కొలదికాలానికి మాతండ్రి తిరిగివచ్చాడు. కాని అతడు వచ్చిన స్వల్పకాలంలోనే నేను నాతల్లిదండ్రులనుగోల్పోవలసి వచ్చింది. ఒకరోజున హటాత్తుగా మాఇంటికి నిప్పంటుకుంది. దానిలో మా తల్లిదండ్రు లిద్దరూ మరణించారు.

నాకు చిన్నతనంలోనే పెళ్ళి చేశారు. నా అత్తవారింటి జీవితం వుట్టింటికంటె పదిరెట్లు కష్ట భూయిష్టంగా కనపడింది. మామామగారొక కఠిన హృదయుడు, ఆడవాళ్ళని దయతో చూడడమంటే ఆయన దృష్టిలో ఒక మహాపరాధం చేసినట్లు. అంతేకాదు, అటువంటి పనుల వల్ల తన్ను తాను అవమానించుకుంటు నట్లుకూడా భావించే వాడాయన. పూర్వకాలపు రైతు పద్ధతులు, మొరటు జీవనం ఆయనలోని మానవత్వాన్ని నాశనం చేశాయి. నేను వాళ్ళింట్లో అడుగు పెట్టింది మొదలు కుటుంబ పోషణంతా నాఒక్కతె కాయ కష్టంమీదనే జరగాలను కునేవాడు కాబోలు, అస్తమానం ఎదోపని చేయిస్తూనే వుండేవాడు. ఆయన నిర్దయత్వాన్ని నిరూపించే ఒక సంఘటన మాత్రం నేనింత వరకు మరచి పోలేకపోయాను. ఒకసారి, నేను ప్రసవించిన మూడో రోజునే నీళ్ళు మోసుకురమ్మని ఆజ్ఞాపించాడు. ఆయింట్లో ఎవ్వరూ ఆయనమాటకు ఎదురు చెప్పడానికి వీలులేదు. అదొక ప్రచండ శాసనం, నేనా పని చేయలేనంత బలహీనంగా వున్నానని తెలిసి వుండికూడా ఎదురాడలేక పోయాను. సరేనని బిందె తీసుకున్నాను. పాపం! నాభర్తకు నా అసహాయస్థితి చూస్తే జాలివేసింది కాబోలు. నాచేతిలోని బిందెను తీసుకుని తానే తెస్తానని బయలుదేరాడు. ఇంతలో మామామ ప్రత్యక్షమయ్యాడు. "ఏమిటి నాయనా, పెళ్ళానికి ప్రేమను ప్రదర్శిస్తున్నావా? చాలు చాలు! దానిని పాడుచేయకు" అని కొడుకును కసిరాడు. ఇంకనాకు తప్పదుకదా అని బిందె తీసుకుని నీళ్ళుతెచ్చి పోశాను.

ఇంకొకసారి పని చెయ్యలేక కళ్ళు తిరిగి పడిపోయాను. కొంచం స్పృహ రాగానే మామామ "ఏంతల్లీ, విశ్రాంతి అయిందా? లే" అని ఇంకో పనికి పురమాయించాడు. అయినా నేనుమాత్రం నిస్పృహచెందే దానిని కాదు.

1917 అక్టోబరు విప్లవము నాలో ఒక నూతన జ్యోతిని వెలిగించింది. ప్రతి గ్రామానికి పాకిన అవిప్లవ చైతన్యం నాజీవితాన్నిపూర్తిగా మార్చివేసింది.పబ్లిక్ వ్యవహారాలలో తీవ్రంగా పని చేయడము మొదలుపెట్టాను. గ్రామ సోవియట్‌కు స్త్రీల ప్రతినిధిగా ఎన్నుకోబడ్డాను.ఉత్సాహవంతులైన యువకుల సహాయంతో ఆడవాళ్ళంటే వుండే సంకుచిత దృక్పధాన్ని రూపు మాపడానికి పోరాడేదాన్ని.

1929 లో మా గ్రామంలోని సమిష్టి వ్యవసాయ క్షేత్రంలో నేనుకూడా చేరాను. కాని సమిష్టి క్షేత్రంలో ఒక సంవత్సరముకంటె ఎక్కువ కాలం పని చేయలేకపోయాను. నా భర్త మాస్కోలో ఉద్యోగం సంపాదించాడు. అందుచేత మా కాపురం మాస్కోకు మార్చవలసి వచ్చింది.

నాజీవితంలో నూతనాధ్యాయం 1930 తోటే ప్రారంభం. ఆ సంవత్సరమే మాస్కోలో నిర్మింపబడుతూన్న కాగ్నోవిచ్ ప్రభుత్వ ఉక్కు పరిశ్రమలో కూలీగా చేరాను.ఆపరిశ్రమలో బేరింగులు తయారు చేసే విధానము అంతా నేర్చుకున్నాను. 1932 లో కార్మికవర్గ మంతా, పరిశ్రమల నభివృద్ధి చెయ్యడంలో 'సోషలిస్టు కాంపిటీషన్' ప్రారంభించారు. నేను ఆ సంవత్సరమే కమ్యూనిస్టు పార్టీలో సభ్యురాలిగా చేరాను. అప్పటినుండి నా సాంఘిక జీవితములో అభివృద్ధికి ఎక్కువ అవకాశాలు నాకు లభించాయి. ఈ అవకాశాలు నా విజ్ఞానాభివృద్ధికి కూడా ఎక్కువ సహాయపడ్డాయి. కొంతకాలము అయినతరావాత మా పరిశ్రమలోనే నాలుగు షాపులలో ప్రచారము చేయడానికి నన్ను నియమించారు. తరువాత బేరింగులు ప్రోగు చేసే బ్రిగేడ్‌కు కెప్టెన్‌ను చేశారు. నా చురుకుతనానికి, పనితనానికి అంతా మెచ్చుకుంటూఉండేవారు. బహుశా ఫిబ్రవరి 17 వ తేదీని అనుకుంటాను, ఒకరు వచ్చి నాతో "కామ్రేడ్! నీకు బిరుదు నిస్తానికి క్రెమ్లిన్ రమ్మని ఆజ్ఞ అయింది" అన్నారు.

క్రెమ్లిన్‌లో, యు. యస్. యస్.ఆర్. కేంద్ర కార్య నిర్వాహక వర్గము ముందు ఎలా నా ఉపన్యాసము ప్రారంభించానో చెప్పలేను. కాని ఒక విషయము మాత్రం బాగా జ్ఞాపకముంది. పట్టలేని సంతోషముతో, ముందుముందు ఇంతకంటె ఎక్కువ ఉత్సాహముతోను, చాకచక్యముతోను పనిచేస్తాననీ, నాయీనిశ్చయాన్ని కామ్రేడ్ స్టాలిన్‌కు, ప్రభుత్వానికి తెలియజేయవలసిందిగానూ కోరాను.

"ఇప్పుడు నిజంగా మన దేశములో ప్రతివారికీ కావలసినదీ కార్యదీక్షయే" అని నన్నభినందించాడు, కేంద్ర కమిటీ అధ్యక్షుడయిన కామ్రేడ్ కాలినిన్. కామ్రేడ్ స్టెఖనోవ్ కార్మికులకిచ్చే సందేశాలుకూడా నన్నప్పుడప్పుడు పులకాంకితను చేస్తూండేవి.

1934 లో మాస్కో సోవియటుకు ప్రతినిధిగా ఎన్నుకోబడ్డాను. నా కాసోవియటు. పరిపాలనా విధానాన్ని గురించి బోధచేసే ఒక పాఠశాలలాగ వుండేది. లెనిన్ సోదరి మేరియా ఇల్‌నిచ్ యులియనోవా నాకు మేస్టారు. ఆమె సెంట్రల్ కంప్లెయింట్స్ బ్యూరో పని అంతా నిర్వహిస్తూ వుండేది.

1937 సంవత్సర ప్రారంభములో, కాగ్నోవిచ్ పారిశ్రామిక విద్యా పీఠంలో చదువు నిమిత్తం పంపారు. ప్రవేశ పరీక్షలో ప్యాసయాను. కాని మాస్కో కార్మిక కర్షకుల నుండి, టగన్క జిల్లాసోవియటుకు చైర్‌మన్‌గా ఎన్నుకోబడడముచేత చదువును కొంతకాలం కట్టిపెట్టవలసివచ్చింది. ఈ కొత్త ఉద్యోగమే నాకు యూనివర్సిటీ అయింది. ఒక్కొక్కప్పుడు నేనొక మేష్టారుని, డాక్టరు గారిని అనుకుంటూ వుండేదాన్ని. ఎందుకంటే, మా జిల్లాలో విద్యాశాఖ, ఆరోగ్య శాఖ కూడా మా లోకల్ సోవియటుచేతనే నిర్వహింపబడుతూ వుండేవి.

1937 డిసెంబరు నెలలో జరిగిన సుప్రీమ్ సోవియట్ ఎన్నికలు నాలోని ఉత్సాహాన్ని మరింత ఎక్కువజేశాయి. ఎన్నికరోజున (డిసెంబరు 12 వ తేదీని) మా స్టేట్ బేరింగ్ పరిశ్రమలో పనిచేసే కొన్ని వందలవేల కార్మికుల ప్రదర్శనం ఏర్పాటుచేశాను. మా పరిశ్రమలో బేరింగులు చేయడంలో మొట్టమొదట ప్రవేశించిన నాకే ఈ గౌరవము దక్కడం నాకెంతో సంతృప్తి నిచ్చింది.

ఆ ఎన్నికలలోనే, నన్ను సుప్రీమ్ సోవియటుకు ఎన్నుకున్నారు. మా మామ బ్రతికివున్నప్పుడు, అత్తవారింటిలోని పనికంటె ఇది కష్టతరమైనదేఅయినా,ప్రజలు నాపై వుంచిన విశ్వాసం దీనిని సులభమైనదిగా మార్చి వేసింది. అగమ్యగోచర జీవితాన్నుండి పైకి తీసి, మానవకల్యాణానికి నా కర్తవ్యాన్ని గుర్తింప జేసిన మా కమ్యూనిస్టు పార్టీ, నాకింతకంటె ఎక్కువ శక్తినే ఇవ్వగలదనికూడా నాకు తెలుసు!



కమ్యూనిస్టులు కోరేదేమిటి?

కామ్రేడ్ మారిస్ థోరే

[మారిస్ థొరే ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ నాయకుడు. అంతర్జాతీయ కమ్యూనిస్టు పార్టీలో ఒక ప్రముఖుడు. అతడు వ్రాసిన "సన్ ఆఫ్ ది పీపుల్" అనే ఆత్మకధలో ఒక భాగం ఇది. "సన్ ఆఫ్ ది పీపుల్" ను గురించి బ్రిటిష్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి హారీపాలిట్ ఇలా అన్నాడు. " 'సన్ ఆఫ్ ది పీపుల్' ఒకసారి, రెండుసార్లు, చాలాసార్లు చదివి అర్థం చేసికోదగిన గ్రంథం.]

[illegible] మానవ సంఘాన్ని సైన్సు (విజ్ఞానం) పరిశీలించింది. పరస్పర విరుద్ధమైన సాంఘిక శక్తుల అప్రతిఘట ప్రభావం క్రింద సంఘాలు మారుతూ ఉంటాయని గుర్తించింది. వర్గ కలహమే చరిత్ర యొక్క మూల శక్తి. సైంటిఫిక్ (శాస్త్రీయ) సోషలిజాన్ని స్థాపించిన మార్క్సు, ఎంగెల్సులు కనపెట్టిన గొప్ప సిద్ధాంతమే యిది.

కమ్యూనిస్టుపార్టీ సైన్సు బోధలకు తల యొగ్గి ఉంటుంది. కమ్యూనిస్టుపార్టీ కర్తవ్యం—దాని శత్రువులు ప్రచారం చేస్తున్నట్లు – విప్లవాలను సృష్టించడం కాదు. విప్లవాలు ఏదో ఒక పార్టీపైన ఆధారపడి వుండవు. కాని సంఘానికి అవసరమైన సాంఘిక పరిణామాలకు కమ్యూనిస్టు పార్టీ దోహద మిస్తుంది.

మార్క్సు ఇలా అన్నాడు. "బ్రదుకుదెరువు కవసరమైన వస్త్వుత్పత్తి విధానమే సాంఘిక, రాజకీయ, ఇంటలెక్ట్యువల్ (మేధావి) జీవిత పరిణామాన్ని నిర్ణయిస్తుంది. మానవుల అస్తిత్వాన్ని (ఎగ్జిస్టెన్సు) నిర్ణయించేది వారి చైతన్యం (కాన్షస్‌నెస్) కాదు. అందుకు బదులుగా, సంఘ అస్తిత్వమే వారి చైతన్యాన్ని నిర్ణయించుతుంది. అభివృద్ధి ఒకానొక దశకు వచ్చేసరికి, అప్పుడమలులో నున్న ఉత్పత్తి విధానములతో—అంటే వారిదివరకు తిరిగిన ఆస్థి సంబంధాలతోనే—సాంఘిక వస్త్వుత్పత్తి శక్తులకు ఘర్షణ వస్తుంది. ఉత్పత్తి శక్తుల అభివృద్ధి యొక్క (వివిధ) రూపముల నుండి ఈ సంబంధాలే సంకెళ్లుగా మారతాయి. అపుడు ఒక సాంఘిక విప్లవ యుగం ప్రారంభ మవుతుంది."

కమ్యూనిస్టు పార్టీయొక్క ఉద్దేశ్యం నేటి సంఘాన్నుండి భవిష్యత్ సంఘానికి విముక్తి కల్గించడం. గొంగళి పురుగు నుండి సీతాకోక ఎలా విడబడుతుందో, అలాంటి విముక్తినే సంఘానికి కల్గేటట్లు సహాయం చేయడం కమ్యూనిస్టుల ఉద్దేశ్యం. మానవ చరిత్రలో తర్వాత మెట్టు ఎలా వేయాలో నిర్ణయించుకొన్న శక్తులకు—చరిత్రలో తమ తమ పాత్రలను ప్రదర్శించడాన్ని బాగా గుర్తెరిగిన శక్తులకు—ప్రతిబింబమే కమ్యూనిస్టు పార్టీ. ఇంజనీర్ల టెక్నిక్ లాగానే సైంటిఫిక్ (శాస్త్రీయ) పద్ధతుల నవలంబించి, వచ్చిన తుది నిర్ణయాల బట్టి ఏర్పరిచినదే కమ్యూనిస్టు పార్టీ పాలసీ–(విధానం). కాబట్టి సహజంగా, ఇవాళ పనేమిటో—రేపటి పనేమిటో; నేటి ఆశయ మేమిటో—భవిష్యదాశయ మేమిటో; కమ్యూనిస్టు పార్టీ గుర్తించుతుంది.

మా ఆర్థిక ఆశయం, యుక్తి యుక్తమైన (రేషనల్) ఆర్థిక విధానం. నిర్ణీతమైన ఆర్థిక విధానం. దీనివలన మానవులు వారి అవసరాల ననుసరించి ఉత్పత్తిని నిర్ణయించుతారు, కంట్రోల్ చేస్తారు. నేటి వరకూ మానవులు, తామే సృష్టించిన ఆర్థిక శక్తుల యొక్క ఆట వస్తువులై పోయారు. అభివృద్ధికరమైన కొన్నిదశలు గడచిపోయాక మళ్ళా మానవుడు క్లిష్ట స్థితులలో తగుల్కొంటున్నాడు. దాన్ని తప్పించుకోడం అతనికి దుస్సాధ్యం....మా గొప్ప 'యుటోపియన్' సిద్ధాంత కర్త 'ఫోరిర్' చెప్పినట్లు "మహాసంపత్తు మధ్య దరిద్ర తాండవించడమనే విపరీత విషాద దృశ్యాన్ని చూచే తుచ్ఛుడు—నిర్వీర్యుడు—మానవుడు. పంచభూతాల్ని (ఎలిమెంట్సు) జయించిన మానవ జాతి, విచిత్రమైన ప్రతిరోధక ఆర్థిక శక్తుల దయా దాక్షిణ్యం పైన బ్రతుకుతూన్నది ఇంకా. (ఒక్క సోవియట్ యూనియన్ మినహా.)

అయినా ఈ మర్మాన్ని తేలికగా విశదపరచవచ్చు. కేపిటలిస్టు సంఘం యొక్క ఆస్థి సంబంధ పరిస్థితులలో, నవీన ఉత్పత్తి విధానాలు, సరిపుచ్చుకోలేవు. టెక్నికల్‌గా చూస్తే మనం విమానాల వరకు పోయాం. కాని సాంఘికంగా, ఆర్థికంగా చూస్తే, ఇంకా మనం ఎడ్లబండి మీదనే ప్రయాణం చేస్తున్నామన్నమాట. కేపిటలిస్టు ఉత్పత్తి విధానంలోనే ఒక పరస్పర విరుద్ధమైన విషయ మున్నది: సంఘ మంతా కలిసి ఉత్పత్తి చేసిన దానిని, ఉత్పత్తి సాధనాలు కల కొద్దిమంది యజమానులు దోచుకొంటున్నారు. మెషినరీ వృద్ధి చెందింది, పెద్ద పెద్ద ఫ్యాక్టరీలలో వేల కొలది కార్మికులు గుంపులు గుంపులుగా కూడి పని చేస్తున్నారు—ఇదే ఉత్పత్తికి సాముదాయక స్వభావం (సోషలైజ్‌డ్ కారక్టర్) వచ్చిందని చూపించుతోంది. అయినా ఆస్థి వ్యక్తుల చేతుల్లో ప్రైవేటుగా ఉండిపోతున్నది. పెద్ద పరిశ్రమలయిన ఫ్రెంచి రేనాల్ట్ వర్క్సు, మధ్య యుగంనాటి చేతి పనివాని వర్కుషాపు లాగానే—ప్రైవేట్ యాజమాన్యం క్రింద ఉంటున్నది. సాముదాయకంగా గాక, వ్యక్తిగతంగా ఉత్పత్తి చేయు రోజుల లాగానే, నేడు కూడ సోషలైజ్ చేయబడిన పరిశ్రమల యొక్క ఉత్పత్తి కూడా ప్రైవేటు యాజమాన్యం క్రిందనే ఉంది.

కాని, అట్టి ఆస్థిసంబంధ నిర్బంధాలకు, నవీన ఉత్పత్తిశక్తులు వ్యతిరేకించుతున్నాయి. పెద్దపెద్ద ఫ్యాక్టరీలు, సోషలైజ్ చేయబడిన ఉత్పత్తి విధానాలూ, ప్రైవేటు యాజమాన్యాన్ని పూర్తిగా వ్యతిరేకించుతున్నాయి. ఆర్థిక క్షోభ అంటే ఏమీలేదు. మెషిన్లూ, ఉత్పత్తిసాధనాలూ, ప్రైవేట్ యాజమాన్యాన్ని తిరస్కరించడం అన్నమాట; సాముదాయిక స్వభావం గల్గిన ఉత్పత్తికీ- వ్యక్తుల యాజమాన్యంలో ఉండే వస్తు వినియోగానికీ- జరిగే సంఘర్షణ అన్నమాట.

పెద్దపెద్ద ఉత్పత్తిసాధనాలకు యాజమాన్యం యావత్‌దేశ ప్రజల చేతిలో పెట్టాలని కమ్యూనిస్టుపార్టీ కోరుతుంది.

ఆర్థిక క్షోభను పరిష్కరించడానికి కేపిటలిజంచేసిన వివిధప్రయత్నాలన్నీ విఫలమయినాయి. దాని 'ప్లాన్'లూ, 'ప్లానెడ్ ఎకానమీ'కి ప్రయత్నమూ-అన్నీ తప్పక విఫలమయి తీరుతాయి. ఆర్గనైజ్‌డ్ (సంఘటితమైన) కేపిటలిజం ఎక్కడా లేదు, ఎక్కడ ఉండబోదు. దేశీయ మార్కెట్‌లోనూ, విదేశ మార్కెట్లలోను 'ట్రస్టు'ల మధ్య పోటీ ఇంకా కొనసాగుతూనే ఉంది, ఉత్పత్తి విధానములలోను, వినిమయములలోను, ఉండే ప్రధానభేదం ఇంకా ఉండనేఉంది. ప్రాత లిబరల్ ఆర్థిక విధానాన్ని నాశనం చేస్తూన్న అరాజకమైన పోటీ నుండి ట్రస్టులూ, కార్టెల్సూ, తప్పించుకో లేవు. సోషలైజ్‌డ్ ఎకానమీ (సంఘ అధీన ఆర్థిక విధానం)ని కమ్యూనిస్టులు కోరుతారు. మనం స్థాపించదలచిన పరిణామ దశలోని ప్రభుత్వం (ట్రాన్సిషనల్ స్టేట్) అంటే కాపిటలిస్టులు వాడే అర్థంలో మనం వాడుటలేదు. ఈ ప్రభుత్వం, ప్రజలప్రభుత్వాన్ని ప్రతిబింబింపజేస్తుంది. వర్గరహిత సంఘానికి-తుదకు ప్రభుత్వాన్నే రద్దుచేయడానికి-కృషిచేసే ప్రభుత్వం (స్టేట్) ఇది.

పెద్ద పెద్ద వస్త్వుత్పత్తి సాధనాలను కమ్యూనిస్టులు సోషలైజ్ చేయదలచుతారు, నిజమే, కాని చిన్న చిన్న వ్యవసాయ క్షేత్రాల్ని, చిన్న చిన్న వర్తక పారిశ్రామిక సంస్థల్ని కొట్టి పారవేయరు. చిన్న రైతులకు, దుకాణదార్లకు, చేతిపనివారలకు కమ్యూనిస్టులు స్నేహితులు, చిన్న

రైతుల, దుకాణదారుల, చిల్లర వ్యాపారస్థుల సహకారం కార్మిక వర్గానికి లేనిదే, పెద్ద పరిశ్రమలు సోషలైజ్ చేసే విధానంపై ఆధారపడిన ఆర్థిక నిర్మాణ సంఘటన, పొందజాలమని కమ్యూనిస్టులు భావించుతారు. ఆ సహకారం ఎలాంటి రూపం తీసుకోవాలో ఆ యా వ్యక్తులకే వదలిపెడతారు. ఎవరినీ నిర్బంధించాలని వారు కోరరు. ఎంగెల్సు ఇలా చెప్పాడు. "కొద్ది భూమిగల పేదరైతు సమిష్టి వ్యవసాయం వల్ల కలిగే లాభాన్ని గ్రహించాలి మొదట. ఈ నూత్న దృక్పధం కల్గేవరకూ, అతని భూమి మీద అతన్ని ప్రశాంతంగా బ్రతకడానికి అవకాశం ఈయాలి."

దేనిలో సాంఘికంగా అందరూ సమాన మర్యాద గల్గి వుంటారో, దేనిలో వర్గకలహంవలన చీల్చి చెండాడబడటం వుండదో, అలాంటి సంఘానికై కమ్యూనిస్టులు పోరాడుతున్నారు. టెక్నికల్ పద్ధతులు క్రొత్తవి కనిపెట్టకముందు మానవుని శ్రమ చాలాకొద్ది, ఉత్పత్తి సాధనాలూ అభివృద్ధి కాలేదు. అందుచేత పని విభజన, వర్గవిభజన తప్పనిసరి యైనవి. టెక్నికల్ అభివృద్ధి, ఉత్పత్తియొక్క నవీనపద్ధతుల అభివృద్ధి, వర్గ విభేదాలను తీవ్రతమం జేసినాయి. దానితోపాటు, వర్గాలను రద్దుచేయడానికి రహదారిని నిర్మించాయి. నవీన ఉత్పత్తియొక్క అవకాశం, [illegible] నవశ్రమలో పెరిగిన ఉత్పత్తి జేసే శక్తి, వర్గరహిత సంఘాన్ని స్థాపిం[illegible] సంభవమనే గాక ఆవశ్యకమని కూడా ఋజువు చేశాయి. వర్గరహిత [illegible]ఘంలో ఆర్థిక క్షోభలు, సామ్రాజ్యవాద యుద్ధాలు అంతరించిపోతాయి. చిట్ట చివరకు మానవులు సౌభాగ్యాన్ని తెలిసికోగలరు.

కమ్యూనిస్టులమైన మేము సాంఘిక తారతమ్యాలను పోగొట్ట కోరతాం. మనశ్శరీర శాస్త్రాల ననుసరించి మానవుని స్వభావంలో అనేక విభేదాలు ఉంటాయని మాకు తెలుసు. కమ్యూనిస్టులు పోగొట్టదలచింది సాంఘిక విభేదాలు. కేపిటలిస్టు సంఘంలో వ్యక్తు లభివృద్ధి కావడానికి సమాన అవకాశా లుండవు. దోపిడి చేయబడే వర్గాలలోనే ఎక్కువమంది వ్యక్తులుంటారు. కొద్దిమంది పరాన్న భుక్తులచేత, వీరు అణచబడి, పీడింపబడి, దౌర్భాగ్య స్థితికి వస్తారు. వర్గాల్ని రద్దు చేయడం వలన వ్యక్తిగతంగా మానవుడు సంపూర్ణ వికాసం పొందేటందుకు అవకాశం ఏర్పడుతుంది. భవిష్యత్‌లో మానవుడు "మెకానికల్"గానూ, ఎదుగు బొదుగులు లేకుండానూ ఉండడు. బలవంతుడూ, స్వేచ్ఛా వ్యక్తీ అవుతాడు. తన నేర్పరితనాన్నీ, శక్తినీ సంపూర్ణంగా వృద్ధిచేసుకోగల వ్యక్తి అవుతాడు. మార్క్సు 'క్రిటిక్ ఆఫ్ ది గోధా ప్రోగ్రాం'లో ఇలా చెప్పాడు. "బాగా అభివృద్ధి చెందిన కమ్యూనిజంలో, 'ఎవడు ఎంత చేయగలడో అంతచేయడానికీ, ఎవనికి ఎంత అవసరమో అంత పొందడానికీ' హక్కును అడగవచ్చు." ఈ అంతిమ కమ్యూనిస్టు దశకు వచ్చే ముందు మన మింకోదశ దాటాలి. ఆ దశలో మానవుడు 'తాను చేసిన పని ననుసరించి' ఫలితం పొందుతాడు. మానవుణ్ణి మానవుడు దోపిడీ చేయడం, దొంగతనం, హింస మొదలయిన వాటిపైన ఆధారపడ్డ ప్రస్తుత సంఘంకంటె ఈ దశ చాలా అభివృద్ధికరమైనది. అతని పని ననుసరించి ఫలిత మిచ్చే సంఘం నిజంగా వర్గరహిత సంఘం అనవచ్చు. ఎందుకంటే, దోపిడీ చేసేవారు, చేయబడేవారూ లేరు గనుక—కేపిటలిస్టుల అధికారం నశించింది గనుక. పీడితులయొక్క—ముఖ్యంగా "సంకెళ్ళు తప్ప మరేమీ పోగొట్టుకొనజాలని" శ్రామికుల యొక్క ఆశయమే వర్గ రహిత సంఘం. శ్రామికులు (ప్రొలిటేరియేట్) కేపిటలిజం వలన బాధపడే వారందరి సాయంతో, ఈ వర్గ రహిత సంఘాన్ని స్థాపించుతారు. దానికిని, నేటి మన సంఘానికిని మధ్య ప్రజలే తమంత తాము అధికారం చేయగల ప్రభుత్వం గల్గిన ఒక పరిణామ దశ వస్తుంది.

క్లుప్తంగా చెప్పాలంటే కమ్యూనిజం యొక్క రాజకీయ ఆశయం, నాగరీకత, సంపదలపైన ఆధారపడిన స్వాతంత్ర్యం. దీన్ని సంపాదించాలంటే, మానవ సంఘ సంపూర్ణ వికాసానికి అడ్డుగా ఉన్న కేపిటలిస్టు ఉత్పత్తి విధానాన్ని తొలగించాలి.

బెజవాడ బండ్ల సంఘ సమస్య

షుమారు 18 మాసాలనుంచి బెజవాడలో 1000 మంది బండ్లవారు సంఘముగా ఏర్పడి కాంగ్రెస్ నాయకులగు శ్రీ చిట్టి, గణపతిరావుగార్ల ఆధిపత్యము క్రింద పనిచేయుచున్నారు. కాని దురదృష్టవశాత్తు, కొంతమంది వేరే సంఘముక్రింద కొన్నాళ్ళు పనిచేసిరి. మున్సిపల్ ఎన్నికల పూర్వమే ఈ సంఘము ఏర్పడుట వలన, కొంతమంది ఈ సంఘ నాయకులకు వ్యతిరేకముగా అపోహలు కల్పించిరి. మున్సిపల్ ఎన్నికల అనంతరము కూడ ఈ రెండు సంఘములవారికి ఏవిధముగా రాజీ కుదరలేదు.

ఈ సంఘమువారు సంవత్సరమునుంచి పనిచేయుచున్ననూ, పనివారల కోర్కెలు ప్రజానీకము మధ్య ప్రచారము చేయలేదు. ఈకారణమువల్ల కూడ, యీ సంఘములో చేరనివారి మధ్య కల్గిన అపోహలు పోలేదు. ఈ బండ్ల సంఘమువారు ప్రతి నెల చివర ఆదివారము సెలవు దినముగా పరిగణించాలని, యజమానులను కోరిరి. కాని వీరికి వ్యతిరేకులు తమకు అమావాశ్యయే సెలవు దినముగా నుండాలని వాదించుచున్నారు. పనివారల మధ్య ఈవిధమైన చీలికలు కల్గడమువలన, యజమానులకు అనుకూలమైన వాతావరణము కల్గినది. లేనియెడల యజమానులకు, పని కట్టివేయుటకు అమావాశ్య అయిననూ, ఆదివారమైననూ ఒకటే, కాని సంఘమువారి కోర్కెను పాటించితే సంఘము బలపడునని యజమానులకు భయము.

ఇదివరకు సమ్మె జరిగినప్పుడు షుమారు 50 మంది మీద 144 సెక్షను జారీచేశారు. ఈ జిల్లా గవర్నమెంటు అధికారుల యెదుట, సంఘ నాయకులు యజమానులందరు సమావేశమై అమావాస్యో, ఆదివారమో నిర్ణయించినయెడల అందుకు తాము అంగీకరించుతామని. ఈ సంఘ నాయకులు తెలియచేసిరి. కాని రాజీ విఫలమైనది. అందువలన తిరిగి ఈ సంఘమువారు అమావాశ్యనాడు బండ్లు కట్టకూడదని పికెటింగు చేయడము ప్రారంభించిరి. పికెటింగు కార్మికుల న్యాయ సమ్మతమైన హక్కు అని అందరు అంగీకరించిన విషయమే. కాని, పోలీసు ఉద్యోగస్తులు, యీ సమ్మె హక్కును భంగ పరచుటకు షుమారు 60 మంది మీద దొమ్మీ కేసులు పెట్టిరి.

బండ్ల సంఘంవారు, కార్మికవర్గ శ్రేయోభిలాషులూ, ఈ కేసుల విషయము తగు శ్రద్ధ తీసుకోవాలి. జరిగిన విషయములను బట్టి, సర్వసాధారణముగా యజమాన్లు సంఘము యొక్క నిర్ణయములకు వ్యతిరేకముగనే తీర్పులు యిచ్చుచుందురని పనివారలు గ్రహించాలి.

పనివారల మధ్య భేదాభిప్రాయములు ఏర్పడినప్పుడు యజమానుల తీర్పుకు వదలుటకంటె యేవిధముగానైననూ, తమలో తాము సర్దుకొని, యజమానుల ధాటిని యేకోన్ముఖముతో యెదుర్కోవాలి. అమావాస్యో, ఆదివారమో సెలవు దిన మనునది, బండ్ల సంఘమువారు, సంఘము లేనివారిని కూడను ఆహ్వానించి, సభ జరిపి, చర్చించుకొని తమ నిర్ణయమును యజమానులకు తెలియజేసి, ఆ నిర్ణయమును అంగీకరించుటకు యజమానుల మీద ఒత్తిడితెచ్చి ఈ 60 మంది మీద కేసు ఉపసంహరించుకొనుటకు గవర్నమెంటు మీద ఒత్తిడి కల్గించుటకు ఆందోళన జరపాలి. అవసరమయిన బండ్లవారందరు జనరల్ స్ట్రయికు చేయుటకు కూడ తయారు కావాలి. కాని యజమానుల తీర్పుమీద ఆధారపడటము పనివారలకు శ్రేయస్కరము కాదు. కేసులు ఉపసంహరించుకొననియెడల, డిఫెన్సు కమిటీ ఏర్పాటుచేసి కేసు నడపాలి. పనివారల పక్షమునకు ప్రజాసామాన్యంయొక్క సానుభూతి నంతటిని చేకూర్చాలి.

బండ్లవారితో కలసియే ముఠా పనివారు కూడ పని బండ్ల సంఘమువారి కోర్కెలు నెరవేరేటందుకు అవసరమైనయెడల ముఠావారిచేతకూడా సమ్మె చేయించాలి.

వర్గ పోరాట సూత్రముల ననుసరించి యీ సంఘ నాయకులు పనిచేసినయెడల, పట్టణ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులగు శ్రీ చిట్టి, మున్సిపల్ కౌన్సిల్ ఉపాధ్యక్షులగు గణపతిరావుగార్లు ప్రజాసామాన్యపు సానుభూతిని కార్మికులవైపు మరల్చి, పనివారల కోర్కెలు నెరవేర్చుట కష్టసాధ్యము కాదు.

కాటలోనియా నంతటిని ఫ్రాంకోసేనలు ఆక్రమించాయి. ఫ్రాంసు సరిహద్దువరకు వశపర్చుకున్నారు. ఒకరిద్దరు స్పెయిను ప్రభుత్వ సేనానాయకులు ఇంకను పోరాటము సాగిస్తున్నారు. ఇది కేవలము, విద్రోహులకు ప్రభుత్వపు ఆయుధాలు దొరకనివ్వకుండా ఫ్రాంసుకు చేరవేయుటకును, విద్రోహుల వాతబడకుండా ఫ్రాంసుకు వెళ్ళుతూఉన్న స్పెయిను ఆర్తులు సురక్షితంగా ఫ్రాంసును చేరువరకును విద్రోహుల సేనను ఆపడానికి సాగుతూఉంది. ఇంటర్నేషనల్ బ్రిగేడ్ సేనలను ఫ్రాంసులోకి రానిచ్చారు.

స్పెయిను ప్రభుత్వములో చీలికలు ఏర్పడ్డాయి. ఫ్రాంసు సరిహద్దుననున్న కాటలోనియా అంతయు శత్రువుల వశమయిన పిదప అయుధ సహాయము లేనప్పుడు, తిరిగి మాడ్రిడ్ వాలెన్షియా ప్రాంతాన పోరాటము సాగించడము సాధ్యముకాదని, స్పెయిను ప్రభుత్వ అధ్యక్షుడు అజానా అభిప్రాయం. అందుచే యుద్ధం మానేసి శాంతిని ఏర్పరుస్తాము. మాడ్రిడు, వేలెన్షియాలను తిరుగుబాటుదారులకు అప్పజెప్పుతాము అని అంటున్నాడు. ప్రధాని నెగ్రిన్ తదితర మంత్రులు అంగీకరించడములేదు. కాటలోనియా పడిపోడానికి కారణము, మనకు ఆయుధాలు లేకపోవడమే. అవి ఈమధ్య వచ్చినందున తప్పక మాడ్రిడ్ ప్రాంతాన పోరాటము సాగించాలని వారు పట్టుపట్టారు. అజానా పరివారము ఫ్రాంకో క్రింద ఉన్న స్పెయినుకు మరలారు.

కాని నెగ్రిన్, డెల్ వాయో (విదేశాంగ మంత్రి) తదితర మంత్రులు మాడ్రిడ్‌కు వెళ్ళారు. దానిని ప్రభుత్వ కేంద్రముగా చేసుకొని పోరాటమునకు తయారయ్యారు. మాడ్రిడ్‌ను గత 25 మాసాలుగ శత్రువుల నుండి రక్షిస్తూ ఉన్న జనరల్ మియాజాను సర్వసేనాధిపతిగ ప్రకటించారు. ఫ్రాంకోసేనాని స్పెయినులో ఎట్టిప్రభుత్వ ముండాలో నిర్ణయించడానికి ప్లెబిసైట్ (ప్రజాభిప్రాయాన్ని) తీసుకోడానికి నిరాకరించినప్పుడు పూర్తిగా స్పెయిన్ ప్రభుత్వము ఎట్టి షరతులు పెట్టక లొంగిపోవాలని పట్టు పట్టినప్పుడు, స్పెయిను ప్రభుత్వము పోరాటముసాగించడానికి నిశ్చయించింది. బ్రిటిషు ఫ్రెంచి రాయబారులతో డెల్‌వాయో సంప్రదించినప్పుడు, ఈవిషయాన్ని స్పష్టము చేశాడు.

బ్రిటను-ఫ్రాంసుల వైఖరి.

కాని బ్రిటిషు, ఫ్రెంచి ప్రభుత్వాలు అనవసర "రక్తపాతాన్ని" ఆపుచేయాలని ప్రయత్నిస్తున్నాయని వార్తలు వస్తూ ఉన్నాయి. ఫ్రెంచ ప్రభుత్వము బెరార్డు అనునతని బర్గోస్ ప్రభుత్వము (ఫ్రాంకో విద్రోహప్రభుత్వము) వద్దకు తన రాయబారిగ పంపింది. అతడు వచ్చి ఫ్రాంకో, స్పెయినులో యుద్ధము ముగిసినపిమ్మట ఇటలీ సేనలు స్పెయినును వదలి పోయేటట్లు చేస్తానని వాగ్దానమిచ్చినట్లు ఫ్రెంచిప్రభుత్వానికి తెలియజేసాడు. దలడీర్ ఫ్రాంకో ప్రభుత్వాన్ని గుర్తించడానికి ఆలోచిస్తున్నాడు. బ్లూమ్, (ఫ్రెంచి సోషలిస్టునాయకుని)తో మాట్లాడాడు. స్పెయిను నుండి ఇటలీపోయేవరకు గుర్తించవద్దన్నాడు. ఫాసిస్టు పక్షపాతి ఫ్లాండిన్, ఇప్పుడే గుర్తించాలని సలహాయిచ్చాడు.

బ్రిటిషు ప్రభుత్వముకూడ ఫ్రాంకో ప్రభుత్వాన్ని గుర్తించాలని ఆలోచిస్తూంది. బ్రిటను ఫ్రాంసులు ఫ్రాంకోను గుర్తించడానికి ఇంత అనుర్ధాపడడానికి కారణము లేక పోలేదు. స్పెయిను ప్రభుత్వ మింక యుద్ధములో గెలువలేదు. గెల్చినా ఫ్రాంకోను వెంటనే గుర్తించినట్లయితే, అతనిని ఇటలీ జర్మనుల పలుకుబడినుండి తమ పలుకుబడిలోకి తీసుకోవచ్చుననే ఆశ. ఈ విధంగా తమ మధ్యధరా ప్రయాణ మార్గాలను రక్షించుకో డానికి యెత్తులువేశాయి. ఇవి నిష్ఫలమయ్యాయి. హిట్లరుతో తన సంబంధాలు మునుపటివలె ఉంచుకుంటానని తెలియజేస్తూ ఫ్రాంకో ఒక రాయబారిని హిట్లరు వద్దకు పంపాడు.

ఇటలీ-ఫ్రాంసులవివాదం

బ్రిటను ఫ్రాంసుల యెత్తుల చూచి జర్మనీ ఇటలీలు మండి పడ్డాయి. ఉత్తరాఫ్రికాను, ఫ్రాంసుకు మధ్యనున్న బాలరిక దీవులలో (స్పెయినువి) మెజార్కాను ఈవరకే ఇటలీ ఆక్రమించి ఉంది. మైనార్కాను ఫ్రాంసు ఆక్రమించాలని అమధ్య అనుకుంది. కాని ఇటలీ బెదిరింపుతో భయపడి ఆగి ఉండినది. కాటలోనియా పడిపోగానే, బ్రిటను అదీవిని ఇట్టి యుద్ధము లేకనే ఫ్రాంకోకు అప్పగించ డానికి యుద్ధనావలపై ఫ్రాంకో రాయబారిని తీసుకొని సంప్రదించడానికి అచ్చటికి వెళ్ళింది. కాని ఈ లోపలనే ఇటలీ విమానాలు, మైనార్కాను బాంబులతో ముంచెత్తి వేశాయి. పిమ్మట వశపర్చుకున్నాయి. దీనినిబట్టే ఇటలీ సేనలు యుద్ధము ముగిసిన వెంటనే స్పెయినును వదలవని స్పష్టమవుతూ ఉంది.

ఇటాలియను పత్రికలు, "లండను, ఇటలీ దండెత్తుతుందని ఫ్రాంకోను బెదరించి, తన ఆర్థిక రాజకీయౌన్నత్యాన్ని అంగీకరించేటట్లు చేయులని చూస్తూ ఉంది. ఇది అసంభవము. ఈవిషయమై ఒకవేళ యుద్ధమువస్తే, ఫ్రాంసు బ్రిటనులతో ఢీ కోడానికి జర్మను, జపానులతో కలసి తయారుకావాలి. మన యుద్ధప్రయత్నాలు ఈ సత్యాన్ని గుర్తించే చేయబడుచున్నాయి" అని వ్రాశాయి.

"రిలేజియాన్ ఇంటర్నేషనల్" అనే ఇటాలియనుపత్రిక : ట్యూనిస్, సూయజు, జిబోతిని, "ఇటలీ, తనకు చారిత్రకంగా వచ్చిన హక్కును బట్టి అడుగుతూఉంది. కార్సికా ఇటలీకోనిదే. కార్సికా ఇటలీ సంరక్షణకు చాలాముఖ్యము, కాబట్టి ఇటలీకి ఇచ్చివేయక తప్పదు. నైస్‌కూడ ఇటలీలోదే. ఈ సమస్యలను ఫ్రాంసు పరిష్కరించకపోతే ఫ్రాంసు మా జన్మశత్రువులలో ఒకటి అవుతుంది. అప్పుడు దానిని ఆయుధాలతోనైనా నాశనము గావిస్తాము." అని వ్రాసింది.

ఇటలీ లిబియాకు (ట్యూనిస్ ప్రక్కఉన్న ఇటలీ అధీన రాజ్యమునకు) 30 వేలమంది సైన్యాన్ని పంపింది. సోమాలిలాండు, బ్రిటిషు సోమాలిలాండు సమీపమున 80 వేలసైన్యాన్ని చేకూర్చి ఉంది.

ముసోలినీ యుద్ధకమిటీకి అధ్యక్షత వహించి "త్వరలో ఇతరదేశాలలో దేనియందునూలేని సమగ్రమైన చట్టాలను, యుద్ధంలో పాల్గొన్నప్పుడు, లేక తటస్థముగా ఉన్నప్పుడు చేయవలసిన పనులను గూర్చి చేస్తామ"ని ప్రకటించాడు.

ఛాంబర్లేను ఓదార్పులు

ఈబెదరింపులతో మునిగిఉన్న ఫ్రాంసును ఓదార్చడానికి కాబోలు ఛాంబర్లేను పార్లమెంటులో ఒక ప్రకటనచేశాడు. "ఫ్రాంసుయొక్క ప్రధాన లాభాలకు, ప్రాణప్రదమగు పరిస్థితులకు అపాయము కలిగేటట్లు ఉంటే, దానికి సహాయము చేయడానికి ఈదేశము వెంటనే తయారవుతుంది. బ్రిటిషు సేనలన్నీ ఫ్రాంసును రక్షించడానికి తయారుగ ఉంటాయి."

ఫ్రెంచి పత్రికలు ఈ ప్రకటనచూచి చాల సంతోషించాయి. ఫ్రెంచి సోషలిస్టు పత్రికకూడ ఛాంబర్లేను ఈ ప్రకటనచేసి ప్రపంచ శాంతికి దోహదమిచ్చాడని ప్రకటించింది. ఇవన్నీ కేవల భ్రమలు. జర్మను అధికారులు ఈ ప్రకటనకు ఏమీ విలువ నివ్వడములేదు, యుద్ధమువస్తే, జర్మనీ ఏవిధంగా ఇటలీకి సాయము చేస్తానాని వాగ్దానమిచ్చిందో అదే విధంగా బ్రిటనుకూడ ఫ్రాంసుకు సాయము చేస్తానని వాగ్దానమిచ్చినట్లు ఫ్రెంచి పత్రికలు పేర్కొనడాన్ని ఇటలీ పత్రికలు లక్ష్యము చేయలేదు. "ఈలాంటి సాయము, ఈలాంటి మిలిటరీ ఒడంబడిక, బ్రిటను ఫ్రాంసుల మధ్య ఈవరకే ఉందని మాకుతెలుసు. కాని బ్రిటను ఫ్రాంసుయొక్క మూర్ఖపు పట్టుదలను బలపరుస్తుందని మేమనుకోము. జర్మనీకి, ఇటలీకి వ్యతిరేకంగా ఫ్రాంసు విధానాన్ని బ్రిటను బలపర్చడానికే నిశ్చయించుకున్నట్లు ఈ ప్రకటనయొక్క అర్ధమయితే, మొన్న మొన్నటివరకు ఛాంబర్లేను అవలంబిస్తున్న శాంతి విధానాన్ని మానుకొని,అంతర్జాతీయ పోరాటానికి ఛాంబర్లేను దారీ తీస్తున్నాడన్న మాట." అని గెయిడా వ్రాస్తున్నాడు.

ఛాంబర్లేను ఈ ప్రకటనయొక్క నిజమైన ఉద్దేశమేమిటి?

మ్యూనిక్ ఒడంబడికతో మధ్యయూరపు, ఆగ్నేయ యూరపులో జర్మనీబలము, ప్రాబల్యము పొంది యుక్రెయినుపై అంటే సోవియటు రష్యాపై దండెత్తుతుంది. ఆయుద్ధములో అదిమునిగి బలహీనమై పోతుంది మన ఔన్నత్యాన్ని ప్రాబల్యాన్ని కాపాడుకోవచ్చునని బ్రిటిషు, ఫ్రెంచి ధనికవర్గాలు ఆలోచించాయి. కాని అఆలోచనలన్నీ భగ్నమయ్యేటట్లున్నాయి.

యుక్రైన్‌పై దాడిని హిట్ల...

ఫ్రాంసు బ్రిటన్ లు...

యుద్ధం ఎలా...

యుద్ధ సన్నాహాలు

యుక్రెయినుపై దాడివెడలడానికి, రుమేనియాను హంగరీకిగాని, పోలండుకుగాని ఇవ్వక ప్రత్యేక రాష్ట్రముగానే హిట్లరు వుంచాడు. పోలెండులోని యుక్రెయినులను సైన్యముగా తయారుచేసి యుక్రెయిను జాతీయసంస్థనుకూడ నెలకొల్పాడు. జర్మనీనుండి జెకొస్లోవేకియా గుండా, రుమేనియా సరిహద్దువరకు మిలటరీ రస్తాకూడ వేస్తున్నాడు. పోలండును, హంగరీని, జకొస్లోవేకియాను తన ఇష్టమువచ్చినట్లు నడపడానికి ఒప్పుకొనేటట్లు చేశాడు. రుమేనియాను కూడ దారికి తీసుకొని వస్తున్నాడు. బల్గేరియాను సంతృప్తిపరచి బాల్కను రాజ్యాలతోపాటు తనకు లొంగి ఉండడానికి ప్రయత్నిస్తున్నాడు. యుగోస్లోవియాతో వర్తకపు సంప్రదింపులు బెర్లినులో ఆరంభించాడు.

...దేశము మరియొక దేశముపై దండెత్తినప్ప... దానికి వ్యతిరేకంగా జాతిసమితి నిర్ణయించిన... తన దేశముగుండా సైన్యాన్ని పోనివ్వ... హాలండు ప్రకటించింది. జర్మనీతో మైత్రి... ఉండాలంది. అంటే జర్మనీ, రష్యా పైని... దెత్తినా, బెల్జియమువలెనే తాను ఇతర... సైన్యాలను జర్మనీపైకి రానివ్వనని వాగ్దానమి... నది. అయినా రష్యాపై యుద్ధముచేయడా... ముందు ఉపక్రమించక ఫ్రాంసును బ్రిటన... కాలనీల నిమ్మని జర్మనీ ఇటలీలు అల్లరి అ... భించడానికి కారణ మేమిటి?

1. ఇటలీలో నిరుద్యోగు లధికమయ్యా... అందుచే వారి అసంతృప్తిని కొంతవరకు... ర్చడానికి వారికిచ్చే భృతులను ఈమధ్య ఎ... చేయాలసివచ్చింది. ఈఅసంతృప్తి విప్లవ... పరిణమించకుండా ఉండాలంటే ఇటలీకి... కాలనీలు ఇప్పించి, ముసోలినీ ప్రతిష్ఠ... డాలి. దానికోసం ఫ్రాంసుపై ఒత్తిడి... చేయకతప్పదు.

2. జర్మనీలోనూ ఆర్థికస్థితి చాలాధ... ఉంది. అందుచేతనే షాక్ట్‌ను, అతని... యులను తొలగించి, డాక్టర్ ఫంకు...

నేటి ప్ర...

...బ్యాంకు డైరెక్టరుగా చేశారని చూచాము... అతడు జీతాలు తగ్గించక, వెలలు ఎక్కువ... గాకుండ, మారకపురేటుకు మార్పుచేయక... పన్నులు ఎక్కువచేయక, ఆర్థిక నిర్మాణాన్ని... సాగించాలి. దీనికోసం దీర్ఘవాయిదాలమీద... అప్పులు తీయడానికి పూనుకున్నాడు. కాని ఇది... చాలదు. ముఖ్యముగా విదేశ నాణెములు విదేశ... మారకము గావలసివచ్చింది. విదేశమా... లేనిదే కావలసిన ముడిసరకులను కొ... వీలులేకుండా పోతుంది.

షాక్ట్, జర్మనీలోని యూదులను... లకు పోనిస్తే అప్పుఇస్తాా అని... పెట్టాడు. ఆ అప్పుకు యూదుల ఆస్తిని... వరకు తమతో తీసికొని పోనిచ్చి... మన్నాడు. కాని లాభము లేకపోయింది దానికి... తన పదవికూడ పోగొట్టుకున్నాడని పాఠకు... లందరికి తెలిసిందే, యూదులకు జర్మనీలో... ఇక స్థానములేదు. వారికి తగిన ఏర్పాటులు... త్వరగా చేయండని జర్మను మంత్రి రోసన్‌బెర్గ్... బెదిరిస్తూ ఉన్నాడు.

జర్మనీకి కాలనీలువస్తే సంవత్సరానికి 20... కోట్ల మార్కులు వెంటనే మిగులుతుందని... రానురాను 60 కోట్ల మార్కులు మిగలవచ్చు... నని అంచనాలు వేయబడ్డాయి. అందుచే తనకు... కావలసిన ముడిసరకులను వెంటనే పొంద...

...ప్రస్తుతం మానివేశాడు!

...లీని ఎదిరించునా?

...యినా తప్పదు.

...డానికి, కాలనీలపై కన్నువేయక తప్పింది కాదు.

3. రష్యాపై యుద్ధము చేయడానికి జర్మనీ వెనుకాడింది. కారణము లేకపోలేదు. రుధేనియా గుండా రుమేనియా సరిహద్దు వరకు వేస్తున్న మిలిటరీ రస్తా ఇంకా పూర్తికాలేదు. అంతేగాక రష్యా సైనికబలము కూడ విపరీతముగా ఉంది. 9000 యుద్ధవిమానాలు, 6,000 టాంకులు, ఒకకోటి 10 లక్షల సైన్యముఉంది. నాజీ పత్రికలే వ్రాశాయి. ఒకవేళ విమానాలు జర్మనీకి ఎక్కువ ఉన్నాయని రష్యాతో యుద్ధము ఆరంభిస్తే, రష్యా చాల విశాలదేశము కాబట్టి ఆత్తే ప్రయోజనముండదు. ఫ్రాంసు ...న్లు, తమ విమానలోటును పూర్తి చేసు...క పూర్వమే వారివద్దనుండి తనకు కావల... కాలనీలను లాక్కోవడము మంచిదను...న్నాడు.

... యుక్రెయినుపై నేడు దాడి వెడలితే, ...క్రమముగా తాను చెప్పినట్లు చేయడానికి ...రుగాఉన్న పోలండు, రుమేనియా, హం...ను అనవసరముగా వ్యతిరేకులుగా చేసు...ము కూడ అంత మంచిదికాదు.

... కాటలోనియా పతనముతో ఫ్రాంసును

...పంచం

...మూడువైపుల చుట్టివేయవచ్చు. మైనార్కాను ఆక్రమించి, ఇటలీ కోటలు కట్టడమువలన, స్పెయిను పతనము వలన మెడిటరేనియను సముద్రములో జర్మను ఇటలీలకు, యుద్ధము సాగించడానికి, బ్రిటను ఫ్రాంసుల నావికా మార్గాలను అరికట్టడానికి మరింత అనుకూలమగు పరిస్థితులు ఏర్పడ్డాయి. అందుచే ఇప్పుడే ...లను కోరడము లాభకరము.

... అంతేగాక, బ్రిటిషు ఫ్రెంచి కాలనీల ...లన సరిగాలేదని అతివాదులు ఆక్షేపిస్తు... వానిని ఇవ్వడానికి బ్రిటిషు, ఫ్రాంసులు ...కరిస్తే, బ్రిటను, ఫ్రాంసుల సామ్రాజ్యాన్ని ...పాడడానికి కార్మికులు అంత ఉత్సాహముగా ...ముందుకురారని ఆశ.

6. అంతేగాక తన పూర్వపు కాలనీలే కావాలని గాని, వానితో సమానమైన కాలనీ లిప్పించినా సరేనని జర్మను పత్రికలు ఆమధ్య ఆందోళన చేయనున్నాయని వదంతులున్నాయి. అందుచే బ్రిటను జర్మనీకి కాలనీల నిప్పిస్తుందని గట్టినమ్మకము.

బ్రిటను ఫ్రాంసులు, మ్యూనిక్ కాలములో వలెనే లొంగి జర్మనీకి కోరిన కాలనీల నన్నింటిని ఇచ్చి నాలుగు రాజ్యాల ఒడంబడికను ఏర్పరచు కుంటాయని జర్మనీఆశ. ఇదేరకంగా జరిగితే ముందుముందు రష్యాపై దండెత్తడానికి వీలుంటుందని జర్మనీ ఎత్తు.

ఛాంబర్లేను తమ కాలనీలను ఇవ్వడానికి ముందుగనే రష్యాపై జర్మనీ దండెత్తునట్లు చేయాలని ప్రయత్నిస్తున్నాడు. అందుచే హిట్లరును బెదరించడానికి ఫ్రాంసు, బ్రిటను, అమెరికాలు కలిసి పనిచేస్తాయిసుమా అని ప్రకటనగావించాడు. కాని నిజంగా జర్మనుతో కయ్యానికి దిగడు. కామన్సు సభలో బ్రిటిషు ప్రభుత్వము తరపున ఒక ప్రశ్నకు జవాబు చెపుతూ, జర్మను కార్యక్రమము బ్రిటనుకు నష్టకరము కాదన్నాడు. దీనినిబట్టి ఛాంబర్లేను యొక్క ఉద్దేశ్యము బయటపడుతుంది.

కాని బ్రిటనులోను ఫ్రాంసులోను ప్రజాభిప్రాయం తిరుగుబాటుకు తయారయ్యే స్థితిలోనైనా, లేక జర్మనీ ఇటలీ కోర్కెల వల్ల తమ సామ్రాజ్యహక్కులకు భంగము కలుగుతుందనే భయముతోనైనా బ్రిటను ఫ్రాంసులు జర్మనీ ఇటలీలతో యుద్ధము చేయవచ్చు.

బ్రిటిషు ఫ్రెంచి ప్రభుత్వాల, ఫాసిస్టుల సంతృప్తి పరచే విధానము గెలుస్తుందా? లేక బ్రిటిషు ఫ్రెంచి ప్రజాభిప్రాయము, ప్రజా శక్తులు గెలుస్తాయా? దీనిపై ప్రపంచ నాగరికత, రాబోవు ప్రపంచ యుద్ధపు తీవ్రత, ఫలితము ఆధారపడి ఉంది.

ప్రజా స్వాతంత్ర్య పోరాటాలు

ఇంగ్లండులో నిరుద్యోగులసంఖ్య 20 లక్షలకు మించినది. గతమూడేండ్లలలో ఎప్పుడూ ఇంతమందిలేరు. వీరు ప్రతిరోజూ లండను నగరములో తమకు పనినైనా గల్పించాలి, లేదా తిండియైనా పెట్టాలని ప్రదర్శనాలు చేస్తూనే ఉన్నారు.

బ్రిటను : ఐర్లండు

ఐర్లండులో ఐరిషు రిపబ్లికను ఆర్మీ ఐర్లండులోని ఉత్తరభాగము (అలస్టరు) కూడమిగతా ఐర్లండుతో కలిపివేయాలని, ఆలా నాలుగురోజులలో చేయకపోతే బ్రిటన్ పని పట్టుతామని నోటీసులు హాలిఫాక్సుకు పంపింది. పిదప లండనులో అనేక స్థలాలలో బాంబులు ప్రయోగించ సాగింది. విమానాశ్రయాలను, వివిధ ప్రజోపయోగకరములగు యంత్రాలను, ముఖ్య పరిశ్రమలను, వర్తక సంస్థలను, బ్యాంకులను, నౌకాశయాలను, బట్టల మిల్లులు, ధాన్యపు గాదులను, మోటారు టైరులస్టోరులను, రైలు రోడ్డులను, కడకు ఇంగ్లీషు పత్రికా కార్యాలయాలను, బకింగుహాము రాజభవనాన్ని, పార్లమెంటును, స్కాట్లండు యార్డు అనే బ్రిటిషు సి. ఐ. డి. శాఖ భవనాలను బాంబులతో నాశనము గావించడానికి ప్లానులు తయారుచేసారు. వీని నన్నింటిని బ్రిటిషు పోలీసులు పట్టుకున్నారు.

డివెలరా, ఈ ఐరిషు రిపబ్లికను ఆర్మీని అణచివేయడానికి ప్రత్యేక నిర్బంధ బిల్లులను రెంటిని తెచ్చాడు. వీరిని విచారించడానికి మిలిటరీ ట్రిబ్యునల్సును ఏర్పాటు చేయుచున్నాడు. జ్యూరీవిధానాన్ని వీరికేసులలో రద్దుచేయడానికి కూడ ఈ బిల్లులు అధికారమిస్తాయి. ఈ బిల్లులకు ఐరిషు కార్మికపార్టీ వ్యతిరేకిస్తూ ఉంది.

డివెలరా ఐరిషు రిపబ్లికను పార్టీయొక్క బాంబువాదాన్ని అణచడానికి ప్రయత్నించినా, బ్రిటనుకుమాత్రము హెచ్చరికచేశాడు, ఐర్లండును రెండుగా విభజించడము చాల అపాయకరమన్నాడు. ఈ విభజనకు కారణము బ్రిటనే కాబట్టి, ఇప్పుడు ఈ విభజనను కూడ బ్రిటను త్వరలో రద్దుచేయడానికి పూనుకోకపోతే ప్రమాదకరమన్నాడు.

బ్రిటను : పాలస్టయిను

పాలెస్టయిను అరబ్బులలో చీలిక కల్పించాలని బ్రిటను ఎంతో ప్రయత్నించి నైషిషిబీ పార్టీనికూడ లండను కాన్ఫరెన్సులో పాల్గొనడానికి పిలిచింది, ముఫ్తీపార్టీవారికోర్కెలు తీవ్రంగాలేకుండ చేయడానికి అరబ్బు రాజులనుకూడ కాన్ఫరెన్సుకు పిలిచింది. నైషిషిబీ లండనుకు వచ్చి, తమపార్టీ పాలస్టయినులో సగంమంది అరబ్బులకు ప్రతినిధిని అనీ, అచ్చటి సంపదలలో నూటికి 75 వంతులు గలవారి తరపున తాముగూడ మాట్లాడగలమని ప్రకటించాడు. కాని ఇతనిపార్టీవారిని లండను కాన్ఫరెన్సులో పాల్గొనడానికి ఆహ్వానించినందులకు అసమ్మతి తెలియజేయడానికిముఫ్తీతరఫునపాలస్టయినులో మూడురోజులు సమ్మెచేయబడ్డాయి అనేకరోడ్లు బాంబులతో భగ్నము చేయబడ్డది. గూడ్సు బండ్లు రైలు పట్టాలనుండి తొలగించబడ్డాయి. అనేకస్థలాలలో అరబ్బులు, బ్రిటిషు సైనికుల మీద, యూదులమీద తుపాకులు ప్రేల్చారు. కడకు పాలస్టయిను గవర్నరు విసిగి, ఇంకా ఇదేవిధంగాసాగితే అరబ్బుల బస్సులకు లైసెన్సులివ్వననీ, వారి ప్రయాణ పర్మిట్టుల నన్నింటిని లాగుకుంటాననికూడ బెదరించాడు.

ఈలోపల నైషిషిబీపార్టీకూడ లండనులో ముఫ్తీపార్టీవారితో కలసి ఏకగ్రీవంగా తమ కోర్కెలను బ్రిటిషు ప్రభుత్వానికి తెలియజేయడానికి ఒప్పుకొన్నారు. అరబ్బులు తమ ప్రధాన కోర్కెలేమిటో తెలియ జేశారు : అవి

1. పాలస్టయినుకు సంపూర్ణస్వాతంత్ర్యం,
2. ప్రస్తుతమున్న మాండేటును రద్దుపరచి, అరబ్బు స్వాతంత్ర్యాన్ని గుర్తిస్తూ ఒక ఒడంబడికను చేసుకోవడము.
3. బాల్ఫరు ప్రకటనను, పాలస్టయినును యూదుల జన్మదేశముగా చేస్తున్నామన్న ప్రకటనను రద్దుచేయడము.
4. వెంటనే యూదులను పాలస్టయినులోకి రాకుండా చేయాలి. వారికి పొలాలను అమ్మకుండా నిషేధించాలి.

యూదులుకూడ తమ కోర్కెలు తెలియజేశారు. తమకు పాలెస్టయినుతో అనాదిగా ఉన్న సంబంధాన్ని తెలియజేసి అరబ్బులక్కు స్వాతంత్ర్యాధికారము పాలెస్టయినులో ఇవ్వకూడదన్నారు. మాండేటు ఉండాలన్నారు. యూదులు పాలెస్టయినుకు నివాస మేర్పరచుకోడానికి ఎట్టి ప్రతిబంధకము ఉండకూడదు. వారు పొలాలను కొనుక్కోడానికి ఎట్టి అడ్డంకులు పెట్టకూడదు. తమకు పాలెస్టయిను మీద రాజ్యాధికారము అవసరములేదు. కాని మైనారిటీగా అరబ్బుల పాలనక్రింద ఉండమన్నారు. యూదుల నాయకుడు డాక్టరు వీజ్‌మన్.

మన దేశములోకూడ బ్రిటిషు ప్రభుత్వాన్ని ఎదుర్కోడానికి సుభాషు అధ్యక్షతన జరుగుతూ ఉన్న ప్రయత్నాలందరూ ఎరిగినవే.

జపాను : చైనా

జపాను చైనాలో గొరిల్లా యుద్ధాలుచేసేవారిని అణచడానికి విశ్వప్రయత్నాలు చేస్తూ ఉంది. గ్రామాలు గ్రామాలు కాల్చివేస్తూఉంది. జపాను సైన్యము వెళ్ళినచోటల్లా నిర్మానుష్యం గావించివేస్తుంది. క్వియాంగ్ అనే పట్టణముపై బాంబులు వేసింది. 500 మంది చనిపోయారు. చైనా ప్రభుత్వానికి ప్రస్తుతము ముఖ్యపట్టణమైన చుంకింగుపై కూడ విమానదాడులు చాల తఱచుగా జపాను ఆరంభిస్తుందని ప్రజలను చుంకింగును వదిలి పోవలసినదిగా చైనా ప్రభుత్వము ఆజ్ఞ ఇచ్చింది.

జంగు-కే-షేకు మాత్రము, జపానుల క్రౌర్యము ఎక్కువయ్యేకొంది కమ్యూనిస్టులు కోరినట్లు ప్రజాసామాన్యానికంతకూ ఇంకను ఆయుధాలిచ్చి పోరాటానికి పంపడములేదు. కమ్యూనిస్టులను కుమింగొటాంగ్ పార్టీలోకి తీసుకోమన్నాడు. చైనా యుద్ధవ్యవహారాలు, రాజకీయ వ్యవహారాలు నడుపడానికి పన్నెండు మందితో ఒక సుప్రీము కమిటీని ఏర్పరచాడు. దానిలో కమ్యూనిస్టుల నెవరినీ తీసుకోలేదు. బ్రిటను అమెరికాలు ఇచ్చిన అప్పుతో, వాని బలము చూచుకొని కమ్యూనిస్టులను జంగు-కే-షేక్ తిరిగి నిర్లక్ష్యిస్తున్నాడు.

జపాను, అమెరికా, ఫ్రాంసు బ్రిటనులు తన విధానాన్ని ఖండిస్తూ పంపిన నోటులకు జవాబు చెప్పింది. వారి కోర్కెల నిరాకరించింది. వారుకోరిన అంతర్జాతీయ కాన్ఫరెన్సును కూడ అంగీకరించలేదు. పైగా ఫ్రెంచి ఇండో చైనాకు సమీపములోఉన్న హైనాన్ అను దీవినికూడ ఆక్రమించుకుంది. ఈదీవిని త్వరలో నౌకాశ్రయముగా చేస్తుందనీ, అప్పుడు సింగపూరు-హాంకాంగు మార్గానికి (బ్రిటిషు నౌకా మార్గము), ఫిలిప్పైను దీవులకు, ఫ్రెంచి ఇండో చైనాకు కూడ ముప్పు గల్గుతుందనీ, పసిఫిక్ మహాసముద్రములో జపాను తన ఔన్నత్యాన్ని నెలకొల్పుతుందని జంగుకే-షేకు బ్రిటను ఫ్రాంసు అమెరికాలకు హెచ్చరిక పంపాడు.

జపానులోని సోషల్‌మాస్ పార్టీ (ఒకవిధముగా కార్మికుల పార్టీ అని చెప్పవచ్చు) కూడ మిగిలిన పార్టీలతో కలసి జపానులో ఫాసిస్టు ప్రభుత్వస్థాపనకు పూనుకుంది. జపాను పార్లమెంటు రష్యాకు జపానుకు మధ్య చాల విషమస్థితి యేర్పడిందని, సోవియటు యూనియనులోని జపాను హక్కులను, ముఖ్యముగా చేపలు పట్టుకొనే హక్కులను సంరక్షించాలని తీర్మానము చేసింది. మంచూకో సరిహద్దున మరియొక పర్యాయము, సోవియటు సేనలకు జపాను సేనలకు ఒకచిన్న ఘర్షణ మరల జరిగింది.

కాకినాడ స్టీవ్‌డోర్ కూలీల సమ్మె.

కంపెనీ యజమానుల కుయుక్తులు

కామ్రేడ్ ఆర్. సత్యనారాయణగారిట్లు వ్రాయుచున్నారు.

"సమ్మె 12 రోజుల నుంచి రోజురోజు బల పడుచున్నది. పట్టణములోని, ప్రక్క పల్లెల లోని కూలీలందరు విశేష సానుభూతి చూపుచున్నారు. ఇతర పోర్టులలోని కార్మికులు, కార్మిక సంఘములు సర్వవిధముల సహాయం చేయుచున్నారు. అందు విశాఖపట్టణం హార్బరు యూనియన్ యొక్క సహాయము ప్రశంసనీయము. ఇతర ప్రజాహిత సంఘములు. విద్యార్థులు కార్మికశ్రేయోభిలాషులు 'సమ్మె సహాయ నిధి'కి విరివిగా విరాళము లొసగుచున్నారు.

ఇక యజమానుల ఎత్తులు చూద్దాం. ప్రథమములో 'రిప్లే' కంపెనీ 'దుబాష్'వచ్చి సమ్మె షరతులన్ని అంగీకరించి, అటుల వ్రాతమూలముగా యిచ్చెదనని చెప్పి, కాఫీకని వెళ్ళి మరల కనుపించలేదు. 'రిప్లే' 'కోర్‌మాండల్' 'బాబు' కంపెనీల దుబాషీలందరు కూలీల దగ్గరకువచ్చి మనమంతా ఒక కులమువాళ్లము. మీకు బాగుంటేనే మాకుడబ్బు వస్తుంది. మేము తప్పకుండా మీకు సహాయము చేస్తామని మాయమాటలు చెప్పి, కంపెనీ యజమానుల దగ్గర డబ్బు తీసుకొని కూలీలను త్రాగించి ఆ నిషాసమయములో కాపుపైవేసి తీసుకువచ్చి పనికి పంప ప్రయత్నించుచున్నారు కాని అకూలీలు, నిషాలోను, తరువాత కూడ సమ్మె చేయుచున్న కూలీల మొరలాలకించి వారితో చేరిపోవుచున్నారు. ఈ దుబాషులు కులతత్వము, బంధుత్వములను గురించి ఎన్నిచెప్పినా కూలీలు అంతకంతకు పుకొని వారి మాయల నెదుర్కొనుచున్నారు "సమ్మె చాలరోజులు సాగిన, కూలీలలో కొట్లాటలు బయలుదేరుతాయి. అప్పుడు వారే మనం చెప్పిన కూలికి వస్తారు" అని యీ దుబాషులు కంపెనీలకు సలహాలిస్తుంటే, కూలీలు, యితర పనులు చేసుకుంటూ సమ్మె ఎన్నిమాసములైనా పట్టుదలతో సాగించదలచుకున్నారు.

పలుకుబడిగల కూలీలను త్రాగించి ఒక్కొక్కనికి వంద, రెండువందలు రూపాయిలు యిస్తానని, సంఘము అవసరములేదని, సమ్మె చెయ్యవద్దని ప్రచారము చేయవలసినదని కొందరిని "రాయ్ అండ్ చటర్జి" కంపెనీ ప్రోత్సహించింది. వారంతా ఆ సంగతులు సంఘమునకు, కూలీలందరికి చెప్పిరి. అందు ఒక్కడు మాత్రము రహస్యముగా ఒకరిద్దరితో చెప్పగా వారు అందరికి చెప్పిరి. అంత సుమారు వెయ్యిమంది కూలీలు అతని దగ్గరకువెళ్ళి సంజాయిషీ యిమ్మని, పిమ్మట అతని వెంబడి యిద్దరు వారంటీల్లను కాపలా యుంచిరి.

కల్లుకొట్లకు, కూలీలకు ఎక్కువ సంబంధము యుండునని, ఎంత ఖర్చు అయినాసరే కొట్లమందిపైనా కూలీలను సప్లయి చెయ్యమన్నారు. తాగేటప్పుడు ఎవరో కొద్దిమంది వస్తామని కోటితో అన్నా క్రమములో ఒక్కరు పనికి పోలేదు.

పైనచెప్పిన కంపెనీల దుభాషులు, రాయ్ & చటర్జీ కంపెనీ బ్రాంచి మేనేజరు కూలీ శ్రేయోభిలాషులవలె, కూలీ సంఘము దగ్గరకువచ్చి, వీరి సంగతులు, యుద్దేశ్యములు తెలుసుకొనుటకు పక్క వినయముతో ప్రవర్తిస్తున్నారు. ఇట్టి ఎత్తులకు చిక్కక సంఘమువారు తమ యొక్క షరతులను, తు. చ. తప్పకుండా అంగీకరించిన నాడే సమ్మె ముగియునని సమాధానము చెప్పుచున్నారు.

సంఘముయొక్క షరతులకు సమాధానమిచ్చుటకై యజమానులంతా ఛాంబర్ అప్ కామర్సులో సమావేశమై ఆలోచించి తెలియజేసెదమని చెప్పి. సమాధాన మివ్వలేదు. సంగదా కంపెనీలన్ని కలసి సంఘమును గుర్తించకుండా తండేళ్ళు (మేస్త్రీలు) వచ్చి మాట్లాడవలెనని కూలిసంఘ కార్యదర్శికి ఉత్తరము వ్రాసెను.

తండేళ్ళు అట్లు వెళ్ళుట కంగీరించ లేదు. తండేళ్ళు యావన్మంది సభ్యులుగానున్న సంఘాధ్యక్షులే తమ ప్రతినిధి యనియు, ఏదైన మాట్లాడ వలసిన అవసరముంటే అధ్యక్షుల తోనే మాట్లాడ వలెననియు తెలియజేసిరి. యజమానులంతా గూడి ఆవేశనే సంఘముగా ఏర్పడి, ఏ ఉత్తర ప్రత్యుత్తరములుగాని మాట్లాడుటగాని తమ సంఘాధ్యక్షులతో మాత్రమే జరుపమని వ్రాస్తూ, 2000 వేలమంది కూలీలు 77 గురు తండేళ్ళుకలసి ఎన్నో రోజులక్రితం సంఘముగా ఏర్పడి, ప్రజాస్వామిక సూత్రముల ననుసరించి ఎన్నుకొనిన అధ్యక్షుని వదలి 77 గురు తండేళ్ళను రాయబారములకు రమ్మనుటలోని రహస్యమేమిదో! చివరకు గత్యంతరములేక కూలీ సంఘాధ్యక్షులు కామ్రేడ్ సి. వి. కృష్ణారావుగారికి యజమానులు ఆహ్వానము పంపగా వారు వెళ్ళిరి. కంపెనీ యజమానులు, ప్రతినిధులు, మధ్యవర్తులులాగ గవర్నమెంటు ఉద్యోగులు, కూల్పొని సమ్మెషరతులకు సమాధానముగా వాటివలన కంపెనీలకు నష్టము వచ్చునని కూలీ సంఘాధ్యక్షులే ఈ షరతులుగాకుండా వేరే వైనా మార్పులు సూచించమనిరి. అంత కామ్రేడ్ కృష్ణారావుగారు ఈ షరతులవల్ల నష్టమురాదనియు, ఒకవేళ నష్టము వచ్చునని భయముంటే లాభనష్టములన్నియు కూలీ సంఘమే భరించి, కంపెనీ మేనేజరు 1కి నెల 1కి రు 100 లు జీతము లిచ్చెదమని చెప్పెను. ఇది మన దేశములో ఎక్కుట లేదు. బొంబాయి, కలకత్తా, మద్రాసు మొదలగు పెద్దపోర్టులలోనే అట్టి ఆచారములేదు. ఈ చిన్న పోర్టులో అది ఎటుల సాధ్యమనిరి. అంత కూలీ సంఘాధ్యక్షులు కో-ఆపరేటివ్, పద్ధతి మనదేశములో కూడ యితర సందర్భములలోయున్నది. అవే సూత్రముల ననుసరించి స్టీవిడోర్ కంపెనీల విషయములలో కూడ వర్తింపచేయవచ్చును అనిరి.

రాయ్ అండు చటర్జీ కంపెనీ మేనేజరు తాను జాతీయవాదినే ననియు, దేశములో చాలమంది మధ్యతరగతికి చెందిన నిరుద్యోగులురనియు రావుగారుకూడ మధ్యతరగతివారేయని కూలీసంఘాధ్యక్షునితో చెప్పగా కార్మికులలోగూడ కోట్లకొలది నిరుద్యోగులున్నారు. దేశములో అందరిలోను నిరుద్యోగము పోవాలంటే తాను సూచించిన కో-ఆపరేటివ్ పద్ధతి ఒక్కటియే సరియైన మార్గమనియు, తాను కార్మిక ప్రతినిధినని కూలీ సంఘాధ్యక్షులు సమాధాన మిచ్చిరి.

ఎన్నో తంటాలుపడి రు 700 లు ఖర్చుపెట్టి విశాఖపట్నం, కళిన్‌కోట నుంచి 80 మందిని ఓడంటే ఏమిటో ఎరుగని కూలీలను బస్సుల మీద తీసుకువస్తే, వారు సమయానికిరాలేదు. అందువలన ఆ రాయ్ అండ్ చటర్జీ కంపెనీ సమ్మె షరతులు పూర్తిగా అంగీకరించి, వ్రాతమూలముగా యిచ్చి, కలెక్టరు ఎదుటకూడ ఒప్పుకొని, యీ 80 మంది రావడంతోటే వారిని వద్దుఅని చెప్పెను. అంత జిల్లాకలెక్టరు అట్లు పనికిరాదని వార్నింగ్‌యివ్వగా ఆ విశాఖపట్నం కూలీలకు తిండికి బేడడబ్బులైనా ఇవ్వక కంపెనీ తిరిగి పంపివేసెను.

సమ్మె తీవ్రముగా సాగుచున్న రోజులలో కూడా కూలీలను సప్లయి చేయగలిగితినని చెప్పుకొని ఇతర కంపెనీల ఏజెన్సీలు కూడా తానే అపహరిద్దామనెడి యుద్దేశ్యముతో"లరీవ్" కంపెనీ భీమునిపట్నం నుంచి 125 గురు కూలీలను మాయచేసి తీసుకువచ్చి, ఖయిదీలవలె తమ కొట్లలో బంధించి, పోలీసుల కాపలా పెట్టింది, వీరు కాలకృత్యాలకు వెళ్లుటకు కూడా పోలీసులు కాపలాయే. వీరిని ఓడమీదకు పంపించాలంటే ఒక రిజర్వులారీ, 50 మంది ఎర్రటోపీ పోలీసులు, జిల్లా కలెక్టరు, మామూలు ఉద్యోగులు లెక్కలేనంత మంది కాపలా. అదే విధముగ అసు ఓడలు చేయించుకొని చివరకు ఒక చిన్న అంగవస్త్రము, మూడు రూపాయిల పావులాయిచ్చి, ఓడమీద డెక్‌పై మడపొక్కి పంపించారు. న్యాయానికి వారికి ఏ 25 రుIIలో రావాలసింది.

తెలుగుబాష వచ్చిన వాళ్ళయితే సమ్మెచేసే కూలీల పెట్టేగోలకు మనస్సు కరగి పనిచేయుటలేదని "కోరమాండల్" కంపెనీ 65 గురు ఓఢ్ర కూలీలను ఓడమీద తీసుకువచ్చింది. కాని వారికి కూడా సమ్మె సంగతులు తెలిసినతోడనే వెనుకకు వెళ్ళిపోయిరి. ఇదివరలో కలకత్తాలో సమ్మె జరిగినపుడు యిచ్చటి నుంచి కూలీలను తీసుకువెళ్ళిరి. కావున యిప్పుడు కలకత్తాలో కూలీలకు పురియెక్కించి, మీసమ్మె చెడగొట్టిన వాళ్ళసమ్మె మీరు ఎందుకు చెడగొట్ట కూడదు, అని బోధించి కలకత్తానుంచి కూలీలను తీసుకు వచ్చుటకు ప్రయత్నించుచున్నారు. కాని అట్టి ఆటలేవియు సాగకుండా కార్మిక సంఘములు సోషలిస్టు పార్టీలు మిక్కిలి పట్టుదలతో పని చేయుచున్నవి.

ఈపనికి సంబంధించిన పడవల పనివారు కూడా సమ్మె చేయుదురనే భయముతో వారిలో సంఘముగా ఏర్పడినవారిని కొందరిని పనినుండి తప్పించి బెదరించుచున్నారు. కాని వారు ఆబెదరింపులకు లొంగక కొద్ది రోజులలో సమ్మెచేయ సంసిద్ధులై యున్నారు.

గ్రామాలనుంచి కూలీలను మాయచేసి మోటారు బస్సులమీద తీసుకువద్దామంటే, బస్సులవారు ఎన్ని రూపాయిలు యిచ్చినా రామనిచెప్పిరి. ఇక కార్మిక రక్షకభటులు సుమారు 200 మంది కాలినడకను పల్లెపల్లెకు వెళ్ళి ప్రచారము చేయుచున్నారు.

6 వ తేదీని జరిగిన స్టీవ్‌డోర్ కంపెనీల సంఘముయొక్క తీర్మానము 10 వ తేదీ సాయంకాలము కూలీ సంఘమునకు అందజేశారు. కార్మికుల కోర్కెలను నిరాకరించారు కార్మికుల పట్టుదల ఎక్కువైంది. తూర్పుతీరములోని ఇతర రేవులనుండి కార్మికులను తీసుకువచ్చి సమ్మె పాడుచేయాలని యజమానులు చూస్తున్నారు. అందుచే ఆయా ప్రాంతాలలోని కార్మికులు యజమానుల కుట్రలకు మోసపడకుండ మెలకువతో నుండవలయును. తూర్పు గోదావరి జిల్లా కలెక్టరుగారికి కార్మిక సంఘము తమ కనీసకోర్కెలను తెలియ చేశారు.

కార్మికసమస్యలు

ఢిల్లీ

12 సంవత్సరములకు తక్కువ వయస్సున్నవారిని యీ దిగువ పరిశ్రమలలో పనిచేయించరాదు; అను ఒక బిల్లును కేంద్రశాసనసభలో ప్రభుత్వ సభ్యులు ప్రతిపాదించారు. బీడీ, తివాసీనేత, సిమెంటు పరిశ్రమ, సిమెంటు బాగింగ్, బట్టల అద్దకం, బట్టల నేత, అగ్గిపెట్టెలు, మందుగుండు సామానులు, బాణాసంచా, తోళ్ళుమరమ్మత్తు, ఉన్ని శుభ్రపరచుట, అభ్రకం కత్తిరించుట, చీల్చుట, షెల్లాక్ పరిశ్రమలకు యీ నియమములు వర్తించునట్లు యీబిల్లులో ఏర్పాటుచేయబడింది.

కార్మికసమస్యలను విచారించుటకు ఏర్పాటు చేయబడ్డ రాయల్ కమీషన్ చేసిన సూచనలను అమలు జరుపుటకు యీబిల్లు తేబడుచున్నదట.

కాని శాసనసభలలో గావించబడిన శాసనములు స్టాట్యూట్ బుక్కులో పేరుకుమాత్రమే ఉంటున్నాయి గాని అవి ఆచరణలోకి వచ్చుట లేదు. ఫ్యాక్టరీ ఆక్టునే యజమానులు చాలా ప్రాంతాలలో అమలు జరుపుట లేదు. ప్రభుత్వమైనా వాటిని అమలు జరిపించుటకు తగు శ్రద్ధ తీసుకొనుటలేదు. అందుచే యిట్టి శాసనములను చేయుటేగాక వాటిని అమలు జరిపించుటకు కూడ తగు సూత్రాలను ప్రభుత్వము అవలంభించాలి.

నెల్లూరు

ప్రెస్ వర్కర్సు యూనియన్

యూనియన్‌యొక్క సామాన్య సభ్యులు ది 29—1—1939 సాయంత్రం 4 గంటలకు కామ్రేడ్ జి. రామయ్యగారి అధ్యక్షతను సమావేశమై యీక్రింది వారిని కార్యనిర్వాహకులుగా యెన్నుకొనిరి.

అధ్యక్షుడు:-శ్రీ హరిశేషవులు
ఉపాధ్యక్షుడు:-ఆర్. బాలాజిసింగు
ప్రధాన కార్యదర్శి:-రావి ఆదిశేషయ్య
సహాయ కార్యదర్శి:-జి. రామయ్య

కార్యనిర్వాహక వర్గమునకు మరి 7 గురిని ఎన్నుకొనిరి. యీ యూనియన్‌ను రాష్ట్రప్రెస్ వర్కర్సు యూనియనుకు అనుబంధముగానుండుటకు తీర్మానించిరి. మరికొన్ని తీర్మానములు చేసిన తదుపరి సభ ముగింపబడినది.

భారతదేశంలో నాజీ ప్రచారం.

బ్రిటీషు సామ్రాజ్యవాదులు ఛాంబర్లేను నాయకత్వం క్రింద నాజీ హిట్లరు సామ్రాజ్య కాంక్షను సంతృప్తి పరచడానికి ఆస్ట్రియా జకోస్లోవేకియా ఆక్రమణకు తలలూపినా హిట్లరు సంతృప్తిపడుటలేదు. బ్రిటీషు సామ్రాజ్యాంతర్గత దేశాలన్నిటిలోనూ నాజీ ప్రచారం విరివిగా సాగుతోంది. దక్షిణాఫ్రికాలో, తూర్పు ఆఫ్రికాలో టాంగనీకాయాలో అచట నివసించు జర్మనుల ద్వారా జర్మనీ ప్రచారక మంత్రి గోబెల్సు పలుకుబడి ప్రోత్సాహం క్రింద నాజీ ప్రచారం సాగింపబడుతోంది. ఈజిప్టు, ఆరేబియా, పాలస్టయిన్ దేశాలలో అరబ్బులు ఆర్యన్ సంతతివారే ననియు, బ్రిటీషు సామ్రాజ్యంలో అరబ్బు లనుభవించుచున్న బాధలను వర్ణించుతూ ప్రచారం చేస్తున్నారు.

భారతదేశంలోకూడ నాజీ ప్రచారం జరపడానికి తీవ్రప్రయత్నాలు చేస్తున్నారు. ఇచట నాజీ పార్టీ నాయకుడు వర్తకకంపెనీలో పనిచేస్తున్న డాక్టర్ ఉర్కెన్, ఎం. డి. ఇతడు స్టట్‌గర్డ్‌లో 1937 లో జరిగిన నాజీ పార్టీ కాంగ్రెసులో ప్రాచ్యదేశాల నాజీ పార్టీలకు ప్రాతినిధ్యం వహించాడు. బొంబాయిలో ఒక నాజీ ఇన్‌ఫర్మేషన్ బ్యూరో ఏర్పాటు చేయబడింది. ఇచటి నుండి ఉచితంగా వ్యాసాలు, ఫోటోలు పంచిపెట్టబడతాయి. ఆలీఘర్ ముస్లిమ్ విశ్వవిద్యాలయంలో నాజీలు ఒక జర్మన్ సంఘాన్ని స్థాపించారు. వీరు ప్రకటించు పత్రికలో "నాజీజానికి" ఇస్లామ్‌కువున్న సాదృశ్యాలను ప్రచారము చేస్తున్నారు. మ్యూనిక్‌లోని జర్మన్ సాహిత్య షరిషత్తులో భాగమైన 'ఇండియా కమిటీ', జర్మన్ విశ్వవిద్యాలయాల్లో చదువుకొంటున్న భారత విద్యార్థులలో, ఉచిత విద్యార్థి వేతనాలు (స్కాలర్‌షిప్‌లు) స్వస్తికా (నాజీ జెండా) యొక్క ఆర్యన్ సాంప్రదాయాన్ని గురించి చక్కని వ్యాసాలు వ్రాసిన వారికి యిస్తామని ప్రకటించింది. ఇండియాలో ఉపన్యాసాలు, చర్చలు సాగించడానికి జర్మనీ అసోసియేషన్ ఏర్పరచాలనీ, నాజీ సాహిత్యం ప్రచారక పత్రాలు, ఫోటోలు ప్రదర్శించడానికి ఒక శాశ్వత జర్మన్ మ్యూజియం ఏర్పాటు చేయాలనీ ప్రయత్నించుతున్నారు. వియన్నాలో ఇండియా హౌస్ నిర్మించడానికి ఏర్పాటులు పూర్తిఅయ్యాయి. ఒక జర్మన్‌పత్రిక భారతీయ ప్రముఖులు యీ ప్రయత్నాలకు తమ సహకారాన్ని తెలిపారని ప్రకటించింది.

పత్రికా సంపాదకులకు నాజీ ప్రచారానికి సంబంధించిన అచ్చు.పైపు వ్యాసాలు వస్తూవుంటాయి. సాధారణంగా యివి చిత్తుకాగితాల బుట్టలోకి పోతూంటాయి. అపుడపుడు "కాంటినెంటల్ ప్రెస్ డయిజ్ట్" నుండి యూరప్, "మధ్య యూరప్, జర్మన్‌ను గురించి వ్యాసాలు పంపుతాము కావాలా?" అని జాబులువస్తాయి. కావాలంటే ప్రతివారం వ్యాసాలు, ఫోటోలు పంపుతామంటారు. అవి ప్రకటించితే జర్మన్ అడ్వర్టైజ్‌మెంట్లు ఆశజూపుతారు. సాధారణంగా ఆర్థిక చిక్కుల్లోవుండే పత్రికల సంపాదకులు యీ యెత్తులో పడతారని వారి ఆశ.

భారతదేశంలో నివసించు జర్మనులు ముఠాలుగా యేర్పడుతున్నారు. వారికి "డెర్ డుయిట్స్‌కీ ఇన్ యిండియన్" (Der Deutsche in Indian) అను పత్రికవుంది. అది 24 రాంపార్ట్‌రో, బొంబాయినుండి హెచ్. పి. ఫ్రాహన్ గారిచే ప్రకటించబడుతూంది. గత డిసెంబరు సంచిక కలకత్తా నాజి గ్రూప్ చర్యలను తెలుపుతోంది. క్రిందటి సంవత్సరం కలకత్తాలో జరపిన జర్మన్ చిత్రప్రదర్శనం చాలా జయ ప్రదమైనదని తెలుపుతోంది. ఈ వార్తలన్నీ పైకి నిరపాయకరంగానే కాన్పించుతాయి. కాని ఇండియాలోవున్న జర్మనులందరు నాజీపార్టీకి విశ్వాసాన్ని తెలుపుతూ, గ్రూపులుగా యేర్పడి ఒకనాయకుని క్రింద తయారగుటకు గల ఉద్దేశాన్ని మనం గ్రహించవచ్చును.

లండనులోని 'ఈవెనింగు స్టాండర్డు' పత్రిక ఇండియాలో 250 పత్రికలలో బెర్లిన్ లేఖలను పేరుతో నాజీప్రచారం గావించబడుతూందని వ్రాసింది. హిట్లరువ్రాసిన 'మైన్ కాంఫ్' (My struggle) భారతదేశీయభాషలు 18 లోకి అనువదించటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఆ పుస్తకం అరణాల నామకః ఖరీదుకు విక్రయించ బడనున్నదనీ తెలుపుతూంది.

కొందరు అమాయకులు నాజీప్రచారం బ్రిటనుకు వ్యతిరేకంగా కాన్పించుటచే ఆకర్షింపబడవచ్చును. బ్రిటీషు సామ్రాజ్యవాదంపై ద్వేషం అందుకు తోడ్పడవచ్చును. కాని నాజీలను, సామ్రాజ్యవాదాన్ని ఎదిరించి పోరాడి స్వాతంత్ర్యం సంపాదించుట మనవిధి; దుంగను దింపి మొద్దు నెత్తినిడికొనుట అగు నాజీ ప్రచారానికి లొంగుటకాదు. కాన, సామ్రాజ్యవాద వ్యతిరేకులంతా జాగ్రత వహించాలి; నాజీప్రచారానికి ఏమీ తోడ్పడకూడదు.

జిల్లా సోషలిస్టు పార్టీ మహా సభలు.

పశ్చిమ గోదావరి జిల్లా సభ.

ఈ నెల 4, 5 తేదీల యందు జిల్లా కాంగ్రెసు సోషలిస్టుపార్టీ ప్రతినిధుల మహాసభ తణుకులో శ్రీ యర్రమిల్లి రామనాధంగారి భవనములో కామ్రేడ్ అల్లూరి సత్యనారాయణ గారి అధ్యక్షతను జరుపబడెను. సభకు జిల్లా అన్ని ప్రాంతముల నుండి 50 మంది ప్రతినిధులు వచ్చిరి. ప్రతినిధులు కాని పార్టీసభ్యులను కొందరిని సభకు రానిచ్చిరి. రాష్ట్ర సోషలిస్టు పార్టీ కార్యనిర్వాహక సభ్యులును, రాష్ట్ర రైతు సంఘ కార్యదర్శియు అగు కామ్రేడ్ ... రావు దేవరావుగారు మహాసభకు వచ్చి ... సలహాలనిచ్చి తోడ్పడిరి.

4 వ తేదీ పుదయం గ 10-0 లకు కార్యనిర్వాహకవర్గము సమావేశమై మహాసభలో ప్రవేశపెట్టు తీర్మానములను గురించియు, కార్యదర్శియొక్క గత సంవత్సర రిపోర్టు, ముందు కార్యక్రమాన్ని గురించి చర్చించిరి.

మధ్యాహ్నం 2 గం॥లకు ప్రతినిధుల సభ సమావేశమైనది. మొదటలో అధ్యక్షులు అంతర్జాతీయ పరిస్థితులు సంవత్సరము నుండీ ఏవిధంగా మారుచున్నదియు. స్పెయినులో ప్రజా ప్రభుత్వాన్ని నాశనం గావించేందుకు ఫాసిస్టు రాజ్యాలతో బ్రిటను ఏకమై ఏవిధంగా ఎదుర్కొంటూన్నది. చీనాపై జపాను వారి దండయాత్ర, హిందూదేశ పరిస్థితులు, సంస్థానాలలో బాధ్యతాయుత ప్రభుత్వం కొరకు సంస్థాన ప్రజల పోరాటం, బ్రిటిషు సామ్రాజ్యవాదులచే దేశంపై రుద్దబడుచున్న ఫెడరేషను వల్ల మనకు కలిగే నష్టాలు, దాని నెదుర్కొనుటలో అతివాదుల, మితవాదుల దృక్పధాలు, దానిని ఎదుర్కొనుటలో ఎట్టి సంకోచము లేకుండా పోరాటాన్ని సాగించవలసిన పరిస్థితులలో త్రిపురి కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక, ఆఎన్నిక ఫలితంగా దేశంలో కలుగుతూన్న మార్పులను గురించి మాట్లాడిరి. పిమ్మట తీర్మానములను గురించి చాల దీర్ఘంగా, విపులంగా చర్చలు రాత్రి 10 గంటల వరకు జరుపబడెను.

5 వ తేదీ పుదయం గం॥ 8-30 లకు ఒక ఊరేగింపు వందమంది బారులు దీర్చి నడుస్తూవుండే అశోక సైన్యమూ అనిపించింది, ఊరేగింపు ముఖ్య వీధుల వెంబడి తిరిగి తాలూకా ఆఫీసు ఎదురుగా బజారులో బహిరంగసభ జరుపబడెను. సభకు కామ్రేడ్ అల్లూరి సత్యనారాయణగారు అధ్యక్షత వహించిరి. అధ్యక్షులు, కామ్రేడ్ బనిశెట్టి అప్పారావు కొవ్వలి గోపాలరావుగార్లు సోషలిస్టుపార్టీ సిద్ధాంతాలను గురించి, ప్రపంచపరిస్థితులను గురించి విపులంగా మాట్లాడిరి. సభాప్రారంభంలో కామ్రేడ్ మైలవరపు రామారావు "లాఠీ" "మరో ప్రపంచం" పాటలతో సభికులను మైమరపించినారు.

తిరిగి గం॥ 10-0 లకు మహాసభ ప్రారంభమై మిగిలిన తీర్మానములు గావించబడెను, సభ 5 వ తేదీసాయంత్రం గం॥ 4-0 లకు పూర్తియయ్యెను.

సభలో గావింపబడిన తీర్మానములు.

1. మంత్రి రామనిమీనన్, భీమవరం తాలూకా కాంగ్రెస్ వర్కరు అల్లూరి సుబ్బరాజుగార్ల అకాలమరణానికి తమ గాఢ సంతాపాన్ని వెలిబుచ్చుచూ, వార్ల కుటుంబాలకు సానుభూతిని తెలుపుతూ యీ సభవారుతీర్మానించుచున్నారు

2. ఫెడరేషన్:—భారతదేశమందలి అధిక సంఖ్యాకులచే నిరసించబడినప్పటికినీ, భారతీయుల స్వయం నిర్ణయమునకు వ్యతిరేకముగా నూతన ఇండియా చట్టములోని ముఖ్యభాగమైన ఫెడరేషనుభాగమును సామ్రాజ్యవాదమును వచ్చే యుద్ధములో రక్షించుకొనుటకుగాను నిరంకుశముగా దేశీయులపై రుద్దుటకుగాను బ్రిటిషు ప్రభుత్వము చాల తొందరపడుచున్నట్లు యిటీవల వైస్రాయిగారి స్టేటుమెంట్లే చెప్పుచున్నవి. ఈ సందర్భములో ప్రజలందరు ఫెడరేషనును యే పరిస్థితులలోను స్థాపించకుండచేయుటకుగాను తీవ్రకృషి తమ తమ సంఘాలద్వారా కాంగ్రెసు నాయకత్వము క్రింద చేయవలెననియు యిందులకుగాను కాంగ్రెసు సోషలిస్టు, కాంగ్రెసుసంఘాలు ప్రజలను యిప్పటినుండే ఆలస్యంలేకుండా తయారుచేయవలయునని యీ సభవారు సోషలిస్టుల, కాంగ్రెసు సంఘాలను ముఖ్యంగా కృషిచేయవలసినదిగా కోరుచున్నారు.

నిర్మాణము.

3. జిల్లాపార్టీని పునర్నిర్మాణము చేయుటకుగాను ఈక్రింది ఏర్పాట్లను చేయవలెను.

(1) పార్టీ ఆర్గనైజరు నొకరిని నియమించవలెను.

(2) ఏ తాలూకాకు ఆ తాలూకా సంఘము సమావేశమై పార్టీ తరుపున చేయవలసిన వివిధ రంగములలోని పనిని విభజించుకొనవలెను. అనివార్య పరిస్థితులలోను. జిల్లాసంఘము మార్చినప్పుడును తప్ప ఆ విభజన ప్రకారం పనియెల్లప్పుడూ జరుగుచుండవలెను.

(3) అస్థలములోనే మరల మార్పుచేయబడువరకు పనిచేయుచుండవలెను.

(4) పార్టీకి సంబంధించిన విషయములను గూర్చి పార్టీకార్యదర్శిగారికి ప్రతి నెలరోజుల కొకపర్యాయము తప్పనిసరిగా నివేదికను పంపుచుండవలెను. ప్రజాసామాన్య సంఘాలపై పంపుచుండవలెను. ప్రజాసామాన్య సంఘాలలో బాధ్యత స్థానముండున్న పార్టీసభ్యులుమాత్రమే అట్టి సంఘములనుగూర్చి నివేదికలు పార్టీకి పంపుచుండవలెను.

(5) తప్పనిసరిగా ప్రతి 15 రోజుల కొకపర్యాయము రాజకీయచర్చలు ప్రతిసెంటరులోను జరుపుచుండవలెను.

ఆర్థికము.

(6) పై నిర్మాణకార్యక్రమాన్ని పూర్తిగా అమలు జరపాలంటే ఆర్థికసహాయం కావాలి. అందుకు పార్టీ కామ్రేడ్సు, ముఖ్యంగా డెలిగేట్సుగా వచ్చిన కామ్రేడ్సు పూర్తిగా శ్రద్ధతీసుకోవాలి. ప్రతి పార్టీకామ్రేడ్ తానుచేయుపనికి అడ్డురాకుండా నెలకు రు 0-8-0 లు యిస్తూ వుండేనే మనం అనుకున్న నిర్మాణకార్యం జరగడానికి వీలుంటుంది గాన పార్టీ కామ్రేడ్సు ఏవిధంగానైనా సరే యీ మొత్తాన్ని ప్రతి నెలా చెల్లించితీరాలి.

(7) పార్టీ కార్యదర్శులుగా యుండువారు మరియే యితర సంఘాలలోను అధ్యక్ష కార్యదర్శులుగా యుండరాదు.

పార్టీ పత్రిక

4. రాష్ట్రపార్టీ కాంగ్రెసు సోషలిస్టుపార్టీ పత్రిక "నవశక్తి"ని యింతవరకు అనేక ఆర్థికచిక్కులకు లోనైకూడ యింతవరకు చాల జయప్రదంగా నడిపించిన రాష్ట్రపార్టీని యీసభవారు అభినందించు చున్నారు.

(1) పార్టీ పత్రికపై కనీసం ప్రతి 15 రోజులకు ప్రతిసభ్యుడు విమర్శలు వ్రాస్తూ వుండాలి.

(2) జిల్లాకి ఏర్పరచబడిన కోటాను పూర్తి చేయుటకుగాను ప్రతి సభ్యుడు పూర్తి కృషి గావించాలి.

(3) ప్రతి గ్రామంలోను ప్రజా సామాన్యం నుండి ప్రతికకు చందాలు వసూలు చేయవలెను.

సుభాషు విజయానికి అభివందనములు.

5. అఖిలభారత కాంగ్రెసు మహాసభకు అతివాదియైన శ్రీ సుభాష్ చంద్రబోసును అధ్యక్షునిగా ఎన్నుకొని భారతకాంగ్రెసు ప్రతినిధులు ఫెడరేషన్‌పట్ల తమ నిశ్చితాభిప్రాయమును ఘంటాపధంగా చాటినందులకు యీ సభవారు ప్రతినిధుల నభినందించుచున్నారు.

భారత ప్రజాపరిషత్తును స్థాపించుటకు తగిన కార్యక్రమమును నిర్ణయింప త్రిపురీ కాంగ్రెసు ప్రతినిధులను గోరుచున్నాము. నూతన కార్యనిర్వాహక వర్గమును ఏర్పరచు కొనడములో కాంగ్రెసు ఐక్యతను. స్వాతంత్ర పోరాటమును మనమునందిడుకొని ఫెడరేషన్ వ్యతిరేకులగు అతివాదుల మెజారిటీ తప్పక వర్కింగు కమిటీలో నుండునట్లు చూడమని సలహా నిచ్చుచున్నాము. అట్టి యావత్తు కార్యక్రమములకు సుభాష్‌బాబూ యిచ్చే నాయకత్వమునకు సంపూర్ణ సహకార మిచ్చుటకు సోషలిష్టులను, ప్రజా సామాన్యమును, కాంగ్రెసు వాదులను తదితర సామ్రాజ్య వ్యతిరేకులందరినీ కోరుచున్నారు.

ఇంకనూ, కాశీపట్నం, గుంటుపల్లి, జమీందారీ రైతుల పోరాటాన్ని బలపరుస్తూ రైతులకు సంపూర్ణ సహాయం చేయుటకు ఒక వుపసంఘమును నియమించుచునూ; సంస్థాన ప్రజల పోరాటాన్ని బలపరుస్తూ వచ్చే త్రిపురీ కాంగ్రెసు మహాసభలో సంస్థాన ప్రజా పోరాటాని కాంగ్రెస్సే ప్రత్యక్ష పోరాటాన్ని నడుపవలసినదనియూ; ప్రకాశం కమిటీ రిపోర్టును రాష్ట్ర రైతుసంఘ సూచనలతో ఏప్రియల్ నెలలో చట్టం గావించమనియు, చట్టమయ్యేలోపల జమీరైతుల హక్కులు హరింపబడకుండా తగిన రక్షణ కలుగచేయమనియు; బొంబాయి ట్రేడ్ డిస్పూట్సుబిల్లు కార్మికోద్యమమునకు భంగమని యెంచి సమ్మెచేసిన కార్మికుల నభినందించుచూ, ఆచట్టాన్ని మార్పుచేయమని కాంగ్రెసు మంత్రుల చర్యలకు అసమ్మతి వెల్లడిస్తూను; యీ జిల్లాలో నిరంతర ప్రజాసేవకులగు అల్లూరి, గారపాటి గార్లపై రాష్ట్రి కాంగ్రెసువారు తీసుకొన్న డిసిప్లినరీ చర్యలను తొలగించుమని రాష్ట్రీ కాంగ్రెసు సంఘాన్ని కోరుతూను; విద్యార్థులలో యీమధ్య ఏర్పడిన సంచలనముతోబాటు యీజిల్లాలో కొడవలూరు, తణుకు, పాలకొల్లులలో వార్ల హక్కులపై సమ్మెల గావించినందుకు అభినందిస్తూ సంఘాలను ఏర్పరచుకోమనియు; బెజవాడలో ఆంధ్ర పార్లమెంటరీ కమిటీలో కొందరు సభగావించి సుభాష్‌చంద్రబోసు, శ్రీనివాసయ్యంగారలు ఆంధ్రదేశమువచ్చినప్పుడు బెజవాడవస్తే నల్లజెండాలు చూపెట్టాలని తీర్మానించుటను తీవ్రంగా గర్హిస్తూ, యిట్టి అభివృద్ధి నిరోధకులను జాగ్రత్తగా కనిపెట్టుచుండవలయునని ప్రజాసామాన్యాన్నికోరుతూ వారు మొదట శ్రీనివాసయ్యంగారికి స్వాగతమివ్వ తీర్మానించి, తిరిగి రద్దు చేసుకొనుటకు కాంగ్రెసు మెజారిటీనున్న పురపాలక సంఘము వారికి తగనిపని యనియూ; తీర్మానించబడెను.

పిమ్మట క్రొత్త కార్యనిర్వాహకులను, పార్టీ ఆర్గనైజరును ఎన్నుకొనబడిరి.

1. ఉద్దరాజు రామం (ఆర్గనైజరు)
2. గారపాటి సత్యనారాయణ (కార్యదర్శి)
3. గొట్టుముక్కల వెంకట్రామరాజు
4. అల్లూరి సత్యనారాయణ
5. పేరేటి వెంకటరత్నం
6. కలిదిండి సుబ్రహ్మణ్యం
7. భూపతిరాజు వెంకమ్మ
8. మల్లంపల్లి సుబ్బారావు
9. దాట్ల సూర్యనారాయణరాజు
10. బనిసెట్టి అప్పారావు
11. కృత్తివెంటి వెంకటేశ్వర్రావు

రాష్ట్రపార్టీ మహాసభకు ఇరువైమంది ప్రతినిధులను ఎన్నుకొనబడిరి.

మహాసభకువచ్చిన ప్రతినిధులకు భోజన వగైరా సదుపాయాలుచేసి అన్నివిధాల తోడ్పడిన శ్రీ ఇందుకూరి సుబ్బరాజుగారికి అభివందనాలు తెలిపి సభ ముగింపబడెను.

ఇట్లు,
ఏలూరు, 2-2-39. } గా॥ సత్యనారాయణ, కార్యదర్శి

* * *

కృష్ణాజిల్లా కాంగ్రెసు సోషలిస్టు పార్టీ కాన్ఫరెన్సు.

కృష్ణాజిల్లా తృతీయ కాంగ్రెసు-సోషలిస్టు పార్టీ కాన్ఫరెన్సు ఫిబ్రవరి 25, 26 తేదీల యందు గుడివాడ తాలూకా జమీ గొల్వేపల్లిలో జరుగును. ఫిబ్రవరి 25 వ తేదీ మధ్యాహ్నం 11 గం॥లకు ప్రారంభించబడును. ప్రాథమిక కాంగ్రెసు సోషలిస్టు పార్టి సభ్యులందరును కాన్ఫరెన్సునకు ప్రతినిధులే. ప్రతినిధి రుసుము రు 0-1-0 లు. ప్రాథమిక సభ్యులందరును తప్పకుండ కాన్ఫరెన్సునకు రాగోరుచున్నాను

కార్యనిర్వాహకవర్గ సభ

కృష్ణాజిల్లా కాంగ్రెసు సోషలిస్టు పార్టి కార్యనిర్వాహకవర్గం ఫిబ్రవరి 25 వ తేదీ ఉదయం 8 గం.లకు జమీ గొల్వేపల్లిలో సమావేశమగును. గాన కార్యనిర్వాహకవర్గ సభ్యులందరును రాగోరుచున్నాను.

ఇట్లు,
వెల్లంకి విశ్వేశ్వరరావు,
ప్రధాన కార్యదర్శి
కృ. జి. కాం. సో. పార్టి.

నెల్లూరు జిల్లా

నెల్లూరు జిల్లా కాంగ్రెసు సోషలిస్టు పార్టీ తృతీయ కాన్ఫరెన్సు కామ్రేడ్ పి. సుందరయ్యగారి అధ్యక్షతను 4, 5 తేదులలో పార్టీ కార్యాలయములో సమావేశమై యీక్రింది తీర్మానములు గావించినది.

1. కార్యదర్శి రిపోర్టు చర్చించి అంగీకరించడమైనది.

2. అల్‌యిండియా నేషనల్ కాంగ్రెసుఅధ్యక్షపోటీలో సుభాసుచంద్ర బోసుగారికి కలిగిన విజయము కేవలము అతివాదుల విజయము కాదు. ఫెడరేషనుకు వ్యతిరేకముగానున్న చాల మంది కాంగ్రెసు మితవాదులుకూడా సుభాసుకు వోటుచేయుట వల్లనే వారికి విజయము కల్గింది. డాక్టరు పట్టాభి వోటమి, తన వోటమి తన సిద్ధాంతాల వోటమి అందుచేతను అనుయాయులగు కాంగ్రెసు మితవాద నాయకులను కాంగ్రెసు నుండి బయటికి రావలయునని గాంధిజీ సూచించాడు. కాంగ్రెసులో చీలికలు యేర్పడు స్థితికి తీసుకొని వచ్చినది. పట్టాభి వోటమి గాంధీజీ సిద్ధాంతముల వోటమికాదు.

కాంగ్రెసు యెన్నికల ప్రణాళికను కాంగ్రెసు తీర్మానాలను ఆచరణలో పెట్టక ఫెడరేషనును అంగీకరించే యత్నాలు మితవాద నాయకులు చేయు విధానానికి వోటమి. ఈ పరిస్థితులలో కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గమునందుగాని కాంగ్రెసు నీతియందుగాని తీవ్రమార్పు జరుగదు. యీవరకుచేసిన తీర్మానాలే ఖచ్చితముగా ఆచరణలో పెట్టెదరు. అయినా కాంగ్రెసు మితవాద నాయకులు వర్కింగు కమిటీలో నుండకపోయినను సుభాషు చంద్రబోసు యేమాత్రము జంకక తన యిష్టము వచ్చిన వర్కింగు కమిటీని వేసుకొని కాంగ్రెసుతీర్మానాలు పూర్తి తన దృక్పధము ప్రకారము ఆచరణలో పెట్టి పని చేయవలసినదిగా కోరుచున్నాము.

3. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ రాబోవు వార్షిక సమావేశమునకు యీ క్రింది వారిని డెలిగేట్లుగా ఎన్నుకొనడమైనది.

1. బి. శంకరయ్య
2. పి. నరసింహం
3. యస్. శంకరయ్య
4. ఆర్. ఆదిశేషయ్య

4. నెల్లూరు జిల్లా కాంగ్రెసు సోషలిస్టుపార్టీ కార్యనిర్వాహక వర్గమునకు యీక్రింది వారిని యెన్నుకొనడమైనది.

1. బి. శంకరయ్య, జనరల్ కార్యదర్శి
2. యం. హనుమంతరావు సహాయ కార్యదర్శి
3. యస్. శంకరయ్య
4. ఏ. రంగయ్య
5. ఆర్. ఆదిశేషయ్య
6. గంగా చినకొండయ్య
7. యం. బాలసుబ్రమణ్యం
8. బి. రామనాధం
9. ఏ. వి కిష్టయ్య

కార్యనిర్వాహక కమిటీ మెంబర్లు.

5. పార్టీలెక్కలు సరిచూచిన మీదట అంగీకరింపబడినవి.

6. సామ్రాజ్యవ్యతిరేక సంస్థయైన కాంగ్రెసు తరఫున వెళ్లిన మదరాసురాష్ట్ర మంత్రులైన శ్రీ గౌరవనీయులు బెజవాడ గోపాలరెడ్డి, రామనాధన్, మునిస్వామిపిళ్ళెగార్లు బ్రిక్సవేషన్ పెరేడ్‌లో సామ్రాజ్యచిహ్నమైన యూనియన్ జాక్‌కు 1-1-39 తేది సాల్యూటు చేసినందులకు వారి చర్యలను తీవ్రముగా ఖండించుచూ అల్‌యిండియా కాంగ్రెసు కమిటీవారు తగిన చర్య తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది.

బి. శంకరయ్య,
కార్యదర్శి 6-2-39

* * *

రేపల్లెతాలూకా సోషలిస్టుపార్టీ సమావేశం.

ఫిబ్రవరి 5వ తేదీన రేపల్లెలో నూతనముగా తెరువబడిన ఆఫీసులో కామ్రేడ్ కె. సత్యనారాయణగారి అధ్యక్షతక్రింద సమావేశమై యీ క్రింద తీర్మానములు గావించిరి.

1. రాబోవు త్రిపురి కాంగ్రెసుకు అధ్యక్షులుగా ఎన్నుకోబడిన కామ్రేడ్ సుభాసుబోసు గారిని అభినందించుచు స్వతంత్ర్య పోరాటమును తీవ్రతరము చేయటకుగాను యీ క్రిందవిషయములను గుర్తించవలసినదిగా యీ సభవారు కోరుచున్నారు.

(1) యెట్టి మినహాయింపులులేక 1935 యిండియాచట్టంలో సూచింపబడిన ఫెడరేషన్‌ను పూర్తిగా బహిష్కరించి దాని స్థానే ప్రజాపరిషత్తుచే నిర్ణయింపబడిన రాజ్యాంగమును స్థాపించుటకు తీవ్రతరమగు ప్రజాపోరాటమును ప్రారంభించవలెను.

(2) అఖిలభారత పార్లమెంటరీ కమిటీ కార్యనిర్వాహకవర్గములో తీవ్రవాదుల సంఖ్యను హెచ్చించి, కాంగ్రెస్ యెన్నిక ప్రణాళిక సాధ్యమైనంతత్వరలో అమలుపరచునట్లుచేయవలెను.

(3) కార్మిక, కర్షకసంఘాలకు ప్రాతినిధ్యమిచ్చి, జాతీయ ఐక్య సంఘటనను బలపరచవలెను.

2. తీవ్రవాదులందరు జాతీయఐక్య సంఘటనకు పాటుపడుచున్నారు. ఈ సమయములో గాంధిగారి స్టేటుమెంటు జాతీయఐక్యతను భంగపరచునని యీ సభవారభిప్రాయపడుచు కాంగ్రెసులో యేవిధమైన ఐక్యతాభంగము కలిగినను దానికి బాధ్యులు తీవ్రవాదులు కారనిన్నీ, దానికి మూలము అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్ష యెన్నికసందర్భములలో గాంధిగారి స్టేట్‌మెంటును వారి అనుచరబృందముయొక్క చర్యలు అని యీ సభవారు హెచ్చరించుచున్నారు.

3. కార్మికవర్గమునకు ప్రతికూలంగా సమ్మెచేయుహక్కును ఇతరసామాన్య కార్మికహక్కులను నిర్మూలముచేయు బొంబాయిప్రభుత్వ కార్మిక బిల్లును రద్దుచేసి కార్మికులకనుకూలమైనట్టి బిల్లును ప్యాసుచేయవలసినదిగా బొంబాయి మంత్రివర్గమువారిని యీ సభవారు కోరుచున్నారు.

4. ఆంధ్రరాష్ట్ర రైతుసంఘము యొక్క సూచనలను ఆమోదిస్తూ ప్రకాశం కమిటీ బిల్లును వెంటనే శాసనము చేయవలెననియు, రైతువారీ ప్రాంతములోని రైతుల కష్టములను విచారించుటకు ఒక కమిటీని నియమించమని మదరాసు మంత్రివర్గమువారిని కోరుచున్నారు.

5. పశ్చిమకృష్ణాజిల్లాలోని 35000 కాంగ్రెస్ ప్రాధమిక సభ్యుల సభ్యత్వమును రద్దుచేయుట అన్యాయమని ఖండించుచు ఆ విషయమును నిష్పక్షపాత విచారణకమిటీద్వారా పరిష్కరించమని ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘమువారిని కోరుచున్నారు.

6. కాంగ్రెసేతర మంత్రివర్గమువారిచే నిషేధింపబడిన గ్రంధముల నన్నింటిమీద నిషేధము తొలగించకపోగా "1905 రష్యావిప్లవము" అల్లూరి సీతారామరాజు, అన్నా మొ॥ గ్రంధములను కాంగ్రెసు మంత్రివర్గమువారు నిషేధించుట పౌరసత్వహక్కులకు భంగకరము గాన, వెంటనే పై గ్రంధములమీద నిషేధమును తొలగించవలసినదిగా మదరాసు మంత్రివర్గమువారిని హెచ్చరించుచున్నారు.

7. ఈ క్రింది సమ్మెలలో పాల్గొనుచున్న కార్మికసోదరులకు యీ సభవారి నభినందించుచు వారిపోరాటమును తుదివరకు సాగించమని పుత్సాహపరచుచున్నారు.

(1) కాకినాడ "డాక్" కార్మికులసమ్మె
(2) "డయోసీజన్"ప్రెస్ కార్మికుల సమ్మె

ఈ సమ్మెలో అరెస్టు కాబడిన కార్మికులను విడుదలచేసి కేసుల నుపసంహరించుకోవలసినదని మదరాసు ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

8. రేపల్లె తాలూకాలోని రైతాంగము యొక్క కష్టములను పరిస్థితులను వివరముగా తెలుసుకొని రిపోర్టును వీలైనంత త్వరలో పార్టీ కందజేయుటకు కామ్రేడ్ కుడితిపూడి సత్యనారాయణగారి ప్రతిగ్రామములోను యువజన సంఘమును స్థాపించుటకు కామ్రేడ్ చదలవాడ పిచ్చయ్యగారిని నియమించడమైనది.

9. నిజాంపట్నం ప్రాంతములో ఫారెస్టు' ఫిషరీ అధికారుల దుండగములను, లంచగొండితనమును ఖండిస్తూ వాటిని గురించి విచారణ చేసి పైదుండగముల నరికట్టుటకై "డిపార్టుమెంటల్" విచారణజరుప వలసినదిగా ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

10. డెల్టాతాలూకాలలో చాల మాగాణి భూమి మంజూరు కానందున "రెట్లుశిస్తు" విధించుచున్నారుగాన జిల్లా మొత్తముమీద పై విషయమునుగురించి రైతుసంఘాలద్వారా ఆందోళన జరిపి "రెట్లుశిస్తు"ను తీసివేయించుటకును. మంజూరుకాని భూమి మంజూరుచేయుటకును ఆందోళనచేయవలసినదిగా జిల్లారైతుసంఘము వారిని యీ సభవారు కోరుచున్నారు.

ఇట్లు,
కంఠంనేని వెంకటసుబ్బయ్య,
సహాయకార్యదర్శి.
6—2—39.

* * *

బెజవాడ సోషలిస్టు పార్టీ సమావేశము

22-1-39 ఆదివారం సాయంత్రము 3 గంటలకు ప్రెస్ వర్కర్సు యూనియన్ ఆఫీసులో కామ్రేడ్ పిల్లలమర్రి వెంకటేశ్వరరావుగారి అధ్యక్షత క్రింద బెజవాడ సిటీ కాంగ్రెసు సోషలిస్టు పార్టి సాధారణ సమావేశము జరిగెను.

(1) నూతన సంవత్సరమునకు ప్రధాన కార్యదర్శిగా కృత్తివెంటి కుటుంబరావుగారిని ఏకగ్రీవముగా ఎన్నుకొనడమయినది.

(2) జాయంటు కార్యదర్శులుగా 1. వాడ్రాని సన్యాసయ్య 2. సి. హెచ్. వెంకటేశ్వరరావుగార్లను ఏకగ్రీవముగా ఎన్నుకొనిరి.

* * *

జిల్లా రాజకీయ-ఆర్థిక వేసంగి పాఠశాల

సామ్రాజ్య ప్రతికూల పోరాటము బలపడవలెనంటే, సంపూర్ణ స్వాతంత్ర్యము సాధ్యమైనంత త్వరలో భారతదేశానికి చేకూరవలెనంటే మనలను నేడు ఎదుర్కొనే వివిధ రాజకీయ ఆర్థిక సమస్యలను శాస్త్రీయపద్ధతిని మనము బోధ చేసుకోవాలి. ప్రజాసామాన్యంలో ఏవిధముగా పని చేయవలెనో, సిద్ధాంతరీత్యా ఆచరణరీత్యాకూడా స్పష్టంకావలె. అందుకొరకే తగు రాజకీయవేత్తలను స్వాతంత్ర్య యోధులను తయారుచేయుటకై విశాఖపట్నం జిల్లా రాజకీయ ఆర్థిక పాఠశాల యొకటి మేనెలలో ఆరోగ్యకరమైన తావులో స్థాపింపబడును. పాఠశాల జయప్రదముగా సాగుటకై జిల్లా ప్రజలందరు సర్వవిధముల తోడ్పడ ప్రార్థితులు. యువజనులు, విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తగు శిక్షణ బొందగలరని ఆశించుచున్నాము.

ఇట్లు,
విశాఖపట్నం 31-1-39 } కొత్తమాసు సత్యనారాయణ, కార్యదర్శి.
జిల్లా కాంగ్రెసు సోషలిస్టు పార్టీ.

* * *

కొవ్వూరుతాలూకా కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ సమావేశము.

దివి 7 వ తేదీని నిడదవోలుగ్రామ కాంగ్రెస్ ఆఫీసులో కామ్రేడ్ యస్. ఆర్. దాట్లవారి అధ్యక్షతక్రింద కొవ్వూరుతాలూకా కాంగ్రెసు సోషలిస్టుపార్టీ సుమారు రాత్రి 8 గంటలకు సమావేశమైనది. ఈ దిగువతీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదింపబడినవి.

1. గౌరవనీయులయిన రామనుమీననుగారి అకాలమరణమునకు ఈ సభవారు చింతించుచూ వారి కుటుంబమునకు సానుభూతి తెలియపర్చుచున్నారు.

2. మితవాద హేమాహేమీలతోఢీ కొని కాంగ్రెస్ అధ్యక్షతకు పోటీచేసి దేశమునకు అధర్మప్రాయమైన విజయముపొందిన సుభాసుబాబును అభినందించుచున్నారు.

(బి) ఈ విజయము ప్రత్యేకము సుభాసుబాబువ్యక్తికికాని, సోషలిస్టులకికాని కాదనియు ఫెడరేషను ప్రతికూలవాదులదిమాత్రమే ననియు ఈసభవారు అభిప్రాయపడుచున్నారు.

(సి) వర్కింగుకమిటీ యందు అతివాదులను, సోషలిస్టులను చేర్చుకొని ఫెడరేషనును ప్రతిఘటించుటకును, సత్వర సంపూర్ణ స్వరాజ్యసాధనమునకును, అవసరమైన తీవ్రకార్యక్రమమునకు అమలు పెట్టమని సుభాసుబాబునూ, అట్టికార్యక్రమమునకు సంసిద్ధులుగా నుండమని ప్రజలను హెచ్చరించుచున్నారు.

4. కాంగ్రెసు అధ్యక్షుని విజయముపై మహాత్మాజీ ఇచ్చిన ప్రకటనను ఈ సభవారు తమ విచారమును వెలిబుచ్చుచూ అట్టివిధానము కాంగ్రెసునందు చీలికలు తీసుకొనివచ్చి సామ్రాజ్యవ్యతిరేక సంయుక్త సంఘటనను బలహీనపర్చునని అభిప్రాయపడుచున్నారు.

4. కస్తూరిబాయి గాంధి, జమునలాల్ బజాజ్, మణిబాయి పటేల్ మున్నగు దేశ నాయకీ నాయకులను అరెస్టు చేసినందుకు స్వదేశ సంస్థానాధిపతుల చర్యను ఈ సభవారు తీవ్రముగా ఖండించుచున్నారు.

(బి) ఇదివరలో స్వదేశ సంస్థానాల విషయములో జాతీయకాంగ్రెసు తటస్థముగా నుండవలయునని కాంగ్రెసు వర్కింగు కమిటీవారు చేసిన తీర్మానమును రద్దుపరచి ప్రత్యక్షముగా పాల్గొనవచ్చునని తీర్మానించవలసినదిగా హరిపుర కాంగ్రెసు ప్రతినిధులను ఈ సభవారు కోరుచున్నారు.

నిడదవోలు 11-2-39 } యస్. రామరాజు, కార్యదర్శి.

సంయుక్త రాష్ట్రాలలో లంచగొండితన నిర్మూలనం

మన మంత్రులు, శాసన సభ్యులు కూడ అందుకు శ్రద్ధ వహించాలి.

కామ్రేడ్ దర్శి చెంచయ్య

సంయుక్త రాష్ట్రంలో కాంగ్రెసు మంత్రుల ప్రభుత్వం ఏర్పడగానే, ఉద్యోగస్థులలో లంచగొండి తనము నిర్మూలము చేయవలెనని శాసనసభ్యుల కమిటీని ఏర్పాటుచేసిరి. వారు విచారణచేసి ఒక రిపోర్టును తయారుచేసిరి. లంచములు యిచ్చుటకు కారణములు, ఎలాంటి ఉద్యోగస్థులలో యీవాడుక ఎక్కువగా ఉన్నది లేకుండా చేయుటకు ప్రభుత్వం ఇంతవరకు చేసిన ప్రయత్నములు ఎలాంటివి. వాటి ఫలితమేమి. ఇప్పుడు ఏయే డిపార్టు మెంటులలో ఎలాటి సందర్భాలలో లంచాలు పుచ్చుకొనుచున్నారు. ఇకమీదట ఎలాటి పద్ధతులతో నిర్మూలం చేయవలసియుండును. అను విషయములను స్పష్టముగా వ్రాసి ప్రచురించిరి. దానిని చదివితే తెలిసేదేమనగా, యునైటెడ్ ప్రావింసులు అనే మాట తీసివేసి మద్రాసు రాజధాని అని మార్చితే ఆ రిపోర్టు మనకు పూర్తిగా అన్వయించును. లంచగొండి తనము, అప్పట యిచ్చట ఒకేమోస్తరుగా ఉన్నవనుటకు ఎంతమాత్రము సంశయము లేదు.

లంచగొండి తనమునకు కారణములు.

లంచగొండి తనమునకు ముఖ్యకారణములు వారి రిపోర్టు ప్రకారం ఏవంటే:—

1. లంచములు యిచ్చేవారు సాక్ష్యమివ్వక పోవడం.

2. చిల్లర లంచాల విషయంలో ప్రజాభిప్రాయం ప్రతికూలంగా లేకపోవడం

3. కొందరు గొప్ప ఉద్యోగస్థులు లంచాల విషయంలో తటస్థంగా ఉండడం

4. కొందరు గొప్ప ఉద్యోగస్థులు లంచాలకు అలవడిన కారణంచేత వారి క్రిందివారు చెడిపోవడం

5. లంచపుకేసుల విచారణలో గట్టిసాక్ష్యం కొరకు ప్రయత్నించడం

యీ కారణాలవల్ల లంచగొండితనం ప్రభుత్వపు ఉద్యోగస్థులలో ప్రబలియున్నదని కమిటీవారు వ్రాయడం, మన ప్రెసిడెన్సీ పరిస్థితులకు సహితము పూర్తిగా అన్వయించుచున్నది.

ఒక్కొక్క డిపార్టుమెంటులో లంచములు పుచ్చుకొను సందర్భములు.

లంచగొండితనం సర్వసామాన్యంగా ప్రబలియుండడంచేత, ఏయే డిపార్టు మెంటులలో ఏయే సందర్భాలలో లంచాలు పుచ్చుకునేది వ్రాసియుండిరి. వాటిని ఉదహరించెదను:—

1. రివిన్యూ డిపార్టుమెంటులో:— రివిన్యూ రికార్డులలో అసత్యాలు వ్రాసియుంచడం, టకావి (Tagavi) పంచిపెట్టడం, క్రింది ఉద్యోగస్థులు పైవారికి కొంతభాగం పంచిపెట్టియుండడము, విచారణలు, విభాగపు విషయములు, ఆఫీసర్లకు జమీందార్లు యిచ్చేది మామూళ్ళు ముఖ్య సందర్భాలుగా తీర్మానించబడినవి.

2. పోలీసు డిపార్టుమెంటులో:—ఠాణాలవద్ద రిపోర్టులు, విచారణలు, నేరములు మోపడం, సమన్లు వారంట్లు జారిచేయడం, మోటార్లు రిజిష్టర్లు చేయడం, ఖయిదీలను బెయిలుమీద విడుదల చేయడం, జూదమాడువారి వద్దను, నల్లమందు మొదలగు నిషా వస్తువులను దొంగతనముగా అమ్మువారి వద్దను మామూళ్ళు పుచ్చుకోవడం, తనిఖీల కాలంలో లంచాలు పుచ్చుకోవడం, బండ్లవాళ్ల వద్ద చిల్లర లంచాలు, లంచాలు పుచ్చుకొనుటకు ముఖ్య సందర్భాలు.

3. కోర్టులలో:—అర్జీలు దాఖలుచేసికొనడం కేసులు వాయిదాలు వేయడం, ప్రభుత్వపు రికార్డులలోనుండి రహస్యాలు తెలుపడం, సమన్లు, వారంట్లు జారిచేయడం, జప్తులుచేయడం, చిల్లర ఉద్యోగస్థులు న్యాయ సంబంధమైన స్టేటుమెంటులు రికార్డుచేయడం, లంచములు పుచ్చుకొనుటకు ముఖ్యమైన అవకాశాలు.

4. కలెక్టర్ల ఆఫీసులలో :— ఉద్యోగాలు యివ్వడం, నకళ్ల రికార్డులు సంపాదించియివ్వడం గవర్నమెంటు డాక్యుమెంటును చూపించడం, బల్లలు, కుర్చీలు కొనడం, బిల్డింగులు రిపేరుచేయించడం.

5. జెయిళ్ళలో:— నిషేధింపబడిన వస్తువులను యితరవస్తువులను ఖయిదీలకు సప్లయి చేయడం, వారి ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపించడం వారిని బయటివాళ్ళతో కలిసేలాగు చేయడం, జెయిళ్ళకు అవసరమయిన భోజనపదార్థములను యితరవస్తువులను కొనడం, ఖయిదీల విడుదల మొదలగు సందర్భాలలో లంచములు యివ్వబడుచున్నవి.

6. మెడికల్ డిపార్టుమెంటులో:— రోగుల వద్ద డబ్బులాగడం, మెడికల్ సర్టిఫికేట్లుయివ్వడం, కోర్టులలో సాక్ష్యం యివ్వడం మొదలగు సందర్భాలలో లంచాలు పుచ్చుకొనుచుందురు.

7. యక్సయిజు (Excise) డిపార్టుమెంటులో:—కంట్రాక్టర్లవద్ద, నిషావస్తువుల అమ్మే డిపోలవారివద్ద దొంగతనంగా వస్తువులను అమ్మేవారివద్ద లంచాలు పుచ్చు కొందురు.

8. రిజిష్ట్రేషను డిపార్టుమెంటులో:— డాక్యుమెంట్ల వెలను అనుసరించి, నూటికి కొన్ని రూపాయలచొప్పున నిర్ణయించి పుచ్చుకోవడం. రికార్డులు చూడనివ్వడం

9. అడవి యిలాకాలో:— కేసులుపెట్టి జడిపించడం, వాటిని విచారించడం, పశువులు మేయు సందర్భాలు, కంట్రాక్టులు, చెట్లకు గుర్తులు సంబర్లు వేయడం.

10. పబ్లికువర్క్సు, పి. టి. సప్లయి యిలాకాలో:— కంట్రాక్టులు యివ్వడం, లెండర్లు చూపించడం, ఓట్లులలో నూటికి కొంత నిర్ణయించి తీసికోవడం, తప్పు లెక్కలు ప్యాసు చేయడం, పయిర్లకు నీరు యివ్వడం మానడం సందర్భాలలో లంచములు పుచ్చుకొందురు.

10. వ్యవసాయం యిలాకాలో:—విత్తనాలు కొనడం పంచిపెట్టడం, పసిముట్లు సప్లయి చేయడం, నూతులు త్రవ్వించడం, కట్టించడం వగైరా సందర్భాలలో లంచములు తీసికొందురు.

11. విద్యాశాఖలో:— స్కూళ్ళ పుస్తకాలు తీర్మానించడం, టీచర్లను మార్చడం.

12. పబ్లికు హెల్తు డిపార్టుమెంటులో:— టీకాలు వేయడం, తప్పు చలానాలు యివ్వడం నేరస్థులమీద కేసులు మానడం.

13. స్థానిక ప్రభుత్వంలో:- కంట్రాక్టులు, వేలాలు, బిల్డింగులను బాడుగకు పుచ్చుకోవడం, సామానులను కొనడం, ఉద్యోగాలు యివ్వడం, ట్రాన్సుఫర్లు చేయడము, పనులు చేయించడం, దొడ్లలోవేసిన పశువుల అమ్మకము.

పైన వ్రాయబడిన లంచాలకు సందర్భాల లిస్టు ఉదాహరణ పూర్వకంగా యివ్వబడినవేగాని, పూర్తిలిస్టుకాదని, రిపోర్టులో వ్రాయబడినది.

మద్రాసు రాజధానికిన్నీ, యు. పి. రాష్ట్రానికిన్నీ, ఈవిషయంలో ఎంతమాత్రము భేదము కనుపడదు.

చికిత్సలు

అయితే యీ రోగానికి చికిత్సయేలాగు? యివరకు ప్రభుత్వాలు, ఎన్నో ప్రయత్నాలు చేసి యుండినవి. కాని, ప్రయత్నాలు ఎంతమాత్రం సఫలంకాలేదు. కొంతకాలానికి ప్రజాభిప్రాయం మారిపోవుననిన్నీ, అప్పుడు మార్పులు వాటంతట అవి వస్తవని, అంతవరకు వారు చేయగలిగినది ఏమిలేదని, నిర్లక్ష్యముగా నుండిరి. ప్రభుత్వమే గట్టిగా ప్రయత్నించితే ప్రజలు ఆఫీసర్లమీద అర్జీలు పెట్టుతారని, అందువలన కొందరు మంచి ఆఫీసర్లకు సయితం కష్టములు రాగలవనిన్నీ, ఉద్యోగస్థులలో న్యాయవంతునికి ఒక్కనికైనను కష్టములు రాకుండా యుండేలాగు చేయడమే వారి కర్తవ్యమని తీర్మానించుకొను యుండిరి.

ఇప్పుడు ఆ వేదాంతాలకు తావులేదు; వెంటనే లంచగొండితనం నిర్మూలం చేయవలెను; అని కమిటీవారు తీర్మానించి, క్రొత్త ఏర్పాట్లను వెంటనే చేయమనికోరిరి. ఆ యేర్పాట్లలో కొన్ని ముఖ్యమయిన వేవనగా:-

(ఏ) లంచాలు తీసుకోకుండా చేయడం.

(బి) తీసుకున్నవారిని కనిపెట్టి శిక్షించడం

లంచాలు తీసుకోకుండా చేయటానికి ఏర్పాట్లలో కొన్ని ఏవనగా:-

1. ఉద్యోగంలో చేరేటప్పుడు వానికి, వానిమీద ఆధారపడి యుండేవారికి గల స్థిరాస్థుల జాపితా దాఖలుచేయడం; అటుతరువాత తాను కొన్ని ఆస్థుల విషయంపై అధికారికి వెంటనే తెలియచేయడం. చిరునామా వ్యవహారాలు కూడ తెలియచేయాలి.

2. ఏలాంటి బహుమతులయినను ఎంతమాత్రము పుచ్చుకోకూడదు. వివాహాలలో చదివింపులు వగైరాలు తీసికోకూడదు. శికార్లకు సహాయం తీసికోరాదు వ్యక్తులవల్ల పబ్లికుగా విందులు చేయించుకోకూడదు; కాని సభలవల్ల సంఘాలవల్ల చేయబడ్డ యేర్పాట్లకు వెళ్ళవచ్చును. అయితే ముందుగా పై అధికార్లకు వ్రాసి, ఉత్తరువు పొందవలెను.

3. క్యాంపులలో గాని, యింటివద్ద గాని కొన్న సరకులకు వెంటనే వెల యివ్వవలెను. తన క్రింది అధికారుల ద్వారా ఏమిన్నీ కొనకూడదు.

4. యితరుల బండ్లుగాని, కార్లుగాని, తన క్రింది అధికారులవిగాని ఉపయోగింపు కొనకూడదు.

5. ఉచితంగా ప్రయాణాలు చేయకూడదు.

6. ఉద్యోగాలు యిచ్చేటప్పుడు, సిఫారసు ఉత్తరాలుగాని, సిఫారసు మాటలుగాని ఎంతమాత్రము రానివ్వకూడదు; వాటిని లక్ష్యపెట్టకూడదు.

7. ప్రతి సంవత్సరాంతములోను, "తనకు తెలిసినంతవరకు ఎంతమాత్రము తప్పిదము చేయలేదని" పైఅధికారివద్ద సర్టిఫికేటు పుచ్చుకొనవలెను. యీలాంటివి మొత్తముమీద 16 సిఫారసులు ఉన్నవి.

లంచములకు సంబంధించిన నేరములను కనిపెట్టుటకును, శిక్షించుటకును చేయవలసిన ఏర్పాట్లు:-

(1) ఇంతవరకు సర్వీసు రికార్డును వెదకిచూచి, లంచాలు పుచ్చుకొని యుండినవారికి వెంటనే వార్నింగు యిచ్చి కనిపెట్టియుండడం.

(2) లంచగొండి తన నిర్మూలనకు జిల్లా కమిటీలను ఏర్పాటుచేయడం. డిస్ట్రిక్టు మేజస్ట్రేటు దానికి ప్రెసిడెంటు; మెంబర్లు:-డిస్ట్రిక్టు జడ్జీ పోలీసు సూపరింటెండెంటు, యిద్దరు బారు అసోసియేషను (వకీళ్ళ సంఘం) మెంబర్లు డిస్ట్రిక్టుబోర్డుతరపున ఒకరు, మునిసిపాలిటీల తరపున ఒకరు ఆ జిల్లాలోని శాసనసభ్యులందరును యీ కమిటీకి సభ్యులు. దీని ప్రారంభదశలో ప్రతి రెండునెలలకు కనీసము ఒక పర్యాయము అయినను కలుసుకోవలెను. కమిటీలోని ఏ మెంబరుకయినను అర్జీ పెట్టుకొనవచ్చును. కమిటీలకు చాలా అధికారములు యివ్వబడినవి.

(3) మిగిలిన డిపార్టుమెంటులలాగే, ఆంటి కరప్షన్ డిపార్టుమెంటును ఒకదానిని ప్రత్యేకంగా రాజధాని నగరంలో ఏర్పాటు చేయవలెను. జిల్లా కమిటీంపైన అధికారం యీ డిపార్టుమెంటుకు యివ్వబడినది.

(4) ఏ అధికారిపైనను బలమైన సంశయం ఉండగానే ఆయనను సస్పెండుచేసి అటుతరువాత విచారణ జరుపవలెను.

(5) పోలీసు ఉద్యోగస్థులపైన పోలీసు ఆ డిపార్టుమెంటువారు చేసే విచారణపద్ధతి చాల క్లిష్టంగా ఉన్నదనిన్నీ, యితర డిపార్టుమెంటులలోవలెనే సులభంగా యుండవలెననిన్నీ ఏర్పాటుచేయబడింది.

(6) ఆ టికరప్షన్ కమిటీ విచారణపద్ధతి కోర్టులలోవలె కఠినంగా ఉండనవసరంలేదనిన్నీ సాక్ష్యమువల్ల అనుమానం ఉన్నట్టుతోచిన యెడల శిక్షచేయవచ్చునని తీర్మానించిరి.

(7) విచారణలో నేరస్థుడని తీర్మానం చేయబడక పోయినను, ఉద్యోగంలోనుండి తొలగించవచ్చును.

(8) 15 సంవత్సరముల పైగా ఉద్యోగం చేసినవారి విషయంలో నేరంచేసేయుంటే నిష్క-

(మిగతా 22 వ పేజీలో)

యువజన సంఘాలు ఎలా పని చేయాలి?

కామ్రేడ్ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు

1935 సంవత్సరము మొదలు '37 సంవత్సరము చివరవరకు యువజనోద్యమ మందు మనపార్టీ సభ్యులు పనిచేసి, మనము యువజనోద్యమమందు నెరవేర్చిన కార్యకలాప మంతటినీ పరిశీలించి, విమర్శించుకొని యువజనోద్యమమును యభివృద్ధి పరచుటకు కొన్ని సూత్రములు యేర్పరచుకొంటిమి. ఈ నిర్ణయములను యేర్పరచుకొని మైదారుమాసములు కావచ్చుచున్నది. ఈ మాసములందు నెరవేర్చిన కార్యకలాపమంతటిని తిరిగి పరిశీలించుదాము. ఇందుకు మనము సెక్టేరియన్ దృక్పధముతో నడిపిన యువజన సంఘములను, నేను నూతన పంధాతో యువజన సంఘముపేరట నెరవేర్చుచున్న కార్యకలాపమును పోల్చి సరిచూచుకొనవలెను.

సెక్టేరియన్ దృక్పధముతో పనిచేసిన రోజులలో రాష్ట్ర, పట్టణ, గ్రామ, సంఘములు కమిటీలు యేర్పడి యుండినవి. కొన్నిచోట్ల తాలూకా కమిటీలుకూడ యేర్పడినవి. సంఘ సభ్యత్వముకూడ సక్రమముగా (regular) వుంటూ వుండేది. యువజన సంఘాలు గాలిగోపురములాగా రాష్ట్ర, జిల్లా, పట్టణ, గ్రామ కమిటీలు యేర్పడి 2200 మంది సభ్యులు. 170 ప్రాథమిక సంఘాలు, 40 యాక్టివ్ సంఘాలు యేర్పడినవి. ఈ 2200 మందిలో షుమారు సగము కృష్ణాజిల్లా సంఘ సభ్యులు. రాష్ట్ర కాంగ్రెస్ సంఘము వారు కూడ యువజన సంఘాలను గమనింపదగిన శక్తిగా పరిగణించారు. మంత్రిపదవులు స్వీకరించక పూర్వము గుడివాడలో జరిగిన రాష్ట్ర కాంగ్రెస్ కమిటి సమావేశము నందు శ్రీ కాశేశ్వరరావుగారు యువజన సంఘాలకుకూడ కాంగ్రెస్ యందు ప్రాతినిధ్యము కావలెనని తీర్మానము వుపపాదించారు. రెండు మూడు సంవత్సరాలలోనే యువజన సంఘాలు యింత యభివృద్ధి చెందినట్లు మనము పని చేసినందులకు మనలను మనమే యభినందించు కొనవచ్చును. రాజకీయాలలో రెండు మూడు సంవత్సరాలు మామూలుగా రెండుమూడు నెలలతో గూడ తులతూగవు. 50 సంవత్సరాల నుంచి పని చేయుచున్న కాంగ్రెస్ సంస్థకు కూడ మంత్రిపదవులు స్వీకరించకపూర్వము మనరాష్ట్రములో 170 ప్రాథమిక సంఘాలున్నవాయను అనుమానముకలదు. చురుకుగా పనిచేయునవి 40 ప్రాథమిక సంఘాలైనా లేవనేచెప్పవచ్చును.

కాని మన సమావేశమందు యువజన సంఘాలు నెరవేర్చిన కార్యక్రమముతో తృప్తిచెందలేదు. యువజనసంఘాలు స్థంభించినవనికూడ తలచితిమి. ఇందుకు కారణము యువజన సంఘాలు సోషలిస్టులకు రాజకీయ వేదికగా వుపయోగింప బడుటయే యని నిశ్చయించితిమి.

సెక్టేరియన్ దృక్పధము నాటి కార్యకలాపమునకు ప్రత్యామ్నాయం గా యువజన సంఘాలకు యీ క్రిందికార్యక్రమమును సూచించితిమి.

"యువజన సంఘాలు వర్గసంఘాలుకావు. అన్నివర్గాలలోని యువకులను సంఘటనచేసి తరిఫీదు ఇవ్వాలి. యువకుల సాధారణ కోర్కెలకోసం ఆందోళన చెయ్యాలి.

కార్యక్రమము

(1) ఆటలు (2) అధ్యయన తరగతులు (3) రాత్రి పాఠశాలలు (4) లైబ్రరీలు (5) దినోత్సవాలు (6) వాలంటీరు దళం (7) యువకులను యెదుర్కొనుచున్న ప్రధాన సమస్యయయిన యువకుల విద్యాభివృద్ధి, నిరుద్యోగమును తొలగించడానికి ప్రభుత్వమును ఒత్తిడి చేయుట (8) కాంగ్రెస్, తదితరసంఘాలకు సహాయముచేయుట.

ఈ కార్యక్రమము నెరవేర్చడానికి పాటుపడి రాష్ట్ర, జిల్లా కమిటీలకు ఆఫీసు తీసుకొనుటకు ఒకరిని ఈ పనిచూచుటకు నియమించి, ఆయా సంఘాలలో భాధ్యులుగా పనిచేసేటట్లుచూడాలి.

సెక్టేరియను దృష్టితో పనిచేసిననూ సోషలిస్టుల నాయకత్వము క్రింద యువజన సంఘాల యభివృద్ధిస్థంభించుటకు కారణము పార్టీలో చురుకుగా పనిచేయువారి సంఖ్య యభివృద్ధిచెందక పోవటము వలన పార్టీ కార్యకలాపము విస్తరించుటవలన, యువజనసంఘాలలో పార్టీ సభ్యులు తగినంతగా పని చేయజాలకపోవుటయే కారణము. మన సమావేశమందు సూచించిన కార్యక్రమము యేమాత్రము క్రొత్తదికాదు కాని బాధ్యతతీసుకొని పనిచేయు పార్టీసభ్యులలో యువజన సంఘాలు యభివృద్ధిచెందుటకు స్పోర్ట్సు, ఓలెంపిక్సు, ట్రైయినింగ్ క్యాంపులు నడపాలనే భావాలు యగుపించుచున్నవి.

ఆరోజులలోకూడ నిబంధనావళిలో యువజనసంఘాలు యువజనుల శారీరిక యభివృద్ధికై తోడ్పడాలను యంశముకలదు. కాని యీనియమము రెండుమూడు సంవత్సరములలో ఆచరణలో పెట్టలేదని నాటి యువజనసంఘాలను ఆక్షేపించుట సమంజసముకాదు. ఈ నియమము అమలుజరుపకపోవుటకు కారణములేకపోలేదు. రాజకీయ ఒడుదుడుకులతో వూగులాడుచున్న మనదేశములో శరీరాభివృద్ధి, ఆటపాటలు రాజకీయవుబుకును త్రొక్కివేయజాలదు. కాంగ్రెస్ యెన్నికలందు పాల్గొనుచున్నప్పుడు యువజన సంఘాలు వ్యాయామసాధనలందు శ్రద్ధవహించ జాలవు; ముఖ్యముగా యువజన సంఘాలు జాతీయసంఘాలుగా నున్నంతవరకు ఈ అంశము కార్మికసంఘ నిబంధనావళియందుకూడా వుండును. కాని అమలు జరుపుటకు మాత్రం తగిన యవకాశములుండవు.

అభివృద్ధిచెందుతూవచ్చిన యువజన సంఘాలు అంతటితో స్థంభించిపోయినవి. ప్రస్తుతము (షుమారు 1 సం॥ నుండి) యువజనసంఘాలలో సక్రమమైన (Regular) సభ్యత్వము కూడలేదు. గ్రామతాలూకా సంఘాలమాటయటుంచి జిల్లాకమిటీలు నామకామాత్రముకూడా లేకుండాపోయినవి. (కృష్ణాజిల్లాకమిటితప్ప)

ప్రస్తుతము యువజన సంఘాలలో బాధ్యత తీసుకొని పనిచేయుచున్నవారికి ఆటలు, మిలిటరి, డ్రిల్లు, వ్యాయామాభివృద్ధి యువజనులకు గరిపి, తద్వారా యువజనులను ఆకర్షించి యువజనోద్యమమును యభివృద్ధిచెయ్యాలను సంకల్పము యగుపడుచున్నది. దీనికి తార్కాణము కృష్ణాజిల్లాలోని, గ్రామ, తాలూకా సంఘాలను పునర్జీవితులనుగా చేసి, సభ్యత్వము యభివృద్ధిచేయుటకుమారుగా నేషనల్ ఒలెంపిక్ జరుపుట, రాష్ట్ర యువజనసంఘము తనపున వ్యాయామశిక్షణగుపుటకు నిశ్చయించుటయు.

కృష్ణాజిల్లా ఒలెంపిక్సువల్ల కల్గిన లాభము చాలామంది ప్రజలు తిరణాలను చూచుటకు వచ్చినప్పుడు వారిచేత రాజకీయ వుపన్యాసాలు వినిపించడము. వచ్చిన యువకులతో మనకు పరిచయము కల్గటము. ఆటలు చూచుటకు వచ్చినవారు, మామూలు వుపన్యాసకులిచ్చు వుపన్యాసములను యెంత శ్రద్ధతో ఆలకించెదరో యోచించాలి. నాలుగైదు రోజుల పరిచయమువలన ఆయువకులను క్రీడా రంగముల నుండి రాజకీయ రంగములో దింపుటకు యెంత వరకు వినియోగించునో యోచించాలి. దేహ దారుఢ్యముగల యువకులే యీ ఆటలందు పాల్గొనుచుందురు. దేహదారుఢ్యములేని వారికి యివి యేవిధముగనూ వుపయోగపడవు.

ఈ ఆటలవలన చక్కటి పరిచయము మనకు గల్గునని యంగీకరించిననూ, ఈ యువజన సంఘాలు కేవలము సంవర్గ సంఘాలుగా మారుచున్నవి కాని యువజనోద్యమమునకు సహకారిగా లేవు.

ఈ ఒలెంపిక్సు పరిచయముకొరకు, యువకులను సమకూర్చుటకొరకు మాత్రమే అయిన యెడల. ఇది పార్టి దృక్పధమునకు వ్యతిరేకమని చెప్పాలి. యెందుకంటే? సోషలిస్టు పార్టీ చేసిన కాన్ఫరెన్సులమీద తీర్మానము జ్ఞాపకము చేసుకొనాలి. కాన్ఫరెన్సులు కూడ తిరనాలలాగా జనసమూహమును ఆకర్షించి వారితో యిలాంటి పరిచయము యేర్పరచు కొనవచ్చును; హాజరయిన వారిచేత వుపన్యాసాలు వినిపించవచ్చును. కాని నిర్మాణముగా నిరుపయోగమగుటవలననే. అలాంటి కాన్ఫరెన్సులు మానివెయ్యాలని తీర్మానించితిమి. కాని ఆచరణలో కాన్ఫరెన్సు పదమును తొలగించి, ఒలెంపిక్సు పదమును కలుపుటతప్ప మరేమీకాదు.

ఈ ఆటపాటలు జయప్రదముగా జరుపుటకు అత్యధికమగు ధనమవసరము. యువజన సంఘాలే యీ ఆటపాటలను నెరవేర్చాలంటే దుర్లభము, అనవసరముకూడాను.

రాష్ట్ర యువజన సంఘము ఆధిపత్యము క్రింద శిక్షాశిబిరము నడుపుటకు తీర్మానించిరి. ఈ శిబిరమందు శిక్షణ పూర్తికాగానే వారి వారి తాలూకాలలో యువజనుల మధ్య ప్రచారకులుగా నుండాలని శిబిరము ఆర్గనైజరుగారు తెలియచేశారు. కాని ఇప్పటివరకు శిబిరము ప్రారంభించనైనా లేకపోయిరి. ఇందుకు కారణము ఆర్గనైజరుగారి అశ్రద్ధయని తలచకూడదు. దేశములోని వివిధవర్గములకు చెందిన యువకులు వారివారి వర్గసమస్యలలో యెక్కువ నిమగ్నులైపోయిరి వెంటనే యీ వ్యాయామశిక్షణ యవసరమని భావించలేదు. ఈ రోజులలో జాతీయ పోరాటములో అంతర్భాగమైన వర్గపోరాటము యభివృద్ధి పరచుటకు వర్గ సంఘాల నిర్మాణావశ్యకతను గుర్తించునట్లు వ్యాయామ శిక్షణ శిబిరము యవసరమని తలచరు. కొత్తపట్టణము, మంతెనవారిపాలెం పాఠశాలలు జయప్రదముగా జరుగుటకు కారణము సోషలిస్టు నూతన భావాలు యువకులను ఆకర్షించుటయే. దేశములో రైతు కూలీ పోరాటాలు యభివృద్ధిచెంది, వర్గసమస్యలేకాక, దేశసమస్యలను కూడ పరిష్కరించుటకు వర్గ దృక్పధముతో చూచుచున్నప్పుడు, యీ శిక్షా శిబిరములు, డ్రిల్లులు, యువకులను వర్గసంధానుండి మరల్చజాలవు.

యువజనసంఘాల అవసరము లెనిన్ మహాశయుడుగూడ అంగీకరించి, అవి పార్టీసభ్యుల పలుకుబడిలో నుండాలన్నాడు. సోషల్‌డిమాక్రేట్సు పలుకుబడి క్రిందవున్న సంఘములను పార్టీపలుకుబడిలోనికి తీసుకొనిరావలెనన్నాడు. మనపార్టీ పలుకుబడిలోవుండుటకు మనపార్టీయే ఆటపాటలు, శిక్షాశిబిరములు నడుపుటవల్లకాదు. పార్టీదృక్పధము ననుసరించి, దైనందిన పోరాటంలో యువజనులు పాల్గొనేటట్లు చెయ్యాలి. యువజనసంఘాలను యే విధముగా పని చేయించవలయునో ఆలోచించాలి.

వలంటీరు దళమును యేర్పాటు చేయుట యువజనసంఘ కార్యక్రమమం దంతటిలోను అతిప్రాముఖ్యమైనది. ఈదళమును కాంగ్రెస్ ఆధిపత్యము క్రింద యేర్పాటుచేయుటకు అంగీకరించితిమి. కాని, ప్రతిగ్రామములోను రైతు సంఘములు బలపడుచున్నవి. సర్వసాధారణముగా కాంగ్రెస్ సంఘములున్నచోట్ల రైతు సంఘములు బలపడుచున్నవి. రైతుసంఘములు తమ వర్గకోర్కెలను నెరవేర్చుటకు ఆందోళన జరుపుచున్నవి. జమిందారీప్రాంతాల, రైతులు ప్రత్యక్ష సంఘర్షణసమయములందు వాలంటీరు దళము యత్యవసరము. సర్వసాధారణముగా సమ్మెసమయములందే లేబరువాలెంటీరుదళము యేర్పడును. అదేవిధముగా యీ సంఘర్షణ సమయమందు వాలెంటీరుదళమును యేర్పాటు చేసినయడల బాగుండెడిది. అందుకు శిక్షాశిబిరములకుపని వుండదు. వర్గ సైనికదళమే స్వాతంత్ర సైనికదళముకదా!

యువజనసంఘాలు నిర్మాణముగాయభివృద్ధి చెందుటకు యెక్కువకృషిచెయ్యాలి. పదవులు స్వీకరించకపూర్వము కాంగ్రెస్ సభ్యత్వము కూడ చాల తక్కువగా వుండేది. అంతమాత్రముచేత కాంగ్రెస్ ప్రజాప్రతినిధికాదని ఎవరును చెప్పజాలరు. అదేవిధముగా యువజన సంఘాలుకూడ అన్నివర్గాల యువకుల ఆదర్శములను భావములను ప్రతిబింబపచేయును. యువజన సంఘాలు అతివాద తీర్మానములు లేని యీ రోజులలో సభ్యత్వమే లేదుగదా! ఈరోజులలో కాంగ్రెస్ రైతుసంఘాల సభ్యత్వము యధికమగుటకు కారణము మితవాద దృక్పధము ననుసరించి నవనికాదు. పౌరసత్వపుహక్కులు యధికమగుటవలన ప్రజా హక్కులకొరకు పాటుబడుటవలననూ సభ్యత్వముకూడ యధికమయినది. యువజన సంఘాలుకూడ పనిచేసి వుండినయెడల శిబిరములు, స్పోర్ట్సు అవసరములేకుండగనే బలపడెడి నిర్మాణముగా యభివృద్ధిచెంది సభ్యత్వము అధికమయ్యెడిది.

యువజనసంఘాలు యువకుల "ఆర్థిక, శారీరిక, రాజకీయ విషయాలందు తరిఫీదు యిచ్చు రంగాలుగా వుండుటకు స్థానిక గ్రామ సంఘాలుయేర్పడి, బలపడాలి. స్థానికసంఘాలు కృషిచేసిననే గాని, ఆ ప్రదేశమునకు చెందిన యువకులందరికీ శారీరికాభివృద్ధియయిననూ గలుగదు. కాని కాన్ఫరెన్సు తిరనాళ్లుమాని స్పోర్ట్సు తిరనాలలు జరిపినయడల యీ పని జరుగదు.

(మిగతా 22 వ పేజీలో)

లింబ్డీసంస్థానంలో

3,000 రైతుల ప్రాయోపవేశం.

రాజకోటలో వెనుక రాజీ జరిగిన తరువాత, కధియవార్ సంస్థానాల ప్రభువులందరూ సమావేశమై తమ సంస్థానాలలోని ప్రజావుద్యమాలను అణచివేయడానికి ఒక ప్లాన్ వేసుకొన్నారు. ఆ ప్రకారంగా ప్రజామండలి నాయకులను, సేవకులను, వారిసానుభూతిపరులను హింసించడం ప్రారంభించారు.

లింబ్డీ సంస్థానంలో సుమారు 80 మంది దోపిడిగాండ్రు తుపాకులతో మోటారుకారులలో వెళ్ళి గ్రామాలమీద పడి ప్రజల ఆస్తులను ఆపహరించుచున్నారు. ప్రజామండలి నాయకులు, సానుభూతిపరులను కొట్టుచున్నారు. వీరిలో చాలామంది సంస్థానాధీశుని నౌకర్లు, ఉద్యోగులు ఉన్నారని ప్రజలు గుర్తుపట్టారు.

యీ అక్రమాలను ఆపవలసిందని సంస్థానాధికారులకు ప్రజలు విన్నవించుకొనగా వారు మూకీభావము వహించారు. అందుచే ఇక గత్యంతరములేక 3,000 మంది రైతులు, రాజావద్దకు పోయి, వారి మకాం ఎదుట 6 వ తేదీనుండి సత్యాగ్రహం సాగిస్తున్నారు. తమ ఇబ్బందులనుగూర్చి విచారించి తగురీతిని నివారణచేసే వరకు అచ్చటనే ప్రాయోపవేశము చేయుటకు నిశ్చయించుకొన్నారు. 2 రోజులు నిరాహారంగానే ఉన్నారు. 8 వ తేదీని కధియవార్ సంస్థాన ప్రజామండలి అధ్యక్షుడయిన దర్బార్ గోపాలదాస్ దేశాయిగారు లింబ్డీవెళ్ళి విచారించి, సత్యాగ్రహులచేత నిరాహార దీక్షను మాన్పించారు.

సంస్థానంలోని ప్రజల ఇబ్బందులను గూర్చి వైస్రాయికి, మహాత్మా గాంధిగారికి తంతివార్తలు పంపారు. రాజాభవనంయెదుట సత్యాగ్రహం సాగుతూనే ఉంది.

గోడసార్

గుజరాత్‌లోని గోడసార్ సంస్థానంలో ప్రజలు తయిబ్బందులను గూర్చి రాజాకు మనవి చేయడానికి వెళ్ళగా రాజా వారిపై లాఠీచార్జీ చేయించాడు అనేకమందికి గాయాలు తగిలాయి. యీ అక్రమంపట్ల అసమ్మతిని తెలుపుతూ హర్తాలు జరిగింది. విఠల్‌గడ్‌లో 500 మంది రైతులు, తాలూకాదార్ ఇంటివద్దకుపోయి, పన్నులు తగ్గించవలసినదని నిరశనవ్రతం పట్టారు.

ప్రజలలో బయలుదేరుతూన్న యీ ఉద్యమాన్ని అణచివేయడానికి రాజా నిర్బంధ విధానాన్ని వృద్ధిచేశాడు. యీ బాధలు పడలేక 1000 మంది రైతులు తమ కొంపాగోడూ విడచి, సంస్థానంలోనుండి బ్రిటిషు సరిహద్దులలోకి పారిపోతున్నారు.

రాజకోట

రాజకోటలో సత్యాగ్రహం సాగుతోంది. 33 వ డిక్టేటరుకూడ అరెస్టు అయాడు. సంస్థాన ప్రభుత్వం అవలంబిస్తూన్న నిర్బంధ విధానం అమానుషంగా ఉంది. వలంటీర్లను అరెస్టుచేసి దూరప్రాంతాలకు తీసుకొనిపోయి వారిచేత విగతవస్త్రులను గావించి చావగొట్టి అచ్చటనే వదలి వచ్చివేస్తున్నారు, లాఠీచార్జీలు అరెస్టులు సామాన్య వ్యవహారాలయాయి. రాజకోట శాసనసభాధ్యక్షులయిన పోపట్లాల్ అనేగారు సత్యాగ్రహంచేసి అరెస్టుఅయారు. వారికి 6 మాసములు శిక్ష 500 రూపాయిలు జరిమానా విధించారు. ఒక వకీలుకు 2 సంవత్సరములు శిక్ష 500 రూపాయిలు జరిమానా విధించారు. ఇప్పటికి సుమారు 250 మంది అరెస్టు చేయబడ్డారు.

సంస్థానంలో రాజబందీలుగా నిర్బంధింపబడిన మణిబేన్‌పటేల్, కస్తూరిబాయి గాంధీగార్లను "సానోసారా" ఒక మారుమూల గ్రామములోని ఒక చీకటి కోణంలో నిర్బంధించారు. ఆగ్రామంలో ఏవిధమైన ఆరోగ్య పరిస్థితులు లేవు. వైద్యసదుపాయం మొదటే సున్న. రాజబందీలనే ఇంతటి అమానుష పరిస్థితులలో ఉంచితే సామాన్య రాజకీయ ఖైదీలు ఎంత బాధలు పడుతున్నారో ఊహించుకోవచ్చు. శ్రీమతి కస్తూరిబాయి గాంధీగారిని ఆమె కుమారుడు దర్శించి తనతోవచ్చిన సంస్థాన ప్రభుత్వ అధికారికి వారి ఇబ్బందులను గూర్చి రిపోర్టు చేయగా వారిని సర్దార్ దర్బార్‌ఘర్‌కు మార్చారు. మణిబెన్ పటేల్‌ను రాజకోట జైలుకు మార్చారు. తనను కస్తూరిబాయిగారి వద్దనుండి విడదీసినందులకు అసమ్మతిని తెలుపుతూ శ్రీమతి మణిబేన్ పటేల్‌గారు నిరశన వ్రతమును ప్రారంభించారు.

ఫిబ్రవరి 10 వ తేదీని శ్రీమతి మృదులాబేన్ సారాభాయిగారు మరి 3 గ్గురు స్త్రీలు సత్యాగ్రహంచేసి అరెస్టు అయారు. వీరి అరెస్టుపట్ల అసమ్మతిని తెలుపుతూ 7,000 మంది ప్రజలు పెద్ద ప్రదర్శనం చేశారు. అధికారులు మణిబేన్, మృదులాబేన్, కస్తూరిబాయి గాంధిగార్లను తంలోత్రాంబాగ్రామంలో నిర్బంధించారు.

జయపూర్

జయపూర్ సత్యాగ్రహం విషయమై సంస్థాన ప్రభుత్వం విచిత్రవైఖరిని అవలంబించింది. బజాజ్ గారుప్రభుత్వంతనపై గావించిననిషేధాన్ని ఉల్లంఘించి జయపూర్ వెళ్ళిన రెండు పర్యాయాలుకూడా వారిని అరెస్టుచేసి సంస్థానం వెలుపలదించివేసింది. రెండవ పర్యాయం బజాజ్ గారు ప్రతిఘటించగా వారిని దౌర్జన్యంగా కారులో కూచోబెట్టి బయటదించివేసినది. బజాజ్ గారు తిరిగి 3 వ పర్యాయం జయపూర్ సంస్థానం ప్రవేశించగా 12 వ తేదీని వారిని తిరిగి ప్రభుత్వం అరెస్టుచేసింది.

జయపూర్ సంస్థానములోని ప్రజామండలి సేవకులను సంస్థాన పోలీసులు అరెస్టుచేసి, సంయుక్త పరగణాలలోని బ్రిటిషు సరిహద్దులలో వదలివేస్తున్నారు. యిట్టి పనులు జరగకుండా సంయుక్త పరగణాల సరిహద్దులలో నున్న బ్రిటిషు పోలీసువారు శ్రద్ధ తీసుకొనవలసినదని యు. పి. ప్రధాన మంత్రి గోవిందవల్లభపంతుగారు పోలీసులకు హుకుం జారీ చేశారు. జయపూర్ ప్రజామండలిపట్ల అసత్య ప్రచారంచేస్తో ఆగ్రాలో కరపత్రాలను పంచిపెట్టుచున్నారు. ఇట్టి ప్రచారాన్ని అరికట్టవలసినదని యు. పి. కాంగ్రెసు కమిటీ కార్యదర్శి కాంగ్రెసువాదులకు హెచ్చరిక నిచ్చాడు.

జయపూర్‌లో ప్రజామండలి తరపున ప్రభాత భేరీలు, ఊరేగింపులు, సభలు, జరుగుతున్నాయి. 12 వ తేదీని కొందరు ప్రజామండలి నాయకులు అరెస్టు చేయబడ్డారు.

తిరువాన్కూరు

తిరువాన్కూరు స్టేట్ కాంగ్రెసు సత్యాగ్రహాన్ని విరమించుకున్నా, ప్రభుత్వం నిర్బంధ విధానాన్ని విరమించుకోలేదు. సుమారు 300 పైగా స్టేట్ కాంగ్రెసు సేవకులు ఖైదులలో మ్రగ్గుతున్నారు. వలంటీరు దళంపై నిషేధాలు ప్రయోగించి వారిని అరెస్టు చేస్తుంది. గత సత్యాగ్రహ ఉద్యమంలో పాల్గొని శిక్షింపబడిన ప్లీడర్ల పట్టాలు రద్దుచేసింది. అట్టి శాసనసభా సభ్యులను పదభ్రష్టులను గావించింది. 19 మంది వారిస్థానాలకు తిరిగి ఎన్నికలు జరుపలేదు. బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పాటు గావించే సూచనలు కూడా కన్పించడం లేదు.

జనవరి 17 వ తేదీని స్టేట్ కాంగ్రెసు వర్కింగుకమిటీ సమావేశమై, 4 దినములు చర్చ జరిపి, జనవరి 21 వ తేదీని ప్రభుత్వానికి తుదిసవాలును ఇచ్చింది.

1. బాధ్యతాయుత ప్రభుత్వమును ఏర్పాటు చేయడానికి వలసిన ప్రయత్నాలు త్వరలో చేయాలి; 2. రాజకీయ ఖైదీలను - విచారణ క్రిందనున్నవారిని శిక్షింపబడ్డవారిని - విడుదల చేయాలి. వారిపై శిక్షలవల్ల కలుగనున్న ఆటంకాలన్నీ రద్దుచేయాలి. క్రిమినల్ లా-అమెండుమెంటుచట్టాన్ని రద్దుచేయాలి; 3. రాయబారాలు సాగించటానికి ఒడంబడికలకు స్టేట్ కాంగ్రెస్ ప్రజల ప్రతినిధి అని ఆమోదించాలి; 4. లైసెన్సులు ధరావతులు కోల్పోయిన పత్రికలకు వాటిని తిరిగి ఇచ్చివేయాలి; నిషేధింపబడిన పత్రికలపై గల ఆంక్షలను తొలగించాలి. 5. ప్రభుత్వం వశంచేసుకొన్న ఆస్థులు, జరిమానాలు తిరిగి ఇచ్చివేయాలి; 6. సంస్థానంలో జరిగిన కాల్పులు మిలిటరీ, పోలీసుల దుండగాలు, విషయమై విచారణ వెంటనే జరపాలి; 7. కార్మికుల సమ్మెల సందర్భంలో పెట్టబడ్డ కేసులన్నీ ఉపసంహరించుకోవాలి; 8. విద్యార్థులపైగల కేసులను ఉపసంహరించుకొని, వారిపై తన్మూలంగా సంభవించిన ఆటంకాలన్నీ తొలగించాలి.

యీ షరతులను 6 వారాలలో అమలు జరుపకపోయినచో వెంటనే సత్యాగ్రహాన్ని సాగించుటకు స్టేట్ కాంగ్రెస్ పూనుకుంటుంది. అని ప్రభుత్వానికి స్టేట్ కాంగ్రెసు వర్కింగు కమిటీ తెలియజేసింది.

సత్యాగ్రహంలో పాల్గొన్న 19 శాసనసభా సభ్యులపై గల ఆంక్షనుగూర్చి చర్చించడానికి తిరువాన్కూరు శాసనసభలో అడ్జరన్‌మెంటు ప్రతిపాదించగా శాసనసభాధ్యక్షుడు సర్. సి. పి. గారు దానిని త్రోసివేశాడు. విద్యార్థుల విషయమై కూడ ఇట్టి ప్రతిపాదన ఒకటి శాసనసభలో నిరాకరించ బడినది.

నీలగిరి

నీలగిరి సంస్థానప్రజలు గత సంవత్సరం తమ హక్కులకై ప్రజామండలి నాయకత్వం క్రింద పోరాడారు. గత సెప్టెంబరు నెలలో నీలగిరి ప్రజామండలికిని, ప్రభుత్వానికి ఒడంబడిక జరిగింది. ఆ ఒడంబడికపై అప్పటి పొలిటికల్ ఏజంటు, బజల్‌గెట్టికూడ దస్కత్తుచేశాడు.

కాని రాజామాత్రం రాజీషరతులను అమలు జరుపలేదు. వాటిని అమలు జరుపవలసినదని మాటిమాటికి ప్రజామండలి సంస్థాన ప్రభువుకు హెచ్చరికలు పంపుతోంది. రాజా లెక్కచేయలేదు. సరిగదా ఈ బాధనుకూడ తొలగించుకొనే ఉద్దేశ్యంతో ప్రజామండలిపై నిషేధాజ్ఞనుప్రయోగించి దాని అధ్యక్షుని అరెస్టు చేయించాడు.

రాజా యిట్లు యీ ఒడంబడికను భగ్నం చేశాడు. బ్రిటిషుప్రభుత్వ ప్రతినిధి కూడా దీనికి బాధ్యుడే.

సంస్థానాధీశుల కుట్ర

అఖిలభారత సంస్థానాధీశుల సభ ఇటీవల బొంబాయిలో జరిగింది. వివిధ సంస్థానాలలో ప్రబలుతూన్న ప్రజా ఉద్యమాలను అణచడానికి, ఫెడరేషన్‌లో తమ అధికారాలు ఎక్కువ చేసుకోడానికిగల వివిధ మార్గాలనుగూర్చి చర్చించారు. అందు ప్రజా ఉద్యమం పట్ల వారవలంబించ దలచుకున్న విధానం మాత్రం ప్రతివారు గమనించాలి.

"వివిధ ప్రాంతాలలోని సంస్థానాలన్నీ తమ పోలీసు, మిలిటరీ సిబ్బందీలన్నీ కలపి ఒక్కొక్క కేంద్ర దళంగా ఏర్పాటు చేసి, ప్రబలుతూన్న ప్రజా ఉద్యమాలను అణచడానికి వినియోగించాలి. వివిధ రాష్ట్రాలలో కాంగ్రెసు మంత్రి వర్గాలుండడంవల్ల సంస్థానాధీశులకు వారినుండి ఏ సహాయమూరాదు. ఆస్థితిలో తమతమ సంస్థానాలలోని చాలీ చాలని ఆధారాలతో ప్రజా ఉద్యమాలని అణచివేయడానికి యిది బాగా పనికి వస్తుందని ఒక నిర్ణయం. సంస్థానాలలో ఆందోళన చేస్తూన్న పైవారిని సంస్థానం నుండి తరిమివేయాలి. సంస్థాన నివాసులయిన ఆందోళకుల నోటిని అప్పుడప్పుడు తడుపుతూ గొంతు పెద్దదైనప్పుడు ఒకముద్ద నోట్లోకుక్కి అనోళ్ళ కుట్టివేయాలి. ప్రజామండలులను తల ఎత్తకుండా పుట్టుకలోనే తుంచివేయాలి. పలుకుబడి సంపాదించుకొన్న ప్రజామండలుల కార్యక్రమాన్ని సాంఘిక సమస్యలవైపు త్రిప్పి పెడదారిని పెట్టాలి. మొత్తంమీద ఈ విషయములో, సంస్కరణలు—నిర్బంధం అనే పద్ధతి అవలంబించాలి. గాంధీ పటేలు మొదలయిన కాంగ్రెసువాదులు బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పాటు కావాలంటూ సంస్థానాలలో యీ ఉద్యమాలను ప్రోత్సహిస్తున్నారు. బాధ్యతాయుత ప్రభుత్వాన్ని మాత్రం ఏ పరిస్థితిలోనూ ప్రజలకు ఇవ్వరాదు. సమయం వచ్చినపుడల్లా ప్రజలలో మత, కుల ద్వేషాలను రగుల్కొల్పి వారిలో వారికి పేచీలు పెట్టి ప్రజాఉద్యమాన్ని ధ్వంసంచేయాలి" అని సంస్థానాధీశులు బొంబాయిలో జరిగిన తమ సభలో నిర్ణయించుకున్నారు.

యిదివరలోనే అనేకమంది సంస్థానాధీశులు యీ ఎత్తులువేశారు. బ్రిటిషు ప్రభుత్వం కూడా వారికి తోడ్పడింది. కాని సంస్థానం వెలుపల ప్రజలు, రాజకీయ సంస్థలు, సంస్థాన ప్రజలకు బాగా సహాయంచేసిన ఒరిస్సా, రాజకోట మొదలయిన ప్రాంతాలలో వారు యీ ఎత్తుల వల్ల ప్రజలను చీల్చలేకపోయారు. అందు సంస్థాన ప్రజా ఉద్యమం విజయవంతంకావాలంటే కాంగ్రెసే స్వయంగా దానిని కూడానడిపించాలి. తాటస్థ్యపద్ధతి ఆపుచేయాలి.

కృష్ణాజిల్లా రైతుసంఘము
—మీటింగు నోటీసు—

కృష్ణాజిల్లా రైతుసంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశము యీ నెల 26 వ తేదీ మధ్యాహ్నము 12 గంటలకు జమీగొల్వేపల్లి గ్రామములో శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావుగారి యింటివద్ద జరుగును గాన సభ్యులందరు తప్పక విచ్చేయప్రార్ధన.

చర్చనీయాంశములు:—

1. కైకలూరు గుడివాడ తాలూకాలలో రెమిషన్ ఆజమాయిషీ సందర్భంలో ప్రభుత్వోద్యోగులు పుచ్చుకున్న లంచములవిషయమై విచారించుట.
2. రైతాంగ విద్యాలయపు జమాఖర్చులు.
3. మునగాల ఎస్టేటు వ్యవహారములనుగురించి
4. సంఘంయొక్క జమాఖర్చులు.
5. యితరవిషయములు.

ఆరోజుననే అదే చోట 1 గంటకు రైతు, యువజన, విద్యార్థి, మహిళాసంఘముల సంయుక్త కార్యనిర్వాహకవర్గ సమావేశము జరుగును.

చర్చనీయాంశములు:—వయోజన విద్యావ్యాపకోద్యమము.

మార్గము:—జమీగొల్వేపల్లి, గుడివాడ, పామర్రు బస్సు లైనులో నున్నది.

బెజవాడ, 13-2-39. } కామినేని వెంకటప్పయ్య, అధ్యక్షుడు.

* * *

బెజవాడ ప్రెస్‌వర్కర్సు యూనియన్, బెజవాడ.

సాధారణ సమావేశము.

ది 5-2-39 తేదీన సాయంత్రం 5 గంటలకు దాసరి అప్పలస్వామిగారి అధ్యక్షతను సమావేశము ప్రెస్‌వర్కర్సు యూనియన్ ఆఫీసులో జరిగెను.

తీర్మానములు :—

1. చిత్తరంజన్ ప్రెస్‌లో పనిచేయుచున్న ఎ. దుర్గారావు అనే పనివానిని అక్రమంగా పనినుండి తొలగించినందులకు యజమానిచర్యను నిరశించుచూ అతనిని తిరిగి పనిలో ప్రవేశపెట్టుటకు ఆప్రెస్‌లోని పనివారలు తగు ఒత్తిడి చేయవలెనని హెచ్చరించుచున్నాము.

2. త్రిపురి కాంగ్రెసుకు శ్రీ సుభాస్‌బోసుగారు అధ్యక్షులుగా ఎన్నుకొనబడినందులకు యీ సభవారు సంతోషమును వెలిబుచ్చుచూ, కార్మికుల హక్కులు నెరవేర్చుటకు కాంగ్రెస్ మహాసంస్థ కార్మికవర్గమునకు అండగా నిలబడి సంపూర్ణ సహకారమొనర్చవలెనని కోరుచున్నాము.

3. డమోసిషియన్ ప్రెస్ కార్మికులు తమ సక్రమమైన కోర్కెలకై సమ్మెచేయుచున్నందులకు వారిని అభినందించుచూ, పికెటింగ్ చేయుచున్న 10 మంది పనివారలను అరెస్టుచేసి 2 నెలలు కఠినశిక్ష విధించినందులకు ప్రభుత్వపు చర్యను నిరశించుచూ, వారిని వెంటనే విడుదల చేయవలసిందని ప్రభుత్వమును కోరుచున్నారు.

నూతన కార్యనిర్వాహకవర్గము.

కామ్రేడ్ పంచకర్ల కనకయ్య (అధ్యక్షుడు) యస్. సోమేశ్వరరావు (కార్యదర్శి) మహమ్మద్ ఖాందుసాహెబ్ (ఉపాధ్యక్షుడు) వాకాడ లక్ష్మయ్య (సహాయకార్యదర్శి) మరి 13 గురు కార్యనిర్వాహక వర్గసభ్యులను ఎన్నుకొన్నిరి.

గమనించండి

ఆంధ్రరాష్ట్రీ విద్యార్థులకు హెచ్చరిక.

ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషను ఏ యితర పార్టీయొక్కగాని, వ్యక్తియొక్కగాని చెప్పు చేతలలోలేదు. కేవలం విద్యార్థుల సమస్యల పరిష్కారానికై ఏర్పడ్డ సంస్థ అది. "స్వాతంత్ర్యము, శాంతి, అభివృద్ధి" అను ఆశయాన్ని అంగీకరించే ప్రతి విద్యార్థికి, వ్యక్తిగతంగా తానేపార్టీకి చెందినాసరే, యీ సంస్థలో సభ్యత్వానికి అర్హత ఉంది.

ఆంధ్రరాష్ట్రీ మండలి విద్యార్థుల దినదిన సమస్యలను పరిష్కరించే టందుకుకీ సంస్థ కృషిచేస్తుంది. సంకుచితమైన రాష్ట్రాభిమానానికిది తావివ్వదు. పంద్రంగి కేశవరావుగారు బెజవాడలో దీనిపై గావించిన ఆరోపణలు నిరాధారాలు. పంద్రంగి కేశవరావుగా రాశించినట్లు ఆంధ్రదేశంలో వేరొకరాష్ట్రీ విద్యార్థి సంస్థకు తావులేదని ఆంధ్ర విద్యార్థులందరూ చాటాలి. వీరినాయకత్వం మాకేమీ అక్కరలేదు. బెజవాడ ఆంధ్రా పార్లమెంటు రాజకీయాలను విద్యార్థులలోకి దిగుమతి చేయడం. పంద్రంగి కేశవరావుగారు మానివేస్తే పరువుదక్కుతుంది. నామం, రూపంకూడాలేని, ఆంధ్ర విద్యార్థి అసోసియేషన్‌ను ఒకదానిని కొత్తగా సృష్టించడానికి వీరుచేస్తూన్న ప్రయత్నాన్ని విద్యార్థులందరూ ప్రతిఘటించి దానిదరికి జేరవద్దని విద్యార్థులను హెచ్చరిస్తున్నాము.

ఇట్లు
వై. వి. కృష్ణారావు.
జాయంటు సెక్రటరీ,
ఆంధ్ర స్టూడెంట్సు ఫెడరేషన్.
యస్. వి. చలపతిరావు
ఆం. రా. వి. ఫె. కార్యనిర్వాహక సభ్యుడు
టి. వెంకటేశ్వరరావు
గుంటూరుజిల్లా విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి

* * *

ఆంధ్రరాష్ట్రీ విద్యార్థి ఫెడరేషన్.

యీనెల 19 వ తేదీ ఆదివారం నాడు రాష్ట్రమంతటా విద్యార్థి హక్కులనుగూర్చి సభలు జరిపి యీదిగువ కార్యక్రమం కొనసాగించవలసినదని విద్యార్థి సోదరులను కోరుచున్నాను. రిపోర్టు రాష్ట్రసంఘానికి

కార్యక్రమం

1. స్థానిక సెనెటర్లు, శాసనసభ్యుల దగ్గరకు డెమాన్‌స్ట్రేషన్.
2. విద్యార్థి సభ.

జి. రామకోటేశ్వరరావు.

* * *

బారువ జమీన్ రైతుల మహాసభ.

ప్రకాశం కమిటీ నివేదికను గురించి జమీన్ రైతుల అభిప్రాయాలను తెలియజేయుటకై గతమాసం 15 వ తేదీని మదరాసు మంత్రివర్గము వద్దకు రాయభారం వెళ్ళి, తిరిగివచ్చిన జిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ గౌతు లచ్చన్నగారిని దర్శించుటకై యీనెల 1 వ తేదీని బారువలో సాయంత్రం 6 గంటలకు అనేకమంది జమీన్ రైతుల సమావేశముకాగా తాలూకా కాంగ్రెసు కమిటీవారి యాజమాన బహిరంగసభ జరిగెను. లచ్చన్నగారు ఉపన్యసిస్తూ, మంత్రులతో జరిపిన రాయభారమును గురించి, శాసన సభలో జరిగిన వాద ప్రతివాదనలను గురించి ప్రజలకు తెలియజేశారు. 31 వ తేదీని కాకినాడలో సమావేశమైన ఆం. రా. రైతుసంఘ తీర్మానాలను గురించి కూడా [illegible]దీకరించారు. పిమ్మట, ప్రకాశంకమిటీ నివేదికయందలి సూత్రాలను అంగీకరిస్తూ, బిల్లు యే తేదీని శాసనసభలో ప్రవేశపెట్టుదురో స్పష్టపరచనందుకును, రాష్ట్రీ రైతు సంఘమువారి సూచనలను అంగీకరించినదీ—లేనిదీ ప్రకటించనందుకును విచారమును తెలియపరచుచు తీర్మానించబడెను.

* * *

తాడేపల్లి

సిమెంటు ఫ్యాక్టరీ లేబరు యూనియన్ ప్రధాన కార్యదర్శి మొదలగు వారిమీద కేసులు

డిశంబరు 17 వ తేదిని జరిగిన సమ్మె సమయమందు పనివారలలో నొకరు మరణించెను. తత్ఫలితానుసారముగా (యూనియన్ స్థాపించిన 10 రోజులకే) పోలీసువారు 7 గురు మీద కేసులు పెట్టిరి. వీరిలో లేబరు యూనియన్ ప్రధాన కార్యదర్శిగారగు వి. అమరేశ్వరావుగారుకూడ కలరు. ఫిబ్రవరి 9 వ తేదిన ముద్దాయిలకు సమనులు అందచేయబడినవి. 11 వ తేదిన నరసారావుపేటలో యీ 7 గురును డిప్యూటి కలెక్టరుగారి యెదుట హాజరుకాగా పూచీకత్తులు తీసుకొని కేసు యీనెల 15 వ తేదికి వినుకొండలో తిరిగి వాయిదా వేయబడెను. పనివారిమీద కేసుల డిఫెన్సుకు యూనియన్ తగు శ్రద్ధ వహించి తీవ్రమైన ఆందోళన కూడ రాష్ట్రమంతటా జరిగేటట్లు చూడాలి.



ఆంధ్ర విద్యార్థి ఫెడరేషన్ మహాసభ—బెజవాడ.

ఢెంకనాల్ పీడకల

([illegible] పేజీ తరువాయి)

[illegible] సింగ్ [illegible] చూచాను. [illegible] ప్రజలు [illegible] పోయేటట్లు [illegible] అని. 20 [illegible] అని చెప్తారు.

[illegible] "[illegible]" [illegible] "[illegible]" [illegible]. [illegible] ఆన్నాను [illegible] [illegible].

[illegible] సింగ్ [illegible] చేయడం? అని అడిగాను.

[illegible] సింగ్ [illegible] చెప్పాడు. [illegible] ప్రజల వారి నాయకు. అవి పోగొట్టడం. ఇతర రాజకీయ తీర్మానం చేసి [illegible] మోసగింపలేవు. "మా ప్రజలను పదిమందీ కలిసి ఉంటే ఎంత బలమో తెలుసు. వినిగా [illegible] రాజా పాపాలు[illegible]వే" అన్నాను. పోరాటం [illegible] ప్రజల [illegible], తమ ఆశయాన్ని గురించి ఇంత [illegible]గా చెప్పడం నేను ఎక్కడా వినలేదు [illegible].

[illegible] సంస్థానం [illegible] ప్రజల [illegible] పోగుచేయడానికి [illegible] మూలం. ఇల్లాంటివి రెండు [illegible] జరిగింది. ఆగష్టు 18 వ తేదీని [illegible]. దీనితో రాజా [illegible] అంతా [illegible] గడిచింది. రెండవది [illegible] 12 వ తేదీన. [illegible] ప్రజా మండలి [illegible] రాజాధికారమయింది. 3 లక్షలగల సంస్థానంలో [illegible] 50 వేలకు [illegible] మంది [illegible].

[illegible]

ఒరిస్సా కాంగ్రెసు సోషలిస్టుపార్టీ నాయకు డీయన. [illegible]. ఒరిస్సా కాంగ్రెసు సోషలిస్టుపార్టీ అంతా [illegible] కట్టి గట్టుకొని సంస్థాన ప్రజా ఉద్యమంలో [illegible] మారింది. [illegible] సంస్థాన ఉద్యమానికి కాంగ్రెసు [illegible]. [illegible] ఇతర పార్టీ సభ్యుల మధ్య [illegible] ఆనాటి నాటం దోషానికి [illegible]పోయింది. [illegible] అప్పుడప్పుడే వచ్చిన నేను వారితో [illegible] ఐపోయాను.

వనమాలి

[illegible] దేశం [illegible]చింది. [illegible] ఉద్యమంలో [illegible]. [illegible] పడింది. జైలు నుంచి బయటికి రాగానే కాంగ్రెసు సోషలిస్టు పార్టీలో చేరాడు. [illegible] సంస్థానం [illegible] ఒక్కడూ పని చేసి ప్రజామండలి ఏర్పాటు చేశాడు. దానికి కార్యదర్శి అయ్యాడు. ఒరిస్సా సంస్థానాలలో ప్రజా పోరాటానికి [illegible] ప్రథమం [illegible]. ఢెంకనాల్‌లో పోరాటం విజృంభిస్తే [illegible] అక్కడా [illegible]. [illegible] ఎవరైనా [illegible] చెప్పడం. [illegible]. [illegible] పనిచేసి వస్తాడు. ప్రస్తుతం [illegible] క్యాంపులో (అంటే పోరాట రంగంలో) ఉన్నాడు. [illegible] ఆశ్చర్యపోయాను. ఒళ్ళంతా తడిసాను. [illegible] తెలిసి [illegible] చూశాను. [illegible] సమానా అది.

"[illegible]" అంటే ఏమిటో నాకు అప్పుడు బాగా అర్థమైంది.

"[illegible]" [illegible] ఉంది" అన్నాడు [illegible]. [illegible] ప్రతిచోటా యీ విషయాన్ని [illegible] చేసింది.

[illegible]

([illegible] పేజీ తరువాయి)

[illegible] 14 వ [illegible] ప్రజా [illegible] [illegible] — [illegible] [illegible] "[illegible]" [illegible].

[illegible]

యువజన సంఘాలు ఎలా పని చేయాలి?

(19 వ పేజీ తరువాయి)

యువజన సంఘాలు [illegible] యువకుల [illegible]. కాంగ్రెస్ [illegible] కార్య[illegible] [illegible]. [illegible] యూనాక్ [illegible] కాంగ్రెస్ [illegible] [illegible] యువజన సంఘాలు [illegible] [illegible] యువజన సంఘాలు [illegible].

యువజన సంఘాలు, [illegible] [illegible] యువజన సంఘాలు [illegible] 1908 [illegible] యువజనో[illegible] 1916 లో [illegible] యువజన [illegible] [illegible]

[ఈ [illegible] పార్టీ వారి ఫీసులో పెట్టబడింది. అందుచే దీనికి [illegible] పత్రికలో ప్రకటించుతాము. — సం.]

[illegible] [illegible]. కుటుంబ పెద్ద [illegible]. ఇండియా చట్టం [illegible] 'కంబైండు లెజిస్లేటివ్ లిస్టు' ప్రకారం, రాష్ట్రీయ శాసన సభలు ఏజంట్ల వ్యవహారము లన్నింటిలోనుజోక్యం కలుగజేసుకొనవచ్చు.

ఈ అన్ని కారణాలను బట్టి, మదరాసు ఋణ పరిష్కార చట్టాన్ని ప్యాసు చేయడానికి మదరాసు శాసన సభ్యులు అధికారాన్ని కలిగియున్నారు.

యు.ప్ వ్యవస్థతో చేసిన తీర్మానములు [illegible] మారుమ్రోగినవి. [illegible] యువజన సంఘాలు జాతీయోద్యమాభివృద్ధి అవసరముల నాయకత్వమునే అంగీకరించును. [illegible] విధానమును ప్రచురించును.

యువజన సంఘాలు సర్వసాధారణముగా [illegible] వ్యవస్థయందే [illegible]. వారిని [illegible] చేసుటువంటి రైతు కూలీ ఉద్యమాలను [illegible] తరలించుకుపోవాలి. ఆ[illegible] వారికి సహాయభూతులుగా చెయ్యాలి. అప్పుడు జాతీయ విధానము యువజన సంఘాలు ఆచరణలోనికి తెచ్చుటే కాక, రైతు కూలీ ఉద్యమాలవల్ల ప్రతిఫలము (ఒకమారికి) అయినవాటిని తప్పులుగా చేయుటకు [illegible].

ప్రతి వర్గమునకు చెందిన యువకులు, వారి వర్గసంస్థ లందు యెక్కువ శ్రద్ధ తీసుకొని పనిచేయునట్లు యువజన సంఘాలు చూడాలి. నేషనల్ కాంగ్రెస్ చే ప్రజా సామాన్యమునకు [illegible] కార్యక్రమమును యువజన సంఘాలు ఆచరణలోనికి తెచ్చుటకు సహకారము చేసిన యెడల యువజనోద్యమము జాతీయ విధానమును పెంపొందించుటకు సహాయపడి యువజనోద్యమము తన పని నెరవేర్చిన [illegible].

లంచగొండితనం

(18 వ పేజీ తరువాయి)

[illegible] ఉద్యోగమునుండి తొలగించవలసినదే.

యీలాంటివి మనాడు 19 సిఫారసులను కమిటీవారు చేసియుండిరి.

మంత్రుల కర్తవ్యము

యీ రిపోర్టు ప్రకారం చట్టం ఏర్పడినదని నా నమ్మకం. మద్రాసు రాజధానిలో లంచగొండితనం తక్కువగా లేకపోయినను, ప్రభుత్వ [illegible] చేయుటకు [illegible]. మన మంత్రులలో కొందరు యీవిషయమై తీవ్రంగా [illegible] చేయుటలేదు. మరికొందరు ప్రజలను మంచివారు కావలసినదని వేదాంతమును బోధ చేయుచున్నారు. మంత్రి వర్గమువారును, శాసన సభ్యులును శ్రద్ధ వహించనంతవరకు, లంచగొండి తనము పోజాలదు.

శాసన సభ్యుల విధి.

చాలమంది శాసనసభ్యులు ప్రజోపకారమైన [illegible] విషయములను ఎంతమాత్రము చదువుటగాని లేదు. ఒక్కొక్కరు ఒక్కొక విషయము [illegible] బాగుగ చదివి, ప్రజలకు మేలుచేయుటకు మంత్రివర్గమును బలవంతపెట్టవలెను. మీటింగులకు వెళ్ళ చేయెత్తుటంత మాత్రమున వారి పని నెరవేర్చుకొనలేరు. యీ లంచగొండి తనమును గురించి కొందరు శ్రద్ధ వహించి ప్రజలకు మేలుచేయుదురని నా ప్రార్థన. లంచగొండి తనమువలన మనము చాల బాధపడు చున్నాము ముఖ్యంగా పల్లెలలో బాధలు ఎక్కువగా యున్నవి. పోలీసు, యక్సయిజు, అడవులు, రిజిస్ట్రేషను డిపార్టుమెంటు [illegible] కాంగ్రెసు ఉద్యమాలలోవార్తాని తెలుసుకొన్నవారు [illegible], జిల్లా గ్రామములలో నీటి సప్లయికిగాను తాము లంచాలు యిచ్చుటయేగాక, తమ గ్రామం మొత్తంమీద జమచేసి యిరిగేషన్ ఉద్యోగస్థులకు ముడుపు చెల్లించుచునే యున్నారు. వీరికష్టాలే యీలాగుంటే ఇతరుల కష్టాలను గురించి చెప్పనవసర ముండదు. కాంగ్రెసు సంస్థకే అగౌరవమయిన [illegible] ప్రతి పల్లెకు మీటింగులోను, మంత్రులకు యిచ్చే ప్రతి అడ్రసులోను లంచగొండితనం మాన్పివేయుటకు ప్రయత్నములను చేయమని కోరవలెను.

*

జమీందారీ
రైతుల హక్కులకై
పోరాదేది
నవశక్తి

నవశక్తి

కార్మిక, కర్షక
రాజ్యం
కావాలంటుంది
నవశక్తి

నవశక్తి

త్రిపురీ సంచిక

మార్చి 8 బుధవారం

1857 నుండి **1938** వరకు

★

కాంగ్రెసు చరిత్ర

టెర్రరిస్టు ఉద్యమం

కమ్యూనిస్టు ఉద్యమం

సోషలిస్టు ఉద్యమం

★

కార్మిక కర్షకోద్యమాలు

ఇంకా ఎన్నో విప్లవ జీవితాలు! వీరగాధలు!!

త్రిపురీ కాంగ్రెసుకు స్వాతంత్ర్య శంఖారావం వినబడుతుంది। ఆనాడు, మరుగువడిన మన వీర చరిత్రల—ఉద్యమాల సంస్మరించుకోవాలంటే నవశక్తి ప్రత్యేక సంచిక చదవండి।

క్రౌన్ ¼ సైజున **100** పేజీలు – వెల పావలా

మీ ప్రకటనలకు మహదవకాశం! టారిఫ్‌కు నేడే వ్రాయండి!

మేనేజరు,
నవశక్తి,
గవర్నరుపేట, బెజవాడ.

Published by M. Chandrasekhara Rao
Printed by Tummala Venkata Ramiah } at Navasakti Press, Governorpet, Bezwada.

END OF ISSUE